www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



శనివారం | 24-2-2018 | పేజీలు: 18 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 310 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, పాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: నవమి రా. 10.36 తదుపరి దశమి; నక్షత్రం: రోహిణి ఉ. 11.28 తదుపరి మృగశిర; వర్జ్యం: సా. 4.42-6.12; దుర్ముహూర్తం: ఉ. 6.41-7.28; అమృతఘడియలు: ఉ. 8.26-9.57, మ. 1.40-3.10; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.41; సూర్యాస్తమయం: 6.17 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

రాజ్యసభకు

నగారా

గెలిచే ఆ ముగ్గురెవ్వరు?

రాష్ట్రంలో 3 సీట్లకు 23న పోలింగ్.. దేశవ్యాప్తంగా 58 సీట్లకు షెడ్యూల్



మూడు సీట్లలోనూ బరిలోకి టీడీపీ!

ఒక సీటుకు వైసీపీ అభ్యర్థి ఖరారు

ఆ పార్టీ నుంచి ఒకరిద్దరు జారే చాన్స్

అదే జరిగితే 3 స్థానాలూ టీడీపీకే

బీజేపీ ఎమ్మెల్యేల వైఖరిపై ఉత్కంఠ

ఆ పార్టీతో పొత్తు పెటాకులైతే టీడీపీకి మూడో సీటు అనుమానమే!

అమరావతి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూలు విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు రాజ్యసభ స్థానాలకు ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి రాష్ట్రంలో పోటీ తప్పదనిపిస్తోంది. ఎన్నికలు జరగనున్న మొత్తం మూడు సీట్లకూ అభ్యర్థులను ఖరారు చేసే యోచనలో అధికార పక్షం టీడీపీ ఉండగా.. ఒక సీటుకు పోటీ పెట్టాలని ప్రతిపక్ష వైసీపీ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రతిసారీ నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా.. ఈసారి వాటి సంఖ్య మూడుకు తగ్గింది. రాష్ట్ర విభజన తర్వాత ఏ రాష్ట్రం నుంచి ఎంత మంది రిటైరవుతున్నారో అంత మంది ఎంపీలు అదే రాష్ట్రం నుంచి తిరిగి ఎన్నిక కావడానికి అవకాశం కల్పించడంతో ఈసారి తెలంగాణకు ఒక సీటు పెరిగి మూడు ఎంపీ సీట్లు వచ్చాయి. ఆంధ్రకు ఒకటి తగ్గి మూడు వచ్చాయి. ఈ లెక్కన ప్రతి ఆరేళ్లకు ఈ రెండు రాష్ట్రాలకు మూడు చొప్పున రాజ్యసభ సీట్లు వస్తాయి. మిగతా సమయాల్లో ప్రతి రెండేళ్లకు ఆంధ్రకు నాలుగు, తెలంగాణకు రెండు వస్తాయి. ఈసారి ఆంధ్రలో జరిగే ఎన్నికల్లో రాజ్యసభ అభ్యర్థులు తొలి రౌండ్ లెక్కింపులోనే గెలవాలంటే 45 ఎమ్మెల్యేల ఓట్లు కావాలి. సరిపోను రాకపోతే తర్వాతి రౌండ్లకు లెక్కింపు కొనసాగుతుంది. వైసీపీకి ప్రస్తుతం 45 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక సీటు గెలుచుకోవడానికి ఈ సంఖ్యాబలం సరిపోతుంది. కానీ ఆ పార్టీ నుంచి ఒక ఎమ్మెల్యే

మిగతా 15వ పేజీలో...



కేజ్రీవాల్ నివాసంలో స్వాధీనం చేసుకున్న ఆధారాలతో పోలీసులు

కేజ్రీవాల్ ఇంట్లో

సోదాలు!

21 కెమెరాల సీసీ ఫుటేజీ సేకరణ

తనిఖీల్లో 60 మంది పోలీసులు

కేజ్రీవాల్‌నూ ప్రశ్నిస్తామని ప్రకటన

భగ్గుమన్న ఢిల్లీ ముఖ్యమంత్రి

లోయా మృతిపై అమిత్‌షాను ప్రశ్నించరేం అంటూ నిలదీత

సీఎస్‌పై దాడి నిజమే.. కేజ్రీ సలహాదారు స్పష్టీకరణ

అడ్డొచ్చిన వారందరికీ ఇదే శిక్ష.. ఆప్ ఎమ్మెల్యే ప్రకటన

చీఫ్ సెక్రెటరీపై దాడి కుట్రే: కోర్టు.. ఎమ్మెల్యేల బెయిలుకు నో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై ఆప్ ఎమ్మెల్యేల దాడికి సంబంధించి శుక్రవారం పలు పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఢిల్లీ ఐఏఎస్ అధికారుల సంఘం ప్రతినిధులు ఉదయమే ప్రధాని కార్యాలయ వ్యవహారాల మంత్రి జితేంద్ర సింగ్‌ను కలిశారు. వెనువెంటనే 60 మంది పోలీసులతో కూడిన బృందం రంగంలోకి దిగి, ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికార నివాసంలో రెండు గంటలపాటు సోదాలు జరిపింది. 21 సీసీ కెమెరాలను

మిగతా 18వ పేజీలో...

పోరు ఆగదు

హామీల సాధన ఆంధ్రుల హక్కు

నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే: సీఎం

మూడున్నరేళ్లు ఎదురుచూశాం

చివరి బడ్జెట్‌లోనూ ఇవ్వలేదు

బాధతోనే గట్టిగా అడుగుతున్నాం

పోలవరం మన జీవనాడి..

ఈ యజ్ఞం పూర్తయితేనే సార్థకత

వంశధార-నాగావళి.. గోదావరి-కృష్ణా-పెన్నా సంగమం చేస్తాం

ప్రపంచంలోనే ఇదెక్కడా లేదు

అమరావతిని అద్భుతంగా నిర్మిస్తాం

20 ఏళ్లు ఎక్కువ బతికేలా కడతాం

'ఈ ప్రగతి' గ్రాడ్యుయేషన్‌లో సీఎం



ఈ ప్రగతిలో డిజిటల్ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సీఎం చంద్రబాబు శుక్రవారం ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేణుకకు జన్మించిన పాపకు 'ఈశ్వరి ప్రగతి'గా చంద్రబాబు నామకరణం చేశారు.

అమరావతి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, రాజ్యసభలో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీల సాధన ఆంధ్రుల హక్కుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. వాటిని నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేశారు. వీటిని సాధించుకునేందుకు తాము చేస్తున్న పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. శుక్రవారమిక్కడ ఈ-ప్రగతి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'నవ్యాంధ్రకు పలు కష్టాలున్నాయి. సమ విభజన జరగలేదు. అయినా మూడున్నరేళ్లు కేంద్రం సాయం కోసం ఎదురుచూశాం. ఇప్పుడు చివరి బడ్జెట్‌లోనూ ఇవ్వాల్సినవి ఇవ్వకపోవడంతో బాధపడి గట్టిగా అడుగుతున్నాం. చట్టంలో పెట్టినవి, రాజ్యసభలో ఇచ్చిన హామీలు చేయడం కేంద్రం బాధ్యత కూడా. ఒకపక్క కేంద్రాన్ని గట్టిగా అడుగుతూనే.. పోరాటం చేస్తూనే.. అభివృద్ధి దిశగానూ మనం చేయాల్సింది చేసుకుంటున్నాం. పోరాటంపై

మిగతా 15వ పేజీలో...

ఈ-ప్రగతే కేరాఫ్ అడ్రస్

ఒకే ప్రభుత్వం...సరికొత్తగా సేవలు

మార్చి నుంచి కాగిత రహిత పాలన

కోటి మందికి డిజిటల్ లిటరసీ శిక్షణ

సీమకు నీరిచ్చాం..కియ వచ్చింది

ప్రగతి ప్రస్థానాన్ని వివరించిన సీఎం

14

ఎంవోయూల పండుగ

నేటి నుంచి విశాఖపట్నం వేదికగా పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు

రూ.3 లక్షల కోట్ల ఒప్పందాలే లక్ష్యం



హైదరాబాద్ టు విశాఖ.. రూ.41 వేలు

విమాన సర్వీసులపై 'సదస్సు' ఎఫెక్ట్

2

మీ ఉద్యోగాలెందుకు?

మాఫియా, రౌడీల చేతిలో చౌక డిపోలు

మీకు తెలీదా? రౌడీల కింద పనిచేస్తున్నామా?

పేదల పొట్ట కొడితే ఉసురు తగులుతుంది

సరిగ్గా పనిచేస్తే బదిలీ చేస్తారు..అంతేగా!

ఆర్డీవోలు, తహశీల్దార్లపై కమిషనర్ ఫైర్

చౌకడిపోల నిర్వహణ సరిగా లేదని నిప్పులు

మీరు ఎలా పని చేస్తున్నారో మాకూ తెలుసు

రాజశేఖర్‌పై రెవెన్యూ అధికారుల ఆగ్రహం



జడ్పీ సమావేశ మందిరంలో రెవెన్యూ ఉద్యోగ సంఘ నేతల నిరసన, ఇన్‌సెట్‌లో రాజశేఖర్

గుంటూరు, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో చౌక డిపోలను మాఫియాలు, రౌడీషీటర్లు బినామీలుగా నిర్వహిస్తున్నారు. డీలర్లు డమ్మీలుగా ఉన్నారు. లబ్ధిదారులు వేలిముద్రలు వేసి వెళుతున్నారు. ఈ అంశం మీ దృష్టిలో ఉందా? అసలు మీకెందుకు ఉద్యోగాలు? పేదల పొట్ట కొడితే ఆ ఉసురు మీకు తగులుతుంది. మనం ఉద్యోగం చేస్తున్నామా...లేదా? మాఫియాలు, రౌడీషీటర్ల వద్ద పని చేస్తున్నామా..?' అంటూ సివిల్ సప్లయిస్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ గుంటూరు జిల్లాలోని ఆర్డీవోలు, తహశీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జడ్పీ సమావేశ మందిరంలో

మిగతా 2వ పేజీలో...



కర్నూలులో రాయలసీమ డిక్లరేషన్ విడుదల చేస్తున్న నాయకులు

బాబు పాలనలో.. సీమకు

తీరని అన్యాయం

ఇక్కడి ప్రాజెక్టుల్లో కోట్లలో అవినీతి.. విచారణ జరపాలి

హైకోర్టు ఇక్కడే పెట్టాలి.. అసెంబ్లీ, సచివాలయం కూడా

సీమను 8 జిల్లాలు చెయ్యాలి.. దశలవారీగా ఆందోళన

16 అంశాలతో బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ విడుదల

15

ఇప్పుడెవరు జైలుకెళ్లాలి?

అప్పట్లో హోదా అంటే జైలేనని సీఎం అన్నారుగా: వీర్రాజు

కేంద్రానికి కోవర్టు జగన్.. ఆయన ఏజెంటు వీర్రాజు: బుద్దా

26న ఎంసెట్ నోటిఫికేషన్

14


నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

అన్ని సెంటర్లలో సీసీటీవీలు.. 'జ్ఞానభూమి'లో హాల్ టికెట్లు

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ.. ఏర్పాట్లపై గంటా సమీక్ష

'నెట్' నోటిఫికేషన్ విడుదల

18



మనో నిగ్రహానికి అదే ఆయుధం



Paramjyothi
పరంజ్యోతి

'మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయో' అని శాస్త్ర వచనం. మానవ జీవన గమనాన్ని విశేషంగా ప్రభావితం చేయగల్గిందీ.. దాని దిశ, దశలను నిర్దేశించేదీ మనసే. మనను సంసార సాగరంలో ముంచి తేలుస్తూ, లౌకిక బంధనాలను దృఢతరం చేస్తూ, పారలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరగకుండా చూస్తూ మానవ జీవిత లక్ష్యాన్ని దూరం చేసేది మనసే. దైవం పట్ల భక్తి విశ్వాసాలను పెంచి, మోక్షాపేక్ష కలిగించి, ఆధ్యాత్మిక సాధనకు సహకరించగలిగేదీ మనసే. విషయాసక్తిని పెంచి పోషించేదీ మనసే. ఆధ్యాత్మిక సాధన వైపు అడుగులు పడేలా చేసేది మనసే. అదే తాళం లాంటిది. అదే తాళంచెవిలాంటిది కూడా. ఒకవైపునకు తిప్పితే తాళం పడుతుంది. మరొకవైపునకు తిప్పితే తెరుచుకుంటుంది. చపలత్వంలో మనసు పిచ్చి కోతి వంటిది. బలంలో మదపుటేనుగు వంటిది. మనసును నిగ్రహించడం గాలిని నిగ్రహించడమంత కష్టం. అయితే, గీతాచార్యుడైన శ్రీ కృష్ణపరమాత్మ అర్జునుడిని ఉద్దేశించి.. 'అర్జునా! మనసును నిగ్రహించడం నిస్సందేహంగా మిగుల కష్టమే. కానీ అసాధ్యంకాదు. అభ్యాస, వైరాగ్యముల చేత మనోనిగ్రహమును సాధించవచ్చును' అని చెప్పాడు. ఇక్కడ అభ్యాసమంటే.. జ్ఞాన సంబంధమైన, దైవసంబంధమైన విషయాలను పునఃపునః మనసులో తర్కించుకోవడం. నిజానికి మనసుకు ఒక రూపమే లేదు. సముద్రపు టలలుగా అనుక్షణం వచ్చిపోయే ఆలోచనల సమాహారం అది. ఆలోచనల ఉధృతిని ఆపలేకపోతే, వాటి దిశను మార్చుకొనే ప్రయత్నం చేయవచ్చు. అపుడు మనసుకు కొంత ఉపశమనం కల్గుతుంది. మనో నిగ్రహానికి భగవన్నామ స్మరణ శక్తిమంతమైన ఆయుధం. దైవ స్మరణ వల్ల మనసును నిగ్రహించుకుని ఆందోళనరహితంగా, ప్రశాంతంగా, ప్రజోపయోగకరంగా జీవించగలుగుతాం.

-మాదిరాజు రామచంద్రరావు

ఎంవోయూల పండుగ!



భాగస్వామ్య సదస్సు ప్రవేశ ద్వారం

- నేటినుంచి విశాఖలో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు
- రూ.3లక్షలకోట్ల ఒప్పందాలే లక్ష్యం
- పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ స్వర్గం: అమర్‌నాథ్‌రెడ్డి

అమరావతి, విశాఖపట్నం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ఎంవోయూల పండుగకు నవ్యాంధ్ర ముస్తాబయింది. పలు దిగ్గజ కంపెనీలు, ప్రసిద్ధ సంస్థలతో రూ.లక్షల కోట్ల విలువైన ఒప్పందాల ఖరారుకు విశాఖపట్నం వేదిక కానుంది. వరుసగా మూడో ఏడాది ఈ ఆర్థిక నగరంలో శనివారం నుంచి పారిశ్రామిక భాగస్వామ్య సదస్సును చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమయింది. గత రెండు సదస్సుల సందర్భంగా రూ.14 లక్షల కోట్ల విలువైన ఎంవోయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకొంది. ఈ క్రమంలో ఈసారి రూ.మూడు లక్షల కోట్లకు పైగానే ఒప్పందాలు ఖరారు కానున్నాయని పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ప్రకటించారు. సదస్సు ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ స్వర్గం వంటిదన్నారు. సీఐఐ భాగస్వామ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సురేశ్ ప్రభు, కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శితో సహా ఇతర ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. 15 దేశాలకు చెందిన వాణిజ్య శాఖల మంత్రులు కూడా పాల్గొన నున్నారు. గత రెండేళ్లలో 18 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 1,817 ప్రాజెక్టులకు సంబంధించి ఎంవోయూలు కుదిరాయి. అందులో 543 కంపెనీలు ఇప్పటికే తమ ఉత్పత్తులను రాష్ట్రంలో ప్రారంభించాయి. అవి రూ.1,28,663 కోట్ల విలువైన పెట్టుబడులను ఏపీకి తీసుకువచ్చాయి. ఈ సంస్థల్లో 2,64,754 మందికి ఉద్యోగావకాశాలు దక్కాయి. త్వరలో మరో 19 కంపెనీలు రూ.2506 కోట్ల పెట్టుబడులతో తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. దీనివల్ల 5,210మందికి ఉపాధి దొరకనుంది. రూ1,96,363 కోట్ల పెట్టుబడితో ఎంవోయూలు ఖరారైన మిగతా కంపెనీల్లో మెషినరీ బిగింపు పనులు జరుగుతున్నాయి. ఈ సంస్థల్లో 9,0135 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇవికాక మరో 184 కంపెనీలు భవననిర్మాణ పనులకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 1,19,420 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇంకో 48 కంపెనీలు 25,964 కోట్ల పెట్టుబడితో శంకుస్థాపనల దశలో ఉన్నాయి. ఇవికాక మరో 9,87,747 కోట్ల ప్రతిపాదిత ఎంవోయూలు వివిధ దశల్లో ఉన్నాయి.

ఈసారి వాస్తవికంగా..

విభజన తర్వాత మౌలిక సదుపాయల లేమి కారణంగా ఇప్పటిదాకా పెట్టుబడులు ఆకర్షించాలన్న యోచనలో ప్రభుత్వం ఉండేది. కియ, హెచ్‌సీఎల్, ఇసుజు, హీరో వంటి దిగ్గజ సంస్థలతో సహా పలు ఐటీ ఆధారిత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన నేపథ్యంలో, ఈ ఏడాది మాత్రం వాస్తవ పారిశ్రామిక అవగాహనా ఒప్పందాలను మాత్రమే చేసుకోవాలన్న యోజనలో ఉంది. అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చే సంస్థలతోనే అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్ర విభజన హామీల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం తీరుపై గత కొద్దిరోజులుగా ఏపీ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఈసారి కేంద్ర మంత్రులు హాజరుకావడం సందేహమనే చెబుతున్నారు. సీఐఐ పెట్టుబడిదారుల సదస్సు ఎక్కడ నిర్వహించినా, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి హాజరు కావడం రివాజు. ఈ మేరకు మంత్రి సురేశ్ ప్రభు విశాఖ సదస్సుకు వస్తున్నారు. కాగా, గతంలో ఖరారైన ఒప్పందాలు ఆచరణలోకి రావడంలో ప్రత్యేక హోదా, విభజన హామీల అంశం అడ్డంకిగా మారిందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక హోదా లేదని కేంద్రం స్పష్టం చేయడం, వెనుకబడిన ప్రాంతాలకు చాలా తక్కువ మొత్తంలో నిధులు విడుదల కావడంతో, చాలా కంపెనీలు తమ ప్రతిపాదనలకు తిలోదకాలు ఇచ్చేశాయి.

25న విద్యార్థులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్రంలోని వర్సిటీలు, అనుబంధ కాలేజీలు, వృత్తివిద్యాకళాశాలల విద్యార్థులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 25న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 'టెక్నాలజీ ఫర్ టుమారో' అంశంపై ఆలోచనలను పంచుకొంటారు.

అతిథులకు 'అమ్మమ్మవారి వంటలు'

భాగస్వామ్య సదస్సుకు వచ్చే అతిథులకు నోరూరించే రుచికరమైన భోజనాలు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్ర వంటలు రుచి చూపించేందుకు 'అమ్మమ్మవారి వంటలు' పేరుతో మెనూ సిద్ధం చేశారు. మొదటిరోజు శనివారం రాత్రి వుడా బీచ్ ఫ్రంట్‌లో డిన్నర్ ఏర్పాటు చేశారు. రెండో రోజు ఆదివారం రాత్రి నోవాటెల్‌లో విందు ఇవ్వనున్నారు. సదస్సు జరిగినన్నాళ్లు ప్రతిపూట ఒక్కో రకమైన వంటకాలను రుచికరంగా అందించే ఏర్పాట్లుచేశారు.


సదస్సులో జరగనున్న ఎంఓయూలు ఇవే...

వ్యవసాయం	19
ఆక్వా ప్రాసెసింగ్	15
పాల ఉత్పత్తి	12
ఫుడ్ పార్కులు	7
ఉద్యాన వనాలు	33
ఎన్ఏబీఎల్ ల్యాబ్	2
పౌష్టికాహార సంస్థలు	5
పౌల్ట్రీ /ఎగ్/ మీట్	2
పీపీసీ	20
ఆర్‌టీసీ ఆర్‌టీఈ	21
సుగంధ ప్రాసెసింగ్	16
వ్యర్థ శుద్ధి	16
మొత్తం	160
మొత్తం పెట్టుబడి	3200
ఉద్యోగాలు	45000

వైజాగ్‌కు రూ. 41 వేలు

భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో విమాన చార్జీలు చుక్కలను అంటాయి. హైదరాబాద్ నుంచి వైజాగ్‌కు 24వ తేదీన డైరెక్టుగా ఒక్క విమానమే ఉంది. దీంతో రూ.17వేలు వసూలు చేస్తున్నారు. కాస్త లేటైనా పర్వాలేదు బెంగళూరు, చెన్నై మీదుగా కనెక్టింగ్ ఫ్లైట్ కోసం వెతికితే... ఆ మార్గంలో మరింత రద్దీ ఉండడంతో రూ.41వేలు చార్జి చేస్తున్నారు!


సదస్సు నిర్వహిస్తున్న ఏపీఐఐసీ స్థలంలో నిర్మించనున్న కన్వెన్షన్ సెంటర్ నమూనా. దీని నిర్మాణానికి ఉప రాష్ట్రపతి వెంకయ్య, చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు


సిటీ సివిల్ కోర్టు నమూనా


ఐటీ టవర్

డిజైన్లు సిద్ధం

అమరావతిలో నిర్మించే సిటీ సివిల్ కోర్టు, ఐటీ టవర్ల డిజైన్లు అద్భుతంగా రూపుదిద్దుకున్నాయి. పలు దిగ్గజ సంస్థల నిపుణులు రూపొందించిన డిజైన్లలో సిటీ సివిల్ కోర్టుకు సంబంధించినవి 12, ఐటీ టవర్ కోసం 19 ఉన్నాయి. ప్రజాభిప్రాయసేకరణ నిమిత్తం అన్ని డిజైన్లను ఆన్‌లైన్‌లో ఉంచారు. అత్యధికులు ఎంపిక చేసిన వాటిని ఖరారు చేసి, ఆ వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారు. సిటీ సివిల్ కోర్టును ప్రతిపాదిత జస్టిస్ సిటీలోనూ, ఐటీ టవర్లను సీడ్ యాక్సెస్ రోడ్డు వెంబడి నిర్మించనున్నారు. డిజైన్ల కోసం ఆంధ్రజ్యోతి వెబ్ సైట్ క్లిక్ చేయండి.

http://www.andhrajyothy.com/pages/photoalbum?GllryID=192537

మీ ఉద్యోగాలెందుకు?

(మొదటి పేజీ తరువాయి)

ఫుడ్ కమిషన్ ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రతా చట్టంపై అవగాహన, కల్తీల నిరోధంపై శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో రొంపిచర్ల, నకరికల్లు, మాచవరం, ఈపూరు, ముప్పాళ్ల మండలాల్లో చౌక డిపోలపై సోషల్ ఆడిట్ నిర్వహించగా రొంపిచర్ల మండలంలో ప్రభుత్వ వ్యవస్థ సివిల్ సప్లయిస్ అధీనంలో ఉందో లేదో తేలడం లేదన్నారు. 'ప్రభుత్వ ఉద్యోగులుగా మనం పేదల కోసం పని చేయాలి. సక్రమంగా పని చేస్తే ఎవరైనా ఏం చేస్తారు...బదిలీ చేస్తారు! అంతకంటే ఏమవుతుంది...? నరసరావుపేట ఆర్డీవో, తహశీల్దార్లు అసలు ఉద్యోగం చేస్తున్నారా?' అంటూ సమావేశంలో రాజశేఖర్ నిప్పుల వర్షం కురిపించారు. 'ప్రజాస్వామ్యంలో రౌడీలు, మాఫియాలకు భయపడి పేదలకు అన్యాయం చేస్తున్నారు. సోషల్ ఆడిట్‌లో అంశాలను పరిశీలిస్తే మనం ఎక్కడ ఉన్నాం...అనేది మీకు అనిపించడం లేదా' అంటూ నరసరావుపేట ఆర్డీవో, రొంపిచర్ల తహశీల్దార్లను నిలబెట్టి సుమారు 10 నిమిషాలపాటు ప్రశ్నలు కురిపించారు.

రెవెన్యూ అధికారుల నిరసన

రాజశేఖర్ ఆరోపణలపై రెవెన్యూ అధికారులు నిరసన తెలిపారు. మీడియాలో ప్రముఖంగా రావడంతో.. అధికారులకు సమావేశంలో ఉండగానే బయట నుంచి ఫోన్లు వచ్చాయి. నిరసన తెలపాలని నిర్ణయించి...తహశీల్దార్ల సంఘం అధ్యక్షుడు వెంకయ్య ఆధ్వర్యంలో సమావేశం నుంచి కొంతమంది బయటకు వెళ్లారు. ఇంకొందరు అక్కడే ఉండి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులు ఎవరి మెప్పు కోసం పరుగులు తీస్తున్నారో తమకు తెలుసని తహశీల్దార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకయ్య (చిలకలూరిపేట) ధ్వజమెత్తారు. చౌకడిపోల నుంచి బియ్యం ఏటు వెళుతుందో ఆయనకు తెలిసినప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజధానిలో వెయ్యి అపార్ట్‌మెంట్లు

- పూర్తయ్యాక వేలంలో ప్రజలకు విక్రయం
- సీఆర్డీయే సమీక్షా సమావేశంలో సీఎం

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): అమరావతి పరిధిలో గృహ నిర్మాణాలకు ఊతం ఇచ్చేందుకు ప్రభుత్వం ఏపీసీఆర్డీయే ఆధ్వర్యంలో వెయ్యి అపార్ట్‌మెంట్లను నిర్మించనుంది. వెలగపూడిలో శుక్రవారం జరిగిన ఏపీసీఆర్డీయే సమీక్షా సమావేశంలో ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. అపార్ట్‌మెంట్లను ఒకేచోటే నిర్మించాలా లేక 4, 5 చోట్ల కట్టాలా అనే విషయాన్ని ఇంకా నిర్ధారించలేదు. 2, 3 బెడ్‌రూమ్‌లతో నిర్మించే ఈ అపార్ట్‌మెంట్లకు, చదరపుటడుగుకు సుమారు రూ.2,700 నుంచి రూ.3వేల వరకు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు. ఆధునిక వసతులతో, నాణ్యతతలో నిర్మించే ఈ ఫ్లాట్లను వేలం ద్వారా ప్రజలకు విక్రయిస్తారు. వీటికి దగ్గరలోనే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు రూపుదిద్దుకుని, ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. చండీగఢ్, గాంధీనగర్, నయా రాయపూర్ రాజధానీ నగరాలను కొత్తగా నిర్మిస్తున్నప్పుడు ఆయా ప్రభుత్వాలు ఈ సూత్రాన్నే పాటించడం ద్వారా సత్ఫలితాలు సాధించడాన్ని ఇందుకు స్ఫూర్తిగా తీసుకున్నారు. త్వరలోనే ఈ అపార్ట్‌మెంట్ల డిజైన్లను రూపొందించి, టెండర్లు ఆహ్వానించి, నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. ఈ వివరాలను మంత్రి నారాయణ విలేకర్లకు తెలిపారు.

కాల్వగట్ల సుందరీకరణ!

విజయవాడ గుండా ప్రవహించే వివిధ కాల్వల గట్లపై పచ్చదనం పెంచేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని 2 నెలల్లోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కొన్ని ప్రదేశాల్లో ఈ పని పూర్తయింది. 2 నెలల్లో మిగిలిన కాల్వల గట్లను పచ్చదనంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సీఆర్డీయే, ఏడీసీ అధికారులను ఆదేశించారు.

110 మున్సిపాలిటీల్లో మొత్తం 243 కిలోమీటర్ల మేరా రహదారుల డివైడర్లపై మొక్కల పెంపకాన్ని చేపట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. కాగా, పురపాలక సంఘాల్లో ఏర్పాటు చేయబోయే కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఆర్‌టీజీతో అనుసంధానిస్తామన్నారు. జర్నలిస్టులకు నిర్ణయించిన గృహవసతికి సంబంధించిన కసరత్తు జరుగుతోందని నారాయణ తెలిపారు. త్వరలోనే విధివిధానాలు రూపొందించి కేబినెట్‌కు తీసుకొస్తామన్నారు.



'గజ' గజలాడించాయి

చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం '121 పెద్దూరు' గ్రామంలోని చింతకుంట చెరువులో నాలుగు ఏనుగులు రోజంతా జలకాలాడుతూ భయోత్పాతం సృష్టించాయి. కాలకృత్యాల కోసం గ్రామస్థులు శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో చెరువు వద్దకు వెళ్లగా.. అప్పటికే ఏనుగులు చెరువులో ఉన్నాయి. విషయం దావానలంలా వ్యాపించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఏనుగుల్ని చూసేందుకు భారీగా తరలివచ్చారు. దీంతో ఏనుగుల ఘీంకారాలు, జనం అరుపులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. సమాచారం అందుకున్న కుప్పం అటవీ రేంజ్ అధికారి కాళప్పనాయుడు, రాళ్లబూదుగూరు ఎస్ఐ వెంకటశివకుమార్ సిబ్బందితో కలిసి అక్కడికొచ్చారు. అక్కడున్న జనాన్ని చెదరగొట్టారు. చెరువుగట్టుపై రబ్బరు టైర్లు తగులబెట్టి, బాణ సంచా కాల్చారు. దీంతో ఏనుగులన్నీ పక్కనే ఉన్న జామాయిల్ తోటలోకి వెళ్లిపోయాయి. అంతకుముందు ఈ ఏనుగుల గుంపు కర్ణాటక, ఆంధ్రా సరిహద్దుల్లోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల పంటలను ధ్వంసం చేసింది.

- శాంతిపురం, చిత్తూరుజిల్లా





తాబేళ్ల మృత్యుఘోష

కాలుష్యం కోరల్లో చిక్కుకొని సముద్ర జీవరాశులు అల్లాడుతున్నాయి. నిత్యం తీరానికి అనేక సముద్ర జీవరాశులు మృతి చెంది కొట్టుకువస్తున్నాయి. గుంటూరు జిల్లా బాపట్ల సూర్యలంక సముద్రతీరంలో ఒక కిలోమీటర్ పరిధిలో అనేక ఆలివేషియా జాతి తాబేళ్ళు మృత్యువాత పడుతున్నాయి. గుడ్లుపెట్టే సమయంలో తాబేళ్ళు మృతి చెందటం ఆ జాతి ఎదుగుదలకు విఘాతం కలుగుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. నీటిలో ఉండే అమోనియం, సీసం మొదలైన వాటివల్ల ఇవి మృత్యువాత పడుతున్నాయని చెబుతున్నారు. బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామతీరంలోకి కొన ఊపిరితో కొట్టుకొచ్చిన డాల్ఫిన్ రెండ్రోజుల తర్వాత మృతిచెందింది. సూర్యలంకలో తాబేళ్ళు, పాండురంగాపురంలో డాల్ఫిన్ మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది.

- బాపట్ల

లోకం తీరు



దేశం నుంచి అవినీతిని తరిమేశాం!

పెరిగిన ఎండలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కోస్తా, రాయలసీమల్లో ఎండలు పెరిగాయి. సముద్రం నుంచి తేమగాలులు లేకపోవడం, ఆకాశం నిర్మలంగా వుండడంతో ఎండ తీవ్రత కొనసాగింది. పలుచోట్ల 35 డిగ్రీలు, అంతకంటే ఎక్కువగా నమోదయ్యాయి. కర్నూలులో 36 డిగ్రీలు నమోదైంది. ఇక శివారు ప్రాంతాలు, ఏజెన్సీలో చలి ప్రభావం కొనసాగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. ఆరోగ్యవరంలో 16 డిగ్రీలు నమోదైంది. రానున్న రెండు రోజుల వరకు ఇదే మాదిరిగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇక కోస్తా, రాయలసీమలో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది.



ముఖ్యమంత్రి విషం పెట్టి చంపాలని చూశారు

నా యాత్రలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీన్ని ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వం నన్ను చంపాలని చూస్తోంది. ఇందులో భాగంగానే నేను తినే ఆహారంలో విషం కలిపేందుకు ప్రయత్నం చేసింది. విశ్వసనీయ వర్గాలు ఈ మేరకు సమాచారం అందించాయి.

- నితీశ్‌పై తేజస్వీ యాదవ్ సంచలన ఆరోపణలు



రైతులే కాదు! ఎమ్మెల్యేలూ చనిపోతున్నారు..

ఎమ్మెల్యేలూ చనిపోతున్నారు. గత నాలుగేళ్లలో పది మంది ఎమ్మెల్యేలు మరణించారు. వారేమైనా చిరకాలం బతుకుతారా? చావులను ఎవరూ నియంత్రించలేరు. ఆ సమస్య(రైతుల మరణాల)పై మేమూ ఆందోళన చెందుతున్నాం. రైతుల పట్ల మాకూ సానుభూతి ఉంది.

- మధ్యప్రదేశ్ మంత్రి గోపాల్ భార్గవ్



నా అభిమానులకు.. రాజకీయ పాఠాలు అక్కర్లేదు!

కొత్త పార్టీకి గట్టి పునాదులు అవసరం. రాష్ట్రంలోని 32 జిల్లాలను 32 అంతస్థుల భవనంగా భావిస్తే ఆ భవనానికి పునాది బలంగా ఉండాలి. అందుకే నేను తొందరపడి పార్టీని ప్రారంభించడం లేదు. నా అభిమానులను వారి సొంత జిల్లాల్లోనే కలుసుకోవాలని ఆశపడుతున్నాను. అంతకంటే ముందు కొత్త పార్టీ ఏర్పాటుకు మక్కల్ మంద్రాలను పటిష్ట పరచాల్సిన అవసరం ఉంది. ఇతరులు ఎన్ని ఆర్భాటాలు చేసినా పట్టించుకోనవసరం లేదు. నా అభిమానులకు ఎవరూ రాజకీయ పాఠాలు నేర్పించాల్సిన అవసరం లేదు. సమయం వచ్చినప్పుడు ఎవరికైనా వారే నేర్పిస్తారు.

- రజనీకాంత్

నరాల చికిత్సకు కన్నీళ్ల సాయం

లాస్ ఏంజెలిస్, ఫిబ్రవరి 23: దుఃఖం, సంతోషం వంటి బలమైన భావోద్వేగాలు కలిగినపుడు వచ్చేవే కన్నీళ్లు. అశ్రువులు రాల్చితే ఆరోగ్యంగా ఉంటామని, ప్రశాంతత చేకూరుతుందని చాలా పరిశోధనల్లో తేలింది. తాజాగా, నరాల బలహీనతకు చికిత్స అందించడంలోనూ కన్నీళ్లు సాయం చేస్తాయని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు తెలిపారు. కన్నీటి గ్రంథిలోని నరాలు ఉత్తేజితమైనపుడు రహస్య కణాలు కొన్ని ప్రొటీన్లను విడుదల చేస్తాయని, ఆ ప్రొటీన్లు కన్నీళ్లలో ఉంటాయని, ఆ ప్రొటీన్ల పరిస్థితిని బట్టి నరాల బలహీనత ప్రభావాన్ని గుర్తించవచ్చని వివరించారు. ఆ ప్రభావానికి తగ్గట్లు రోగికి చికిత్స అందించవచ్చని వెల్లడించారు.

కాటేస్తానంటోంది!



- కూతురుపైనే కన్నేసిన పెంపుడు తండ్రి
- గుంటూరు అర్బన్ ఎస్పీకి బాధితురాలి ఫిర్యాదు

గుంటూరు, ఫిబ్రవరి 23: కంటికి రెప్పలా కాపాడాల్సిన పెంపుడు తండ్రి వావివరుసలు మరిచి కూతుర్నే కాటేయడానికి సిద్ధమయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లా తాడేపల్లి మండల పరిధిలోని సీతానగర్‌కు చెందిన బాధితురాలికి ఐదేళ్ల వయసులో తండ్రి హత్యకు గురయ్యాడు. ఆ సమయంలో ఆమె తల్లిని అదే ప్రాంతానికి చెందిన చేపల వ్యాపారి చేరదీశాడు. బాలికను పెంచి పెద్ద చేశాడు. గుంటూరులో ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ చదివించాడు. ఆ తర్వాత ఏడాది కాలేజీలో చేర్పించకపోవడంతో బాలిక తల్లితో పాటే సీతానగర్‌లో ఉంది. ఆ సమయంలో పెంపుడు తండ్రి.. బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ప్రస్తుతం విజయవాడలో ఓ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ హాస్టల్‌లో ఉంటోంది. రెండేళ్లుగా పెంపుడు తండ్రి కళాశాల హాస్టల్ వద్దకు వెళ్లి యువతిని ఔటింగ్‌కు పంపాలని వార్డెన్లపై గొడవ చేసేవాడు. తనతో డేటింగ్ చేయాలని ఆమెను ఒత్తిడి చేసేవాడు. దీంతో ఆ యువతి హాస్టల్ నుంచి బయటకు రాకుండా అక్కడే తలదాచుకుంది. పెంపుడు తండ్రి వేధింపులు తీవ్రమవడంతో విషయాన్ని తల్లికి చెప్పింది. ఆమె సహాయపడలేనని చెప్పడంతో హతాశురాలైంది. ఇదిలా ఉంటే ఆ యువతికి సంబంధించిన టెన్త్, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్లను తన వద్ద ఉంచుకుని కోరిక తీర్చాలంటూ మరింత వేధించసాగాడు. కొంత కాలంగా సర్టిఫికెట్లు ఇవ్వాలని అడిగినా ఇవ్వకుండా ఆమెను వేధిస్తున్నాడు. ఇటీవల జరిగిన కానిస్టేబుళ్ల పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు కూడా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఆమె తీవ్ర మానసిక క్షోభకు గురైంది. ఎప్పటికైనా తండ్రి నుంచి తనకు ముప్పు ఉందని భావించి రక్షణ కల్పించాలని శుక్రవారం గుంటూరు అర్బన్ ఎస్పీని ఆశ్రయించింది. దీంతో ఆ యువతిని క్యూఆర్‌టి బృందానికి అప్పగించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

భూములు చూపి..
బ్యాంకుకు టోపీ



13 ఎకరాల భూమిగా చూపి రుణం పొందిన ఒడె కాల్వ ఇదే

- 82 ఎకరాలు, 32 పేర్లతో కోటిన్నర స్వాహా
- నిజాంపట్నం తహసీల్దార్, ఎస్‌ఐలకు రైతుల ఫిర్యాదు

రేపల్లె, ఫిబ్రవరి 23: భూములు లేవు.. కాల్వలనే తమ భూములుగా చూపారు. కాల్వల సర్వే నెంబర్లతో నకిలీ పాసు పుస్తకాలు, అడంగళ్లు సృష్టించారు. వీటి ఆధారంగా ఐసీఐసీఐ బ్యాంకును, సహకార బ్యాంకుల నుంచి రుణాలు పొందారు. రైతులు తమ భూములకు సంబంధించిన ఈసీలు తీసుకోగా ఈ భూభాగోతం వెలుగుచూసింది. దీంతో రైతులు నిజాంపట్నం ఇన్‌చార్జి తహసీల్దార్ రమణకుమారి, ఎస్‌ఐలకు ఫిర్యాదు చేశారు. రైతులు తెలిపిన వివరాలు.. గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని పీడబ్ల్యూడీ కాల్వ సర్వే నెంబర్ల ఆధారంగా తమకు భూములున్నాయని.. గుంటూరు జిల్లా నగరం, నిజాంపట్నం మండలాలకు చెందిన కొందరు బ్యాంకుల నుంచి పెద్దఎత్తున రుణాలు తీసుకున్నారు. రెవెన్యూ, బ్యాంకు అధికారుల సహకారంతో కొందరు 82 ఎకరాలను చూపి 32 పేర్లతో రూ.కోటి 50 లక్షలు స్వాహా చేశారు. ముత్తుపల్లి గ్రామానికి చెందిన భూముల సర్వే నెంబర్లు ఆధారంగా 1బీ అడంగల్‌లో పేర్లు నమోదు చేసి.. రేపల్లె ఐసీఐసీఐ బ్యాంక్, నగరం, పూడివాడలలోని పీఏసీఎస్‌లలో మార్టిగేజ్ రుణాలు పొందారు. నిజాంపట్నం మండలం ముత్తుపల్లిలో 97-2, 101-1, 103-4, 136-5 సర్వే నెంబర్లలోని భూములపై.. నగరం మండలం కారంకివారిపాలెం, పూడివాడ, తాడివాకవారిపాలేనికి చెందిన కొంతమంది 1బీ అడంగల్‌లో పేర్లను నమోదు చేయించుకుని రుణాలు పొందారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో నగరం, పూడివాడ, బెల్లంవారిపాలెం పీఏసీఎస్ కార్యదర్శులు, పాలక మండలితో కుమ్మక్కై కోట్ల రూపాయలు రుణాలు పొందారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం పై సమాచార హక్కు చట్టం ద్వారా ముత్తుపల్లి రైతులు వివరాలు సేకరించారు.

కాల్వలనే పాలాలుగా చూపారు

బ్యాంకుల్లో రుణాలు పొందిన భూములకు సంబంధించిన సర్వే నెంబర్లను పరిశీలించి పీడబ్ల్యూడి కాల్వగా గుర్తించాం. 97-2, 101-2 సర్వే నెంబర్లు పీడబ్ల్యూడీ కాల్వలుగా గుర్తించాం. 103-4, 136-5 సర్వే నెంబర్‌లో భూమిని ఎక్కువ చేసి పేర్లు నమోదు చేశారు. 1బీ అడంగల్‌లో నమోదు చేయించుకుని బ్యాంక్‌లు, పీఏసీఎస్‌లలో రుణాలు తీసుకున్నారు. రైతుల ఫిర్యాదుపై ప్రాథమిక నివేదిక కనుఆర్డీవోకు సమర్పిస్తాం.

-రేపల్లె తహసీల్దార్ రమణకుమారి

26న ఏఎన్‌యూ పీజీ సెట్ నోటిఫికేషన్

ఏఎన్‌యూ, ఫిబ్రవరి 23: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అనుబంధ ఒంగోలు పీజీ కేంద్రం, అనుబంధ పీజీ కళాశాలల్లో 2018-19 విద్యాసంవత్సరానికిగాను పీజీ సెట్ నోటిఫికేషన్ ఈ నెల 26న విడుదల చేస్తున్నట్టు ఏఎన్‌యూ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నెల 26 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అవుతుందని, అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 20వ తేదీ వరకు, అపరాధ రుసుంతో ఏప్రిల్ 25వ తేదీ వరకు, తత్కాల్ ఫీజుతో మే 1వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను అందించవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుం రూ.500గా నిర్ణయించినట్టు, హాల్ టిక్కెట్లను మే 3వ తేదీ నుంచి వెబ్‌సైట్‌లో పొందవచ్చని, ప్రవేశ పరీక్షలు మే 5 నుంచి 7వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ ఏడాది నూతనంగా ఎమ్మెస్సీ ఫోరెన్సిక్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ ఫిజికల్ కెమిస్ట్రీ కోర్సులను ప్రవేశపెడుతున్నట్టు రామిరెడ్డి పేర్కొన్నారు.

ఆ ఆశ్రమంలో వెయ్యిమంది మృతి?

- కలవరపెడుతున్న 'కరుణై ఇల్లం'..
- మొదలైన ఇంటెలిజెన్స్ విచారణ

చెన్నై, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కాంచీపురం జిల్లా పాలేశ్వరంలోని 'సెయింట్ జోసఫ్ కరుణై ఇల్లం' వృద్ధాశ్రమంలో ఇప్పటి వరకూ వెయ్యి మంది వృద్ధులు మరణించి ఉంటారని భావిస్తున్నారు. చనిపోయిన వృద్ధుల మృతదేహాలను కుళ్లబెట్టి, ఎముకలను విదేశాలకు అమ్ముకొంటున్నారని, దిక్కులేని వృద్ధులను చనిపోయేలా చేసి.. వారిపై దందాలు చేస్తున్నారన్న వార్తలతో పాలేశ్వరం వృద్ధాశ్రమంలోని వ్యవహారాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగం ఐజీ పద్మనాభన్ నాయకత్వంలో పదిమంది సభ్యులు ఆ వృద్ధాశ్రమంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారణ జరిపారు. ఆశ్రమం వెనుక శవాలకోసం ఏర్పాటుచేసిన సిమెంట్ తొట్టెను, ఆ తొట్టెలో శవం పట్టేంత రంధ్రాలు ఉండటాన్ని అధికారులు పరిశీలించారు. అనంతరం స్థానికులను ఆరాతీశారు. ఆ ఆశ్రమంలో నెలకు కనీసం 30 మందికి తక్కువ కాకుండా వృద్ధులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందుతున్నారని, వారి శవాలను నెలల తరబడి భద్రపరచి కుళ్లిపోయే చేస్తున్నారని ఫిర్యాదుచేశారు. కాగా, పాలేశ్వరం వృద్ధాశ్రమంపై అధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా తమ సంస్థ ఆధ్వర్యంలోని నాలుగు ఆశ్రమాలను మూసివేస్తామని నిర్వాహకుడు ఫాదర్ థామస్ హెచ్చరించారు.



వృద్ధాశ్రమంలో శవాలను భద్రపరిచే తొట్టెలోని రంధ్రాలు



కృష్ణపట్నం పోర్టులో ఇమిగ్రేషన్ చెక్‌పోస్టు

- నోటిఫై చేసిన కేంద్ర హోంశాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: కృష్ణపట్నం పోర్టుకు అరుదైన గుర్తింపు లభించింది. ఇక్కడ నుంచి విదేశాలకు రాకపోకలు సాగించే వారికి కృష్ణపట్నం పోర్టును అధికారిక ఇమిగ్రేషన్ చెక్ పాయింట్‌గా గుర్తిస్తూ కేంద్ర హోంశాఖ నోటిఫై చేసింది. 1950 పాస్‌పోర్టు ఎంట్రీ రూల్స్ ప్రకారం నిబంధనలు వర్తిస్తాయని నోటిఫికేషన్‌లో వివరించారు. ఈ ఏర్పాటువల్ల కృష్ణపట్నం నుంచి నౌకా ప్రయాణం పెరిగి ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని అధికారులు ఆశిస్తున్నారు. సరుకుల ఎగుమతి, దిగుమతుల విషయంలోనూ దక్షిణ ఆసియాలో కీలక పోర్టుగా నిలుస్తుందని చెబుతున్నారు.

4 కోట్లకు 'చీటి'ంగ్!.. పరారీలో నిందితుడు..

పాలకొల్లు, ఫిబ్రవరి 23: చిట్టీల పేరుతో రూ.4 కోట్లు వసూలు చేసిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి కథనం ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలికి చెందిన యర్రా సత్యనారాయణ 20 ఏళ్లుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. 2016లో పెద్దనోట్ల రద్దు తర్వాత.. బ్యాంకుల్లో నగదు లభ్యత తగ్గడంతో సత్యనారాయణ వద్ద చిట్టీలు పాడిన మదుపుదారులు మళ్లీ ఆ మొత్తాలను అతనికే రూ.2ల వడ్డీకి ఇస్తూ వచ్చారు. ఈ క్రమంలో అతడు తిరుపతి, రాజమండ్రి, భీమవరం, పాలకొల్లు పట్టణాల్లో భారీగా ఆస్తులు కొనుగోలు చేశాడు. నాలుగు రోజుల క్రితం తన భర్త కనపడటం లేదంటూ సత్యనారాయణ భార్య సూర్యనాగలక్ష్మి పాలకొల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండు రోజుల క్రితం సత్యనారాయణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తాను వైద్యం నిమిత్తం విశాఖపట్నం వెళ్లానని, ఎక్కడికీ పారిపోలేదని వెల్లడించినట్లు తెలిసింది.

మార్చి 31 డెడ్‌లైన్

- కాపు రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ ఏసుదాసు హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 23: కాపులకు మార్చి 31 నాటికి ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే రాష్ట్రంలో మరోసారి ఉద్యమం తప్పదని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా శుక్రవారం గుంటూరు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో సీఎం చంద్రబాబు కాపులకు రిజర్వేషన్ అమలు చేస్తానన్న హామీని నెరవేర్చుకునేందుకు మార్చి 31 వరకు డెడ్‌లైన్ విధిస్తున్నామన్నారు. కాపు రిజర్వేషన్‌పై కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది, సీఎందేనని స్పష్టం చేశారు.

సీఎంఏ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ హవా

- మొదటి ర్యాంకులతో సత్తాచాటిన విద్యార్థులు

గుంటూరు (విద్య), ఫిబ్రవరి 23: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సీఎంఏ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. గుంటూరు బ్రాడీపేట మెయిన్ బ్రాంచిలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీఎంఏ ఇంటర్‌లో తమ విద్యార్థిని కూరపాటి వైష్ణవి 1వ ర్యాంకు, వంకా కళ్యాణి 4, దండిన తరుణ 6, జి.సంతోషి 8, లీలాకృష్ణ వంశీ 9వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. మొదటి 50 ర్యాంకుల్లో తమ విద్యార్థులు 33 ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే విధంగా సీఎంఏ ఫైనల్‌లో జి.పూజిత 1వ ర్యాంకు, ఎం.హరినాథ్ 5, ఎస్.మారుతీ యోగానంద్ 6, మోనికాదేవి 8వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఇలా తమ విద్యార్థులు ఫైనల్‌లో 50లోపు 19 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను ఆయన అభినందించారు. అఖిల భారత స్థాయిలో తమ విద్యార్థులు 37సార్లు మొదటిర్యాంకు సాధించినట్లు మోహన్ తెలిపారు.



విద్యార్థులతో మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మోహన్

అవినీతి విషయంలో మనమేమిటన్నది మనకు తెలుసును కానీ, విదేశీ సర్వేలు ఆ విషయాన్ని రూఢీ పరిచినప్పుడు ఎందుకో మనసు చివుక్కుమంటుంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే సంస్థ అవినీతి నిరోధంలో భారతదేశం ఎక్కడున్నదో ఏటా చెబుతూనే ఉన్నది. అవినీతి నిరోధంలో మీరెక్కడ? అంటున్న ఈ నివేదికలో ఒకటి రెండు ర్యాంకులు తగ్గివుంటే క్షేత్రస్థాయిలో అవినీతి అంతమైపోయినట్టు కాదు కానీ, ఏదో పోరాటం సాగుతోందనే భ్రమ కాస్తంత మిగిలేది. ఈ ఏడాది ఈ సంస్థ ప్రకటించిన నివేదిక ఆ సంతోషాన్ని కూడా మిగల్చలేదు. 2016లో ఇచ్చిన 40మార్కులనే 2017లోనూ ఇస్తూ మరో రెండు ర్యాంకులు దించేసింది. 67 మార్కులతో 26వ ర్యాంకులో నిలిచిన పొరుగుదేశం భూటాన్‌ను ఆదర్శంగా ఎంచుకోవడం అసాధ్యమైన విషయం కనుక, మనకంటే దిగువ ర్యాంకుల్లో ఉన్న శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్‌లతో సరిపోల్చుకొని సరిపెట్టుకోవడం ఉత్తమం.

పంజాబ్ నేషనల్ బ్యాంక్, రోటోమాక్ కుంభకోణాల నేపథ్యంలో వెలువడిన ఈ నివేదిక భారతదేశంలో అవినీతి స్థాయిని అంచనా వేయడం మరింత సులభతరం చేసింది. కాంగ్రెస్ ఏలుబడిలో ఇటువంటి నివేదికలు వెలువడినప్పుడల్లా దేశం అవినీతికూపంలోకి జారిపోతున్నదని ఆగ్రహించిన ప్రజలకు, ఇప్పుడు పరిస్థితిలో కించిత్తు మార్పు రాలేదన్న వార్త పెద్ద దెబ్బే. కాంగ్రెస్ అవినీతి పాలనను దునుమాడుతూ, కుంభకోణాలపై నోరు విప్పని మన్మోహన్ సింగ్‌కు మారుపేర్లు పెడుతూ, అవినీతిపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్నీ, అసహ్యాన్ని సునాయాసంగా సొమ్ముచేసుకొని మోదీ అధికారంలోకి రాగలిగారు. ఆ తరువాత ఆయన తాను తీసుకున్న ప్రతి చర్యనీ అవినీతిపై పోరాటంగా చిత్రీకరించినా ప్రజలు కాదనలేదు. ఒక అర్థరాత్రి పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించి, లక్షలాదిమంది సామాన్యులను బ్యాంకుల ముందు మండుటెండలో నిలబెట్టినా, అనేకరంగాలను ముంచేసినా ప్రజలు ఆయన మాటే నిజమనుకున్నారు. విపక్ష నాయకులపై కేంద్ర ప్రభుత్వ విభాగాలు దాడులు జరిపినా అది అవినీతిపరుల ఏరివేతేనని నమ్మారు. జీఎస్టీ కూడా ప్రక్షాళనలో భాగమేనని నమ్ముతున్నారు. మోదీ చర్యలు, చేష్టలపై ఇప్పటిదాకా విశ్వాసం ఉంచినవారికి, అవినీతి నిరోధానికి

ఉన్మాది ఘాతుకం!

భారత్ చేసిందేమీలేదని ఈ నివేదిక తేల్చేయడం కచ్చితంగా అసంతృప్తి కలిగిస్తుంది. మరో దేశం కొత్తగా ఈ జాబితాలోకి వచ్చి చేరడం, కొన్ని దేశాలు తమ పరిస్థితులను మెరుగుపరచుకోవడం వల్ల భారత్ ర్యాంకు జారిపోయి వుండవచ్చునేమో కానీ, ప్రభుత్వం ప్రచారం చేసుకున్నట్టుగా అవినీతి ప్రక్షాళన లోతుగా సాగుతూవుంటే మరుసటి ఏడాది పరీక్షలోనూ అవే మార్కులు వచ్చివుండేవి కావు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అవినీతి, పత్రికాస్వేచ్ఛలకు సంబంధించి తీవ్రమైన నేరాలు జరుగుతున్న దేశంగా భారత్‌ను ఈ నివేదిక ప్రస్తావించడం విశేషం. ఫిలిప్పైన్స్, మాల్దీవులతో పాటు ఈ కేటగిరీలో భారత్ స్థానం సంపాదించుకున్నది. పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, ప్రజావేగులు ఇత్యాదులపై సాగుతున్న హత్యలకు, దేశంలో పెరుగుతున్న అవినీతికీ ప్రత్యక్ష సంబంధం ఉన్నదని ఈ నివేదిక హెచ్చరిస్తున్నది. అవినీతిపై వార్తలు రాసిన జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయనీ, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం ఉండాలనీ, అప్పుడు మాత్రమే అవినీతి తగ్గుముఖం పడుతుందని ఈ సంస్థ అంటున్నది. తనవాదనకు మద్దతుగా అది చూపిన ఉదాహరణలను అటుంచితే, న్యాయాధికారుల హత్యలనుంచి, ఎన్జీవోలపై ఆంక్షలవరకూ దేశంలో ఎటువంటి వాతావరణం నెలకొనివున్నదో చూస్తూనే ఉన్నాం. ఈ వాతావరణాన్ని మార్చేందుకు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ పలు సూచనలు చేసింది. చట్టాలు చేయడం, వ్యవస్థలను నిర్మించడం వంటి చర్యలతో పాటు, న్యాయ వ్యవస్థ ఏ విధంగా ఉండాలో, పౌర సమాజం గొంతు ఎంత బలంగా ఉండాలో కూడా చెప్పింది. ఎటువంటి భయాలూ, ఒత్తిళ్ళు లేకుండా సామాజిక కార్యకర్తలు స్వేచ్ఛగా మాట్లాడగలిగే వాతావరణం ఉండాలంటున్నది. ప్రభుత్వాలతో పాటు, పారిశ్రామిక సంస్థలు కూడా పూర్తి పారదర్శకంగా ఉంటూ, సాధ్యమైనంత సమాచారాన్ని పౌర సమాజంతో పంచుకొనే ఏర్పాట్లు జరిగినప్పుడే అవినీతి తగ్గుతుందని ఈ సంస్థ చెబుతున్నది. రాజకీయపక్షాలకు అందే విరాళాలు కూడా పారదర్శకంగా ఉండాలంటున్నది. ఈ నివేదికలో భారతదేశం ర్యాంకును అటుంచితే, మార్కుల విషయంలో అది గత ఐదేళ్ళుగా మెరుగుపడుతున్న వాస్తవాన్ని గుర్తించకతప్పదు. 2012లో 36 మార్కులనుంచి ఇప్పటివరకూ నాలుగు మార్కులు పెంచుకోగలిగింది. ఈ మెరుగుదల సంతోషించవలసిందే అయినప్పటికీ, అవినీతిపై పోరాటం నినాదంగానే మిగిలింది తప్ప క్షేత్రస్థాయిలో సాగడం లేదన్న వాస్తవాన్ని గుర్తించడం ముఖ్యం. అన్నిరంగాల్లోనూ లోతుగా వేళ్ళూనుకొనివున్న అవినీతిని ప్రక్షాళించడం అందమైన మాటలు, అద్భుతమైన నినాదాలతో సాధ్యం కాదు. ఈ నివేదిక ఇచ్చిన సూచనలను, సలహాలను పరిగణనలోకి తీసుకుంటూ, సమూలమైన మార్పుచేర్పులకు నడుం బిగించవలసిన అవసరం ఉన్నది.

కరపత్రం

అనాథ రైతు కుటుంబాలతో ఆత్మీయ సమావేశం

కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ (సిసిసి) ఆధ్వర్యంలో 'రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలతో ఆత్మీయ సమావేశం' ఫిబ్రవరి 25 ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు తెలుగు యూనివర్శిటీ ఆడిటోరియం, నాంపల్లి, హైదరాబాద్‌లో జరుగుతుంది. పొత్తూరి వెంకటేశ్వరరావు, రమ మెల్కొటే, బెజవాడ విల్సన్, భాషా సింగ్, సుజాత సూరేపల్లి, శ్రీనివాస్ రణబోతు, మల్లిఖార్జున, యాంకర్ ఝాన్సీ, కె.ఆర్. వేణుగోపాల్, కిరణ్ విస్సా, ఆశాలత, జీవన్ కుమార్ తదితరులు పాల్గొంటారు.

– కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రత్యేక హోదా ఎవరి కోసం? అన్న అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రౌండ్‌టేబుల్ సమావేశం ఫిబ్రవరి 25 ఆదివారం విజయవాడలో జరుగుతుంది. స్వాతంత్ర్య సమరయోధుల భవనం, బందరు లాకుల వద్ద ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సభలో వివిధ పార్టీల, సంఘాల నాయకులు పాల్గొంటారు. వివరాలకు: 9849856568.

– వై.కె

కరుణామూర్తి బిల్లీ గ్రాహం

"నేను భారతదేశాన్ని అనేక సార్లు పర్యటించాను. నాకు భారతదేశం అన్నా భారత ప్రజలన్నా చాలా ప్రేమ. ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో 1977 ఉప్పెన కారణంగా జరిగిన భీకర విధ్వంసం నా మనసును కలచి వేసింది. వెంటనే వెళ్ళి ఉప్పెన ప్రాంతాల్ని సందర్శించాను. నా జీవితంలో మరచిపోలేని భయంకర విధ్వంసం అది. ఇంత జరిగినా కృంగిపోకుండా అక్కడ నిలిచిన బాధితులతో నేను మాట్లాడినప్పుడు వాళ్ళు ప్రదర్శించిన మనోధైర్యం నన్ను చాలా ప్రభావితుణ్ణి చేసింది. వాళ్లు ఆ నేలమీదే అక్కడే తమజీవితాలను పునర్నిర్మించుకోవాలని కోరుకున్నారు. ఇంతటి మనో నిబ్బరాన్ని నేనెక్కడా చూడలేదు," అన్నారు ప్రపంచ ప్రఖ్యాత క్రీస్తుసందేశ ప్రచారకుడు బిల్లీ గ్రాహం. నలభై యేళ్ల క్రితం దివిసీమ ఉప్పెన జనజీవితాన్ని ఛిన్నాభిన్నం చేసిన దృశ్యాల్ని స్వయంగా దివిసీమకు వచ్చి సందర్శించి, బైట ప్రపంచానికి తెలియజేసి, దివిసీమ పునర్నిర్మాణానికి ప్రపంచవ్యాప్తంగా సాయం అందటానికి ప్రథమ కారకుడు బిల్లీగ్రాహం. "నేను అమెరికా తిరిగి వెళ్లాక ఆ విధ్వంసానికి సంబంధించిన దృశ్యాల్ని చూపించి, బాధితులు పడ్తున్న అవస్థల్ని అమెరికన్ క్రైస్తవ సమాజానికి వివరించాను. వేలాది అమెరికన్ దాతల కారణంగానే 'బిల్లీ గ్రాహం నగర్ నిర్మాణం' అనే కల నెరవేరింది. మన స్నేహానురాగాల్లో వాళ్లంతా భాగస్వాములయ్యారు. సంతోషకరమైన ఈరోజున అలసట ఎరుగకుండా కృషిచేసి విజయాన్ని సాధించిన మీ అందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నిర్మాణ సారథ్యం వహించిన కమిటీ వారికి నా అభివాదాలు" అని బిల్లీ గ్రాహం తన సందేశంలో పేర్కొన్నారు.

దివిసీమ ఉప్పెన సమయంలో రెవ. డా.సిహెచ్ దేవానందరావుగారు రాష్ట్ర పర్యాటక, క్రీడల, గ్రంథాలయ శాఖామాత్యులుగా ఉండేవారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న మా నాన్నగారు, దేవానందరావుగారూ మంచి సన్నిహితులు. ఆయన క్రీస్తు సువార్త ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కూడా!

1977 డిసెంబర్ తొలి రోజుల్లో ఫిలిప్పైన్స్ నుంచి ఇండియా వచ్చిన బిల్లీని దివిసీమ ఉప్పెన బాధితులను ఆదుకోవాలని రాష్ట్రపతి కోరారు. బిల్లీ వెంటనే హైదరాబాద్ వచ్చారు. ముఖ్యమంత్రి సహకారంతో డిసెంబర్ 8న భారతీయ వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో బిల్ గ్రాహం బృందాన్ని గన్నవరం విమానాశ్రయానికి తోడ్కొని వచ్చారు. అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో దివిసీమ ఉప్పెన ప్రభావిత ప్రాంతాల సందర్శనకు తీసుకువెళ్లారు. మా నాన్నగారు బిల్ గ్రాహం బృందానికి స్వాగతం పలికారు. బిల్ గ్రాహం గారితో పాటుగా రెవ.డా.వాల్టర్ స్మిత్, ఇంకా అనేకమంది ఫోటోగ్రాఫర్లు, ఫిల్మ్ మేకర్లు, విదేశీ ఛానళ్ల వాళ్లూ ఉన్నారు. నిజానికి గ్రాహంగారి వెంటవచ్చిన ఈ బృందం తీసిన చిత్రాలే దివిసీమ ఉప్పెన కలిగించిన బీభత్సాన్ని బయట ప్రపంచానికి తెలియచేశాయి. మా నాన్నగారు అన్నింటికన్నా ఎక్కువగా దెబ్బతిన్న సొర్లగొంది, గొల్లపాలెం గ్రామాలకు గ్రాహం బృందాన్ని తీసుకువెళ్లారు. గ్రాహం అక్కడి ప్రజల్ని అక్కున చేర్చుకుని ఓదార్చారు. వాళ్ల చెప్పుకున్నదంతా శ్రద్ధగా విన్నారు. అప్పటికీ వందలాది మృతకళేబరాల్ని ఇంకా తొలగిస్తూనే ఉన్నారు. ఆ



మా నాన్నగారు బిల్లీ గ్రాహంతో మాట్లాడుతూ, "మా తెలుగు భాషలో గ్రామ్ అంటే ఊరు. మీరు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోండి గ్రాహమ్ గారూ, ఆ గ్రామాన్ని మీ పేరుతో బిల్లీ గ్రాహమ్ నగర్ అని పిలుచుకుంటాం," అన్నారు. ఆ ప్రతిపాదనకు గ్రాహం వెంటనే సానుకూలంగా ప్రతిస్పందిస్తూ గణపేశ్వరం, ఇసుకరేవు మాలపల్లి గ్రామాలను దత్తత తీసుకున్నారు

శవాల మధ్యనుండి, శిథిలాల మధ్యనుండి ఆయన ఆ ప్రాంతాన్నంతా పర్యవేక్షించారు. ఇక్కడ వీళ్లకు ఆరోగ్యదాయకమైన వసతులు కల్పించకపోతే మిగిలినవాళ్లు కూడా బతకలేరనే భావన ఆయనకు కలిగింది. తాను వ్యవస్థాపించిన 'బిల్లీ గ్రాహం ఇవాంజెలిస్టిక్ అసోసియేషన్' అత్యవసర ప్రపంచ నిధి నుండి లక్ష డాలర్ల తక్షణ సహాయాన్ని ప్రకటించారు. స్థానిక క్రైస్తవ సంఘాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ నిధిని వెచ్చిస్తాయని ప్రకటించారు. ఇందు కోసం ఆర్చిబిషప్ డా. ఎస్ అరులప్పగారు, మంత్రి డా. సిహెచ్. దేవానందరావుగారు, మా నాన్నగారు వీళ్లతో ఒక కమిటీని అప్పటికప్పుడు ఏర్పరచారు.

మా నాన్నగారు బిల్లీ గ్రాహంగారితో మాట్లాడుతూ, "మా తెలుగు భాషలో గ్రామ్ అంటే ఊరు. మీరు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోండి గ్రాహమ్ గారూ, ఆ గ్రామాన్ని మీ పేరుతో 'బిల్లీ గ్రాహమ్ నగర్ అని పిలుచుకుంటాం" అన్నారు. ఆ ప్రతిపాదనకు వెంటనే సానుకూలంగా ప్రతిస్పందించారు గ్రాహం. గణపేశ్వరం, ఇసుకరేవు మాలపల్లి గ్రామాలను దత్తత తీసుకున్నారు. ఇళ్ల నిర్మాణం నిమిత్తం తక్షణం ఇంటికి 10,000 రూపాయల చొప్పున 20 ఇళ్ల నిర్మాణం కోసం 2 లక్షల రూపాయల నిధిని, తుపాను పీడిత ప్రాంతాల్లో దెబ్బతిన్న 20 చర్చిల రిపేరు నిమిత్తం 2 లక్షల రూపాయల్ని అందించారు. 285 ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కమిటీ వారు నిర్ణయించారు. ముఖ్యమంత్రి ప్రతి ఇంటి నిర్మాణానికి 2,500 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇవ్వటానికి అంగీకరించారు. గత లబ్ధిదారులైన బాధితులు శ్రమదానం ద్వారా మిగతా ఖర్చును పూడ్చటానికి అంగీకరించారు. 'బిల్ గ్రాహం నగర్'కు ఆర్చిబిషప్ డా. అరులప్పగారు 1978, ఏప్రియల్ 21వ తేదీన శంకుస్థాపన చేశారు. నాలుగు నెలల కాలంలోనే ఏప్రియల్ 21 నాటికి 40 ఇళ్లు పూర్తయ్యాయి.

యాభై యేళ్ళపాటు మత ప్రచారకుడిగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన వ్యక్తి బిల్లీ గ్రాహం. ఐసన్ హోవర్, జాన్సన్ నిక్సన్‌ల నుంచి బరాక్ ఒబామా వరకూ దాదాపు 12మంది అమెరికన్ అధ్యక్షులకు ఆయన అత్యంత సన్నిహితుడు కూడా! మార్టిన్ లూధర్ కింగ్ జూనియర్‌ని అరెస్టు చేసినప్పుడు ఆయన బెయిల్ ఇప్పించి విడిపించాడు.

బిల్లీ గ్రాహం తన ఆత్మకథని 'జస్ట్ వాట్ ఐ యామ్' పేరుతో వ్రాసుకున్నారు. అదొక శ్రమజీవుని అధికారపత్రం లాంటిది. బిల్లీగ్రాహం 1950లో దైవప్రచార సంస్థను బిల్లీ గ్రాహం ఇవాంజెలిస్టిక్ అసోసియేషన్ పేరిట వ్యవస్థాపించాడు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని టెలివిజన్, రేడియోలాంటి ప్రసార సాధనాల ద్వారా క్రైస్తవ సువార్త ప్రచారం చేసిన వారిలో బిల్ గ్రాహం అగ్రగణ్యుడు. టెలివాంజెలిస్ట్‌గా వీరికి గొప్ప పేరు. 1960లకే ఆయన ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల జాబితాలో ఉన్నారు. అమెరికా అధ్యక్షులకు ఆధ్యాత్మిక సలహాదారుగా, అనేక అంతర్జాతీయ అంశాలు ముఖ్యంగా యుద్ధాలు, ప్రపంచ శాంతి, జాతి వివక్షలు, సామాజిక ఉన్నతి లాంటి అంశాల మీద ఆయన మాటకు విలువ ఉండేది. నిజానికి గ్రాహంగారు ప్రెసిడెంట్ నిక్సన్‌తో స్నేహం కారణంగా రిపబ్లికన్ పార్టీలో సభ్యుడుగా చేరారు. కానీ, 'క్రీస్తుకు రాజకీయ పార్టీ లేదు' అంటూ సున్నితంగా రాజకీయ అంశాలను తిరస్కరిస్తూ వాటికి దూరంగా ఉండేవారు. 2010 తరువాత వృద్ధాప్యం కారణంగా ప్రజా జీవితంలోంచి విరమించుకుని విశ్రాంతి తీసుకోసాగారు. క్రీస్తు సందేశ వ్యాప్తి కోసం ఆయన నెలకొల్పిన సంస్థకు ఆయన కుమారుడు నేతృత్వంలో క్రీస్తుసేవలు కొనసాగుతూనే ఉన్నాయి. కరుణామూర్తిగా, శాంతిదూతగా బిల్లీ గ్రాహం సేవలు చిరస్మరణీయం.

ఒక ఇవాంజలిస్టుగా, ఆధ్యాత్మిక సలహాదారుగా క్రైస్తవమతానికి, సమస్త మానవాళికీ అనుపమానమైన సేవలందించిన బిల్లీగ్రాహంగారు తన 99వ యేట 2018 ఫిబ్రవరి 21న కీర్తి శేషులయ్యారు.

■ డా. మండలి బుద్ధప్రసాద్
ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి

కాలం కాలరాయని క్రౌర్యం



కంచికచర్ల హరిజన యువకుని హత్యపై రాజ్యసభలో ఆగ్రహావేశం
యిలాంటి ఉదంతాలపై సమగ్ర దర్యాప్తు జరగాలని హరిజన సభ్యుల డిమాండ్



దేశవ్యాప్తంగా ప్రతిరోజూ ఏదో ఒక చోట దళితులు అవమానాలకు, హింసకూ గురవుతూనే ఉన్నారు. యాభై సంవత్సరాల క్రితం విజయవాడ సమీపంలోని కంచికచర్ల గ్రామంలో దళిత యువకుడు ఆరుకట్ల కోటేశ్వరరావు సజీవ దహనానికి గురైన సంఘటనను చరిత్రలో రికార్డు చేయాలి. ఆ సంఘటనపై పెల్లుబికిన నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి యువత స్వీకరించాలి.

ఒక వైపు నక్సల్బరీ ఉద్యమం బెంగాల్‌లో జీవం పోసుకుంటోంది. మరోవైపు శ్రీకాకుళంలో దాని ప్రకంపనలు కనబడసాగాయి. తెలుగునాట నక్సలైట్ ఉద్యమం వేళ్ళూనుకోవడానికీ, ఆ తర్వాత దళితులు అందులో ఎక్కువగా భాగస్వామ్యం కావడానికీ ప్రధాన కారణం కృష్ణాజిల్లా 'కంచికచర్ల'లో జరిగిన సంఘటన. దొంగతనం చేశాడనే ఆరోపణతో గుంజకు కట్టేసి 'కోటేశు' అనే దళితుణ్ణి సజీవంగా దహనం చేసిన దారుణ ఘటన అది. ఈ ఉదంతం పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించింది. రాజ్యసభ, లోక్‌సభల్లో సభ్యులు ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, హోంమంత్రి చవాన్‌లు సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని ఉభయ సభల్లో హామీ ఇచ్చారు. అనంతరం కేంద్రమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ కంచికచర్లను సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వ్యక్తిగతంగానూ, ప్రభుత్వపరంగానూ ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దళితుడైన కంచికచర్ల (ఆరుకట్ల) కోటేశ్వరరావుని ఇత్తడి చెంబు, వంట సామాగ్రి దొంగతనం చేశాడనే నేరం మోపి గ్రామస్థులంతా కలిసి చెట్టుకు కట్టేసి సజీవ దహనం చేసినారు. ఈ సంఘటన 1968 ఫిబ్రవరి 24న జరిగింది. విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోటేశు ఫిబ్రవరి 26న చనిపోయిండు. 'దిగంబర కవులు' ప్రచురించిన తమ చివరి, మూడో సంపుటాన్ని 'అగ్రకుల దురహంకారా'నికి బలయిన కంచికచర్ల కోటేశుకు అంకితమిచ్చినారు. "ఈ దేశంలో ఇరవయ్యేళ్ళ స్వాతంత్ర్యంలో భయంకరంగా విజృంభించిన కుల మత దురహంకారానికి, ధనమదంతో యథేచ్ఛగా ప్రజాస్వామ్యాన్ని వాడుకుంటున్న గూండాయిజానికి, సినిమా రొంపిలో ఈదులాడుతున్న యువ తరం బలహీనతకి, స్తోత్రపాఠాల కుడితిలో పడిపోయిన పత్రికాలోకం పడుపు జీవనానికి, అతీత జీవనానికి తప్పించుకు బతుకుతున్న మేధావుల అనాసక్తతకి, నాయకుల ఊసరవెల్లి ఆదర్శాలకి, పదవీ వ్యాపారాలకి, నేటి ఈ కుష్ఠు వ్యవస్థకి క్రూరంగా బలైన 'కంచికచెర్ల కోటేశు స్మృతిలో'" అని అంకితంలో పేర్కొన్నారు.

కోటేశ్వరరావు సొంతూరు కంచికచర్లకు సమీపంలోని పరిటాల. ఈయన తండ్రి అక్కడికి సమీపంలోని ఏటూరు నుంచి వచ్చి స్థిరపడ్డాడు. 1968 జనవరిలో తండ్రి చనిపోవడంతో కుటుంబ భారం కోటేశ్వరరావుపై పడింది. 20 ఏండ్ల వయసులో కోటేశు కంచికచర్లలోని నన్నపనేని ఆదెమ్మ దగ్గర గేదెలకు మేత వేయడానికి, కొట్టం ఊడ్వడానికి, పాలు పితకడానికి జీతం కుదిరాడు. రోజూ రెండు పూటలా పాలు పితికి అదే ఊరిలోని 'గంటాల' హోటల్‌లో పోసే పనిచేసేవాడు. ఒక మాదిగాయిన ఇట్లా కలుపుగోలుగా ఉండడం అగ్రకులాల వాండ్లు జీర్ణించుకోలేక పోయారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం బాగాలేక పోవడంతో 1968 ఫిబ్రవరి 16న ఆదెమ్మకు చెప్పి సొంతూరు పరిటాలకు వెళ్ళిండు. అనారోగ్యంతో అక్కడే వారం రోజులుండి, ఆరోగ్యం మెరుగు పడకపోయినప్పటికీ యజమానురాలు తిడుతుందనే భయంతో తన ఊరి నుంచి వచ్చేసిండు. అయితే వచ్చి రావడంతోనే ఆదెమ్మ 'ఇన్ని రోజులు ఎక్కడికెళ్ళినావ్' అని కోటేశుని తిట్టడం ప్రారంభించింది. అదే సమయంలో నన్నపనేని వెంకటేశ్వరరావు పాల చెంబు పోయిందని చెబుతూ, ఆ నేరాన్ని కోటేశు మీద మోపిండు. అంతేగాదు చెంబుని గంటాల హోటల్‌లో అమ్మేసి భోజనం చేసిండని ఆరోపించినారు. చెంబు విషయం తనకేమీ తెలియదని కోటేశు ఎంత చెబుతున్నా వినిపించుకోకుండా ఆదెమ్మ కుటుంబ సభ్యులు, అదే గ్రామానికి చెందిన జొన్నలగడ్డ చిన్ని ఇంకా చెప్పాలంటే ఊరు ఊరంతా 'చెంబు ఎక్కడ పెట్టినావో/అమ్మినావో చెప్పు' అంటూ బెదిరించడం ప్రారంభించారు. కోటేశు తనకు ఏ పాపం తెలియదు అని ఎంత మొత్తుకున్నా వినిపించుకోలేదు. 'వీన్ని ఇలా కాదు చెట్టుకు కట్టేయండి' అని ఆదెమ్మ చెప్పడంతో కోటేశ్వరరావు కట్టేసిండు. రెండు రెక్కలు వెనక్కి విరిచి చెట్టుకు కట్టేసిండ్రు. జొన్నలగడ్డ చిన్ని కిరోసిన్ తీసుకొచ్చి కోటేశుపై గుమ్మరించిండు. జొన్నలగడ్డ మధు అనే వ్యక్తి అగ్గిపుల్లలు గీసి మీదెయ్యడం ప్రారంభించిండు. ఈ పుల్లలు గాలికి వెంటనే ఆరిపోతున్నాయి. మరోవైపు కోటేశు ఎంత మొత్తుకున్నా భూస్వాములెవరు పట్టించుకోలేదు. సానుభూతి చూపలేదు. అగ్గి పెట్టెలోని ఆఖరి పుల్లను జాగ్రత్తగా గీసి జొన్నలగడ్డ మధు కిరోసిన్‌తో తడిసిన కోటేశు మీద వేసిండు. అది భగ్గున అంటుకుంది. కొంచెం సేపటికి తాళ్ళు కాలిపోవడంతో కోటేశు గ్రామంలోని పిడికిటి వెంకటేశ్వరరావు క్లినిక్‌కు పరిగెత్తినా అక్కడెవరూ పట్టించుకోలేదు. ఆఖరికి పోలీసులు కోటేశుని మొదట నందిగామ ఆస్పత్రికి ఆ తర్వాత విజయవాడకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఫిబ్రవరి 26న మృతి చెందినాడు. అంతకన్నా ముందు నందిగామ పోలీసులకు ఒకవైపు కాలిన గాయాలతో బాధ పడుతూనే తనపై ఎవరెవరు దాడి చేసింది, దాడికి దారి తీసిన పరిస్థితులేవైనవీ తదితర వివరాలన్నీ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఈ సంఘటనను ప్రజల మధ్యకు తీసుకొచ్చి పోరాటం చేసింది పరిటాల గ్రామానికి చెందిన వేముల జార్జి. ఈయన అప్పటికే చదువుకున్న దళితుడు. టీచర్‌గా పనిచేసేవాడు. సంఘటన జరిగిన తర్వాత జార్జి చందాలు వసూలు చేసి ఆమ్నెస్టి ఇంటర్నేషనల్ సంస్థకు, ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి, కేంద్ర హోంమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ, తమకు న్యాయం చేయాలంటూ టెలిగ్రామ్‌లు పంపించాడు. ఆనాడు న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఈ వార్తను ప్రముఖంగా ప్రకటించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇదొక పెద్ద వార్తయింది. 'హరిజన ఐక్యవేదిక'ను ఒకటి ఏర్పాటు చేసి దాని తరఫున కొన్ని కార్యక్రమాలు నిర్వహించాడు. కాసు బ్రహ్మానందరెడ్డి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించినాడు. బహుశా దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రధానమంత్రి, దేశ హోంమంత్రి, ప్రతిపక్ష నాయకులు అందరూ ఈ సంఘటనను ఖండించడమే గాకుండా, బాధ్యుల్ని అరెస్టుచేసి కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామని లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కోటేశు తల్లిదండ్రులు శేషమ్మ, ఆరుకట్ల పున్నయ్య. కొడుకులు కోటేశు, నరసింహం, కుమార్తె రోజామణి వారి సంతానం. తండ్రి చనిపోయిన తర్వాత ఇంటికి పెద్దవాడయిన కోటేశుపై కుటుంబ భారం పడింది. జీవిక కోసం కంచికచర్లలోని నన్నపనేని ఆదెమ్మ దగ్గర జీతానికి కుదురుకున్నాడు. కంచికచర్లలోనే ఈ దారుణ ఘటన చోటుచేసుకున్నది. తల్లి కండ్లముందటనే ఊరందరూ చూస్తుండగానే జరిగిన ఈ సంఘటనపై ఆనాటి పత్రికలు రిపోర్టు చేయలేదు. అయితే ఈ విషయం పార్లమెంటులో చర్చనీయాంశం కావడంతో అనివార్యంగా వాటిని రిపోర్టు చేసినాయి. పార్లమెంటులో హోంమంత్రి వై.వి.చవాన్ చేసిన ప్రకటనను ఆనాడు దాదాపు అన్ని పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. వాటిలో ఇలా ఉన్నది: "'కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామస్థులు, గత ఫిబ్రవరి నెలలో ఒక హరిజన కుర్రవాడు, కొన్ని ఇత్తడి పాత్రలు దొంగిలించాడని అతన్ని ఒక గుంజకు కట్టి, కొట్టి బట్టలకు నిప్పుపెట్టి అతని మృతికి దారితీసిన సంఘటన అతివిషాదకరమైనది. సిగ్గు చేటైనది, కిరాతకమైనది' అని రాజ్యసభ సభ్యులు తీవ్రమైన ఆగ్రహ విస్ఫులింగాలు విరజిమ్మారు. ఈ సంఘటనపై తీవ్రమైన దర్యాప్తు జరపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తాను గట్టిగా చెప్పగలనని స్వయంగా తాను ఈ విషయాన్ని పరిశీలించగలనని హోం మంత్రి చవాన్ ఆగ్రహపూరితులైన సభ్యులకు హామీ ఇచ్చారు.

"శ్రీ కోట పున్నయ్య స్వల్ప వ్యవధి ప్రశ్నకు చవాన్ సమాధానమిస్తూ 'కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామస్థులు ఒక హరిజన కుర్రవాణ్ణి ఇత్తడి పాత్రలు దొంగిలించాడని పట్టుకున్నారు. అతడు ఆ ఇత్తడి పాత్రలు అమ్మిన హోటల్‌కు ఇతన్ని తీసుకువెళ్ళి ఆపాత్రలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత గ్రామస్తులు ఆ కుర్రవాణ్ణి ఒక పందిరి వద్దకు తీసుకెళ్ళి అతన్ని పందిరి గుంజకు కట్టి కొట్టారు. అతని కట్టుబట్టలకు నిప్పుపెట్టడం వల్ల అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆ తరువాత ఆ హరిజన బాలుడు పోలీసుస్టేషన్‌కు వెళ్ళి ఈ అన్యాయాన్ని గురించి ఫిర్యాదు చేశాడు. పోలీసులు 320 ఐపిసి క్రింద కేసు నమోదు చేసుకొని అతన్ని నందిగామ ఆస్పత్రికి పంపించారు. అక్కడి నుంచి అతన్ని చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ఫిబ్రవరి 26న ఆ హరిజన కుర్రవాడు మరణించాడు. ఈ ఘోరానికి పాల్పడ్డ గ్రామస్థులు తప్పించుకుని తిరుగుతున్నారు. వారి పత్తా దొరకలేదు. వారిని పట్టుకోడానికి తీవ్రమైన గాలింపు జరుగుతున్నది' అని ప్రకటించాడు."

లోక్‌సభలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మాట్లాడుతూ "అత్యంత దారుణమైన సంఘటన, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. నిందితులను తొందరలోనే పట్టుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని" ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మాయని ఈ గాయానికి 50 ఏండ్లు నిండాయి. ఇప్పటికీ దేశమంతటా రోజూ ఏదో ఒక చోట దళితులు అవహేళనకు, హింసకు గురవుతూనే ఉన్నారు. ఈ సందర్భంగా 50 ఏండ్లక్రితం సంఘటనలను చరిత్రలో రికార్డు చేయాల్సిన అవసరమున్నది. ఆనాటి పోరాట పటిమ ఈనాటి తరానికి స్ఫూర్తిగా నిలవాలి.

■ సంగిశెట్టి శ్రీనివాస్

(కంచికచర్ల కోటేశు సజీవ దహనం ఫిబ్రవరి 24, మరణం ఫిబ్రవరి 26, 1968)

వాళ్ళు 'చరిత్ర'లో కలుస్తున్నారు

అప్పటికప్పుడు కనిపించక పోవచ్చు గాని, చరిత్ర కదలికలు మనల్ని వెన్నంటే వుంటాయి. ఉత్తర సర్కార్ జిల్లాలు అయిన చికాకోల్, రాజమండ్రి, ఎల్లూర్, కొండపల్లి, గుంటూరు ప్రాంతాలు నిజాం పాలన నుంచి 1823 నాటికి బ్రిటిష్ ప్రభుత్వ అధీనంలోకి వచ్చాయి. ఇది జరిగిన 30 ఏళ్లకు 1853లో రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల మొదలయింది. అక్కణ్ణించి 1860– విశాఖపట్టణంలో ఏ.వి.ఎన్. కాలేజి, 1864– మచిలీపట్టణంలో నోబుల్ కాలేజి, 1879– విజయనగరం ఎం.ఆర్. కాలేజి, 1884– కాకినాడ పి.ఆర్ కాలేజి, 1885– గుంటూరులో ఏ.సి. కాలేజి, 1910– బందరు జాతీయ కళాశాల... ఇలా బ్రిటిష్ పాలన మొదలయిన నలభై ఏళ్ల కాలంలో ఇవి ఈ జిల్లాలను తీవ్రంగా ప్రభావితం చేసాయి. ఈ విద్యాసంస్థల విద్యార్థులు తదనంతర కాలంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమానికి నాయకులయ్యారు! ఇక దేశానికి స్వాతంత్ర్యం వస్తున్న దశలో ఈ విద్యా సంస్థల విస్తరణ కొత్త పట్టణాలకు పాకింది. 1930– గుంటూరు హిందు కాలేజి, 1937– బెజవాడ ఎస్.ఆర్.ఆర్. & సి. వి. ఆర్. కాలేజి, 1945– భీమవరం డి.ఎన్.ఆర్. కాలేజి, 1953– ఆంధ్ర లయోలా కళాశాల, 1958– గుడివాడ ఎ.ఎన్.ఆర్. కాలేజి ఇలా ఇదొక వరస. అయితే 1852లో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి నది మీద బ్యారేజ్ కట్టడం పూర్తి అయిన మరుసటి ఏడు రాజమండ్రి లో ఆర్ట్సు కాలేజి మొదలు అయింది. ఈ రెండింటినీ కలిపి చూస్తే తప్ప 'డెవలప్ మెంట్ డైనమిక్స్' ఎలావుంటాయి అనేది మనకు ఎప్పటికీ అర్థం కాదు. అయినా కోస్తాంధ్రలో జాతీయ ఉద్యమ తీవ్రత 1947 తర్వాత దాని పరిధులు దాటి వామపక్ష భావనల వైపుకు 1952 నాటి మొదటి జనరల్ ఎన్నికల నాటికే మారింది. ఇంకా ఎక్కడో కాదు, కాకినాడ ఎం.పి గా (1952–57) చెలికాని వెంకట రామారావు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి ఎన్నికయ్యారు. అయితే అది అక్కడ ఆగలేదు, ఇక్కడి విద్యా సంస్థల్లోనూ ఆ ప్రతిఫలనాలు మొదలయ్యాయి.

ముందుగా అది మనకు 1951 నాటికి కావలిలో స్థాపించబడిన జవహర్ భారతి కళాశాలను చూసినప్పుడు అర్థమవుతుంది. తెలుగు నాట ప్రముఖ మార్క్సిస్టు మేధావులు కె.వి.రమణా రెడ్డి ఝ ('విరసం' వ్యవస్థాపకుల్లో ఒకరు) ప్రొ. వకుళాభరణం రామకృష్ణ వంటి విద్యావేత్తలకు ఇది తొలి కార్యక్షేత్రం అయింది. వీరి చొరవతో 1976 లో ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ మొదటి సభ కావలిలో జరిగింది. 'కాలానికి' ఒక సహజ లక్షణం వుంది, అన్ని విధాలా అనువై పదును మీద వున్న 'ప్రాంతాన్ని' విధిగా అది 'చరిత్ర' లో రికార్డు చేస్తుంది. అయితే ఈ రెండింటిలో కాలమా ప్రాంతమా ఏది ముందుగా పని మొదలు పెడుతుంది అనేది అస్పష్టం! బ్రిటిష్ పూనికతో ఆనాటి తొలి శ్రేణి విద్యా సంస్థలు ఇక్కడ కాలూనినప్పటికీ, సమయం వచ్చినప్పుడు అప్పటి విద్యార్థులు బ్రిటిష్ మీద తమ గళం ఎత్తడానికి ఏమాత్రం వెరవ లేదు. ఇక స్వాతంత్ర్యానంతరం వచ్చిన విద్యా సంస్థలు కొన్ని తమ విద్యార్థుల దృక్పథాల్లో ప్రగతిశీల భావనలు ప్రోది చేసాయి. ఆ ప్రభావంతో విద్యాధికులైన నాటి యువత రాజ్యాధికారాన్ని ప్రశ్నిస్తున్నా, ఆ సైద్ధాంతిక బోధనకు నాటి అధ్యాపకులు వెరవ లేదు సరికదా, జీవితకాలం వారు తమ నమ్మకాలకు నిబద్ధులై నిలిచారు. బలంగా పెరిగిన అటువంటి 'అంటు' మొక్క ఒకటి జవహర్ భారతి తర్వాత, మళ్ళీ ఇరవై ఏళ్లకు తిరిగి రాజమండ్రి –కాకినాడ సమీపాన రామచంద్రపురం అనే ఒక పెద్ద గ్రామంలో నాటబడింది.

అరవై దశకం నాటికి హరిత విప్లవ ప్రభావం మన రాష్ట్రంలో ఇంకా స్పష్టంగా చెప్పాలంటే కోస్తాంధ్రలో తన పరిధులు దాటి విస్తరించింది. చుట్టుపక్కల రాయవరం మునసబుగా పేరున్న సమితి ప్రసిడెంట్ ఉండవల్లి సత్యనారాయణమూర్తి స్థానిక కాంగ్రెస్ నాయకుడు అయినా ఆయనకు రాష్ట్ర స్థాయిలో పట్టు వుండేది. దాంతో 1966 నాటికి తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో అయన పేరుతోనే డిగ్రీ కళాశాల వచ్చింది. సైద్ధాంతికంగా భిన్నమైన నేపథ్యంతో వున్న ఇటువంటి నేలలో ఒక కొత్త 'అంటు' మొక్కను తెచ్చి నాటే అరుదయిన ప్రయోగానికి అప్పట్లో ఈ కళాశాల ఒక 'నర్సరీ' అయింది. ఇక దాన్ని కాపు కాచే తోటమాలి బాధ్యతను తలకెత్తుకున్న దార్శనికుడు డా. గరిగిపాటి రుద్రయ్య చౌదరి. అలా ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో 43 ఏళ్ళ క్రితం (1974) చరిత్ర బోధన అంశంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ వచ్చింది. అయితే అది తన 'టేకాఫ్' ఎంత బలమైనదో ఇక్కడ కాలూనిన మూడేళ్ళకే 1977 లో జరిగిన రెండవ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ తో నిరూపించింది. పచ్చని పొలాలు కాల్వలు అరటి తోటలు వాటి పక్క, కూర గాయలు పండ్ల బుట్టల్ని సైకిళ్లకు కట్టుకుని రోడ్ల మీద వరసగా పోయే సన్నకారు రైతులు ఒక వైపు. సాయం సమయాల్లో పి.జి. సెంటర్ లైబ్రరీ నుంచి ఊళ్ళోకి నడుచుకుంటే వెళ్ళే విద్యార్థుల కబుర్లలో వినబడే జె.ఎన్.యు, ప్రొ. రోమిలాథాపర్, ప్రొ. డి.డి. కోశాంబి వంటి పేర్లు మరొక వైపు! ఇప్పుడంటే డిల్లీ జె.ఎన్.యు. వేర్వేరు కారణాలతో వార్తల్లో వుంది గాని, 1969లో అది ఆరంభమైన పదేళ్ళకే అక్కడ చరిత్ర శాఖలో జరిగే మార్క్సిస్టు స్కూల్ చరిత్ర అధ్యయనం దాని ప్రతిఫలనాల పరిమళాల వ్యాప్తి దేశమంతా పాకేది. అయితే అప్పటికే దాన్ని ఆఘ్రాణించే స్థాయిలో ఇప్పటికి 38 ఏళ్ళ క్రితం నాటి రామచంద్రాపురం వి.ఎస్.ఎం. కాలేజి పి.జి. సెంటర్, ఇక్కడి విద్యార్థులు ఉండేవారు! విద్యార్థుల్లో ఎక్కువ గ్రామీణ నేపథ్యం, తెలుగు మీడియం నుంచి వచ్చిన వారే వుండే వారు. అయినా ఎమ్మే డిగ్రీ తోపాటు కష్టం అయినప్పటికీ 'చరిత్ర' ద్వారా సమాజాన్ని మార్క్సిస్టు దృక్పథంతో అధ్యయనం చేయడంలో ప్రాథమిక పాఠాలు ఇక్కడ విద్యార్థులకు అందేవి. కాకినాడలో శ్రీశ్రీ 70వ జయంతి అంటే, ఈ విద్యార్థులు అంతా అక్కడే వుండేవారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి పిఠాపురంలో కన్నుమూస్తే, మరుసటి రోజు ఇక్కడి సెమినార్ హాల్లో శ్రద్ధాంజలి సభ. అదొక 'డైనమిజం' అంతే. ఇదంతా సరే, చివరికి ఏమి మిగిలింది? పదేళ్ళ క్రితం 'చరిత్ర' చదివే వారు లేక ఈ విభాగం మూతపడింది.

వి.ఎస్.ఎమ్ కాలేజీ పి.జి.సెంటర్‌లో గడచిన నలభై ఏళ్లలో చరిత్రలో పట్టభద్రులయిన వారు పాతిక మందికి పైగా రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికీ చరిత్ర బోధిస్తున్నారు. గత ఇరవైఏళ్ళుగా సామాజిక శాస్త్రాల అధ్యయనం కొడిగట్టిన దీపం అవుతున్నప్పుడు, నిబ్బరంగా దీపదారుల్లా నిలిచిన వారు వీరిలో వున్నారు. దేశం తిరిగి సామాజిక శాస్త్రాల వైపు చూస్తున్న తరుణంలో, వీరిలో కొద్ది మంది ఇంకా చరిత్ర బోధిస్తున్నారు.

అయితే 'చరిత్ర' కదలికలు మనల్ని వెన్నంటే ఉంటాయి. హరిత విప్లవ వైభవం తర్వాత 80వ దశకంలో ముఖ్యమంత్రిగా వచ్చిన ఎన్టీఆర్ కరణం మునసబు వ్యవస్థను రద్దు చేసారు! ఇక గడచిన నలభై ఏళ్లలో ఇక్కడ చరిత్రలో పట్టభద్రులయినవారు పాతిక మందికి పైగా రాష్ట్రంలోని వివిధ విద్యాలయాల్లో ఇప్పటికీ చరిత్ర బోధిస్తున్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణల తర్వాత గడచిన 20ఏళ్లుగా సామాజిక శాస్త్రాల అధ్యయనం కొడిగట్టిన దీపం అవుతున్నప్పుడు, ఇక్కడ తమ చరిత్రతో నిబ్బరంగా దీపదారుల్లా నిలిచిన వారు వీరిలో వున్నారు. వీరిలో కొందరు కన్నుమూయగా, కొందరు పదవీ విరమణ చేస్తుంటే, దేశం తిరిగి సామాజిక శాస్త్రాల వైపు చూస్తున్న తరుణంలో, వీరిలో కొద్ది మంది ఇంకా చరిత్ర బోధిస్తున్నారు. ఇక 'చరిత్ర' అధ్యాపకులుగా వుంటూ వివిధ రంగాల్లో రాణిస్తున్నవారు: ప్రొ. అట్లూరి మురళి (హైదరాబాద్ సెంట్రల్ యునివర్సిటీ), అదృష్ట దీపక్ (కవి – సినీ గేయ రచయిత), కొప్పర్తి (కవిత్వం చరిత్ర రచన) భవానీప్రసాద్ (ఆధ్యాత్మికరంగం), వీరు కాకుండా ఐ. ప్రకాష్ కుమార్ (పరిపాలన రంగం)౭ అరుణ (సామాజిక రాజకీయ రంగం) సురేంద్రనాథ్ బాబా (బాలల సంరక్షణ), ఇంకా ఈ వ్యాస రచయిత వీరిలో కొందరు. అయితే తను నాటిన 'అంటు' మొక్క పరిమళం ఎక్కడికి పోతుంది అన్నట్టుగా, 'ఆంధ్రప్రదేశ్ చరిత్ర' అంశంగా డా. రుద్రయ్య చౌదరి స్మారక ట్రస్టు ద్వారా స్మారక ఉపన్యాసం గడచిన ఇరవై మూడేళ్ళుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో ఇక్కడ జరుగుతూనే వుంది. ఈ సందర్భంగా ఇన్నేళ్ళ తర్వాత ఈ పి.జి. సెంటర్ పూర్వ చరిత్ర విభాగ పూర్వ విద్యార్థులు మళ్ళీ ఇక్కడ కలవడం – మరో చరిత్ర.

■ జాన్‌సన్ చోరగుడి

(తూ.గో. జిల్లా రామచంద్రపురంలో ఈ నెల 26న చరిత్ర పూర్వ విద్యార్థుల కలయిక సందర్భంగా)

ఫారం నెం.7
2013/30 చట్టం నెంలోని సెక్షన్ 19(1) మరియు రూలు(1)25 ప్రకారం
రూఢి ప్రకటన

ఆర్.సి.ఎ2/62972/2016

క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కృష్ణాజిల్లా మైలవరం మండలం చంద్రాల గ్రామములో గల 2469 చ.గ.ల భూమి ప్రజాహిత కార్యక్రమాల నిమిత్తం అనగా "నూజివీడు-మైలవరం రోడ్డు ను వెడల్పు చేసి బలపరుచుట కొరకు" అవసరమని అనుగుణమైన ప్రభుత్వముగా అధీకృతులైన కృష్ణాజిల్లా కలెక్టరు గారు భావించు చున్నందున, చట్టం సెక్షన్ 15 లోని 30/2013 ప్రకారము సదరు భూముల యందు ఆసక్తి గల వ్యక్తుల నుండి ఏ విధమైన అభ్యంతరములు రానందున చట్టం 30/2013 కేంద్ర చట్టం (30/2013లోని సెక్షన్ (19(1) ప్రకారము ఈ డిక్లరేషను చేయుచున్నారు.

దిగువ షెడ్యూలులో పేర్కొనిన 2469 చదరపు గజముల భూమి, చట్టం 2013/30 కేంద్ర చట్టం 2013/30 లోని సెక్షన్ (1)19) ప్రకారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్&బి డివిజన్, మైలవరం వారిచే ప్రజాహిత కార్యక్రమాలకు అనగా "నూజివీడు-మైలవరం రోడ్డును వెడల్పు చేసి బలపరుచుట కొరకు" అంతే మొత్తము కొద్ది ఎక్కువ లేక తక్కువ, భూమి అవసరమని కృష్ణాజిల్లా కలక్టరు గారు ధ్రువీకరించు చున్నారు.

షెడ్యూలు :

గ్రామము : **చంద్రాల** మండలము : **మైలవరం** జిల్లా : **కృష్ణా**

వ రు స నెం	సర్వేనెం/ సబ్ డివిజన్	మొత్తము విస్తీర్ణము (చ.గ.లలో)	సేకరించవలసిన విస్తీర్ణము (చ.గ.లలో)	ఆస్తి గల వ్యక్తుల పేర్లు మరియు చిరునామా	హద్దులు ఉత్తరము	తూర్పు	దక్షిణము	పడమర	చెట్లు/కట్టడములు ఏవైనా
1	244/1ఎ	72	36	చంద్రాల వెంకటేశ్వరరావు	245	244/1బి	244/2ఎ	245	ఆర్.సి.సి. భవనము
			36	బదుగు జనార్ధనరావు					ఆర్.సి.సి భవనము
2	244/2ఎ	96	96	దామెర వెంకటరావు	244/1ఎ	244/2బి	244/3ఎ	245	ఖాళీ స్థలము
3	244/3ఎ	48	42	ఈడ శివ శంకరరావు	244/2ఎ	244/3బి	244/4ఎ	245	పూరిల్లు
			6	ఈడ జానకమ్మ					ఖాళీ స్థలము
4	244/4ఎ	72	36	అరివేటి రాజేశ్వరరావు	244/3ఎ	244/4బి	249	245	ఆర్.సి.సి భవనము
			36	అరివేటి సాంబశివరావు					ఆర్.సి.సి భవనము
5	246/2బి	24	24	చంద్రాల వెంకటేశ్వరరావు	29	245	246/3బి	246/2ఎ	పూరిల్లు
6	246/3బి	48	12	బదుగు జనార్ధనరావు	246/2బి	245	247	246/3ఎ	పూరిల్లు
			36	ఈడ శ్రీనివాసరావు					ఖాళీ స్థలము
7	247/9 (గ్రామ కంఠం)	689	39	వాక బ్రహ్మారావు	246	245, 248	248	247/1	ఆర్.సి.సి భవనము
			34	మరగాని సత్యనారాయణ					ఖాళీ స్థలము
			24	మరగాని వెంకటేశ్వరరావు					ఆర్.సి.సి భవనము
			29	ఈడ శివ శంకర రావు					పూరిల్లు
			41	షేక్ అబ్దుల్ ఘని					ఆర్.సి.సి భవనము
			39	చంద్రాల వెంకటేశ్వరరావు					ఖాళీ స్థలము
			31	షేక్ అబ్దుల్ ఘని					మసీదు
			29	దద్దనాల రావు					ఖాళీ స్థలము
			59	పెండెం లక్ష్మీ మాణిక్యం					రేకుల షెడ్డు
			12	పరిమి నానారావు					రేకుల షెడ్డు
			20	నాగులూరి రాజులు					ఖాళీ స్థలము
			98	నాగులూరి వెంకటేశ్వరరావు					ప్రహరీ గోడ
			55	దద్దనాల వెంకటేశ్వరరావు					ఆర్.సి.సి భవనము
			12	జూలూరి సత్యనారాయణ					ఆర్.సి.సి భవనము
			118	సూరపరపు నాగభూషణం					ప్రహరీ గోడ
			49	పరమాత్ముని లలితమ్మ					ఖాళీ స్థలము ప్రహరీ గోడ
8	247/10 (గ్రామ కంఠం)	491	33	పొట్ల విజయలక్ష్మీ	247/1	250	251	247/1	ప్రహరీ గోడ
			23	అరివేటి నాగేశ్వరరావు మరియు అరివేటి వెంకటేశ్వరరావు					ఆర్.సి.సి భవనము
			10	అరివేటి సాంబశివ రావు మరియు అరివేటి శ్రీనివాస రావు					ఖాళీ స్థలము
			31	అరివేటి సాంబశివ రావు					ఆర్.సి.సి భవనము
			171	చిన్నం రామారావు					ప్రహరీ గోడ
			70	జూలూరి మురళి					ఖాళీ స్థలము ఆర్.సి.సి భవనము
			43	బొడ్డు బాబురావు					ఆర్.సి.సి భవనము
			34	బొడ్డు వేదాద్రి					పూరిల్లు
			55	బొడ్డు దమయంతి					పూరిల్లు
			21	చీదర్ల సత్యనారాయణ					ఆర్.సి.సి భవనము
9	249/4ఎ	48	48	కందుల వెంకటేశ్వరరావు	248	249/4బి	249/5ఎ	248	పూరిల్లు
10	249/5ఎ	12	12	చిలుముల హరి ప్రసాద్	249/4ఎ	249/5బి	249/6ఎ	250	ఆర్.సి.సి భవనము
11	249/6ఎ	12	12	రాయల సుధాకర్ రావు	249/5ఎ	249/6బి	249/8ఎ	250	ఆర్.సి.సి భవనము
12	249/8ఎ	36	36	రాయల ప్రసాద్	249/6ఎ	249/8బి	249/9ఎ	250	ఆర్.సి.సి భవనము ఆర్.సి.సి భవనము
13	249/9ఎ	24	14	రాయల విజయలక్ష్మీ	249/8ఎ	249/9బి	249/10ఎ	250	ఆర్.సి.సి భవనము
			10	రాయల వెంకటేశ్వరరావు					ఆర్.సి.సి భవనము
14	249/10ఎ	12	12	జొన్నలగడ్డ రాజబాబు	249/9ఎ	249/10బి	249/14	250	పూరిల్లు
15	249/13 (గ్రామ కంఠం)	387	36	పిల్లిబోయిన జమలయ్య	244	249/1	249/1	248	పెంకుటిల్లు
			46	బింగి వెంకటేశ్వరరావు					ఆర్.సి.సి భవనము
			6	బింగి రమణ					దారి
			48	బింగి గోపాల రావు					ఆర్.సి.సి భవనము
			63	సురనేని నాగ రాజు					ప్రహరీ గోడ మరియు టాయిలెట్లు
			21	షేక్ అజ్గర్ అలీ, షేక్ రఫూఫ్, షేక్ గౌస్ జానీ					పెంకుటిల్లు
			18	గౌరవరపు రామారావు					ఆర్.సి.సి భవనము
			18	గ్రంధసిరి సూరిబాబు					ఆర్.సి.సి భవనము
			44	జూలూరు చంద్రశేఖర రావు					ఆర్.సి.సి భవనము
			87	రాయల సత్యనారాయణ					ప్రహరీ గోడ
16	249/14 (గ్రామ కంఠం)	48	14	జొన్నలగడ్డ సదాశివరావు	249/10ఎ	249/1	233	250	ప్రహరీగోడ మరియు భవనము
			10	జొన్నలగడ్డ కాశేశ్వరరావు					ఆర్.సి.సి భవనము
			12	చిన్నం లక్ష్మణరావు					ఆర్.సి.సి భవనము
			12	కందుల నాగేశ్వరరావు					పూరిల్లు
17	252/2బి1	24	3	కోటినేని చలపతి రావు	252/2ఎ	252/1సి	252/2బి2	252/1సి	ఆర్.సి.సి భవనము ఖాళీ స్థలము
			4	కలవకొల్లు వెంకట రావు					ప్రహరీ గోడ
			17	బొడ్డు నాగేశ్వరరావు					ఆర్.సి.సి భవనము ఖాళీ స్థలము
18	252/9 (గ్రామ కంఠం)	60	26	రాయల గోపి	252/1ఎ	252/2బి1	252/1సి	256	ప్రహరీ గోడ
			8	కోటినేని చలపతి రావు					ఖాళీ స్థలము
			26	యండూరి సత్యనారాయణ					ఆర్.సి.సి భవనము
19	252/11 (గ్రామ కంఠం)	266	60	జూలూరి సత్యనారాయణ	251	253	252/7	251	ఖాళీ స్థలము
			17	జూలూరి సత్యనారాయణ					ఖాళీ స్థలము
			165	బొడ్డు లక్ష్మీ					పెంకుటిల్లు
			24	బొడ్డు వీర భద్రయ్య					మరుగుదొడ్డి
		మొత్తం	2469						

సబ్ కలెక్టరు మరియు భూసేకరణ అధికారి, విజయవాడ నందు సదరు భూముల ప్లాను ఉంచినందున పనిదినములలో కార్యాలయ వేళలందు పరిశీలించు కొనవచ్చును.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- కలెక్టరు, కృష్ణాజిల్లా

నూజివీడు - మైలవరం రోడ్ వెడల్పు చేయుటకు
కృష్ణాజిల్లా, మైలవరం మండలం, చంద్రాల గ్రామంలో ఆర్ & ఆర్ పథక సంగ్రాహ ప్రకటన

క్ర సం.	ప్రభావవితం అగు కుటుంబపెద్ద / తండ్రి పేరు లేదా భర్త పేరు / రేషన్ కార్డు నెం. / ఆధార్ కార్డు నెం., శ్రీ / శ్రీమతి	వృత్తి	స్ట్రక్చర్ యజమాని/ అతిక్రమణ- ఆక్రమణదారు/ కిరాయిదారు	CO/:5 - కట్టడము యొక్క వివరణ నివాసం / వ్యాపారం	CO/:6 - పూర్తిగా ప్రభావితం లేక పాక్షికం	PDF లేదా PAF	ప్రభావితం అగు కళాకారుడు / చిన్నవ్యాపారి స్వయం ఉపాధి (అవును / లేదు)
1	2	3	4	5	6	7	8
1	చంద్రాల వెంకటేశ్వరరావు, తండ్రి: సాయన్న, WAP061003100319, AD. No. 626097301204	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	హోటల్
2	నల్లమోతు ప్రభుదాసు,	వ్యాపారం	అద్దెదారు	వాణిజ్యం	--	PAF	టైలరింగ్ & బట్టల చిన్నవ్యాపారి
3	సీలం నాగమ్మ,	వ్యాపారం	అద్దెదారు	వాణిజ్యం	--	PAF	టైలరింగ్ & బట్టల చిన్నవ్యాపారి
4	దమెర వెంకటరావు, తండ్రి: స్వామి WAP061003100634 AD No. 293746455965	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (చికెన్ & కూరగాయల షాపు)
5	ఈడ శివశంకరరావు, తండ్రి: నారాయణ, PAP061003200163 AD. No. 927206244257	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి ఎరువులు
6	అరివేటి రాజేశ్వరరావు తండ్రి: కోటిలింగం	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (బట్టలషాపు)
7	అరివేటి సాంబశివరావు, తండ్రి: కోటిలింగం, WAP061003200107 785540019246	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (బట్టలషాపు)
8	బదుగు జనార్ధనరావు, తండ్రి: వెంకటేశ్వరరావు, AD.No. 387322456705	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	(హోటల్)
9	కందుల వెంకటేశ్వరరావు, తండ్రి:కనకయ్య WAP061003200069 AD. No. 488158985646	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	(హోటల్)
10	చిలుముల హరిప్రసాద్, తండ్రి: వెంకట నారాయణ, WAP061003200037 AD.No. 466617261996	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	వెల్డింగ్ షాపు
11	కొండూరు వెంకట నరేంద్ర కుమార్	వ్యాపారం	అద్దెదారు	వాణిజ్యం	--	PAF	(టీవి మెకానిక్ షాపు)
12	రాయల సుధాకరరావు రావు, తండ్రి: కృష్ణారావు, WAP0610032A0005 AD.No. 760396239360	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (బడ్డీషాపు)
13	రాయల ప్రసాదు, తండ్రి: పిచ్చయ్య PAP061003200431 AD.No. 932801054797	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్
14	రాయల విజయలక్ష్మీ, భర్త: పూర్ణచంద్రరావు RAP061003200496 AD.No. 302619196864	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	కూల్ డ్రింక్ & పాల షాపు
15	రాయల వెంకటేశ్వరరావు, తండ్రి: మధు సూదనరావు, WAP0610032A0019 AD.No. 302550366582	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
16	జొన్నలగడ్డ రాజబాబు, తండ్రి: కాశేశ్వరరావు, AD.No. 685570793973	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	బట్టలషాపు
17	రాయల గోపి, తండ్రి: ప్రసాదరావు AD.No. 470332574325	వ్యవసాయం	యజమాని	నివాసం	పాక్షికంగా	PAF	--
18	మందూరి సత్యనారాయణ, తండ్రి: కోటయ్య WAP061003100581 AD.No. 264424737098	వ్యవసాయం	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
19	కలవకొల్లు వెంకటరావు, తండ్రి: బాలకోటయ్య	వ్యవసాయ కూలి	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
20	బొడ్డు నాగేశ్వరరావు, తండ్రి: లక్ష్మయ్య WAP061003200411 AD.No. 353213764673	వ్యవసాయ కూలి	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
21	జూలూరి సత్యనారాయణ, తండ్రి: శివరామసుబ్బయ్య PAP061003200216 AD.No. 431874545890	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి ఐరన్ షాపు
22	బొడ్డు లక్ష్మి, భర్త: సాంబశివరావు WAP061003100235 AD.No. 725432888144	వ్యవసాయ కూలి	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
23	బొడ్డు వీరభద్రయ్య, తండ్రి: కృష్ణమూర్తి WAP0610032A0010 AD.No. 553577968688	వ్యవసాయ కూలి	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
24	వాకా బ్రహ్మారావు, తండ్రి: వెంకటేశ్వరరావు WAP0610032A0013 AD.No. 424512816771	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (ఫ్యాన్సీ & కూల్‌డ్రింక్ షాపు)
25	మారగాని వెంకటేశ్వరరావు, తండ్రి: సుబ్బయ్య, WAP0610032A	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (బడ్డీషాపు)
26	ఈడ శివశంకరరావు, తండ్రి: నారాయణ PAP061003200163 AD.No. 927206244257	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (హోటల్)
27	షేక్ అబ్దుల్ గని, తండ్రి: కరీమ్ సాహెబ్ WAP0610031A0041 AD.No. 792037055769	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (జనరల్ స్టోర్స్)
28	పెండెం లక్ష్మీమాణిక్యం, తండ్రి: సాంబశివరావు, WAP061003100401 AD.No. 817023077484	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (సైకిల్ షాపు)
29	పరిమి నానారావు, తండ్రి: నాగేశ్వరరావు	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	చిన్న వ్యాపారి (బడ్డీషాపు)
30	నాగులూరు వెంకటేశ్వరరావు, తండ్రి: మాధవరావు, WAP061802000842 AD.No. 374969737138	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
31	జబ్బావరపు రాంబాబు	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	ఫోటో స్టూడియో
32	దద్దనాల వెంకటేశ్వరరావు, తండ్రి: నర్సయ్య WAP061003100520 AD.No. 410020552052	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
33	గ్రంధి శివనాగేంద్రబాబు, తండ్రి: WAP061003200212 AD.No. 2081443382535	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	మందుల షాపు
34	దునకా పూర్ణచంద్రరావు	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	చిన్న వ్యాపారి (టెంట్‌హౌస్)
35	సురవరపు నాగభూషణం, తండ్రి: వెంకట లక్ష్మీనరసింహాచారి, AD.No. 831231909142	వ్యవసాయ కూలి	యజమాని	నివాసం	పాక్షికంగా	PAF	--
36	పరమాత్ముని లలితమ్మ, భర్త: (లేటు) వెంకట శివసుబ్బారావు	పెన్షనర్	యజమాని	నివాసం	పాక్షికంగా	PAF	--
37	ఊట్ల విజయలక్ష్మీ, తండ్రి: శ్రీమన్నారాయణ AD.No. 482434050744	పెన్షనర్	యజమాని	నివాసం	పాక్షికంగా	PAF	--
38	అరివేని నాగేశ్వరరావు, తండ్రి: కృష్ణయ్య WAP061003100376 AD.No. 280570390441	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	బడ్డీషాపు
39	అరివేని వెంకటేశ్వరరావు, తండ్రి: నాగేశ్వరరావు	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	కూల్‌డ్రింక్ షాపు
40	అరివేని సాంబశివరావు, తండ్రి: కృష్ణయ్య WAP0610031A0027 AD.No.945203064659	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	బట్టల షాపు
41	చిన్నం రామారావు, తండ్రి: సత్యనారాయణ	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	ఎరువుల షాపు
42	బొడ్డు బాబూరావు, తండ్రి: కృష్ణమూర్తి WAP0610032A006 234411762559	వ్యాపారం	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
43	బొడ్డు వేదాద్రి, తండ్రి: హనుమంతు WAP0610032A0071 AD.No. 863892563828	వ్యవసాయ కూలి	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
44	బొడ్డు దమయంతి, భర్త: లేటు వెంకటేశ్వరరావు, WAP0610032A0003 AD.No. 798481375715	వ్యాపారం	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
45	చీదిరాల సత్యనారాయణ, తండ్రి: శ్రీమన్నారాయణ, WAP061003100548 AD.No. 701839205009	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	టీ స్టాల్
46	పిల్లిబోయిన జమలయ్య, తండ్రి: ముకుంద WAP061003200267 AD.No. 297657002582	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	టైలర్ & బట్టల షాపు
47	బింగి వెంకటేశ్వరరావు, తండ్రి: రాములు PAP061003100668 AD.No. 258074557796	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	సైకిల్ షాపు
48	అంబటి కేశవరావు, తండ్రి:	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	ఫోటో స్టూడియో
49	బింగి గోపాలరావు, తండ్రి: సీతారామయ్య WAP061003200249 587505552805	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	టెంట్ హౌస్
50	సూరనేని నాగరాజు, తండ్రి: సత్యంబాబు	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
51	ఎ.వి. రామిరెడ్డి, AD.No. 753620225230	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	బడ్డీషాపు
52	సంబారు సాంబశివరావు	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	టైలర్ & బట్టల షాపు
53	రాయల వెంకటేశ్వరరావు, తండ్రి: కృష్ణారావు	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	పాలబూతు
54	షేక్ అజ్గర్ అలీ, తండ్రి: కరీం సాహెబ్ WAP061003100464	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	ఫ్యాన్సీ షాపు
55	షేక్ రఫూఫ్, తండ్రి: కరీం సాహెబ్ WAP061003200167 AD.No. 597299009481	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
56	షేక్ గౌస్ జానీ, తండ్రి: కరీం సాహెబ్,	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	ఫ్యాన్సీ షాపు
57	గౌరవరపు రామారావు, తండ్రి: జగన్నాధం WAP0610031A0031 AD.No. 227032115030	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	బట్టల షాపు
58	గ్రంధసిరి సూరిబాబు, తండ్రి: సుబ్బారావు WAP0610032A0008 AD.No. 708308780128	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
59	జూలూరు చంద్రశేఖరరావు, తండ్రి: శివరామ సుబ్బయ్య, PAP061003200449 AD.No. 621992619491	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	ఎరువుల షాపు
60	రాయల సత్యనారాయణ, తండ్రి: కృష్ణారావు WAP0610032A0011 AD.No. 223320929946	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	బడ్డీషాపు
61	జొన్నలగడ్డ కాశేశ్వరరావు, తండ్రి: శేషయ్య WAP0610032A002 AD.No. 432303663108	వ్యాపారం	యజమాని	నివాసం	పూర్తిగా	PDF	--
62	చిన్నం లక్ష్మణరావు, తండ్రి: సత్యనారాయణ WAP0610032A0031 AD.No. 384860746323	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	ఎరువుల షాపు
63	కందుల నాగేశ్వరరావు, తండ్రి: రామమూర్తి	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	PDF	జనరల్ స్టోర్స్
64	జూలూరి మురళి, తండ్రి: గురవయ్య	వ్యాపారం	యజమాని	వాణిజ్యం	పూర్తిగా	--	జనరల్ స్టోర్స్
65	చిట్యూరి శ్రీనివాసరావు	వ్యాపారం	అద్దెకు	వాణిజ్యం	--	PAF	హోటల్

గమనిక : 1. ప్రతిపాదిత సేకరణలో ఎలాంటి పశువుల షెడ్లు ప్రభావితం కాలేదు.
2. RFCTLARR చట్టం, 2013 లోని సెక్షన్ 16 (2) 1) ప్రకారం ప్రతిపాదిత భూమిలో ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ భవనాలు లేవు.
3. R&R పథకంలోని రూలు 22 (VIII) ప్రకారం ప్రభావిత నివాస ఏరియాలో నిరుద్యోగ యువత లేదు.
4. షెడ్యూలు తెగకి సంబంధించిన సాంప్రదాయ హక్కులకు ప్రభావితం కలుగు కుటుంబములు లేవు.

సం/- **పి.బాబురావు,** రెవెన్యూ డివిజనల్ అధికారి, విజయవాడ

సం/- శ్రీమతి **జి. రేఖారాణి,** IAS స్పెషల్ కమిషనర్, R&R విజయవాడ

హెల్త్ వర్సిటీ నిధుల రక్షణకు జీవో

- మంత్రి కామినేని శ్రీనివాస్ హామీ
- ఆందోళన విరమించిన ఉద్యోగులు



అమరావతి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిధుల సంరక్షణకు త్వరలో ప్రత్యేక జీవో విడుదల చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 15 ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు హెల్త్ వర్సిటీ నిధుల నుంచి రూ.167 కోట్లు కేటాయిస్తూ నెల రోజుల క్రితం జీవో విడుదల చేసింది. దీనికి వ్యతిరేకంగా వర్సిటీ ఉద్యోగులు ఐదు రోజులుగా ఆందోళన బాట పట్టారు. వర్సిటీకి సంబంధించిన నిధులను బయటకు పంపించేందుకు వీల్లేదని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మంత్రి కామినేని శుక్రవారం సచివాలయంలో ఉద్యోగుల సంఘం నేతలతో చర్చించారు. అమరావతిలో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఏర్పాటుకు సీఆర్‌డీఏ ద్వారా స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. యూనివర్సిటీకి కేటాయించే గ్రాంట్‌ను రూ.6 కోట్ల నుంచి రూ.15 కోట్లకు పెంచాలని ఈ సందర్భంగా ఉద్యోగులు కోరారు. యూనివర్సిటీ అడ్‌హక్ ఉద్యోగుల జీతాల పెంపుపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి హామీల మేరకు ఉద్యోగులు ఆందోళన విరమించారు. ఎన్జీవో అధ్యక్షులు అశోక్‌బాబు, విద్యాసాగర్‌తో పాటు ఉద్యోగ సంఘం నుంచి సుబ్బారావు, అక్కిరాజు, వాసు పాల్గొన్నారు.

స్పెషలిస్ట్ వైద్యులకు న్యాయం చేయండి

అమరావతి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డీహెచ్)కు చెందిన స్పెషలిస్ట్ వైద్యులకు న్యాయం చేయాలని ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్‌సుందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డీహెచ్‌కు చెందిన స్పెషలిస్ట్ వైద్యుల సేవలను 15 ఏళ్లుగా ఏపీవీవీపీ హాస్పిటల్స్‌లో ఉపయోగించుకుంటున్నారని, పదోన్నతుల సమయంలో మాత్రం వారు ఏ శాఖకు చెందిన వారో తేల్చకుండా కాలం గడపడం అన్యాయమని పేర్కొన్నారు. దీనిపై ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, ముఖ్య కార్యదర్శి స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్లు గడుస్తున్నా వైద్య విధాన్ పరిషత్‌లోని వైద్యులు, సిబ్బంది విభజన జరగలేదని గుర్తుచేశారు. దీని వల్ల కూడా పదోన్నతులకు ఆటంకం కలుగుతుందని చెప్పారు. దీంతోపాటు ఎంబీబీఎస్ వైద్యుల పదవీ విరమణ వయస్సు 63 ఏళ్లకు పెంచాలని ఎన్ని వినతిపత్రాలు సమర్పించినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వీటిపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

స్థానిక సంస్థలకు 747 కోట్ల గ్రాంట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.747.37 కోట్ల గ్రాంటును విడుదల చేస్తూ శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు.. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సూచనలతో 2017-18కి రెండో విడత కింద కేంద్రం ఈ నిధులిచ్చింది. రాష్ట్ర ఆర్థిక సంఘం తాజా నివేదికలో సూచించిన సూత్రం ప్రకారం నిధులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రానికి కేంద్రం సూచించింది.

మున్సిపల్ స్కూళ్లలో వర్చువల్ తరగతి గదులు

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 500 మున్సిపల్ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్ రూం సిస్టమ్ ప్రాజెక్టును అమలు చేసేందుకు మున్సిపల్‌శాఖ శ్రీకారం చుట్టింది. ట్రిగన్-గుంబి కన్సార్టియం కంపెనీలు ఈ ప్రాజెక్టును చేపట్టనున్నాయి. ఆయా మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ పాఠశాలల హెడ్మాస్టర్లు ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సహకరించాలని మున్సిపల్ శాఖ డైరెక్టర్ కన్నబాబు ఆదేశించారు. అన్ని మున్సిపల్ హైస్కూళ్లు, ప్రాథమికోన్నత పాఠశాలలు, 33 ప్రాథమిక పాఠశాలలతో కలిపి మొత్తం 500 స్కూళ్లలో ఈ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తారు. ఆయా స్కూళ్లకు సంబంధించి అయ్యే ఖర్చును స్థానిక సంస్థల నిధుల నుంచి సమీకరించుకోవాలని సూచించారు. పాఠశాలలకు నిరంతర విద్యుత్‌ను అందించాలని కన్నబాబు ఆదేశించారు. వర్చువల్ క్లాస్‌రూంలో ప్రొజెక్టర్, సైన్‌వేవ్ యూపీఎస్, ఆడియో సిస్టమ్, ఇంటరాక్టివ్ అప్లికేషన్‌తో ల్యాప్‌టాప్, టాబ్లెట్, మైక్రోఫోన్ సెట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.

హైకోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం: ఈవో

తిరుమల, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి):అన్యమత ఉద్యోగుల విషయంలో హైకోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని టీటీడీ ఈవో ఏకే సింఘాల్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుమలలో ఆయన మాట్లాడుతూ అన్యమత ఉద్యోగుల పిటిషన్‌పై కౌంటర్ వేయాలని హైకోర్టు సూచించిందన్నారు. తాము తీసుకున్న నిర్ణయం పై ఎలాంటి తుది తీర్పు ఇవ్వలేదని, ప్రస్తుతం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని స్టే ఇచ్చినట్టు వివరించారు. అలాగే టీటీడీకి వివరణ ఇవ్వాలని అన్యమత ఉద్యోగులను ఆదేశించిందన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్వీబీసీ సీఈవో విషయంలో హైకోర్టు పలు అంశాలపై ఆరా తీసిందన్నారు. సీఈవో పోస్టు భర్తీకి దరఖాస్తులు పరిశీలిస్తున్నట్టు కోర్టుకు తెలిపామన్నారు. శ్రీవారి ఆర్జితసేవల ధరల పెంపుపై అధ్యయనం చేస్తున్నామన్నారు. త్వరలో సర్వదర్శన స్లాట్ అమలుకు అంతా సిద్ధం చేశామని చెప్పారు. వర్చువల్ ఐడీతో టికెట్ కేటాయించేలా అప్లికేషన్ రూపొందిస్తామన్నారు.

మా పార్టీలో చేరండి: కమల్ పిలుపు

చెన్నై, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): "రండి.. మా పార్టీలో చేరండి" అని 'మక్కల్ నీది మయ్యం' పార్టీని ప్రారంభించిన ప్రముఖ నటుడు కమల్‌హాసన్ తమిళ ప్రజలకు పిలుపునిచ్చారు. తన ట్విట్టర్ పేజీలో శుక్రవారం విడుదల చేసిన వీడియోలో ప్రత్యక్షమై అవినీతిని ఎదుర్కొనేవారు తమ పార్టీలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కోసం 'మయ్యం డాట్‌కామ్' వెబ్‌సైట్‌ను కమల్ ప్రారంభించారు. కాగా, తమిళనాట ప్రజలు కోరుకునే మార్పు తన తండ్రి కమల్‌హాసన్ వల్లే సాధ్యమవుతుందని ఆయన కుమార్తె, నటి శృతిహాసన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు సమయం వచ్చిందని, మహాత్మాగాంధీ తీసుకువచ్చిన మార్పు మాదిరిగా 'మక్కల్ నీది మయ్యం' ద్వారా నాన్న కూడా మార్పు తీసుకువస్తారని అన్నారు. ఆయనకంటూ కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయని, ఆయనకు తన మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని శుక్రవారం ఆమె చెప్పారు.

ఏసీబీ వలలో గనుల శాఖ సర్వేయర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): మట్టి క్వారీ సర్వేతోపాటు అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు రూ.50వేలు లంచం డిమాండ్ చేసిన విశాఖ భూగర్భ, గనుల శాఖ సర్వేయర్ మురళీకృష్ణను ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రామకృష్ణ ప్రసాద్ కథనం మేరకు.. పరవాడ మండలం రావాడ గ్రామంలో మట్టి క్వారీ అనుమతికోసం డి. నీలకంఠరావు దరఖాస్తు చేసుకోగా సర్వేయర్ మురళీకృష్ణ రూ.50వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో విషయాన్ని నీలకంఠరావు ఏసీబీకి వివరించారు. అధికారుల సూచనల మేరకు నీలకంఠరావు శుక్రవారం ఏడీ కార్యాలయంలో మురళీకృష్ణకు రూ.50 వేలు ఇస్తుండగా అధికారులు దాడిచేసి పట్టుకున్నారు.

నిద్రలోనే 'ఊపిరి' తీసిన భర్త

జగ్గునాయుడుపేట(సీతానగరం), ఫిబ్రవరి 23: కట్టుకున్న భర్తే ఆమె పాలిట కాలయముడయ్యాడు. విజయనగరం జిల్లాలో గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటన వివరాలు.. సీతానగరం మండలం రామవరానికి చెందిన సత్యవతికి జగ్గునాయుడుపేటకు చెందిన గులిపల్లి ఈశ్వరరావుతో 13 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో పెద్దల సమక్షంలో ఈశ్వరరావుకు చెందిన 1.5 ఎకరాల భూమిని పిల్లల పేరున రాయించారు. పిల్లల పేరిట ఉన్న భూమిని త న పేరున మార్చాలని వేధిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం సత్యవతి నిద్రపోతున్న సమయంలో ముఖంపై బొంత వేసి ఊపిరాడకుండా చేసి హతమార్చాడు. ఆపై పోలీసులకు లొంగిపోయాడు. అయితే ఈశ్వరరావు ఒక్కడే హత్య చేశాడా? లేదంటే ఎవరైనా సహకరించారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మూడో సాక్షి అఫిడవిట్ సమర్పించండి: కృష్ణా ట్రైబ్యునల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): మూడో సాక్షి అఫిడవిట్ సమర్పించాలని జస్టిస్ బ్రిజేశ్ కుమార్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్‌ను ఆదేశించింది. ట్రైబ్యునల్‌లో జరుగుతున్న క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ ప్రారంభం కాకముందు తెలంగాణ తరఫు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ అఫిడవిట్ అంశాన్ని లేవనెత్తారు. జనవరి 22 నాటికి సమర్పించాల్సి ఉన్నా నేటికీ దాన్ని ఇవ్వలేదని చెప్పగా.. ధర్మాసనం పైవిధంగా ఆదేశించింది. తరువాత ఏపీకి చెందిన వ్యవసాయరంగ నిపుణుడు పీవీ సత్యనారాయణను, వైద్యనాథన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. పంట కాలంలో మార్పులపై, చాలా కాలం పంటలు వేస్తే భూమిలో ఏమైనా మార్పులు వస్తాయా? తెలంగాణ, ఏపీ భూముల్లో తేడాలేమున్నాయి? వంటి 23 ప్రశ్నలు సంధించారు. చాలా ప్రశ్నలకు 'పరిశీలించాల్సి ఉంది, తరువాత చెబుతాను, ప్రస్తుతం వెబ్‌సైట్ పనిచేయడం లేదు' అంటూ సమాధానం చెప్పడంపై తెలంగాణ మంత్రి హరీశ్‌రావు సహా తెలంగాణ న్యాయవాదులు నవ్వారు. తదుపరి విచారణ మార్చి 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు జరుగుతుందని ధర్మాసనం తెలిపింది.

స్టడీ ట్రెండ్స్

స్టెమ్ కోర్సులపై అమ్మాయిల మక్కువ

స్టెమ్ (STEM).. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ కోర్సులకు సంక్షిప్త రూపం. ప్రస్తుతం స్టెమ్ కోర్సులకు దేశంలో మంచి ఆదరణ లభిస్తుంది. ముఖ్యంగా అమ్మాయిలు స్టెమ్ కోర్సులను ఎంచుకోవడానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు మాస్టర్ కార్డ్ సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది. అధ్యాపకులు, తల్లిదండ్రులు ప్రోత్సహించడడంతోపాటు ఆయా కోర్సులకు సమాజంలో లభిస్తున్న గౌరవం, కెరీర్‌పరంగా అవకాశాలు కూడా విద్యార్థి లోకాన్ని స్టెమ్ వైపు దృష్టి సారించేలా చేస్తున్నాయి. ఈ సర్వేలోని ఆసక్తికరమైన అంశాలు..





ఎంచుకోకపోవడానికి చెప్పిన కారణాలు



- ☆ పురుషులకే ఎక్కువ అవకాశాలు
- ☆ అనాసక్తి
- ☆ సమాజంలో గుర్తింపు లేకపోవడం





ఎందుకు ఎంచుకుంటున్నారు?



- ☆ ఆసక్తి
- ☆ ఎప్పుడు కొత్తగా ఏదో ఒకటి నేర్చుకోవచ్చు
- ☆ కెరీర్‌పరంగా ఉన్నత స్థానాలను త్వరగా చేరుకోవచ్చు
- ☆ ఎక్కువ వేతనాలు

6 నెలలు

స్టెమ్ కోర్సులు చేసిన తరవాత ఉద్యోగం రావడానికి పట్టిన సమయం.

31 శాతం

స్టెమ్ కోర్సులు చేసిన వారిలో 31 శాతం మందికి కంప్యూటర్, ఐటీ రంగాల్లో తొలి ఉద్యోగం లభించింది.

21 ఏళ్లు



స్టెమ్ రంగంలో కెరీర్ ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చే సగటు వయసు

39 శాతం

కెరీర్‌పరంగా ఎదగడానికి జెండర్ కీలకంగా ఉంటుందని 39 శాతం మంది అభిప్రాయపడ్డారు.



45 శాతం

స్టెమ్ కోర్సులు మహిళలకు అనువుగా ఉంటాయని 45 శాతం మంది పేర్కొన్నారు.

స్టెమ్ ఎందుకు ప్రత్యేకం?

సృజనాత్మకతకు అవకాశం	83%
హార్డ్ వర్క్ చేయవచ్చు	79%
స్వతంత్రంగా పని చేయవచ్చు	78%
ఫన్ లవింగ్ స్వభావం	77%
మ్యాథ్స్‌పై ఆసక్తి	69%
టెక్నాలజీపై ఆసక్తి	66%

14-15 ఏళ్లు



స్టెమ్ కోర్సులను ఎంచుకోవాలనే నిర్ణయానికి బాలికలు వచ్చే సగటు వయసు

93 శాతం మంది ఓటు స్టెమ్‌కే

దేశ వ్యాప్తంగా సర్వేలో పాల్గొన్న 12 - 14 ఏళ్ల వయసున్న బాలికల్లో 93 శాతం మంది, 15 - 16 ఏళ్ల వయసున్న బాలికల్లో 81 శాతం మంది, 17 - 19 ఏళ్ల వయసున్న బాలికల్లో 70 శాతం మంది స్టెమ్ కోర్సులకు ఓటేశారు. స్టెమ్ సంబంధిత రంగంలో ఉద్యోగాలు చేయాలనే లక్ష్యంతో 45 శాతం మంది, సబ్జెక్ట్‌పై ఆసక్తితో 42 శాతం మంది, వేతనాలు ఎక్కువ ఉంటాయనే ఆలోచనతో 39 శాతం మంది స్టెమ్ కోర్సుల వైపు ఆకర్షితులవుతున్నారు.

స్టెమ్ ఆదరణకు ప్రధాన కారణాలు

- తల్లిదండ్రుల ప్రోత్సాహం పాఠశాలలో అవగాహన కల్పించడం
- కెరీర్, ఇంటర్న్‌షిప్ పరంగా మహిళలకు పెరుగుతున్న అవకాశాలు
- అన్ని రంగాల్లో పురుషులతో సమాన అవకాశాలు
- ఉన్నత విద్యాపరంగా ఉండే అవకాశాలు

ఇంజనీర్ టాప్

స్టెమ్‌లో ఉండే వృత్తుల పరంగా చూస్తే ఇంజనీర్ టాప్ స్థానంలో ఉంది. దాదాపు 40 శాతం మంది బాలికలు ఇంజనీర్‌గా స్థిరపడటానికి ఇష్టపడుతున్నారు. అందులో 29 శాతం మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు ఓటేశారు. తరవాతి స్థానాల్లో డాక్టర్ (29 శాతం), సైంటిస్ట్ (24 శాతం) వృత్తులను ఎంచుకోవడానికి ఇష్టపడుతున్నారు.

సర్వే ఇలా

మాస్టర్ కార్డ్ సంస్థ 'గర్ల్స్ ఇన్ టెక్' పేరుతో ఆన్‌లైన్‌లో ఈ సర్వేను చేపట్టింది. ఇండియా, ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, సింగపూర్, మలేషియా దేశాల్లో 12 - 25 ఏళ్ల వయసు ఉన్న బాలికల అభిప్రాయాలతో సర్వే నివేదికను రూపొందించారు.

స్టెమ్ కోర్సులకు దేశంలో క్రమంగా ఆదరణ పెరుగుతోంది. శాస్త్ర పరిశోధన రంగాలకు లభిస్తున్న ప్రాముఖ్యం, ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు, ప్రత్యేక పథకాలు.. ఇవన్నీ కలిసి సైన్స్ కోర్సులకు డిమాండ్‌ను పెంచుతున్నాయి. దేశ, విదేశాల్లో ఇప్పటికీ ఇంజనీరింగ్ నిపుణులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా ఉన్నత విద్య పరంగా స్టెమ్ కోర్సుల్లో చాలా స్పెషలైజేషన్స్ ఉంటాయి. వీటన్నిటి వల్ల దేశంలో స్టెమ్ కోర్సులకు ఆకర్షితులవుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

భవిష్యత్‌కు కీలకం

2022 నాటికి దేశంలోని జనాభాలో అత్యధిక మంది యువతే ఉంటారు. ఆ సమయంలో దేశాభివృద్ధిలో పురుషులతో సమానంగా మహిళల పాత్ర కీలకంగా మారుతుంది. ప్రస్తుతం సామాజిక, ఆర్థికాభివృద్ధి అనేది టెక్నాలజీ రంగంతో ముడిపడి ఉంది. కాబట్టి మహిళలను శాస్త్రవేత్తలుగా, టెక్నాలజిస్టులుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో విద్య నుంచి కెరీర్ వరకు మహిళలకు తగినన్ని అవకాశాలు కల్పించాలి. దీనికి అనుగుణంగా భావితరాలను సిద్ధం చేసే ఉద్దేశంతో ఈ సర్వేను చేపట్టినట్లు మాస్టర్ కార్డ్ సంస్థ పేర్కొంది.

తల్లిదండ్రుల ప్రోత్సాహం

స్టెమ్ కోర్సులకు బాలికలు ప్రాముఖ్యం ఇవ్వడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 46 శాతం మంది స్టెమ్ కోర్సులను ఎంచుకోవడానికి ఇష్టపడుతున్నారు. అధ్యాపకులు, కౌన్సెలర్ల సూచనల మేరకు 13 శాతం మంది బాలికలు స్టెమ్ కోర్సులను ఎంపిక చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. హోం వర్క్, ప్రాజెక్ట్ వర్క్ వంటి అంశాల్లో తల్లిదండ్రులు, అధ్యాపకుల నుంచి లభించే సహాయం స్టెమ్ కోర్సులను అనుకూలం అని అధిక శాతం మంది బాలికలు భావిస్తున్నారు.

38 శాతం మంది అనాసక్తి

సర్వేలో పాల్గొన్న బాలికల్లో 38 శాతం మంది స్టెమ్ కోర్సుల పట్ల అనాసక్తిని ప్రదర్శించడం విశేషం. ఆ రంగాల్లో పురుషుల ఆధిక్యం ఎక్కువ ఉంటుందనే ప్రధాన కారణంతో స్టెమ్ కోర్సులకు ఇష్టపడని వారి సంఖ్య 46 శాతంగా ఉంది. అలాగే తల్లిదండ్రులు ప్రోత్సహించకపోవడంతో స్టెమ్ కోర్సులను ఎంచుకోవడం లేదని 31 శాతం మంది చెప్పారు.

అమెరికాలో డిమాండ్

అమెరికాలో స్టెమ్ రంగంలో నిపుణుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. హయ్యర్ డిగ్రీ స్థాయిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. దీంతో భవిష్యత్ అవసరాలకు పోటీ పడే విధంగా స్టెమ్ అభ్యర్థులకు అవకాశాలు కల్పిస్తోంది. ముఖ్యంగా బోధన విభాగంలో డిమాండ్ ఎక్కువగా ఉంటోంది. సైన్సెస్, మ్యాథమెటిక్స్‌లలో బోధన సిబ్బందికి మంచి అవకాశాలు స్వాగతం పలుకుతున్నాయి. తరవాతి స్థానంలో పరిశశోధన రంగాలు ఉన్నాయి.

జాబ్ కార్నర్


డిప్లొమా ట్రైనీలు

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 44
- పోస్టులు: డిప్లొమా ట్రైనీలు (ఎలక్ట్రికల్) 40, జూనియర్ ఆఫీసర్ ట్రైనీ (హెచ్‌ఆర్) 4
- అర్హత: డిప్లొమా ట్రైనీ పోస్టులకు 70 శాతం మార్కులతో డిప్లొమా (ఎలక్ట్రికల్), జూనియర్ ఆఫీసర్ ట్రైనీ పోస్టులకు 50 శాతం మార్కులతో రెండేళ్ల పీజీ డిప్లొమా (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఎంఎస్‌డబ్ల్యు) పూర్తిచేసి ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి 27 ఏళ్లు
- ఎంపిక: రాత పరీక్ష / కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా. జూనియర్ ఆఫీసర్లకు కంప్యూటర్ స్కిల్ టెస్ట్ కూడా ఉంటుంది.
- రాత పరీక్ష వివరాలు: ఇందులో రెండు పార్టులు ఉంటాయి. పార్టు 1లో సంబంధిత విభాగం నుంచి టెక్నికల్ / ప్రొఫెషనల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఇస్తారు. పార్టు 2లో ఆప్టిట్యూడ్ టెస్ట్ కు సంబంధించిన ఒకాబులరీ, వెర్బల్ కాంప్రహెన్షన్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ ఎబిలిటీ, డేటా సఫిషియెన్సీ & ఇంటర్‌ప్రిటేషన్, న్యూమరికల్ ఎబిలిటీ నుంచి ప్రశ్నలు అడుగుతారు. పార్టు 1లో 120 ప్రశ్నలు, పార్టు 2లో 50 ప్రశ్నలు ఇస్తారు. రెండు పార్టులకు కలిపి పరీక్ష సమయం 2 గంటలు ఉంటుంది. ఎంపిక ప్రక్రియలో రాత పరీక్షకు 100 శాతం వెయిటేజీ ఇస్తారు. జూనియర్ ఆఫీసర్లు స్కిల్ టెస్ట్‌లో అర్హత పొందితే చాలు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 13
- వెబ్‌సైట్: www.powergridindia.com

పోటీ పరీక్షల ప్రత్యేకం
హిస్టరీ

మతాల్లో సంస్కరణలు లక్ష్యంగా..



హిందూ మత సంస్కరణోద్యమాలు

- **గాంధీజీ:** గాంధీ కుల వ్యవస్థను, అస్పృశ్యతను ఖండించాడు. ఇది ఒక పాపమని చెప్పాడు. గాంధీ వెనకబడిన (దళిత/ నిమ్న/ అణగారిన) వర్గాలవారిని మొదటగా హరిజనులని పిలిచారు.
- **ఆది హిందూ ఉద్యమం:** ఇది జాతీయ స్థాయిలో జరిగిన మొదటి దళిత ఉద్యమం. 'పంచములు' అనే పదాన్ని దళితులకు వాడకుండా ఆది హిందువులుగా పిలవాలని నిర్ణయించారు. ఈ ఉద్యమం ప్రధానంగా కాన్పూర్‌లో జరిగింది. ఈ ఉద్యమాన్ని హైదరాబాద్‌లో 1906లో ఎం. భాగ్య రెడ్డి వర్మ ప్రారంభించారు. ఈయన దళితుల అభివృద్ధికి జగన్ మిత్ర మండలిని స్థాపించారు. ఆల్ ఇండియా ఆది హిందూ మహాసభ లక్నో (1931)లో భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షతన జరిగింది.
- **ప్రజా మిత్ర మండలి (మైసూర్ - 1917):** కట్టమంచి రామలింగారెడ్డి ప్రజామిత్ర మండలిని స్థాపించారు. ఇది మైసూరులో ప్రారంభమైన మొదటి రాజకీయ సంస్థ. బ్రాహ్మణ వ్యతిరేకతకు ఇది వేదికగా నిలిచింది. సిఆర్ రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీకి మొదటి వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. ఈయనకు కళాప్రపూర్ణ అనే బిరుదు ఉంది. ఈయన ముసలమ్మ మరణం, కవితత్వ విచారం, నవయామిని అనే గ్రంథాలను రచించారు.

సిక్కు మత సంస్కరణోద్యమాలు

- **సింగ్ సభ ఉద్యమం (1873 - 74):** ఈ ఉద్యమాన్ని అమృత్‌సర్‌లో సిక్కు నాయకులు ప్రారంభించారు. సిక్కుల్లో పాశ్చాత్య విద్యాభివృద్ధికి ఇది తోడ్పడింది.
- **కుకా ఉద్యమం (1849):** దీన్ని భగవత్ జవహర్‌లాల్ 1849లో ప్రారంభించారు. సిక్కుల సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు ఈ ఉద్యమం కృషి చేసింది.
- **నామ్‌దారీ ఉద్యమం:** ఈ ఉద్యమాన్ని రామ్‌సింగ్ ప్రారంభించారు. విగ్రహారాధనకు వ్యతిరేకంగా శిక్కులు నామాన్ని మాత్రమే జపించాలని ప్రచారం చేశారు.
- **నిరంకారీ ఉద్యమం:** ఈ ఉద్యమాన్ని బాబా దయాళ్‌దాస్ ప్రారంభించారు. మానవులు దేవుని ప్రతినిధులని చెప్పడాన్ని ఈ ఉద్యమం వ్యతిరేకించింది.
- **అకాలీ ఉద్యమం (గురుద్వారా ఉద్యమం 1920):** అకాలీ నాయకులు ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. సిక్కు గురుద్వారాలను మహంత్‌ల నుంచి విముక్తి చేయడమే ఈ ఉద్యమం లక్ష్యం. దీనికి గాంధీ మద్దతు లభించింది. ఎస్‌జిపిసి మొదటి అధ్యక్షుడు ఖరక్ సింగ్. ఈ ఉద్యమ ఫలితంగా 1922లో సిక్కు గురుద్వార చట్టాన్ని చేశారు.

పార్శీ మతంలో సంస్కరణలు

పార్శీ మతంలో బహుభార్యత్వం, పరదా పద్ధతి వంటి దురాచారాలు ఉండేవి. మహిళలకు ఆస్తి హక్కు ఉండేది కాదు. పార్శీల్లో సంస్కరణల కోసం 1851లో దాదాబాయి నౌరోజీ, ఎస్‌ఎస్ బెంగాలీ, నౌరోజీ ఫర్దూంజి, జె.బి.వాచాలు ప్రయత్నించారు. ఎం. మలబారి 1885లో సేవాసదన్ అనే సంస్థను స్థాపించారు.

బాంబే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన మలబారి ఈస్ట్ అండ్ వెస్ట్, మహాసాప్ బాల్య వివాహ్ అనే పత్రికలను స్థాపించారు. ఈయన కృషి వల్ల బాల్య వివాహాల నిర్మూలనకు ఏజ్ ఆఫ్ కన్‌సెంట్ యాక్ట్ - 1891 చేశారు. దీని ప్రకారం వధువుకు 12 ఏళ్లు, వరుడికి 14 ఏళ్లు వివాహ వయసుగా నిర్ణయించారు.

ముస్లిం మత సంస్కరణోద్యమాలు

- **వహాబీ ఉద్యమం (1840):** వహాబీ ఉద్యమం పంజాబ్‌లో ప్రారంభమైంది. అరబ్బీ మత సంస్కర్త అయిన అబ్దుల్ వహాబీ అనుచరులే వహాబీలు. రాయ్‌బరేలీకి చెందిన ఫకీర్ అహ్మద్ బాల్వీ భారతదేశంలో వహాబీ ఉద్యమాన్ని స్థాపించాడు. ఈ ఉద్యమాన్ని మొదటి వ్యవసాయిక తిరుగుబాటుగా, సిక్కుల పవిత్ర యుద్ధంగా పరిగణిస్తారు.
- **దియోబంద్ ఉద్యమం (దారుల్ ఉలామ్ - 1866):** దియోబంద్ కేంద్రంగా సహరాన్ పూర్‌లో మౌలానా హుస్సేన్ అల్మాట్ ఈ ఉద్యమాన్ని 1866లో ప్రారంభించారు. ఇది ఇస్లాంలో ఉదార దృక్పథం ఉన్న ఉద్యమం. ఈ ఉద్యమం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఏర్పాటును స్వాగతించింది. ఈ ఉద్యమం నుంచి వచ్చిన నాయకుడే మౌలానా అబుల్ కలాం ఆజాద్.
- **అహల్ - ఇ - ఖురాన్ (ఖురాన్ ప్రజలు):** మౌల్వి అబ్దుల్లా చక్రల్వి ఈ ఉద్యమాన్ని పంజాబ్‌లో ప్రారంభించాడు. విశ్వంలోని మానవులంతా ఒకటే అనే సూత్రంపై ఈ ఉద్యమం ఆధారపడింది. పాశ్చాత్య ఉదారవాద విద్యావిధానాన్ని భారతీయ ముస్లింలలో వ్యాప్తి చేయడం దీని లక్ష్యం.
- **అర్హర్ ఉద్యమం:** ఈ ఉద్యమ నాయకులు మహ్మద్ అలీం, హకీం, అజ్మల్ ఖాన్, హసన్ ఇమాం. అలీఘర్ పాఠశాల విధి విధానాల పట్ల అయిష్టత చూపడంతోపాటు జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనాలని పిలుపినిచ్చారు.
- **అలీఘర్ ఉద్యమం (1817 - 1818):** సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ముస్లిం సంఘ సంస్కర్తల్లో మొదటివాడు. ముస్లింల అభివృద్ధికి బ్రిటిష్‌వారి సహాయం కోరాడు. 1857 తిరుగుబాటును సిపాయిల తిరుగుబాటు అని పేర్కొన్నాడు. 1857 తిరుగుబాటుకు సంబంధించి ద కాజెస్ ఆఫ్ ఇండియన్ మ్యూటిని అనే గ్రంథాన్ని రచించాడు. ముస్లింల విద్యాభివృద్ధికి ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో మహ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ (1875) పాఠశాలను స్థాపించారు. మొదటి ప్రిన్సిపాల్ బేక్. ఈ పాఠశాలనే 1920 నాటికి అలీఘర్ విశ్వవిద్యాలయంగా మారింది. దీనికి మొదటి విసి షాజహాన్ బేగం. అహ్మద్ ఖాన్, బ్రిటిషర్ల సహాయంతో ముస్లింల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా వారిలో ఆధునిక విజ్ఞానం, ఆంగ్ల విద్యా వ్యాప్తి కోసం శ్రమించాడు. ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. 1864లో విజ్ఞాన శాస్త్ర సంఘాన్ని నెలకొల్పాడు. 1888లో ఐక్య దేశాభిమానుల సంఘాన్ని స్థాపించాడు. హిందువులు, ముస్లింలు భారతదేశానికి రెండు కళ్లవంటివారని అన్నాడు.
- **మహ్మద్ ఇక్బాల్:** విద్యాభివృద్ధి ద్వారా ముస్లింలలో సంస్కరణలు తీసుకురావచ్చని భావించాడు. 'సారే జహాసే అచ్చా' అనే గీతాన్ని రచించాడు. ఈ గీతానికి శాస్త్రి విష్ణు దిగంబర పలుస్కార్ స్వర కల్పన చేశారు. పంజాబ్, కశ్మీర్, సింధు, బెలూచిస్థాన్‌లను కలిపి పాకిస్థాన్ అనే ముస్లిం దేశాన్ని ఏర్పాటు చేయాలని మొదటగా పేర్కొన్నాడు.

బి.వి. నారాయణరెడ్డి





సరదాగా స్నాక్స్

స్నాక్స్ అంటే నచ్చని వాళ్లని ఒక్కరంటే ఒక్కరిని చూపించండి... చూద్దాం! వేడి వేడిగా లాగించే స్నాక్స్‌ను వయసుతో సంబంధం లేకుండా చిన్నా, పెద్దా అందరూ బోల్డెంత ఎంజాయ్ చేస్తారు. అలాంటి వాటిలో వెరైటీ వెజ్ స్నాక్స్ తయారీ వివరాలు ఇవి. మరింకెందుకాలస్యం... చదవగానే తయారు చేయండి. తింటూ ఎంజాయ్ చేయండి!!

నమ్‌కీన్ సేమ్యా

కావలసినవి: వెర్మిసెల్లి/సేమ్యా- రెండున్నర కప్పులు (చిటికెడు ఉప్పు, కొంచెం నూనె వేసి సేమ్యాను నీళ్లల్లో ఉడకబెట్టాలి), ఉల్లిపాయ - ఒకటి (పెద్దది, సన్నగా తరిగి), ఉడికించిన బంగాళాదుంప- ఒకటి (సన్నగా తరిగి), కరివేపాకు- గుప్పెడు, వేగించిన పల్లీలు- అరకప్పు, నల్ల ఆవాలు- ఒక టీస్పూను, వెల్లుల్లి పాయలు-2 (సన్నగా తరిగి), అల్లం ముక్కలు- ఒక టీస్పూను (సన్నగా తరిగి), ఉప్పు-తగినంత, నూనె- ఒక టీస్పూను.

తయారీ:

- కడాయిలో నూనె వేసి వేడెక్కాక అందులో ఆవాలు, కరివేపాకు వేయాలి. అవి చిటపటలాడుతున్నప్పుడు అల్లం, వెల్లుల్లి తరుగు వేసి కాసేపు వేగించాలి.
- ఉల్లి తరుగుని కూడా వేసి బంగారు రంగులోకి వచ్చేవరకూ వేగించాలి.
- తర్వాత బంగాళాదుంపముక్కలు, ఉప్పు వేసి కలపాలి. బంగాళాదుంప ముక్కలు రంగు మారాక వేగించిన పల్లీలు వేయాలి.
- చివరిగా ఉడికించిన సేమ్యాను వేసి కలిపితే నమ్‌కీన్ సేమ్యా రెడీ. వేడి వేడిగా సాస్‌తో కలిపి తింటే టేస్టీగా ఉంటుంది.

మొలకలతో కార్న్ చాట్

కావలసినవి: పలు గింజల మొలకలు (ఉడకబెట్టి)- పదిహేను గ్రాములు, మొక్కజొన్న గింజలు (ఉడకబెట్టి)- పదిహేనుగ్రాములు, టొమాటో-1 (సన్నగా తరిగి), ఉల్లిపాయ-1 (సన్నగా తరిగి), కొత్తిమీర చట్నీ- ఒక టేబుల్‌స్పూను, జీలకర్రపొడి, కారం - ఒక్కోటి అర టీస్పూను చొప్పున, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు - కొద్దిగా.

తయారీ:

- మొలకలను రాత్రంతా నీళ్లల్లో నానబెట్టాలి. మర్నాడు ఉదయం కుక్కర్‌లో పావుగంట ఉడికించాలి. తర్వాత నీటిని వడగట్టాలి.
- ఒక గిన్నెలో ఉడికించిన మొలకలు, మొక్కజొన్న గింజలతోపాటు అన్ని పదార్థాలనూ వేసి కలపాలి. ఈ చాట్ ఎంత టేస్టీగా ఉంటుందో తిని తెలుసుకోవాల్సిందే మరి!



బటాటా వడ

కావలసినవి: ఆలు-అరకేజి, వేగించడానికి తగినంత నూనె.

తాలింపు: ఆవాలు- ఐదు గ్రాములు, కరివేపాకు, కొత్తిమీర - కొద్దిగా, పసుపు- ఐదు గ్రాములు, కారం- మూడు గ్రాములు, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి - ఒక్కోటి పది గ్రాముల చొప్పున, నిమ్మ కాయ- ఒకటి, ఉప్పు-తగినంత.

పిండి కోసం: శెనగపిండి-200 గ్రాములు, నీరు- సరిపడా, కారం, పసుపు - ఒక్కోటి ఐదు గ్రాములు చొప్పున, జీలకర్ర (దంచి)- మూడు గ్రాములు, ఉప్పు- తగినంత, వంటసోడా- కొద్దిగా.

తయారీ:

- ఆలు ఉడికించి పొట్టు తీసి తరువాత మెత్తగా చేతితో నలపాలి.
- పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి, కొత్తిమీరలను మెత్తగా గ్రైండ్ చేయాలి.
- వీటన్నింటినీ కలిపి చిక్కటి పిండిలా చేయాలి.
- కడాయిలో నూనె వేడి చేసి ఆవాలు వేయాలి. అవి చిటపటలాడుతున్నప్పుడు కరివేపాకు కూడా వేయాలి.
- సిద్ధం చేసుకున్న బంగాళాదుంప మిశ్రమంలో తాలింపు వేయాలి.
- బంగాళాదుంప మిశ్రమాన్ని నిమ్మకాయ సైజు ఉండలు చేయాలి.
- ఆ ఉండల్ని పిండిలో ముంచి నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేగించాలి.
- కరకరలాడే ఈ వడలను చెట్నీతో వేడి వేడిగా తింటే ఎంతో బాగుంటాయి.



మిక్స్‌డ్ మిల్లెట్ భేల్‌పురి

కావలసినవి: తృణధాన్యాల ఫ్లేక్స్ మిశ్రమం, రాగి ఫ్లేక్స్ - ఒక్కో కప్పు చొప్పున, మరమరాలు-మూడు కప్పులు, వేగించిన పల్లీలు- అర కప్పు, కొయ్యతోటకూర, బ్రౌన్ రైస్- ఒక్కోటి అర కప్పు చొప్పున, పచ్చిమిర్చి తరుగు, చాట్ మసాలా- ఒక్కోటి రెండు టేబుల్‌స్పూన్‌ల చొప్పున, నల్ల నువ్వులు- మూడు టేబుల్ స్పూన్లు, ఉడికించిన ఆలు- నాలుగు (చిన్న ముక్కలుగా తరిగి), ఉల్లిపాయలు- రెండు (సన్నగా తరిగి), టొమాటోలు- రెండు, నిమ్మరసం- నాలుగు టేబుల్‌స్పూన్లు, గ్రీన్ చట్నీ- మూడు టేబుల్‌స్పూన్లు, కొత్తిమీర- గుప్పెడు, మునగాకు పొడి- మూడు టేబుల్‌స్పూన్లు.



తయారీ:

- ఒక గిన్నెలో తృణధాన్యాల మిశ్రమం, రాగుల ఫ్లేక్స్, మరమరాలు, వేగించిన పల్లీలను కలపాలి. వీటితో పాటు కొయ్యతోటకూర, బ్రౌన్ రైస్‌లను కూడా వేయాలి. చాట్‌మసాలా, నల్ల నువ్వులను పైన చల్లాలి.
- ఈ మిశ్రమంలో ఆలు, టొమాటో, ఉల్లిపాయ, పచ్చిమిర్చిల తరుగు, నిమ్మరసం వేసి కలిపి కాసేపు నానబెట్టాలి.
- తర్వాత మునగాకుపొడి, గ్రీన్ చట్నీ వేసి కలపాలి. దీని మీద కొత్తిమీర తరుగు చల్లి తింటే ఎంతో యమ్మీగా ఉంటుంది.

బేసిల్, బటర్ బ్రెడ్

కావలసినవి: బ్రెడ్ ప్యాకెట్- ఒకటి, పెద్ద వెల్లుల్లి రెబ్బలు- ఏడు, వెన్న (సాల్టెడ్)- ఒకటిన్నర టేబుల్‌స్పూను, తులసి ఆకులు- అరకప్పు, ఆలివ్ నూనె- అర టీస్పూను, ఉప్పు-చిటికెడు, ప్రాసెస్డ్ జున్ను (తురుము)- రెండు టేబుల్‌స్పూన్లు.

తయారీ:

- వెల్లుల్లి రెబ్బల్ని పేస్టులా చేయాలి.
- తులసి ఆకుల్ని కడిగి చిటికెడు ఉప్పు వేసి మెత్తగా చేసి వెల్లుల్లి పేస్టులో కలపాలి.
- ఈ మిశ్రమంలో అర టీస్పూను ఆలివ్ నూనె వేసి మెత్తటి గుజ్జులా చేయాలి.
- చిన్న గిన్నె తీసుకుని అందులో కరగబెట్టిన వెన్న, తులసి, వెల్లుల్లి మిశ్రమాలు వేసి కలిపితే బేసిల్ బటర్ రెడీ.
- బ్రెడ్‌ను చదరపు ఆకారంలో ఒకే పరిమాణంలో ముక్కలుగా కట్ చేయాలి.
- తర్వాత బ్రెడ్ ముక్కలపై బేసిల్ బటర్ పూయాలి. సన్నగా తురిమిన జున్నును పైన వేయాలి.
- బ్రెడ్, చీజ్ రెండూ బంగారు రంగులోకి వచ్చేవరకూ ఒవెన్‌లో 200 సెంటిగ్రేడు వేడిపై పావుగంట బ్రెడ్ ముక్కలను ఉంచాలి.



- ఇలా తయారైన బేసిల్ బటర్ బ్రెడ్‌ను పాస్తాతో కలిపి తినొచ్చు. లేదా బేసిల్ బటర్ బ్రెడ్‌నే స్నాక్‌గా తీసుకోవచ్చు.

కార్న్‌ఫ్లేక్స్ క్రంబ్డ్ పనీర్

కావలసినవి: కార్న్‌ఫ్లేక్స్- 50 గ్రాములు (పొడి), సన్నని పనీర్ తరుగు - వంద గ్రాములు, మైదా-ముప్ఫై గ్రాములు, గుడ్డు- ఒకటి (ఇష్టపడితే), మారినేషన్‌కు: కారం-ఐదు గ్రాములు, అల్లంవెల్లుల్లి పేస్టు-పది గ్రాములు, గరంమసాలా పొడి- నాలుగు గ్రాములు, ఉప్పు-తగినంత, నల్ల మిరియాలపొడి- రెండు గ్రాములు, కొత్తిమీర తరుగు- పది గ్రాములు.

తయారీ:

- కారం, అల్లంవెల్లుల్లిపేస్టు, గరంమసాలా, ఉప్పు, నల్లమిరియాల పొడిలో పనీరును కలిపి పది నిమిషాలు నానబెట్టాలి.
- నీళ్ల లేదా గుడ్డు సొనలో మైదా వేసి చిక్కటి పిండిలా చేయాలి.
- ఈ పిండిలో నానబెట్టిన పనీరు ముక్కలు ముంచి కార్న్‌ఫ్లేక్స్ పొడిని అద్దాలి.
- కడాయిలో నూనె పోసి బాగా వేడెక్కాక పిండిలో ముంచిన పనీర్ ముక్కలను నూనెలో వేసి కరకరలాడేలా వేగించాలి.
- వేడిగా ఉన్న కార్న్‌ఫ్లేక్స్ క్రంబుల్డ్ పనీర్‌ని కెచప్ లేదా టొమాటో చట్నీతో తింటే ఎంతో రుచిగా ఉంటుంది.



ఆహారం-ఆరోగ్యం

జామతో లాభాలెన్నో...



ఈ మధ్య కాలంలో రకరకాల జామపళ్ళు వస్తున్నాయి. గులాబీ రంగు జామపళ్ళు, కిలో బరువుండే పెద్ద జామకాయలు మొదలైనవి. వాటిలో ఏ జామకాయలు మంచివి ? ఎప్పుడు తింటే మంచిది ?

- మొట్టమొదటిగా జీర్ణకోశాన్ని శుభ్రంగా ఉంచుతుంది. జామకాయలో ఉన్న ప్రత్యేకమైన పీచు పదార్థం, పెద్ద పేగులోని మలినాలను త్వరగా బయటకి పంపిస్తుంది. దీనివల్ల మలబద్ధకం ఉండదు. విషపదార్థాలు ఏర్పడవు. పెద్ద పేగు శ్లేష్మాన్ని (మ్యూకోసల్ లైనింగ్) రక్షించి క్యాన్సర్ వంటి రోగాలను దూరంగా ఉంచుతుంది.
- 12 వారాలు జామకాయలు తినడం వల్ల బీపీ 8 శాతం తగ్గుతుంది. 9 శాతం కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ట్రైగ్లిసరైడ్స్ 8 శాతం తగ్గుతుంది. అలాగే గుడ్ కొలెస్ట్రాల్ 8 శాతం పెరుగుతుందని పరిశోధనల ద్వారా తేల్చి చెప్పారు.
- జామకాయల్లో విటమిన్-సి అత్యధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధకశక్తిని పెంచుతుంది. విటమిన్-సి జీవక్రియ (మెటబాలిజం)లో, హిమోగ్లోబిన్ పెంచడంలో ఉపయోగపడుతుంది. ఒత్తిడి వల్ల జరిగే అనర్థాల నుంచి రక్షిస్తుంది.
- గులాబీ రంగు ఉన్న జామకాయాల్లో 'లికోపెన్' అనే కెరొటినాయిడ్ ఉంటుంది. మగవారిలో ప్రోస్టేట్ గ్రంధికి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా చేస్తుంది. ఆడవారిలో గర్భసంచి వ్యాధులకు సంబంధించిన హెచ్‌పీవీ వైరస్‌ని చంపుతుంది. 'లికోపెన్' రక్తనాళాలను శుభ్రంగా ఉంచుతుంది. దీనివల్ల ప్రతి అవయవానికి రక్త సరఫరా బాగా జరుగుతుంది. అన్ని అవయవాలకు పోషకాలు అందడం వల్ల అవి సరిగా పనిచేస్తాయి.
- విటమిన్ ఎ,బి,సి, పొటాషియం, ప్రత్యేకమైన పీచు పదార్థం, 'లికోపెన్' ఇవన్నీ కలిపి జామకాయను సూపర్ ఫ్రూట్‌ని చేసాయి.

ఐబిఎస్ (ఇరిటేబుల్ బొవెల్ సిండ్రోమ్) ఉన్నవారు తప్పించి, జామకాయలు అందరూ తినవచ్చు. అంటే మధుమేహం ఉన్నవారు కూడా భయం లేకుండా తినవచ్చు.

జామకాయ, చిన్న టొమాటో, వెల్లులి రెబ్బ (సన్నగా తరిగింది)లను ఒక్కోటి చొప్పున తీసుకోవాలి, కొద్దిగా కొత్తిమీర, తగినంత చాట్ మసాలా ఇవన్నీ కలిపి భోజనంతో పాటు వెరైటీ డిష్‌గా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు.



డాక్టర్ జానకి
న్యూట్రిషనిస్ట్
drjanakibadugu@gmail.com


నాన్న రియల్ నాయకన్!

విలక్షణ నటుడు కమల్‌హాసన్ 'మక్కళ్ నీది మయ్యమ్' పార్టీని ప్రారంభించడంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కమల్‌హాసన్ పెద్దకూతురు, సినీ నటి శృతిహాసన్ తండ్రికి బెస్టాఫ్‌లక్ చెప్పింది. తనకు మాత్రమే తెలిసిన తండ్రి వ్యక్తిత్వాన్ని ఆమె ఆవిష్కరించింది.


రాజకీయాల్లోకి రావాలనుకోవటం నాన్న తీసుకున్న నిర్ణయం. తనకు మంచిదనిపించిందే చేస్తారు. తను నమ్మినదాన్ని త్రికరణశుద్ధిగా ఆచరిస్తారు. అలాంటి తండ్రికి కూతురుగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వపడతా. నాన్నకు ఎప్పుడూ నా మద్దతు ఉంటుంది.

- ప్రజలు నాన్న మీద చూపించే అభిమానం చూస్తుంటే హృదయం చెమ్మగిల్లుతుంది. నాన్నలో ప్రజలకు మంచి చేయాలనే తపనుంది. ప్రజలకు మేలు చేయాలనే తాపత్రయాన్ని ఆయనలో చాలాసార్లు గమనించాను. ఆ విషయంలో నాన్న చిత్తశుద్ధిని తరచూ ప్రశంసిస్తుంటాను కూడా.
- నాన్న ఏ పని చేసినా ముందు లోతుగా ఆలోచిస్తారు. తరువాతనే రంగంలోకి దిగుతారు. అంతేకాదు తలపెట్టిన పని సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తారు కూడా. ఇది రాజకీయాలకూ వర్తిస్తుంది.
- నాన్నకు సామాజిక స్పృహ ఎక్కువ. అందుకే అభిమాన సంఘాలతో కలసి పెద్ద ఎత్తున సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల సమస్యలపై వారి పక్షాన తన వాణిని బలంగా వినిపిస్తున్నారు. అలా ఆయన రాజకీయ భవిష్యత్‌కు బలమైన పునాది పడింది.
- ప్రజల సమస్యలపై ఎవ్వరినైనా ఎదిరించి మాట్లాడగల ధైర్యం నాన్నకు ఉంది. నమ్మినదాని గురించి మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అలానే నాన్నకూ ఆ హక్కుంది. అయితే ఎవరికో వ్యతిరేకంగా మాట్లాడటం వల్ల ఆయనకేదో జరుగుతుందనే భయం నాకు లేదు.
- తమ ఆకాంక్షలు పూర్తిగా నెరవేరలేదనే వెలితి ప్రజల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే నాన్న పార్టీ పెట్టారు. ఇది దానికి తగిన సమయం కూడా. దేశంలో మహాత్మాగాంధీ కోరుకున్న మార్పు చూడాలంటే దానికోసం ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలి.
- సింపుల్‌గా జీవించటమే ఆయనలోని గొప్పతనం. గొప్ప స్టార్‌డమ్ ఉన్నా చాలా నిరాడంబరంగా ఉంటారు. ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా అలానే ఉంటారు. రాజకీయ ప్రస్థానంలో ఆయనకు తోడుగా ఉంటాను. ఇప్పుడే నేను పార్టీ సిద్ధాంతాలు, ఆదర్శాల గురించి మాట్లాడలేను.
- నా మనసుకు నచ్చినట్టు జీవించే క్రమంలో నేను దేనికి భయపడలేదు. నా తల్లిదండ్రుల నుంచే ధైర్యాన్ని పుణికి పుచ్చుకున్నాను. వాళ్లిద్దరూ స్వతంత్రంగానే జీవించారు. నేను కూడా వారిలానే జీవించాలని కోరుకున్నా.
- నేనెప్పుడూ నా మనసు మాటే వింటాను. నమ్మిందే చేశాను. దానివల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చినా నమ్మకం కోల్పోలేదు. .
- నాన్న నాస్తికుడు. కానీ నేను భగవంతుడిని విశ్వసిస్తాను. అలాగని ఆయన అభిప్రాయాలు మా మీద బలవంతంగా రుద్దలేదు.. ఎవ్వరిని గుడ్డిగా అనుసరించకూడదు, స్వంతంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి అని చెప్పేవారు. మమ్మల్ని అలానే పెంచారు.









పేపర్ కళ

స్టెప్ 1: ఒరిగామి పేపర్‌ను బొమ్మలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి.
స్టెప్ 2: పేపర్ వెనక్కి తిప్పి కింద నుంచి పైకి ఫోల్డ్ చేయండి
స్టెప్ 3: 'జెడ్' ఆల్ఫాబెట్ ఆకారంలోకి పేపర్ మారేలా ఫోల్డ్ చేయండి
స్టెప్ 4: బొమ్మల్లో చూపించిన విధంగా నిలువుగా రెండు పక్కలా కూడా ఫోల్డ్ చేయండి
స్టెప్ 5: 'మౌంటేయిన్ ఫోల్డ్' వచ్చేలా పేపర్‌ను మడవండి.
స్టెప్ 6: మరోసారి రెండు పక్కలా నిలువుగా మడవండి
స్టెప్ 7: బొమ్మలో చూపించిన విధంగా కాగితాన్ని ఫోల్డ్ చేసి, అన్‌ఫోల్డ్ చేయండి
స్టెప్ 8: మీరు ఇప్పటివరకూ చేసిన ఫోల్డింగ్స్ కారణంగా కాగితం పై భాగంలో మీకు రెండు దీర్ఘచతురస్రాకారాలు ఏర్పడతాయి. అప్పుడు బొమ్మలో చూపించిన విధంగా కాగితం కింది భాగం వరకూ ఫోల్డ్ చేయండి
స్టెప్ 9: మడతలన్నీ తీసేయండి
స్టెప్ 10: తాబేలు కాళ్లు ఆకారం వచ్చేలా కాగితాన్ని మడవండి
స్టెప్ 11: బొమ్మలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి
స్టెప్ 12: కాగితాన్ని 180 డిగ్రీలకు తిప్పండి.
స్టెప్ 13: మళ్లీ కాగితాన్ని ఫ్లిప్ చేయండి
స్టెప్ 14: మూడో వంతు కాగితాన్ని లోపలికి మడవాలి
స్టెప్ 15: తాబేలు ముందు కాళ్లు, వెనుక కాళ్లు ఆకారం వచ్చేలా ఫోల్డ్ చేయండి
స్టెప్ 16: కాగితాన్ని మళ్లీ ఫ్లిప్ చేయండి. అంతే తాబేలు రెడీ!



మన జాతీయ గేయం



బంకించంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం'ను జాతీయ గేయంగా గుర్తించారు. ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' గ్రంథం నుంచి ఈ గేయాన్ని స్వీకరించారు. తొలుత దీన్ని సంస్కృతంలో రాశారు. అరబిందో ఘోష్ ఆంగ్లంలోకి అనువదించారు. 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలపించారు.


క్విజ్

1) బ్యాక్టీరియా	ఎ) లెన్నెక్
2) రక్తప్రసరణ	బి) వోల్టా
3) స్టెతస్కోప్	సి) లీవెన్‌హుక్
4) మైక్రోస్కోప్	డి) విలియం హార్వే
5) ఎలక్ట్రిక్ బ్యాటరీ	ఇ) జాన్సన్

సమాధానాలు
జవాబు: 1- సి, 2- డి, 3- ఎ, 4- ఇ, 5-బి

మంచి పుస్తకం

'వండర్'ఫుల్ బుక్



'మీ ముందు రెండే రెండు ఆప్షన్లు ఉన్నాయి. ఒకటి 'నిజాయతీ', ఇంకోటి 'దయ'. దేన్ని ఎంచుకుంటారు?' మంచివాళ్లయితే నిజంగా 'దయ'నే ఎంచుకుంటారు. ఇది 'వండర్' అనే నవల ఇచ్చే సందేశం. ఆర్.జె. పలాసియో దీన్ని రచించారు. ఆగస్ట్ పుల్‌మ్యాన్ అనే ఓ పిల్లవాడి చుట్టూ ఈ నవల తిరుగుతుంది. జన్యుపరమైన కారణాలతో ఆగస్ట్ ముఖం పుట్టినాటికి సరిగ్గా ఉండదు. ఈ కారణంతో అతని ముఖానికి చాలా సార్లు సర్జరీ చేయాల్సి వస్తుంది. దాంతో అతడు కాస్త అందవికారంగా తయారవుతాడు. ఈ ఆత్మా నూన్యతతోనే స్కూల్ కూడా వెళ్లడు. తల్లి దగ్గరే చదువు నేర్చుకుంటాడు. కానీ ఇలాగే ఇంట్లో ఉండిపోతే ఆగస్ట్ బయట ప్రపంచానికి అలవాటు పడడనే కారణంతో అతణ్ణి స్కూల్‌కి పంపిస్తుంది అతని కుటుంబం. కానీ అతనికి తోటి పిల్లల నుంచి వెక్కిరింతలు ఎక్కువవుతాయి. ఇలాంటి ఇబ్బందులను తట్టుకొని తన కుటుంబం సహకారంతో జీవితాన్ని ఎలా ఆస్వాదించాడన్నదే మిగతా కథ! ఈ పుస్తక రచయిత్రి ఆర్.జె.పలాసియో జీవితంలో జరిగిన ఓ సంఘటనే ఈ నవలకు స్ఫూర్తి. ఒక రోజు రోడ్డు మీద వెళుతున్న ఓ అబ్బాయిని చూసి పలాసియో కూతురు ఏడవడం ప్రారంభించిందట. అతని ముఖం కాస్త విచిత్రంగా ఉండటమే కారణం. అప్పుడే ఈ నవల రాయాలని నిర్ణయించుకున్నారు. గతేడాది ఈ పుస్తకం ఆధారంగా ఇదే పేరుతో ఓ హాలీవుడ్ చిత్రం కూడా వచ్చింది. బాగా సక్సెస్ అయింది కూడా!

ఇది విన్నారా?



బారెంట్స్ సీ!

బారెంట్స్ సముద్రం ఆర్కిటిక్ సముద్రంలో ఒక చిన్న జల భాగం. నార్వే, రష్యా దేశాల తీరప్రాంతంలో ఉంది. దీని పొడవు 1300 కి.మీ. వెడల్పు 1050 కి. మీ. గతంలో దీన్ని 'ముర్మన్' సముద్రం అని పిలిచేవారు. తరువాత డచ్ నావికుడు 'విలియం బారెంట్స్' పేరు ఈ సముద్రానికి పెట్టారు. ఇక్కడ సముద్ర జలాల్లో అపార మత్స్య సంపద ఉంది. హైడ్రోకార్బన్ నిల్వలు ఎక్కువ.

కిడ్ సైంటిస్ట్

ఎలక్ట్రో మ్యాగ్నెట్!

కావలసిన వస్తువులు



- 3 అంగుళాల పొడవైన ఇనుప మేకు,
- రెండు అడుగుల పొడవైన కరెంట్ వైరు
- టార్చ్‌లైట్‌లో వాడే బ్యాటరీ

ప్రయోగం చేసే విధానం

రెండె వైపులా కొసలు వదిలి కరెంట్ వైరును మేకుకు చుట్టాలి.
కరెంట్ వైరుకు పైన ఉండే ప్లాస్టిక్ తొడుగును కొసల్లో అంగుళం పొడవున తొలగించాలి.
ఈ కొసలను బ్యాటరీ ధన, రుణ ధృవాలకు కలుపుతూ టేపుతో అంటించాలి. ఇప్పుడు ఈ వైరు ద్వారా మేకులోకి విద్యుత్ ప్రవహించి, విద్యుదయస్కాంత శక్తిగా మారుతుంది. కొన్ని పేపర్ క్లిప్‌లు ఉంచితే మేకు వాటిని ఆకర్షిస్తుంది.

దారి కనుక్కోండి



బుద్ధిలేని దొంగలు!

నీతి కథ!



ఒక బ్రాహ్మణుడు ఊరి నుంచి మరో ఊరికి ఒంటరిగా ప్రయాణిస్తున్నాడు. మధ్యదారిలో చీకటి పడింది. ఒంటరితనం దానికి తోడు అతను ప్రయాణించే దారి కూడా నిర్మానుష్యంగా ఉంది. ఎంతో భయం భయంగా అతని అడుగులు పడుతున్నాయి. అతని భయానికి తగ్గట్టే ఒక చోట నలుగురు దొంగలు ఆయనను అటకాయించారు. ఉన్నదంతా ఇచ్చేయమన్నారు.


బ్రాహ్మణుడి దగర రెండు బంగారు నగలూ, కొద్దిగా పైకమూ ఉన్నది. దాన్ని ఇవ్వకపోతే దొంగలు తన ప్రాణాలు కూడా తీయటానికి సిద్ధంగా ఉన్నట్టు కనబడ్డారు. బ్రాహ్మణుడు తన మూట విప్పి నగలూ, డబ్బూ చూపుతూ " దొంగ సొమ్ము దొంగలపాలే అవుతున్నది!, తీసుకోండి" అన్నాడు.

"ఇది దొంగ సొమ్మా?" అని దొంగలు ఆశ్చర్యంగా అడిగారు. "కాదామరి? రెండు మైళ్ల ఎగువన కొందరు దొంగలు పెళ్లి బండ్లను దోచేస్తూ, ఆ మాట ఎవరికీ చెప్పవద్దని నగలు, కొంత రొక్కమూ నా చేతిలో పెట్టారు," అన్నాడు బ్రాహ్మణుడు. ఆ మాట వింటూనే దొంగలు బ్రాహ్మణుడి సొమ్ము తీసుకునే ఆలోచన మానేసి, ఆయన వచ్చిన దిక్కుగా పరిగెత్తిపోయారు. బ్రాహ్మణుడు ముందుకు సాగి త్వరలోనే తన ఊరు చేరుకున్నాడు.

- కాళ్ల గోవిందరావు


SHINE screens
HAPPY BIRTHDAY
NATURAL STAR
NANI
VENKAT BOYANAPALLI
PRESENTS
కృష్ణార్జున యుద్ధం
MERLAPAKA GANDHI
SAHU GARAPATI HARISH PEDDI
HIPHOP TAMIZHA KARTHIK GATTAMNENI SAHI SURESH SATYA.G
#KRISHNARJUNAYUDHAM


HAPPY
BIRTHDAY
TO OUR HERO
NATURAL STAR
NANI
- NIHARIKA ENTERTAINMENT


BHAVYA CREATIONS
HAPPY BIRTHDAY
NANI
N
4
N
1
-V.ANAND PRASAD
WORKING TITTLE

ఆంధ్రజ్యోతి
బిజినెస్
11
విజయవాడ • శనివారం 24 ఫిబ్రవరి 2018
andhrajyothibusiness@gmail.com

చట్టపరంగా చర్యలకు ఆర్‌జియో హెచ్చరిక

న్యూఢిల్లీ: టెలికామ్ కంపెనీల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం రచ్చకెక్కింది. ట్రాయ్ తమకు అనుకూలంగా వ్యవహరిస్తుందంటూ సిఒఎఐ చేస్తున్న ఆరోపణలపై రిలయన్స్ జియో తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఎయిర్‌టెల్ వంటి కొందరు సభ్యులకు వంతపాడుతూ తమ ప్రతిష్ఠను దెబ్బతీసే ఈ దురుద్దేశపూరిత వ్యాఖ్యలను కాయ్ చేస్తోందని జియో ఆరోపించింది. ఈ అనుచిత వైఖరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కొందరు సభ్యుల ప్రోద్బలంతో కాయ్ జారీ చేస్తున్న ప్రకటనలు తమ ప్రతిష్ఠను మంటగలిపేట్టుగా ఉన్నాయని, కస్టమర్లలో తమ పట్ల ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేట్టుగా ఉన్నాయని ఆర్‌జియో పేర్కొంది. కాయ్, మరికొందరు టెలికామ్ ఆపరేటర్లపై పరువు నష్టం దావా వేసేందుకు వెనకాడమని హెచ్చరించింది.

పర్యాటకంపై ఫోకస్

» భాగస్వామ్య సదస్సు వేదికగా నేడు ఒప్పందాలు

» 50 సంస్థలు...రూ.5000 కోట్ల పెట్టుబడులు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): నగరంలో శనివారం నుంచి జరగనున్న పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో 50 సంస్థలతో పర్యాటక శాఖ ఒప్పందాలు చేసుకోనున్నది. ఇప్పటివరకు వచ్చిన ప్రతిపాదనల ప్రకారం చూస్తే ఐదు వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఏర్పాటుకానున్నాయి. పెట్టుబడులు పెట్టనున్న కంపెనీల ప్రతినిధుల్లో పలువురు శుక్రవారం రాత్రి నగరానికి చేరుకున్నారు. శనివారం ఉదయం పెట్టుబడిదారులకు పర్యాటక శాఖ అధికారులు అల్పాహార విందు ఇవ్వనున్నారు. అక్కడే ఒప్పందాలకు సంబంధించి డాక్యుమెంటేషన్ పూర్తిచేయనున్నారు. తరువాత మధ్యాహ్నం భాగస్వామ్య సదస్సు వేదికపై ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు సమక్షంలో ఆయా సంస్థల ప్రతినిధులతో పర్యాటకశాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్‌మీనా ఒప్పందాలు చేసుకోనున్నారు. అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులను నగర పర్యటనకు తీసుకువెళతారు.

ఆతిథ్యం, వినోదం, సాహస క్రీడలకు పెద్దపీట

శనివారం ఒప్పందం చేసుకునే సంస్థలలో అంతర్జాతీయంగా పేరున్న కంపెనీలు ఉన్నాయి. మహీంద్ర అండ్ మహీంద్ర గ్రూపునకు సంబంధించి మహీంద్ర హాలీడేస్, పర్యాటక కార్పొరేట్ రంగంలో పేరున్న ఎస్సెల్, ఎల్ఇపిఎల్ వంటి సంస్థలు ఉన్నాయి. మధురవాడలో ఫైవ్‌స్టార్ హోటల్ ఏర్పాటుకు ఒక సంస్థ ముందుకొచ్చింది. విజయవాడలో కూడా స్టార్ హోటళ్ల ఏర్పాటుపై కసరత్తు జరుగుతుంది. పర్యాటకులకు అనువుగా వుండేలా రిసార్ట్స్, కన్వెన్షన్ సెంటర్లు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, అగ్రి పర్యాటకం, వేసైడ్ ఎమినిటీస్, సాహస క్రీడలు...వంటి ప్రాజెక్టులపై శనివారం ఒప్పందాలు జరగనున్నాయి. విశాఖలో మధురవాడ పరిసరాల్లో హోటళ్లు, అమ్యూజ్‌మెంట్స్, విజయవాడ భవానీ ఐలాండ్‌లో పెట్టుబడులకు పలువురు ముందుకు వచ్చారు.

అమలులోకి గత ఒప్పందాలు

2016, 2017లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులలో పర్యాటక శాఖ మొత్తం 145 ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటిలో రూ.3152 కోట్లతో 74 ప్రాజెక్టుల పనులు సాగుతున్నాయి. మరో 39 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. మిగిలిన ప్రాజెక్టులు త్వరితగతిన పట్టాలెక్కేలా చర్యలు తీసుకుంటున్నామని పర్యాటక కార్యదర్శి ముఖేష్‌కుమార్ తెలిపారు.

పెట్టుబడులు రావాలంటే..
మౌలిక వసతులు ముఖ్యం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రప్పించి, యువతకు ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. పారిశ్రామికవేత్తలకు కావలసిన మౌలిక వసతులన్నీ సమకూరుస్తామని హామీ ఇస్తోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో లాండ్‌బ్యాంక్ ఉందని, కోరినంత భూమి ఇస్తామని, మానవ వనరులు సమృద్ధిగా వున్నాయని భరోసా ఇస్తోంది. వ్యాపార అనుమతులన్నీ 21 రోజుల్లోనే ఇవ్వడానికి సింగిల్ డెస్క్ విధానం అమలు చేస్తున్నామని చెబుతోంది. వ్యాపారానుకూల వాతావరణం కల్పించడంలో నంబర్‌వన్ స్థానంలో ఉన్నామని, పెట్టుబడులకు ముందుకు రావాలని ఆహ్వానిస్తోంది. ఇదే విషయాన్ని విశాఖపట్నంలో పారిశ్రామికవేత్తల వద్ద ప్రస్తావించగా క్షేత్ర స్థాయిలో ఆచరణ కనిపించినప్పుడే పెట్టుబడులు వస్తాయని అంటున్నారు.

మౌలిక వసతులున్న చోటే అభివృద్ధి

పరిశ్రమల ఏర్పాటుకు భూమి కేటాయించగానే సరిపోదని, అక్కడ పరిశ్రమ నిర్వహణకు నిరంతర విద్యుత్, నీరు, రహదారుల అనుసంధానం ముఖ్యమని వారన్నారు. చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీ, విశాఖపట్నంలో బ్రాండిక్స్, పరవాడలో రాంకీ ఫార్మాసిటీ, అచ్యుతాపురంలో ఎపి సెజ్‌లే ఇందుకు ఉదాహరణగా వారు చెప్పారు. ఆయా పారిశ్రామికవాడలకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించినందున అక్కడికి పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చాయంటున్నారు. రాష్ట్రంలో అనేక పారిశ్రామికవాడలున్నాయని, వాటికి రహదారులు కూడా లేవని, అటువంటి చోట పరిశ్రమలు ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు. కేంద్రం సాయం చేయకపోయినా, సరైన వసతులు లేకపోయినా, అనేక మంది ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారంటే...దానికి ఏకైక కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని, ఆయన కృషి, పట్టుదల చూసి, అండగా ఉంటారనే నమ్మకంతో వస్తున్నారని విశాఖ పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు.

ఎపిఐఐసికి పూర్థిస్థాయి సిఎండి అవసరం



పరిశ్రమలకు అవసరమైన భూములు కేటాయించే ఎపిఐఐసికి పూర్తిస్థాయి సిఎండిని నియమించి ప్రజలకు అందుబాటులో ఉంచాలి. మంత్రుల వెంట తిరిగే దుస్థితి తప్పించాలి. పారిశ్రామికవాడలన్నింటికీ మాస్టర్ ప్లాన్ రహదారులు వేయాలి. మౌలిక వసతులు ఎప్పటిలోగా కల్పిస్తారో తేదీ ప్రకటించి, పూర్తిచేయాలి. కోర్టులకు వెళ్లి కాలయాపన చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. పోలవరంపై ప్రతి సోమవారం సమీక్షిస్తున్నట్టుగా సిఎం పరిశ్రమలపై కూడా ప్రతినెలా సమీక్షించాలి. క్షేత్ర సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలి.

జి.సాంబశివరావు, అధ్యక్షులు, ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్

పాతవారినీ ప్రోత్సహించాలి



ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అంటూ కొత్తవారికి అన్నీ ఇస్తున్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి పరిశ్రమలను నడుపుతున్న వారి గురించి ఆలోచించడం లేదు. వారు కూడా కొనసాగితేనే అభివృద్ధి సాధ్యం. అది ప్రభుత్వం గుర్తించాలి. కేంద్రం స్పెషల్ స్టేటస్, రాయితీలు ఇస్తుందని అనేక మంది ఎంఓయులు చేసుకున్నారు. అవేవీ రావని తెలిశాక..వారు ఎవరూ ఎపి వైపు చూడడం లేదు. బిజెపి, తెలుగుదేశం పార్టీల మధ్య సఖ్యత పెట్టుబడులపై ప్రభావం చూపుతుంది.

జి.శివకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు, సిఐఐ


ఇండియాలో అన్నీ ఎక్కువే



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వబోమని ప్రకటించారు. హోదా కలిగిన 11 రాష్ట్రాలు దేశంలో ఉన్నాయి. అక్కడ రాయితీలు ఎక్కువ. వ్యాపారం చేసుకునే వారంతా అక్కడికే వెళతారు. వారిని ఇటువైపు రప్పించాలంటే. ఎపికి కూడా ఆ హోదా అవసరం. విదేశీ పెట్టుబడులు రావాలంటే పన్నులు తగ్గించాలి. విద్యుత్ ధరలు అందుబాటులోకి తేవాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించాలి. అవినీతిని జీరో చేయాలి. ఇప్పుడు పెట్టుబడిదారుల సదస్సుపై చూపించిన శ్రద్ధలో పది శాతం, ఎంఓయులు గ్రౌండింగ్ చేయడంపై పెట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనిశ్చితి ఉంటే వ్యాపారులు ముందుకురారు.

ఒ.నరేశ్‌కుమార్, ఉపాధ్యక్షులు, రుషికొండ ఐటి పార్క్ అసోసియేషన్

మౌలిక వసతులు కల్పించాకే పిలవాలి



అవగాహన ఒప్పందాల్లో నాణ్యత ఉండాలి. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాలి. ముందు పరిశ్రమలు పెట్టండి...ఆ తరువాత వసతులు ఇస్తామంటే కుదరదు. ప్రభుత్వమే ముందడుగు వేయాలి. పరిపాలనను సరళీకరించాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అంతర్జాతీయ ప్రమాణాలు తీసుకురావాలి. పారిశ్రామికవేత్తలకు చక్కటి వేదిక కల్పించాలి.

ఆర్‌విఎస్ రాజు, ఉపాధ్యక్షులు, ఎపి సిఐఐ

మార్చి 15-17 తేదీల్లో హైదరాబాదులో
దక్షిణాసియా ఆక్వా ఎక్స్‌పో

» 25 దేశాల నుంచి ఆక్వా సాంకేతిక నిపుణుల రాక

» ఆంధ్ర, తెలంగాణ, ఎన్ఎఫ్‌డిబిల ఆధ్వర్యంలో నిర్వహణ

భీమవరం : ఆక్వా రంగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీలపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు దక్షిణాసియా దేశాల స్థాయిలో వచ్చే నెల 15 నుంచి 17వ తేదీ వరకు ఆక్వా ఎక్స్ ఇండియా 2018 పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ డెల్టా ఆక్వా రైతుల సంఘం అధ్యక్షులు వేగేశ్న రామచంద్రరాజు చెప్పారు. దీనికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు, జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ, వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సహకారం అందిస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన మత్స్యశాఖ అధికారులతో కలిసి ఎక్స్‌పో వివరాలను ప్రకటించారు. ప్రస్తుతం రైతులు చేస్తున్న సాగులో మార్పులు తెస్తే మెరుగైన ఉత్పత్తి సాధించగలమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు ఎపి మత్స్యశాఖ కూడా సహకరిస్తున్నందు వల్ల ఆంధ్రప్రదేశ్ రైతులందరూ హాజరు కావాలన్నారు. లక్ష మంది రైతులు 25 వేల మంది ట్రేడర్స్ హాజరయ్యే అవకాశం ఉందన్నారు. 25 దేశాల నుంచి నిపుణులు హాజరవుతారన్నారు. ఆంధ్ర తెలంగాణతోపాటు తమిళనాడు కర్ణాటక, కేరళ, గోవా, ఒడిశా, బిహార్, పశ్చిమ బెంగాల్, అండమాన్ తదితర 11 రాష్ట్రాల నుంచి ఆక్వా రంగ రైతులు నిపుణులు హాజరవుతారని తెలిపారు. మనం తీసుకునే సగటు ఆక్వా ఆహారం 3.50 కిలోలే అని, ఇతర దేశాలలో ఈ సరాసరి పది కిలోలపైనే ఉంటుందని ఆయన చెప్పారు. దీనిపై అందరికి అవగాహన కల్పించేందుకు ఈ ఎక్స్‌పోలో ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

కాకినాడ పెట్రోకెమికల్స్ ప్లాంట్‌లో
సౌదీ ఆరామ్‌కో వాటా!

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ వద్ద ఉన్న 33,000 కోట్ల రూపాయల పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లో వాటాలను కొనుగోలు చేసేందుకు ప్రపంచంలోనే అతి పెద్ద ఆయిల్ సంస్థ సౌదీ ఆరామ్‌కో ఆసక్తి చూపిస్తోందని పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. కాకినాడ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌తో పాటు మహారాష్ట్రలో 1.8 లక్షల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయదలిచిన రిఫైనరీలో కూడా వాటాను తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తోందని ఆయన చెప్పారు. సౌదీ అరేబియా ఇంధన శాఖ మంత్రి ఖలీద్ అల్ ఫలీహ్‌తో చర్చలు జరిపిన అనంతరం ఈ రెండు రిఫైనరీల్లో వాటాలను తీసుకునేందుకు ఆసక్తిని చూపించారని ప్రధాన్ తెలిపారు. ప్రస్తుతం వాటాల కొనుగోలుకు సంబంధించి విధివిధానాలపై చర్చించాల్సి ఉందని ఆయన చెప్పారు. కాగా మహారాష్ట్రలో నిర్మించనున్న రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లో వాటాలను తీసుకునేందుకు సౌదీ ఆరామ్‌కో సహా అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఎడిఎన్‌ఒసి) ఆసక్తిని కనబరిచాయని ఆయన పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంయుక్తంగా ఈ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. మరోవైపు కాకినాడలో 15 లక్షల టన్నుల సామర్థ్యం గల పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను హెచ్‌పిసిఎల్, గెయిల్ ఇండియా అభివృద్ధి చేస్తున్నాయి.

దేశీయ మార్కెట్‌లో
మైక్రోపోర్ట్ మోకాలు, తుంటి ఇంప్లాంట్‌లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : అమెరికాకు చెందిన మైక్రోపోర్ట్ సంస్థ భారత మార్కెట్‌లో అత్యాధునికమైన మోకాలు, తుంటి ఇంప్లాంట్‌లను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా మైక్రోపోర్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రియాజ్ దేశాయ్ మాట్లాడుతూ తాము ఇప్పటివరకు హృద్రోగులకు ఉపయోగించే స్టెంట్లు మాత్రమే మార్కెటింగ్ చేస్తున్నామని, తాజాగా మోకాలు, తుంటి ఇంప్లాంట్లతో ఉత్పత్తుల శ్రేణిని మరింతగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ ఇంప్లాంట్లతో పాటు తమ ఉత్పత్తులను శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లో జరుగనున్న ఆర్థోప్లాస్టీ సదస్సులో ప్రదర్శించబోతున్నామని చెప్పారు. 60 సంవత్సరాలకు పైగా జాయింట్ ఇంప్లాంట్ల తయారీలో పని చేస్తున్న రైట్ మెడికల్‌కు చెందిన ఆర్థో రికాన్ వ్యాపారాన్ని కొనుగోలు చేశామని ఆయన అన్నారు. అమెరికా, యూరప్ సహా పలు దేశాలకు చెందిన వైద్యులు తమ ఇంప్లాంట్లను విరివిగా ఉపయోగిస్తున్నారని, భారత్‌లో కూడా పలు ప్రధాన ఆస్పత్రులతో సహకార ఒప్పందాలు కుదుర్చుకుని భారతీయ రోగులకు కూడా వాటిని విస్తృతంగా అందుబాటులోకి తెస్తున్నామని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో కూడా కిమ్స్, గ్లోబల్, మాక్సిక్యూర్, సన్‌షైన్ వంటి ప్రముఖ ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. తమ ఇంప్లాంట్లు ప్రస్తుతం వివిధ ఆస్పత్రులు వినియోగిస్తున్న వాటి కన్నా చాలా ఆధునికమైనవని, సాధారణ ఇంప్లాంట్లు వేయించుకున్న రోగులు ఎత్తైన ప్రదేశాలు ఎక్కడం, జాగింగ్ వంటివి చేయకూడదని, కాని తమ ఇంప్లాంట్లు వేయించుకున్న వారు ఈ పనులన్నీ చేయవచ్చునని దేశాయ్ వివరించారు. శస్త్రచికిత్స సమయంలో పెట్టే కోత నిడివి తగ్గడం వల్ల రోగి కోలుకునే సమయం కూడా తక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. వీటిని ప్రభుత్వం నిర్ణయించిన ధరల్లోనే అందుబాటులో ఉంచుతున్నామని ఆయన తెలిపారు.

ఫార్మా ఆవిష్కరణల
ప్రోత్సాహానికి ప్రత్యేక విభాగం

» జనరిక్‌ను ప్రత్యేకంగా నిర్వచించాల్సిన సమయం ఆసన్నమైంది..

» డిసిజిఐ డాక్టర్ ఈశ్వర రెడ్డి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఔషధ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఇండియా (డిసిజిఐ) డాక్టర్ ఎస్ ఈశ్వర రెడ్డి తెలిపారు. మరో 2-3 వారాల్లో ఈ విభాగాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని బయోఏషియా సదస్సులో మీడియాతో చెప్పారు. ఆవిష్కరణలకు తగిన ప్రోత్సాహం లభించడం లేదని సదస్సులో పలువురు ఇండస్ట్రీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారని, అందుకే ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు, తానే ఈ సెల్‌కు అధ్యక్షత వహించనున్నట్లు డిసిజిఐగా ఈమధ్యే బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రెడ్డి వెల్లడించారు. తద్వారా ఫార్మా రంగ ఆవిష్కరణకర్తలకు, నియంత్రణ మండలికి మధ్య సంప్రదింపుల పరంగా నెలకొన్న అంతరాన్ని పూడ్చడంతోపాటు ఔషధాల ఆవిష్కరణ, వాటి కమర్షియలైజేషన్ పరంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ విభాగం కోసం శాశ్వత ప్రాతిపదకన సిబ్బందిని నియమించడంతోపాటు అనుమతుల కోసం తగిన వ్యవస్థను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

ప్రస్తుతం డ్రగ్స్ అండ్ కాస్మొటెక్స్ చట్టంలో 'జనరిక్ ఔషధం' అని ప్రత్యేక పదమేదీ లేదని, కేవలం కొత్త ఔషధం, ఔషధం అనే నిర్వచనాలు మాత్రమే ఉన్నాయని డాక్టర్ రెడ్డి తెలిపారు. ఏదేని ఔషధం నియంత్రణ మండలి అనుమతులు పొందినప్పటి నుంచి నాలుగేళ్ల వరకు కొత్తఔషధంగా పరిగణించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీ అంతర్జాతీయంగా విస్తరిస్తున్న తీరును బట్టి చూస్తే జనరిక్ ఔషధం అనే పదాన్ని ప్రత్యేకంగా నిర్వచించాల్సిన సమయం ఆసన్నమైందని డాక్టర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే, ఇది ఎప్పటిలోగా సాధ్యపడవచ్చన్న విషయాన్ని మాత్రం ఆయన చెప్పలేనన్నారు.

క్రూడ్ ధర హేతుబద్ధంగా ఉంచండి

» సౌదీకి భారత్ సూచన



న్యూఢిల్లీ : భారత్‌కు సరఫరా చేసే క్రూడాయిల్ ధర హేతుబద్ధంగా ఉండేలా చూడాలని సౌదీ అరేబియాను కేంద్రం అభ్యర్థించింది. ఇలా చేయడం వల్ల ప్రపంచంలోనే మూడో పెద్ద ఆయిల్ వినియోగదేశం అయిన భారత్‌కు క్రూడాయిల్ సరఫరా చేస్తున్న దేశాల్లో రియాద్ అగ్రస్థానం తిరిగి సాధించగలుగుతుందని తెలిపింది. ఆయిల్ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ విషయం తెలిపారు. సౌదీ అరేబియా ఆయిల్ శాఖ మంత్రి ఖలీద్ అల్ ఫలీతో సమావేశమైన సందర్భంగా ఈ అంశం ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఉభయులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా ధర నిర్ణయం ఉండాలని కోరినట్టు చెప్పారు. సౌదీ అరేబియాను పక్కకు నెట్టి భారత్‌కు క్రూడాయిల్ సరఫరా చేసే ప్రధాన దేశంగా నంబర్ వన్ స్థానాన్ని 2017 సంవత్సరంలో ఇరాక్ ఆక్రమించింది. భారత్‌లో నిర్మాణంలో ఉన్న వ్యూహాత్మక ఆయిల్ రిజర్వ్‌లో కూడా సౌదీకి వాటా ఇవ్వడానికి ప్రతిపాదన చేసినట్టు ప్రధాన్ చెప్పారు. 60 లక్షల టన్నుల వ్యూహాత్మక ఆయిల్ రిజర్వ్ చేతిలో ఉంచుకునే లక్ష్యంతో భారత్ ఇప్పటికే మూడు ప్రదేశాల్లో నిల్వ వసతుల నిర్మాణం పూర్తి చేయగా నాలుగో వసతి కూడా నిర్మాణంలో ఉంది. అబూధబీ నేషనల్ ఆయిల్ కంపెనీకి ఇచ్చిన మాదిరిగానే సౌదీ ఆరామ్‌కోకి వాటా ఇచ్చే విషయం మరింతగా చర్చించాలనుకుంటున్నామని, వారి నుంచి కూడా దానికి ఆసక్తి వ్యక్తం అయిందని ఆయన అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద క్రూడాయిల్ ఉత్పత్తి సంస్థ అయిన సౌదీ ఆరామ్‌కో మార్కెట్ వాటా పెంచుకోవడం, తమ క్రూడాయిల్‌కు నిలకడగా మార్కెట్ ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా విదేశాల్లో ఆయిల్ రిఫైనరీల నిర్మాణంలో ఇన్వెస్ట్ చేస్తోంది. ప్రధానంగా ఇండోనేసియా, మలేసియాల్లో దీర్ఘకాలిక ఆయిల్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకుంది.

రెండేళ్లలో 500 'సెలెక్ట్' మొబైల్ స్టోర్లు

» రూ.200 కోట్ల పెట్టుబడి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : మొబైల్ రిటైల్ మార్కెట్లోకి 'సెలెక్ట్' పేరుతో మరో మొబైల్ రిటైల్ స్టోర్ బ్రాండ్ అడుగుపెట్టింది. తొలి దశలో 500 స్టోర్లను ఏర్పాటు చేయటం ద్వారా దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సెలెక్ట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై గురు చెప్పారు. శుక్రవారం నాడిక్కడ ఆయన దేశవ్యాప్తంగా రిటైల్ నెట్‌వర్క్ కలిగిన తొలి మల్టీ రిటైల్ బ్రాండ్ సెలెక్ట్ అని ఆయన తెలిపారు. మార్చి 15న హైదరాబాద్‌లో 23, తిరుపతిలో 2 స్టోర్లను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో 40 శాతానికి పైగా విక్రయాలు రిటైల్ స్టోర్ బ్రాండ్ ద్వారానే సాగుతుండగా, తూర్పు, ఉత్తరాది మార్కెట్లలో ఇలాంటి ఫార్మాట్లతో కూడిన స్టోర్లు లేవని ఆయన పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తొలుత దక్షిణాది మార్కెట్లో కార్యకలాపాలు ప్రారంభించి అనంతరం తూర్పు రాష్ట్రాల మార్కెట్లలోకి సెలెక్ట్‌ను విస్తరించాలని నిర్ణయించినట్లు గురు చెప్పారు. తొలి దశలో రెండేళ్ల వ్యవధిలో 500 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం 200 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు గురు వెల్లడించారు. అంతర్గత వనరులు, బ్యాంకుల నుంచి ఈ మొత్తాలను సమీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కో స్టోర్ కోసం ప్రాంతాన్ని బట్టి 25 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు చెప్పారు. రెండో దశలో 200 స్టోర్లు మలి దశలో మరో 300 స్టోర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నాలుగేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా సెలెక్ట్ స్టోర్లను 1000కి చేర్చనున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో 750 స్టోర్లను ఉత్తరాది రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కంపెనీ ఏర్పాటు చేయనున్న స్టోర్ల కోసం సుమారు 3,000 మందిని తెలుగు రాష్ట్రాల నుంచే నియమించుకోనున్నట్లు గురు తెలిపారు.

ఎసిసిఎ కోర్సులతో
మెరుగైన ఉద్యోగ అవకాశాలు

ACCA

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అకౌంటింగ్ విభాగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, కంపెనీల అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందిస్తూ ఫైనాన్షియల్ ప్రొఫెషనల్స్‌కు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు లండన్ కేంద్రంగా ఉన్న అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఎసిసిఎ) ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ హెడ్ ఎండి సాజిద్ ఖాన్ తెలిపారు. తమ కోర్సులను ఆఫర్ చేసేందుకు గాను దేశీయంగా ఉన్న ఇనిస్టిట్యూషన్లు, యూనివర్సిటీలతో చేతులు కలుపుతున్నామని చెప్పారు. ఇప్పటికే దేశీయంగా సిఎ, సిఎస్, సిఎంఎ కోర్సులను ఆఫర్ చేస్తున్న 40 ఇనిస్టిట్యూట్లతో ఒప్పందం చేసుకున్నామని, 8 విశ్వవిద్యాలయాలతో కలిసి పని చేస్తున్నామని శుక్రవారంనాడిక్కడ ఎఫ్‌టాప్సీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ఇప్పటికే 600 మందికి ఎసిసిఎ సర్టిఫికేషన్ లభించిందని, వీరికి దేశ విదేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు లభించాయని చెప్పారు. మూడేళ్ల కాలపరిమితి ఉండే ఎసిసిఎ కోర్సులను పూర్తి చేయడం ద్వారా అకౌంటింగ్ రంగంలో ఉద్యోగాలను పొందవచ్చన్నారు. ఇప్పటికే సిఎ, ఐసిడబ్ల్యుఎలను పూర్తి చేసిన వారు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ కోర్సుల్లో చేరవచ్చన్నారు. 181 దేశాల్లో ఎసిసిఎ కోర్సులను అందిస్తున్నామని, ఇప్పటికే రెండు లక్షల మంది క్వాలిఫైడ్ సభ్యులు ఉన్నట్టు ఆయన చెప్పారు.

'వాట్సప్ లీక్'
వీరులెవరో నిగ్గు తేల్చండి

» హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు సెబి ఆదేశం

న్యూఢిల్లీ : బ్యాంకు ఆర్థిక ఫలితాలను వాట్సప్ ద్వారా లీక్ చేసిన వ్యవహారంలో ఎవరెవరు బాధ్యులో గుర్తించాలని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును సెబి ఆదేశించింది. బ్యాంకులో సరైన నియంత్రణ లేకపోవడం వల్లనే ఈ బాగోతం జరిగినట్టు ప్రాథమిక ఆధారాలున్నాయని తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆర్థిక ఫలితాలు ప్రకటించడానికి ముందే అందులోని విషయాలన్నీ వాట్సప్ ద్వారా వెలుపలికి చేరిన ఈ కేసు సంచలనం సృష్టించింది. వెనువెంటనే ఆ అంశంపై స్పందించిన సెబి భవిష్యత్తులో ఇలాంటివి చోటు చేసుకోకుండా నివారించేందుకు అంతర్గత వ్యవస్థలను పటిష్ఠం చేయాలని అప్పుడే మందలించింది. అంతర్గత విధానాలు, వ్యవస్థల ప్రస్తుత స్థితి, స్వభావాన్ని తెలియచేస్తూ వాటిని ఎలా పటిష్ఠం చేశారో తెలిపే ఒక నివేదిక పంపాలని కూడా ఆదేశించింది. అలాగే ఆ వ్యవస్థలను రోజువారీగా పర్యవేక్షించే ఉద్యోగుల పేర్లు తెలియచేయాలని కోరింది.

సెకనుకు 3 గిగాబిట్ డేటా వేగం

» 5జి నెట్‌వర్క్‌ను పరీక్షించిన ఎయిర్‌టెల్, హువే

న్యూఢిల్లీ : టెలికాం సంస్థ భారతి ఎయిర్‌టెల్, ఎక్విప్‌మెంట్ల తయారీ సంస్థ హువేలు దేశంలోనే తొలిసారిగా 5జి నెట్‌వర్క్‌ను పరీక్షించాయి. ఇందులో భాగంగా సెకనుకు 3 గిగాబిట్‌లకు పైగా డేటా వేగం నమోదైంది. ఈ ట్రయల్‌ను మనేసర్‌లోని ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో నిర్వహించినట్టు హువే తెలిపింది. ఇది చాలా చిన్నదే అయినా 5జి ప్రయాణంలో ఇది ఎంతో ముఖ్యమైన అడుగు అని భారతి ఎయిర్‌టెల్ నెట్‌వర్క్స్ డైరెక్టర్ అభయ్ సవర్గాంకర్ తెలిపారు. 5జి గేమ్ చేంజర్‌లాంటిదని, ఇది జీవనం, పని విధానంలో మార్పులు తీసుకువస్తుందని అన్నారు. దేశంలో 5జి ఏకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు తమ భాగస్వాములతో కలిసి పని చేస్తామని ఆయన చెప్పారు. 5జి టెక్నాలజీ ఆధారంగా మరింత మెరుగ్గా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి), ఆగ్మెంటెడ్ రియాలీ/వర్చువల్ రియాలిటీ సర్వీసులను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే 4జి టెక్నాలజీ ద్వారా దేశవ్యాప్తంగా డేటా వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. 5జి వస్తే డేటా వాడం భారీ స్థాయిలో విస్తరించే అవకాశం ఉంటుందని టెలికాం పరిశ్రమవర్గాలు అంటున్నాయి.

బిఎండబ్ల్యు మోటరాడ్ బైక్స్ ధరల తగ్గింపు

ముంబై : జర్మనీకి చెందిన బిఎండబ్ల్యు గ్రూప్ సంస్థ బిఎండబ్ల్యు మోటరాడ్ తన ప్రీమియం మోటార్ సైకిళ్ల ధరలను 10 శాతం వరకు తగ్గించింది. అడ్వెంచర్, స్పోర్ట్, టూరింగ్, హెరిటేజ్, రోడ్‌స్టర్ కేటగిరీల్లో బైకులకు ఈ తగ్గింపు వర్తిస్తుందని కంపెనీ తెలిపింది. ధరల తగ్గింపుతో మరికొంత మంది బైక్‌ల ప్రియులు బిఎండబ్ల్యు మోటార్‌సైకిళ్ల అనుభూతిని ఆస్వాదించే అవకాశం లభిస్తుందని బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పవా తెలిపారు. గత ఏడాదిలో కంపెనీ తన ప్రీమియం బైక్‌ల విక్రయాలను దేశీయ మార్కెట్లో ప్రారంభించింది. 12 మోడళ్ల ద్వారా తొమ్మిది నెలల కాలంలోనే 252 బైక్‌లను విక్రయించింది. అహ్మదాబాద్, బెంగళూరు, ముంబై, పుణె, ఢిల్లీ, చెన్నై, కోచిలోని ఔట్‌లెట్ల ద్వారా బైక్‌లను కంపెనీ విక్రయిస్తోంది.

తగ్గిన వజ్రాల దిగుమతులు

ముంబై : మన దేశ మార్కెట్లోకి విదేశాల నుంచి సానబట్టిన, కోసిన వజ్రాల దిగుమతులు తగ్గుతున్నట్టు జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జిజెఇపిసి) తెలిపింది. గత ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు వీటి దిగుమతులు 14.44 శాతం తగ్గి 152.7 కోట్ల డాలర్లకు చేరుకున్నట్టు పేర్కొంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో దిగుమతులు 178.51 కోట్ల డాలర్ల స్థాయిలో ఉన్నాయి. సమీక్షాకాలంలో రిటర్న్ కన్‌సైన్‌మెంట్ విలువ 495.5 కోట్ల డాలర్లుగా ఉంది. 2017 ఏప్రిల్-నవంబరు కాలంలో వజ్రాల ఎగుమతులు 284 శాతం పెరిగి 40,809 కోట్ల రూపాయల స్థాయికి చేరాయన్న వార్తల నేపథ్యంలో జిజెఇపిసి ఈ గణాంకాలను వెల్లడించింది.

పెరిగిన విదేశీ మారక నిల్వలు

ముంబై : మన దేశ విదేశీ మారక నిల్వలు జనవరి 16తో ముగిసిన వారంలో 196 కోట్ల డాలర్లు పెరిగి 42,172 కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. అంతకు ముందు వారంలో ఈ నిల్వలు 215.4 కోట్ల డాలర్లు తగ్గాయి. బంగారం నిల్వలు 2151.4 కోట్ల డాలర్ల వద్ద యథాతథంగా ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 1.3 కోట్ల డాలర్లు పెరిగి 154.6 కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. అదే విధంగా ఐఎంఎఫ్ వద్ద నిల్వలు 2.17 కోట్ల డాలర్లు పెరిగి 208.7 కోట్ల డాలర్లకు చేరినట్టు భారత రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) తెలిపింది.

వైకింగ్ ఎయిర్‌తో మహీంద్రా ఒప్పందం



చిన్న నగరాల కనెక్టివిటీపై దృష్టి



ముంబై : దేశంలో చిన్న నగరాలకు కనెక్టివిటీ అవకాశాలు నానాటికీ పెరుగుతూ ఉండడంతో ఒకరికి ఒకరు పోటీ కాని విధానంలో ఆ రంగంలో సహకరించుకునేందుకు కెనడాకు చెందిన వైకింగ్ ఎయిర్‌తో దేశీయ కార్పొరేట్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా అనుబంధ సంస్థ మహీంద్రా ఏరోస్పేస్ ఒప్పందం కుదుర్చుకుంది. గుర్తించిన ప్రదేశాల్లో నిర్దిష్ట నిర్వహణాపరమైన అవసరాలకు అనుగుణంగా కస్టమర్లకు సేవలందించనున్నట్టు రెండు కంపెనీలు ప్రకటించాయి. కెనడాలోని విక్టోరియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న వైకింగ్ ఎయిర్ యుటిలిటీ విమాన సర్వీసుల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ఇటు భూమి మీద నుంచి, అటు నీటి ఉపరితలం నుంచి కూడా నడపగల 19 సీటర్ ప్రయాణికుల ట్విన్ ఇంజన్ టర్బోప్రాప్ సీరీస్ 400 ట్విన్ ఆటర్ విమానాలు ఉత్పత్తి చేస్తుంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత పర్యటన సందర్భంగా రెండు కంపెనీల మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయని మహీంద్రా ప్రకటించింది. భారత్‌కు చెందిన భిన్న భౌగోళిక స్వభావం గల మార్కెట్ ఉభయ సంస్థలకు ఏరోస్పేస్ విభాగంలో పరస్పర లాభసాటి అయిన విధంగా సహకారం అందించుకునేందుకు ఎన్నో మార్గాలు ముందుంచిందని ఆ ప్రకటనలో తెలిపారు. వైకింగ్ ట్విన్ ఆటర్ సీరీస్ 400 విమానాలు, 8 నుంచి 10 సీట్లుండే మహీంద్రా ఎయిర్ వ్యాన్ భిన్న భౌగోళిక ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించే కస్టమర్లకు చక్కని ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ప్రాంతీయ కనెక్టివిటీలో కార్యకలాపాలు సాగించే కస్టమర్ల అవసరాలను తమ విమానాలు తీరుస్తాయని, చిన్న నగరాలకు విమాన సర్వీసులు నడపడానికి ఉద్దేశించిన ఉడాన్ స్కీమ్ మరింత చొచ్చుకుపోయేందుకు దోహదకారిగా ఉంటాయని మహీంద్రా ఏరోస్పేస్ చైర్మన్ ఎస్‌పి శుక్లా అన్నారు. ప్రస్తుతం తాము ఎనిమిది సీట్లుండే యుటిలిటీ పిస్టన్ విమానం మహీంద్రా ఎయిర్ వ్యాన్ 8, 20 సీట్లుండే టర్బోప్రాప్ యుటిలిటీ విమానం మహీంద్రా ఎయిర్ వ్యాన్ 10 తయారుచేస్తున్నామని, రానున్న కాలంలో వాటిని స్కై, అండ్ ఫ్లోట్ వెర్షన్లు రెండింటిలోనూ విడుదల చేయాలనుకుంటున్నామని ఆయన చెప్పారు. సీరీస్ 400 ట్విన్ ఆటర్ విమానాలకు, ప్రత్యేకించి సీ ప్లేన్‌లకు భారత్‌లో అవకాశాలు అపారంగా ఉన్నాయని తాము భావిస్తున్నట్టు వైకింగ్ ఎయిర్ సిఇఒ డేవిడ్ కర్టిస్ అన్నారు.

కెనడాలో టెక్ మహీంద్రా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

- రూ.510 కోట్ల రూపాయల పెట్టుబడి

న్యూఢిల్లీ : ఐటి సర్వీసుల దిగ్గజం టెక్ మహీంద్రా కెనడాలో కృత్రిమ మేథస్సు, బ్లాక్ చెయిన్ టెక్నాలజీలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఒఇ) ఏర్పాటుకు సంసిద్ధత ప్రకటించింది. ఇందుకోసం 10 కోట్ల కెనడియన్ డాలర్లు (రూ.510 కోట్లు) ఇన్వెస్ట్ చేయనున్నట్టు తెలిపింది. విభిన్న రంగాల్లో ఇన్నోవేషన్‌కు దోహదం చేస్తున్న ప్రత్యేకించి ఫిన్‌టెక్, స్మార్ట్‌సిటీలకు ఉపయోగపడే టెక్నాలజీలు రెండింటిపైన ఈ కేంద్రం దృష్టి సారిస్తుందని టెక్ మహీంద్రా ఒక ప్రకటనలో తెలిపింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత పర్యటన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. ఈ కేంద్రం ఏర్పాటుతో అటు కెనడియన్లకు, ఇటు ఇండియన్లకు కీలకమైన ఆ రెండు టెక్నాలజీలను అందుకోవడంతో పాటు ఆయా రంగాల్లో ప్రతిభను పెంచుకుని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి వీలు కలుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు. కొత్త ఆవిష్కరణలకు కెనడా ఇస్తున్న ప్రాధాన్యం, అక్కడ ఉన్న ప్రతిభావంతుల సంఖ్య కారణంగా ఇలాంటి సిఒఇ ఏర్పాటు చేయడానికి కెనడా ఆకర్షణీయమైన ప్రదేశంగా తాము భావించినట్టు పేర్కొంది. దీనివల్ల ఇన్నోవేషన్ విభాగంతో పాటు వ్యాపార, విద్యా రంగాలతో కూడా విస్తృత సహకారానికి అవకాశం ఉంటుందని తెలిపింది.



భారత ప్రీమియం

బైక్ విభాగంపై కవసాకి ఆసక్తి

కోల్‌కతా : గత ఏడాది ఏప్రిల్‌లో బజాజ్ ఆటోతో బంధాన్ని తెగతెంపులు చేసుకున్న ఇండియా కవసాకి మోటార్స్ దేశంలో ప్రీమియం బైక్‌ల విభాగంలో వివిధ రకాల బైక్‌లు ప్రవేశపెట్టాలని ఆసక్తిగా ఉంది. దేశంలో అధిక ధర పలికే హైఎండ్ బైక్‌లకు గిరాకీ అధికంగా ఉన్నదని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ యుతాకా యమషితా అన్నారు. డీమానిటైజేషన్, జిఎస్‌టి ప్రభావాలున్నప్పటికీ ప్రజల ఆదాయాలు పెరుగుతూ ఉండడం ప్రీమియం బైక్‌లకు కలిసి వచ్చే అంశమని, ఈ మార్కెట్ ఏడాదికి 30 శాతం వృద్ధిని నమోదు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం ఇండియా కవసాకి మోటార్స్ పుణెలోని సొంత ఫ్యాక్టరీలో 300 సిసి నుంచి 1400 సిసి శ్రేణిలో బైక్‌లను అసెంబుల్ చేసి మార్కెటింగ్ చేస్తోంది. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు దేశంలో 1500 ప్రీమియం బైక్‌లను విక్రయించినట్టు ఆయన చెప్పారు. దేశంలో డెవలప్‌మెంట్ సెంటర్లతో పాటు 22 డీలర్‌షిప్‌లు కూడా నడుపుతున్నట్టు ఆయన చెప్పారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,480	31,430	31,500	31,350	30,580
క్రితం ముగింపు	31,450	---	31,470	31,300	30,540
22 క్యారెట్లు	29,150	29,150	28,980	29,070	29,120
క్రితం ముగింపు	29,120	---	28,750	28,980	29,090
వెండి (కిలో)	39,700	40,000	39,500	39,700	41,600
క్రితం ముగింపు	39,600	---	39,600	39,500	41,400

కావేరి హాస్పిటల్స్ విస్తరణ

- హైదరాబాద్, బెంగళూరుల్లో హాస్పిటల్స్ ఏర్పాటు
- ఈ నెల 23 నుంచి 25 వరకు మెడికల్ ఎక్స్‌పో
- సిఇఒ మణివణ్ణన్ వెల్లడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : తమిళనాడు కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న కావేరి హాస్పిటల్స్, హైదరాబాద్‌లో హాస్పిటల్‌ను ఏర్పాటు చేసేందుకు రెడీ అవుతోంది. శుక్రవారం హెల్త్‌కేర్ మెడికల్ ఎక్విప్‌మెంట్ ట్రేడ్ ఫెయిర్ 'మెడికల్'ను ప్రారంభించిన సందర్భంగా మెడిఎక్స్‌పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్ లిమిటెడ్ సిఇఒ, కావేరి హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ మణివణ్ణన్ వెల్లడించారు. ప్రస్తుతం తమిళనాడులో కావేరి హాస్పిటల్స్ 1000 పడకల సామర్థ్యం గల హాస్పిటల్స్‌ను నిర్వహిస్తోందని, కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలను విస్తరించాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం హాస్పిటల్ టర్నోవర్ 350 కోట్ల రూపాయలుగా ఉండగా వచ్చే మూడేళ్ల కాలంలో ఇది 1,000 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని హాస్పిటల్స్, మెడికల్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేయటంలో పలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి, వీటిని దృష్టిలో ఉంచుకుని బిటుబి హాస్పిటల్ ఎక్విప్‌మెంట్ ఎక్స్‌పోను ప్రారంభించామని, ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో ఈ ఎక్స్‌పోను నిర్వహించటం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరగనున్న ఈ ఎక్స్‌పోలో 180 మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని ఆయన చెప్పారు. కాగా ఈ ఎక్స్‌పో ద్వారా 30 కోట్ల రూపాయల వ్యాపారాన్ని అంచనా వేస్తున్నట్లు మణివణ్ణన్ తెలిపారు.

మళ్లీ 34000 ఎగువకు సెన్సెక్స్

మార్చి డెరివేటివ్స్‌కు శుభారంభం.. 323 పాయింట్లు అప్

ముంబై : స్టాక్ మార్కెట్ మార్చి నెల డెరివేటివ్స్ సీరీస్‌కి శుభారంభం పలికింది. కీలక సూచీలు రెండూ మంచి లాభాలతో ముగిశాయి. దీనికి తోడు రూపాయి మరోసారి పుంజుకుని 31 పైసలు బలపడడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌కు దోహదపడింది. ఉదయం పాజిటివ్‌గానే ప్రారంభమైన సెన్సెక్స్ వెనువెంటనే ర్యాలీ బాట పట్టి కీలక స్థాయి 34000ను దాటింది. ఇంట్రాడేలో 34167.60 పాయింట్లను తాకి చివరికి 322.65 పాయింట్ల లాభంతో 34142.15 పాయింట్ల వద్ద ముగిసింది. ఈ నెల 15వ తేదీ తర్వాత సెన్సెక్స్ నమోదు చేసిన గరిష్ఠ స్థాయి ఇదే. నిఫ్టీ కూడా 108.35 పాయింట్ల లాభంతో 10491.05 పాయింట్ల వద్ద క్లోజయింది. పిఎన్‌బి కుంభకోణంతో వరుస పతనాలు నమోదు చేస్తున్న మార్కెట్లకు ఈ ర్యాలీ కొంత ఊరట కలిగించినట్టయింది. ఇది ప్రధానంగా ఓవర్‌సోల్డ్ స్థితి వల్ల వచ్చిందన్న విషయం గమనించాలని మార్కెట్ వర్గాలంటున్నాయి. అయితే అన్ని రంగాల్లోను కొనుగోళ్లు జరిగాయని, మెటల్, ఫార్మా షేర్లు ఈ ర్యాలీకి అండగా నిలిచాయని వారు చెప్పారు. హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఆర్‌ఐఎల్, వేదాంత, ఐటిసి, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా ఇండెక్స్ జోరుకు దోహదపడ్డాయి. ఈ ర్యాలీ వచ్చే వారంలో కూడా కొనసాగవచ్చునని, 10600 వద్ద నిఫ్టీకి బలమైన నిరోధం ఉన్నదని రెలిగేర్ బ్రోకింగ్ ప్రెసిడెంట్ జయంత్ మాంగ్లిక్ అన్నారు.

- ఉత్తర్‌ప్రదేశ్‌లో 981 కోట్ల రూపాయల విలువ గల హైవే ప్రాజెక్టు కాంట్రాక్టు తమకు లభించినట్టు సద్భావ్ ఇంజనీరింగ్ ప్రకటించింది.


క్యుఐపి ద్వారా రూ.3,500 సమీకరణ

అర్హులైన సంస్థాగత ఇన్వెస్టర్లకు ఈక్విటీ షేర్ల కేటాయింపు ద్వారా 3,500 కోట్ల రూపాయలు సమీకరించినట్టు మొబైల్ ఆపరేటర్ ఐడియా సెల్యులార్ ప్రకటించింది. ఒక్కోటి 82.50 రూపాయల ధరపై మొత్తం 42.42 కోట్ల ఈక్విటీ షేర్లను క్యుఐపి ద్వారా కేటాయించినట్టు తెలియచేసింది. ఇండస్ టవర్స్‌లో తమకు గల 11.15 శాతం వాటా కూడా విక్రయించే అవకాశం పరిశీలిస్తున్నామని, ఈ నిధులు వొడాఫోన్‌తో విలీనం అయ్యే ఉమ్మడి సంస్థ ఆర్థిక పటిష్ఠతకు దోహదపడతాయని ఆ ప్రకటనలో తెలిపింది.

జనవరిలో 84 పిఇ డీల్స్

జనవరి నెలలో గత ఏడాదితో పోల్చితే విలువపరంగా ప్రైవేట్ ఈక్విటీ డీల్స్ 23 శాతం పెరిగాయి. 98.3 కోట్ల డాలర్ల విలువ గల (రూ.) 84 పిఇ డీల్స్ చోటు చేసుకున్నాయి. గత ఏడాది జనవరిలో నమోదైన పిఇ డీల్స్ 81 కాగా వాటి విలువ 79.6 కోట్ల డాలర్లు (రూ.). గ్రాంట్ థార్న్‌టన్ సంస్థ ఈ వివరాలు ప్రకటించింది. ప్రధానంగా స్టార్టప్‌లలో అధికంగా నిధులు వచ్చాయని, విలువపరంగా 52 శాతం వాటా స్టార్టప్‌లదేనని కంపెనీ తెలిపింది.


విద్యుత్ రంగంలోని సెంబ్‌కార్ప్ ఎనర్జీ ఇండియా పబ్లిక్ ఇష్యూ జారీకి అనుమతి కోరుతూ సెబికి దరఖాస్తు చేసింది. సింగపూర్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయిన సెంబ్‌కార్ప్ ఇండస్ట్రీస్ ప్రమోట్ చేసిన ఈ సంస్థ పునర్ వినియోగ ఇంధన వనరులు, థర్మల్ ప్రాజెక్టులు చేపడుతుంది. రుణ భారం తగ్గించుకుని ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకునేందుకు 4,095 కోట్ల రూపాయల నిధులు సమీకరించనున్నట్టు సెంబ్‌కార్ప్ దరఖాస్తులో ప్రకటించింది. ఇష్యూలో భాగంగా 12,89,41,129 షేర్లను సెంబ్‌కార్ప్ యుటిలిటీస్, 1,78,33,065 షేర్లను గాయత్రి ఎనర్జీ వెంచర్స్ విక్రయిస్తాయని పేర్కొంది. గత డిసెంబరు నాటికి ఈ కంపెనీ 4.07 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఇందులో 0.50 గిగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.



ఫామ్‌గేట్ ధర (కిలో) రూ.		వెంకాబ్ బ్రాయిలర్ చికెన్	
హైదరాబాద్	75.00	విజయవాడ	79.00
కరీంనగర్	76.00	గుంటూరు	79.00
వరంగల్	77.00	ఒంగోలు	81.00
మహబూబ్‌నగర్	75.00	చిత్తూరు	75.00
కర్నూలు	75.00	నెల్లూరు	75.00
విశాఖపట్నం	83.00	అనంతపురం	76.00
గోదావరి	78.00		



రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15		నెక్ (100 గుడ్లు)	
హైదరాబాద్	355.00	చిత్తూరు	388.00
వరంగల్	357.00	చెన్నై	395.00
విజయవాడ	363.00	నమక్కల్	380.00
గోదావరి	363.00	బెంగళూరు	385.00
విశాఖపట్నం	365.00	ముంబై	400.00



ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.04	68.45
పౌండ్	82.35	95.52
యూరో	72.66	84.25
ఆస్ట్రేలియా డాలర్	46.21	53.48
బహ్రెయిన్ దినార్	159.88	183.22
కువైట్ దినార్	179.06	222.91
ఒమని రియాల్	156.56	179.12
సౌదీ రియాల్	15.69	18.61
సింగపూర్ డాలర్	44.70	52.95
యుఎఇ దిరమ్	16.07	18.78

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ADITYA SPIN. 8.2(8)350
AGRO TECH FO 630.3(631.35)1165
AISHWARYA TE 6.09(6.36)3445
ALPHAGEO (I) 814.05(808.4)2426
ALU FLUORIDE 110.6(108.35)7069
AMAR RAJA BA 814.45(797.05)10924
ANDHRA BANK 45.95(45.55)137717
ANDHRA CEMEN 11(10.92)11590
ANDHRA PETRO 58.4(56.95)64564
ANJANI PORTL 191.5(191.8)143
ASTRA MICRO 93.95(90.45)100987
AUROB.PHARMA 601.85(587.15)351051
AVANTEL LTD 521.85(523.35)6452
AVANTI FEEDS 2413.45(2310.25)11582
B.N.RATHI SE 41.55(40.5)1199
BALAJI AMINE 666.7(651.45)13386
BAMBINO AGRO 238.05(235.75)338
BARTRONICSIN 13.57(12.93)56822
BHAGIRA.CHEM 297(293)505
BHAGYA INL 41.6(41.8)10426
BHARATFIN 998.15(977.65)20355
BNR UDYOG 30.7(32)557
CAMBRIDGE 72.4(72.4)11034
CCHHL 13.8(13.75)13525
CCL PRODUCTS 287.7(278.45)4663
CELESTIAL 17.4(17.55)9370
CIL SECURITS 29.8(29.55)424
COROM INTER 552.3(519)42028
CUBEX TUBING 25.7(24.5)1
CYBERMATE 3.16(3.28)13111
CYIENT 622.3(623.95)10776
DANLAW TECH. 69.65(68.25)5591
DECAN CEMENT 585.5(567.55)1008
DECCAN POLYP 3(3)80
DHAN ROTO SP 55.9(55.9)10277
DIAMONPOWER 13.75(13.65)68175
DIVI'S LAB. 1049.55(1018.25)34752
DIVYA.GRANIT 102(105)50
DQ ENT 14.7(14.8)32631
DR.REDDY'S 2169.25(2121.3)25863
EMPEE SUGARS 4.08(4.01)3355
EVEREST ORG. 139.75(136)357
FACOR ALLOYS 3.24(3.21)355303
FIRSTOBJ 14.15(13.75)530
GATI LTD. 113.3(112)55960
GAYATRI BIO 9.5(9)109
GAYATRI PROJ 212.45(213.3)22405
GENNEX LAB 4.58(4.47)132379
GMR INFRASTR 18.75(17.6)4084890
GODAVARI DRU 34(35.05)4551
GOLDST INFRA 195.85(194.8)19194
GOLDSTONE EN 13.4(13.65)3250
GRANULES (I) 117.45(113.15)169076
GVK POWERINF 17.5(16.75)1889750
HBL P SYS 57.55(55.25)82500
HERITGFOOD 677.2(678.6)1538
I.C.S.A. IND 3.22(3.34)23806
IKF TECHNO .68(.69)243339
INCAP LTD. 89.25(88.05)738
IPAPPM 319(311.05)12700
IVRCL LTD 4.55(4.51)163152
KAKATIYA CEM 292.95(290.35)1590
KALLAM SPG. 30.75(30.35)88044
KAVERI SEED 494.2(460.25)50779
KCP LTD 130.9(128.1)18640
KERNEX MICRO 44.45(43.5)4343
KNR CONST 294.9(294.25)17161
KREBS BIOCHM 159.85(155)1015
LANCO INFRA 1.32(1.26)757263
LOKESH MACH 67.55(68.1)25222
LOTUS CHOC 49.05(50.1)3171
MADHUCON PRJ 27.4(27.6)31995
MOLD-TEK TEC 60(59.5)160
MOSCHIP SEMI 33.1(33.6)41714
MSR INDIA 51.45(46)24843
N C L IND. 230.7(230.2)6297
NACLIND 43.4(42.7)10987
NATCO PHARM 778.4(766.85)35981
NCC 125.3(122.7)378352
NEHA INTER. 7.57(7.45)7354
NETTLINX LTD 79.75(84.5)24078
NEULAND LAB. 706.7(698)114
NIHAR INFO 15(15.35)49
NILE LTD. 808.9(828.05)11244
NTL 3.95(3.91)3550
OIL COUNTRY 43.3(42.7)11209
PADMALAYA TE 4.79(4.98)11841
PALRED 94.5(92.95)1414
PANYAM CEMEN 48.55(48)10935
PENNAR STEEL 59.4(58.5)40462
PFL INFOTECH 8.79(9.24)4376
PHYTOCHEM I. 62.45(63.7)4121
PITTI LAMIN. 92.6(90.5)8264
POKARNA LTD 206.85(208.95)2609
PRAJAY ENGS. 13.25(13.5)23407
PREMIER EXPL 391.35(390.8)932
PRISM CEMENT 126.1(124.9)68353
RAIN 382.9(372.1)477620
RAJ PACKAGIN 39.25(37.75)2172
REG.CERAMIC 5.73(5.96)2915
RESTILE CER. 7(7)17120
SAGAR CEM. 967.7(957.45)513
SAMKRG PIST. 302.25(293.1)15200
SAMPRE NUTRI 53.45(51.4)1173
SANGHI IND. 115.2(111.95)32487
SATVAH.ISPAT 21.7(22.1)12798
SAVEN TECHNO 20(19.75)1821
SMPL 1.42(1.38)13348
SMS PHARMACE 88.85(89.3)5526
SREE RAYALA 168.35(162.8)1114
STEEL EXCH 29.55(28.15)100795
SUJANA INDUS .94(.9)67101
SURANATP 5.21(5.15)2677
SURYACHAKRA 1.09(1.14)23550
SURYAMBA SP 72.5(74.05)140
SURYAVA SPIN 6.31(6.01)100
SURYLAK.COTT 80.5(80.2)13477
SUVEN LIFE S 189.7(189.4)26652
TAJ GVK HOTL 167.85(165)7597
TANLA 31.45(30.4)42521
TRANSCORP IN 34(34.25)8941
TRANSGENE BI 2.39(2.36)2220
TRANSPORT CO 282.5(286.3)468
USHER AGRO 6.35(6.67)29024
VICEROY HOTE 15.8(15.6)16210
VIJAY TEXTIL 56.55(55.65)3550
VIMTA LABS 209.95(207)1706
VIRAT CRANE 51.8(51.65)2719
VIRINCHI 118(116.25)41986
VISAKA IND. 680(679)6792
VISTA PHARMA 42.55(42.6)11383
VIVIMED LABS 76.75(76)123311
VST INDUS. 3251(3300.15)32
WATERBASE 317.15(308.4)322762
XLENERGY 2.97(2.94)1626
YBRANTDIGI 5.37(5.35)61113
ZEN TECH 117.85(117.35)13990
ZENOTECH 43.75(45)11335

ఎన్ఎస్ఇ-500 (NSE)

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 613.15(607)3244
AARTIIND 1170.4(1155.1)15067
ABAN 173(168.3)1272941
ABB 1523.25(1516.25)34475
ABFRL 150.95(149.75)158995
ABGSHIP 10.8(10.75)6767
ACC 1651.45(1632.35)301333
ADANIENT 204.35(203.3)5007111
ADANIPORTS 406.5(404)1953157
ADANIPOWER 32.15(31.05)7417257
ADANITRANS 209.4(208.05)791438
AEGISCHEM 252.3(252.75)88478
AHLUCONT 371.35(359.45)23411
AIAENG 1474.25(1484.55)11341
AJANTPHARM 1374.45(1350.3)149023
AKZOINDIA 1758.15(1763.4)4541
ALBK 52.2(51.95)3421153
ALLCARGO 177.65(175.45)140093
ALOKTEXT 3.25(3.1)3408014
AMARAJABAT 814.15(795.55)255893
AMBUJACEM 260.2(256.9)2201036
AMTEKAUTO 23.15(23.05)497269
ANANTRAJ 57.5(56.45)841576
ANDHRABANK 45.85(45.55)1639619
APARINDS 780.65(782.15)4689
APLLTD 561.9(563.7)19400
APOLLOHOSP 1231.6(1246.45)361498
APOLLOTYRE 268.85(262.95)2901084
ARVIND 410.7(391.85)2556084
ASHIANA 172.65(170.65)41521
ASHOKA 221.8(219.6)110803
ASHOKLEY 134.4(132.35)7724163
ASIANPAINT 1101.8(1118.1)1140118
ASTRAL 781.4(760.05)99321
ASTRAZEN 1031.7(1041.75)1259
ATUL 2670.55(2649.35)2913
AUROPHARMA 601.9(586.85)5799249
AVANTIFEED 2410.6(2311.7)159084
AXISBANK 536.65(530.25)3888629
BAJAJ-AUTO 2986.4(2974.3)377558
BAJAJCORP 485.3(484.9)40744
BAJAJELEC 505.6(500.35)297187
BAJAJFINSV 5019.65(4951.85)136396
BAJAJHIND 12.95(12.9)1498963
BAJAJHLDNG 2737.1(2712.95)2975
BALKRISIND 1094.85(1075)194147
BALLARPUR 13.85(13.4)935295
BALMLAWRIE 231.15(228.3)49128
BALRAMCHIN 116.4(114.45)2647876
BANKBARODA 145.55(143.4)14280404
BANKINDIA 128.95(129)3975621
BASF 2026.65(2014.9)5794
BATAINDIA 718.2(698.6)267871
BBTC 1551.5(1522.55)168200
BEML 1232.5(1194.2)673547
BERGEPAINT 245.85(240.6)334988
BFUTILITIE 448.9(440.95)471299
BGRENERGY 118.9(118.25)43845
BHARATFIN 1000.2(977.5)800128
BHARATFORG 750(756.2)833265
BHARTIARTL 425.55(416.1)6763260
BHEL 92.9(91.25)5903091
BHUSANSTL 50.4(48.95)4637440
BIOCON 628.25(619.75)7309244
BIRLACORPN 871.5(880.8)64455
BLISSGVS 189.45(189.65)95274
BLUEDART 4193.1(4240.15)8940
BLUESTARCO 739.1(731.9)22270
BOMDYEING 280(277.2)3029496
BOSCHLTD 18920.6(18889.7)11409
BPCL 429.9(427.45)3418049
BRFL 63.85(62.3)97222
BRIGADE 281.85(278.9)10509
BRITANNIA 4961.9(4855.85)152705
CADILAHC 406.55(400.65)618503
CANBK 313.85(309.2)2566173
CAPF 672.55(665.35)583632
CARERATING 1372.7(1370.5)12223
CASTEXTECH 4.85(4.95)1262149
CASTROLIND 193.65(188.25)1036125
CCL 287.4(277.6)481882
CEATLTD 1617.6(1571.45)571941
CENTRALBK 69.4(65.5)2554156
CENTURYPLY 315.15(313.8)286879
CENTURYTEX 1194.7(1149)583553
CERA 3235.6(3225.1)3443
CESC 1001.7(977.05)421372
CHAMBLFERT 157.5(154.05)265133
CHENNPETRO 355.35(351.05)789900
CHOLAFIN 1415.6(1379)397357
CIPLA 595.65(589.65)1576584
CLNINDIA 575.15(575.4)9661
COALINDIA 310.95(311.55)3195456
COLPAL 1049.8(1042.15)248270
CONCOR 1329.75(1332.7)311096
COROMANDEL 552.35(520.3)347630
CORPBANK 33.35(32.7)313968
COX&KINGS 239.75(234.95)94303
CRISIL 1921.7(1920.1)16890
CUB 170.25(170.1)296168
CUMMINSIND 820.3(816.95)190266
CYIENT 623.45(619.65)123772
DABUR 330.6(327.1)2071180
DALMIABHA 2716.6(2737.8)117476
DBCORP 330.65(322.7)107827
DBREALTY 58.15(55.5)950026
DCBBANK 164.3(162.4)910413
DCMSHRIRAM 571.2(547.2)189424
DEEPAKFERT 348.85(329.85)245032
DELTACORP 365.9(348.9)3637022
DEN 104.05(102.9)182551
DENABANK 20.9(20.55)1113525
DHANUKA 640.6(627.3)10850
DHFL 576.3(551.05)6188969
DISHTV 74.25(74.35)6277347
DIVISLAB 1050.1(1019.25)806228
DLF 225.15(219.85)4446123
DREDGECORP 692.1(689)310673
DRREDDY 2167.05(2123.45)743506
DYNAMATECH 1947.65(1623.05)62171
ECLERX 1336.95(1353.65)19722
EDELWEISS 260.6(257.5)1008079
EICHERMOT 26724.4(26868.5)86803
EIDPARRY 319.7(311.1)149842
EIHOTEL 168.8(169.45)141456
ELECTCAST 32.15(31.4)219483
ELGIEQUIP 310.25(309.3)12541
EMAMILTD 1072.2(1059.75)34912
ENGINERSIN 170.8(162.55)2699411
EROSMEDIA 202.15(200.25)373076
ESCORTS 878.6(871.4)1131810
ESSDEE 64.7(62.9)28448
ESSELPACK 270.8(272.85)109555
EVEREADY 381.5(383.9)188817
EXIDEIND 210.05(206.75)673366
FCONSUMER 61.25(60.25)3811372
FDC 288.55(285)178433
FEDERALBNK 94.75(89.75)18729626
FINCABLES 704.35(694.7)146224
FINPIPE 640.35(625.05)66705
FLFL 368.6(365)46491
FORTIS 159.95(146.3)71207389
FSL 51.85(50.25)17162301
GAIL 458.4(466.15)4127768
GATI 113.15(112.05)391056
GDL 201.25(197.35)368844
GEPIL 840.6(819.8)12847
GESHIP 379.35(383.75)34772
GET&D 413.1(409.95)37503
GILLETTE 6646.05(6666.95)6133
GLAXO 2404.7(2411.95)17257
GLENMARK 534.3(523.55)929934
GLOBOFFS 30.65(31.2)56454
GMDCLTD 141.35(138.55)99000
GMRINFRA 18.75(17.55)52498421
GODFRYPHLP 875.7(867.9)105752
GODREJCP 1048.2(1042.05)272575
GODREJIND 548.5(539.05)373670
GODREJPROP 780.9(774.75)119951
GPPL 142.25(141.9)140652
GRANULES 117.35(112.35)2578335
GREAVESCOT 123.75(119.6)1125005
GREENPLY 347.65(343.15)28341
GRINDWELL 498.2(512.15)37451
GRUH 546.4(542.8)447979
GSFC 128.2(125.95)1203210
GSKCONS 6788.65(6764.95)18761
GSPL 199.25(199.95)561888
GUJFLUORO 777.1(749.45)325639
GUJGASLTD 855.1(860.1)6852
GULFOILLUB 985.5(985)2147
GVKPIL 17.55(16.8)6407505
HATHWAY 38.25(38)282984
HAVELLS 507.7(495.2)1096165
HCC 34(33)5928727
HCL-INSYS 63.9(62.25)4627945
HCLTECH 955.6(941)2837583
HDFC 1824.2(1819.25)2023292
HDFCBANK 1880.55(1853.2)1019187
HDIL 49.95(49.4)9160643
HEIDELBERG 154.75(152.6)181706
HEROMOTOCO 3494.7(3481.2)142023
HEXAWARE 352.15(351.9)2015711
HFCL 28.2(27.9)3968857
HIMATSEIDE 354.8(352.4)55995
HINDALCO 246.55(239.9)6908252
HINDCOPPER 74.45(73.1)1525787
HINDPETRO 386.1(384.1)2025920
HINDUNILVR 1323.15(1326.45)896708
HINDZINC 328(314.15)3963412
HMT 34.1(34.8)828
HMVL 242.5(242.85)1575
HONAUT 16605.9(16022.15)923
HOTELEELA 19.35(19.3)882255
HSIL 427.95(423.55)26085
HTMEDIA 93(91.55)95609
IBREALEST 221.7(221.45)3468033
IBULHSGFIN 1283.65(1267.4)1179582
ICICIBANK 322.75(318.35)7949765
ICRA 3801.75(3852.75)707
IDBI 77.15(74.1)29336696
IDEA 82.15(81.2)8054441
IDFC 53(51.6)2745351
IFBIND 1394.5(1362)14084
IFCI 23.15(22.65)7253091
IGARASHI 826.55(814.6)8663
IIFL 735.75(771.25)253465
IL&FSTRANS 71.85(70.45)191838
INDHOTEL 131.45(132.55)1221717
INDIACEM 158.05(155.1)2893309
INDIANB 318(319.5)1260148
INDOCO 262.6(260.5)39317
INDUSINDBK 1643.5(1623.5)616552
INEOSSTYRO 904.35(912.05)9388
INFRATEL 340.4(333.85)3108532
INFY 1155.65(1160.75)4729914
INGERRAND 729.15(713.6)12596
INOXLEISUR 278.2(279.5)49020
INOXWIND 129.25(131.6)100447
INTELLECT 186.7(183.55)339701
IOB 19.6(19.65)596461
IOC 368.4(363.2)2608100
IPAPPM 318.75(310)34967
IPCALAB 672.75(661.45)759359
IRB 227.25(217.05)1014568
ITC 269.05(267.1)6529253
J&KBANK 66(66.5)328104
JAGRAN 163.8(162.85)38930
JAICORPLTD 162.2(158.7)1279737
JBCHEPHARM 305.65(303.9)18640
JBFIND 159.35(155.8)42505
JCHAC 2226.55(2261.8)12373
JETAIRWAYS 745.45(733.9)2853445
JINDALPOLY 357.2(330.6)248266
JINDALSTEL 265(250.25)13491018
JISLJALEQS 118(112.75)12061348
JKCEMENT 1029.2(1019.45)16993
JKIL 333.9(329.4)58007
JKLAKSHMI 425.8(420.6)63703
JKTYRE 153.15(151.2)1096678
JMFINANCIL 148.15(147.25)943333
JPASSOCIAT 19.15(16.35)185260648
JPINFRATEC 13.65(13)19246272
JPPOWER 6.3(5.9)6530292
JSWENERGY 82(79.1)2070976
JSWHL 1750.1(1695.5)3935
JUBILANT 883.8(991.8)14259561
JUBLFOOD 2003.3(1974.9)593887
JUSTDIAL 464.2(451.9)2280251
JYOTHYLAB 346.85(348.5)33276
KALPATPOWR 460.65(453.55)65498
KANSAINER 488.4(487.7)150149
KEC 401.25(398.85)1744260
KESORAMIND 132.95(128.85)293627
KIRLOSENG 353.45(355.75)1844
KITEX 246.4(223.6)330599
KOLTEPATIL 337.55(330.75)131109
KOTAKBANK 1080.85(1072.5)2272854
KPIT 206.75(201.25)2797712
KRBL 582.95(577.7)36202
KSCL 493.2(458.1)1127127
KSK 12.35(12.15)576826
KTKBANK 133.45(128.7)2151261
KWALITY 86.75(87.1)2199011
L&TFH 162.2(158.7)2591635
LAKSHVILAS 115(114.9)228809
LAOPALA 645.25(642.7)9452
LAXMIMACH 6180.8(6027.05)12170
LICHSGFIN 517.65(506.6)1184937
LITL 1.3(1.25)485475
LT 1301.7(1292)2176017
LUPIN 807.5(800.05)1754473
M&M 718.65(721.95)1648932
M&MFIN 441.35(423.75)1070597
MAGMA 161.9(160.3)24290
MAHINDCIE 230.05(230.65)165358
MAHLIFE 453.3(450.2)8973
MANAPPURAM 108.25(105.45)4728694
MANPASAND 387.9(378.8)79556
MARICO 306.65(302.9)901694
MARKSANS 38.8(38.2)2279573
MARUTI 8698.8(8634.05)567960
MAYURUNIQ 505.2(509.7)179345
MCDOWELL-N 3238.85(3157.3)249224
MCLEODRUSS 166.7(165.75)120743
MERCK 1489.15(1446.1)93056
MHRIL 300.6(300.7)55777
MINDACORP 195.8(195.55)121786
MINDTREE 811.9(740.7)5970601
MMTC 52.25(52.05)850244
MOIL 215.45(210)262568
MONSANTO 2504.3(2493.75)5857
MOTHERSUMI 318.9(310.65)8097594
MOTILALOFS 1182.05(1192.15)117462
MPHASIS 906.8(906.25)336166
MRF 72473.4(70107.8)7984
MRPL 116.6(115.7)774740
MTNL 23.7(24.25)1581435
MUTHOOTFIN 387.8(370.5)1549769
NATCOPHARM 778.15(766.6)341187
NATIONALUM 67.95(65)6444275
NAUKRI 1197.25(1149.95)51735
NAVKARCORP 164.1(164.15)147534
NCC 125.3(122.8)5497936
NETWORK18 49.9(48.6)504486
NHPC 27.6(26.6)7747226
NIITTECH 831.25(822.55)1198297
NITINFIRE 5.65(5.6)216033
NLCINDIA 99.95(99.8)114191
NMDC 130.15(126.65)3376900
NTPC 163.55(160.75)3809344
OBEROIRLTY 480.95(480.5)61549
OFSS 4032.3(4090.6)103709
OIL 344.5(340.25)425682
OMAXE 225.25(226.85)129514
ONGC 189.8(186.1)4880302
ORIENTBANK 106.1(105.1)2121958
ORIENTCEM 148.35(145.6)64025
ORISSAMINE 1696.75(1699.15)2423
PAGEIND 22805.2(22257.25)13105
PARSVNATH 21.3(21.85)479409
PCJEWELLER 332.35(327.5)8310640
PEL 2623.9(2590.1)122361
PERSISTENT 821.8(782.35)818220
PETRONET 243.55(240.7)5663188
PFC 107.8(104.65)5622029
PFIZER 2306.8(2268.85)17256
PFS 31.25(30.4)1056939
PGHH 9355.05(9407.65)3176
PHOENIXLTD 569.05(566.25)171036
PIDILITIND 900.7(885.5)901633
PIIND 837.55(841.05)29350
PNB 113.45(114.6)45035931
POLARIS 470.55(470.5)85296
POWERGRID 193.25(190.25)6506718
PRAJIND 90.95(89.65)486651
PRESTIGE 314.3(317.85)135101
PRISMCEM 125.85(124.4)595233
PTC 100.1(98.3)2301984
PUNJLLOYD 20.65(20.35)1069659
PURVA 136.7(134.85)207383
PVR 1370.15(1384.55)230219
RADICO 353(330.8)2842857
RAIN 382.5(372.05)2861134
RAJESHEXPO 801.35(797.45)124314
RALLIS 227.85(225.55)128160
RAMCOCEM 718.3(714.1)236097
RAMCOSYS 456.1(447.4)25226
RATNAMANI 901.4(888.45)5020
RAYMOND 950.95(922)382278
RCF 82.25(81.6)1330462
RCOM 27.6(27.35)33561141
RECLTD 140.3(136.65)2495145
REDINGTON 148.05(149.95)69013
RELAXO 609.45(603.45)19152
RELCAPITAL 469.8(456.1)5502284
RELIANCE 934.25(924.35)4850839
RELINFRA 454.55(439.95)2192481
RENUKA 16.1(15.85)2480428
REPCOHOME 546.6(540.85)372117
RIIL 479.55(470.7)318872
RKFORGE 745.15(730.45)82030
RNAVAL 41.05(40.7)3769544
ROLTA 71.3(70.5)1443713
RPOWER 44.35(43.55)7064831
RTNPOWER 6.1(6.05)2867720
RUCHISOYA 18.05(16.95)8309986
SADBHAV 399.35(392)158735
SADBHIN 136.15(136.55)231778
SAIL 87.05(83.9)17567924
SANOFI 4825.95(4835.65)51739
SBIN 276.05(272.6)15482147
SCHAEFFLER 5348.9(5361.85)577
SCHNEIDER 113.75(111.8)1634459
SCI 73.1(72.8)853415
SHARDACROP 395.85(387.3)4936
SHILPAMED 450.35(443.05)33571
SHK 278.6(275.3)61219
SHOPERSTOP 527.9(522.05)22914
SHREECEM 17219.5(16729.55)14677
SHRIRAMCIT 1985.65(1975.3)4621
SIEMENS 1172.1(1193.2)449737
SIMPLEXINF 582.25(566.4)27406
SINTEX 21.3(21.25)1502487
SITINET 19.3(19.35)78286
SJVN 34.8(34.45)490486
SKFINDIA 1839.85(1849)5343
SMLISUZU 798.55(784.75)15981
SNOWMAN 52.2(51.1)615917
SOBHA 552.85(551.45)96860
SOMANYCERA 661.3(674.3)19866
SONATSOFTW 329.85(327.05)490011
SOUTHBANK 26.9(26.4)5422797
SPARC 458(432.3)2922829
SREINFRA 81.7(77.55)1734809
SRF 1922(1899.45)145850
SRTRANSFIN 1322.85(1298.45)447273
STAR 693.5(681.2)348931
STCINDIA 152.35(150.55)33129
SUNDARMFIN 1695(1624.75)82591
SUNDRMFAST 573.65(540.05)466361
SUNPHARMA 569.65(541.45)30844893
SUNTV 928.55(908.3)852264
SUPREMEIND 1184.8(1176.95)18476
SUVEN 189.95(189.05)187168
SUZLON 13(12.55)42440805
SWANENERGY 190.15(191.25)278867
SYMPHONY 1691.2(1698.25)17014
SYNDIBANK 60.6(59.7)4257981
SYNGENE 578.9(572.95)94364
TAKE 171.05(169.4)151332
TATACHEM 706.75(696.85)300185
TATACOFFEE 135.35(133)328950
TATACOMM 639.15(617.85)307812
TATAELXSI 1019.75(997.85)488284
TATAGLOBAL 270.7(262.15)3895920
TATAMOTORS 360.2(358.5)6751064
TATAMTRDVR 203.75(201.95)1182460
TATAPOWER 85.75(84.9)6224406
TATASPONGE 1034.7(1020.1)121248
TATASTEEL 677.75(637.55)21866214
TBZ 105(104.05)141798
TCS 3075.8(3050.2)1681250
TECHM 621.45(602.6)3490526
TECHNO 359.4(350.25)34094
TEXRAIL 94.35(94.1)222465
THERMAX 1153.5(1152.65)8659
THOMASCOOK 236.3(231.85)240019
TIDEWATER 6524.8(6453.95)1666
TIMKEN 820.8(798.45)34198
TITAN 814.2(817.5)2446637
TNPL 368.15(362.25)426846
TORNTPHARM 1336.55(1322.2)103815
TORNTPOWER 263.8(254.35)1153410
TREEHOUSE 12.5(12.25)21425
TRIDENT 73.1(71.8)318753
TRITURBINE 117.15(115.55)65277
TTKPRESTIG 7107.1(7085.85)1933
TTML 6.15(6.15)550006
TV18BRDCST 58.45(56.15)9439247
TVSMOTOR 667.85(631.4)1229159
TVSSRICHAK 3665.7(3650.1)2502
TVTODAY 455.15(456.15)52311
UBL 1080.3(1056.35)280657
UCOBANK 27.15(27.25)443457
UFLEX 365.2(360.6)186954
ULTRACEMCO 4116.4(4099.9)136480
UNICHEMLAB 330(333.95)87932
UNIONBANK 108.6(107.35)4372709
UNITECH 7.15(6.9)22335891
UPL 700.55(675.45)2454631
VAIBHAVGBL 690.8(690.35)4791
VAKRANGEE 189.7(199.65)1465938
VEDL 337.9(328.65)11270987
VIDEOIND 16.55(16.5)5700545
VIJAYABANK 57(57.4)1055225
VINATIORGA 781.75(798.45)16350
VIPIND 343.75(334.05)216295
VOLTAS 588.9(581.05)1932922
VRLLOG 414.35(412.75)59496
VSTIND 3250.45(3284.15)853
VTL 1367(1357.45)12917
WABAG 554.65(552.1)56984
WABCOINDIA 7140.75(7049)4321
WELCORP 167.15(161.05)524625
WELSPUNIND 63.4(64.2)851328
WHIRLPOOL 1411.35(1410.55)16892
WIPRO 295(292.65)3667414
WOCKPHARMA 785.3(762.2)1918253
WONDERLA 377.15(374.6)9989
ZEEL 569.95(567.05)1052867
ZEELEARN 41.4(41.15)367457
ZENSARTECH 900(901.75)13309
ZYDUSWELL 1250.8(1252.7)7207



ఆంధ్రజ్యోతి
REAL ESTATE
రియల్ ఎస్టేట్
విజయవాడ • శనివారం 24 ఫిబ్రవరి 2018

హడావుడి అంతా ఐటి జోన్‌లోనే..

సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బిపిఒ కార్యాలయాలకు వేదికైన పశ్చిమ హైదరాబాద్‌లోనే రియల్టీ అభివృద్ధి ఎక్కువగా జరుగుతోందని, ముఖ్యంగా మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి దాని పరిసర ప్రాంతాల్లోనే గృహ, వాణిజ్య సముదాయాల ప్రాజెక్టుల నిర్మాణం అధికంగా జరుగుతోందని ప్రాపర్టీ పోర్టల్ మ్యాజిక్‌బ్రిక్స్ చెబుతోంది. చదరపు అడుగుకు 3 వేల రూపాయలలోపు లేదా 3-4 వేల రూపాయల మధ్యలో ఉండే ప్రాజెక్టులకే ఎక్కువగా డిమాండ్ ఏర్పడుతోందని, 70 శాతం ఈ స్థాయి బడ్జెట్ ప్రాజెక్టుల్లోనే ఫ్లాట్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారని పేర్కొంది. "హైదరాబాద్‌లో రియల్టీ ధరలు రెండేళ్ల నుంచి క్రమం గా పెరుగుతూ వస్తున్నాయి. రాష్ట్రంలో రాజకీయపరమైన స్థిరత్వం రియల్టీ మార్కెట్ అభివృద్ధికి మరింతగా దోహదపడింది. గడిచిన ఏడాదిలో మార్కెట్లో ధరలు 8 శాతం మేర పెరిగాయి. దేశంలో రెడీ టు మూవ్‌తోపాటు అండర్ కన్‌స్ట్రక్షన్ సెగ్మెంట్లోనూ ధరల పెరుగుదలను నమోదు చేసుకున్న ఏకైక మార్కెట్ హైదరాబాదే కావడం విశేషం" అని మ్యాజిక్‌బ్రిక్స్ డాట్ కామ్ సిఇఒ సుధీర్ పాయ్ పేర్కొన్నారు.

ఎన్ఆర్ఐలు ఎగబడుతున్నారు..



అమరావతికి ప్రవాసుల ఇంధనం

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో స్థిరపడిన లేదా నివాసం ఉంటున్న ప్రవాసుల్లో సంఖ్యాపరంగానే కాకుండా సంపదపరంగా కూడా భారతీయులు అగ్రస్థానంలో ఉంటారు. పుష్కరకాలం క్రితం వరకు ప్రవాసులు స్వదేశంలో స్థిరాస్తుల కొనుగోలుపై పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. తాము స్థిరపడిన, పౌరసత్వం తీసుకున్న దేశాల్లోనే ఆస్తులు కొనుగోలు చేసేవారు. గత కొన్నేళ్లలో ట్రెండ్ మారింది. ఆర్థిక వృద్ధిలో భారత్ శరవేగంగా దూసుకు పోతుండటం, ప్రపంచంలోని అనేక ఇతర దేశాలకన్నా భారత్‌లో ఆధునిక జీవనానికి అవసరమైన హంగులు, మౌలికవసతులు చాలా మెరుగైన స్థాయిలో ఉండటంతో ఇప్పుడు ఎన్ఆర్ఐలు స్వదేశంలో ఆస్తుల కొనుగోలుపై దృష్టి పెట్టారు. ఈ విషయంలో ప్రవాసాంధ్రులు చాలా యాక్టివ్‌గా ఉన్నారు. కొన్నేళ్ల క్రితం వరకు అమెరికా, కెనడా, యూరప్ వంటి సంపన్న దేశాలకు వెళ్లినవారు వెనక్కి తిరిగివచ్చే ఆలోచన పెద్దగా చేసేవారు కాదు. ఇటీవల కాలంలో ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం వెళుతున్న తరం మళ్లీ వెనక్కి తిరిగివచ్చేందుకు మొగ్గుచూపుతోంది. ఎన్ఆర్ఐల కొనుగోళ్లతో అమరావతి రియల్టీకి ఊపు వస్తోంది. వైజాగ్‌లో కూడా ధరలు కూడా భగ్గుమంటున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎన్ఆర్ఐల పెట్టుబడుల్లో భారీ వృద్ధి ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

భద్రత.. లాభం

రెండు కారణాల రీత్యా ఎన్ఆర్ఐలు దేశీయ రియల్టీలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ఒకటి.. స్థిరాస్తుల్లో పెట్టుబడి వల్ల మూలధనం భద్రంగా ఉంటుంది. ఆపై ఆస్తి విలువలో పెరుగుదలా ఉంటుంది. ధరలు ఏటా కనీసం 15 శాతం పెరుగుతున్న విషయం తెలిసిందే. రెండు... ఏనాడైనా తిరిగి స్వదేశం వచ్చి స్థిరపడాలనుకుంటే స్థిరాస్తుల భరోసా ఉంటుంది. ఉండటానికి ఇల్లు ఉంది. అవసరమైతే కొన్ని స్థిరాస్తులను నగదుగా మార్చుకొని వ్యాపారాల్లో పెట్టుబడులుగా పెట్టొచ్చు. రాష్ట్ర విభజనకు ముందు, ఆ తర్వాత కొందరు ఎన్నారైలు సిఆర్‌డిఎ పరిధిలో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు కొని లాండ్‌పూలింగ్ కింద భూములను ఇచ్చారు. చాలా మంది మాత్రం కొత్త రాజధాని అమరావతి డెవలప్‌మెంట్ ఎలా ఉంటుందా.. అన్న సంశయంతో ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలను వాయిదా వేస్తూ వచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం పట్టుదలగా తీసుకుంటున్న నిర్ణయాలు, రాజధాని అభివృద్ధి విషయంలో శరవేగంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఆంధ్రప్రదేశ్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుకూలంగా ఉన్న వాతావరణం, ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఇప్పుడు అలాంటి వారు కూడా ఇప్పుడు దూకుడుగా పెట్టుబడి నిర్ణయాలను తీసుకుంటున్నారు. లాండ్‌పూలింగ్ కింద భూములు ఇచ్చిన వారికి ప్లాట్ల కేటాయింపులు పూర్తికావడంతో క్రయవిక్రయాల జోరు కూడా పెరిగింది. ఇందులో ఎన్ఆర్ఐలు చురుగ్గా ఉంటున్నారు.

వైజాగ్‌లోనూ పెరిగిన సందడి...

వైజాగ్ రానున్న రోజుల్లో ఆసియాలోనే అత్యంత ప్రధానమైన వాణిజ్య కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని అంటున్నారు. గత నాలుగేళ్లుగా జరుగుతున్న భాగస్వామ్య సదస్సులతో వైజాగ్ ఇప్పుడు అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు చిరపరిచితమైన నగరంగా మారింది. ఇటీవలనే దుబాయ్‌కి చెందిన లులూ గ్రూప్ వైజాగ్‌లో ఆసియాలోనే అత్యంత పెద్దదైన కన్వెన్షన్ సెంటర్, మాల్ నిర్మాణానికి నిర్ణయించడంతో కమర్షియల్ రియల్ ఎస్టేట్‌కు కూడా కొత్త ఊపు వచ్చింది.

ఇల్లే పదిలం...

నవతరం ఎన్ఆర్ఐల్లో ఎప్పటికైనా మన దేశమే బెటర్ అన్న భావన ఉంది. అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇమిగ్రేషన్ పాలసీల్లో వస్తున్న మార్పులు, మరోవైపు భారత్ అగ్రస్థాయికి దూసుకుపోతుండటం, మనదేశంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల బ్యాంకు డిపాజిట్లు, బంగారం ఇన్వెస్ట్‌మెంట్లలో ఆకర్షణ తగ్గడం... వీటన్నింటి దృష్ట్యా భూముల కొనుగోలు భద్రం అనే అభిప్రాయం ఎన్ ఆర్ ఐల్లోనూ కలుగుతోంది. గతంతో పోలిస్తే ఇప్పుడు స్థిరాస్తుల భద్రతకు చట్టపరంగా కూడా మెరుగైన పరిస్థితి ఉంది. ఎన్ఆర్ఐలు మనదేశంలో రెసిడెన్షియల్ ప్లాట్‌లు, ఫ్లాట్‌లు ఎన్నైనా కొనొచ్చు. అందుకు అనుమతులు అవసరం లేదు. బ్యాంకు రుణాలు కూడా లభిస్తాయి. కమర్షియల్ ప్రాపర్టీలు కూడా కొనుగోలు చేయవచ్చు. అయితే బ్యాంకులు రుణాలు లభించవు. వ్యవసాయ భూముల కొనుగోలుపై నిషేధం ఉంది. దీంతో చాలా మంది ఎన్ఆర్ఐలు రెసిడెన్షియల్ ప్రాపర్టీలను తమ పేరుతో, వ్యవసాయ భూములు, ఫామ్ హౌజ్‌లు అయితే అత్తామామలు, తల్లిదండ్రుల పేరుతో కొంటున్నారు.

ఎన్నైనా కొనవచ్చు..

రెసిడెన్షియల్, కమర్షియల్ రియల్ ఎస్టేట్‌లో ఎన్ఆర్ఐల ఇన్వెస్ట్‌మెంట్‌కు పరిమితులు ఏమీ లేవు. ఎన్ఆర్ఐలు లేదా పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (పిఐఒ)లు కేవలం వ్యవసాయ భూములు, ప్లాంటేషన్ ప్రాపర్టీ, ఫార్మ్ హౌజ్ కొనుగోలు చేసే విషయంలో మా త్రం ఆంక్షలున్నాయి. ఇలాంటివి వారికి వారసత్వంగా లభించినా లేదా బహుమానంగా లభించినా చట్టప్రకారం చెల్లుబాటు అవుతుంది. ప్రత్యక్ష కొనుగోలు మాత్రం నిషేధం.

అంతా రూపాయల్లోన్లే....

దేశంలో స్థిరాస్తుల కొనుగోలు అంతా రూపాయి మారకంలోనే భారతీయ బ్యాంకుల ద్వారా జరగాలి. పలు బ్యాంకులు ఎన్ఆర్ఐల కోసం ప్రత్యేకంగా లోన్ స్కీమ్‌లు కూడా ప్రవేశపెట్టాయి. పేపర్‌వర్క్ పక్కాగా ఉంటే బ్యాంకు లోన్లు కూడా వస్తాయి.

మాజీలే మార్గదర్శకులు

మొన్నటి వరకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి దేశాల్లో దీర్ఘకాలం ఉండీ ఈ మధ్యనే స్వదేశానికి తిరిగి వచ్చి స్థిరపడిన కొందరు మాజీ ఎన్ఆర్ఐలు రియల్ ఇన్వెస్ట్‌మెంట్లలో విదేశాల్లో ఉన్న తమ స్నేహితులు, బంధువులకు సహకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థీకృత రంగంలో రియల్ ఎస్టేట్ బ్రోకరేజ్ వ్యాపారం డెవలప్‌కాకపోవడంతో చాలా మంది ఎన్ఆర్ఐలు స్థానికంగా స్థిరపడిన తమ బంధువులు, స్నేహితుల ద్వారానే పెట్టుబడులు పెడుతున్నారు. వచ్చే పదేళ్లలో ఏపీ అభివృద్ధిలో అగ్రపథంలో ఉంటుందనీ, రియల్టీ విలువ అనేక రెట్లు పెరుగుతుందని ప్రవాసాంధ్రులు భావిస్తున్నారు.

పవర్ ఆఫ్ అటార్నీ

నిర్మాణంలో ఉన్న ప్రాపర్టీ కొనుగోలు చేసిన సందర్భాల్లో బిల్డర్‌కు లేదా సన్నిహిత మిత్రులు, బంధువులకు పవర్ ఆఫ్ అటార్నీ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఎక్కడా తేడా రాకుండా న్యాయవాదుల సలహా తీసుకోవడం ఉచితం.

పన్ను రాయితీలు...

స్థానికులకు ఉన్నట్టుగానే ఎన్ఆర్ఐలకు కూడా రియల్ ఎస్టేట్ పెట్టుబడులపై పన్ను రాయితీలు వర్తిస్తాయి. సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపులతో పాటు కాపిటల్ గెయిన్స్ విషయంలోనూ స్థానికులకు వర్తించే నిబంధనలే వర్తిస్తాయి.

ఎన్ఆర్ఐలకు ఇప్పుడు చాలా ఈజీ

గతంతో పోలిస్తే దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్ఆర్ఐల పెట్టుబడులకు నిబంధనలు ఇప్పుడు మరింత అనుకూలంగా ఉన్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ ఉన్న ఎన్ఆర్ఐలు వ్యవసాయభూములు, ప్లాంటేషన్స్, ఫార్మ్‌హౌజ్‌లుకాకుండా ఇతర రియల్ ఎస్టేట్ అసెట్స్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇందుకోసం ముందస్తు అనుమతులు అవసరం లేదు. ఆర్‌బిఐ ఎన్ఆర్ఐల పెట్టుబడులకు సంబంధించిన నిబంధనలను సరళతరం చేసింది.



వేడిని తట్టుకోవడానికి మార్గాలున్నాయ్..

గడగడ వణికించిన శీతాకాలపు చలులు క్రమంగా తెరమరుగై భానుడి భగభగలు పెరుగుతున్నాయి. మార్చి, ఏప్రిల్ నాటికి ఉష్ణోగ్రతలు 40-45 డిగ్రీలను దాటే అవకాశం ఉంది. వేసవి తాపం నుంచి రక్షించుకోవడానికి జనం అప్పుడే ఏసీలు, కూలర్లు కొనుగోలు చేస్తున్నారు. కరెంట్ ఖర్చు ఎండా కాలంలో మండిపోవడం ఖాయం. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో వేసవి తాపాన్ని తట్టుకోవడం కష్టమే. సొంత ఇల్లున్న మధ్యతరగతి వారు ఏసీలు, కూలర్లపై ఆధారపడకుండా కొంచెం ఆలోచించి వ్యవహరిస్తే ఇంటిని చల్లగా ఉంచుకొని సేదదీరవచ్చు. పర్యావరణానికి అనుకూలమే కాకుండా అకారణమై కరెంట్ మోతను కూడా తగ్గించుకోవచ్చు.

పై కప్పే కీలకం...

పై కప్పు వేడెక్కితే ఇంట్లోని ఉష్ణోగ్రత తీవ్రత కూడా పెరుగుతుంది. పైకప్పు వేడెక్కకుండా నీరు పుష్కలంగా అందుబాటులో ఉన్నవారు మధ్యాహ్నం పూట టెర్రస్‌పై నాలుగైదు బకెట్ల నీళ్లు గుమ్మరించి వస్తుంటారు. రూఫ్ చల్లబడితే ఇంటిలోపల టెంపరేచర్ కూడా తగ్గుతుందన్న భావనే అందుకు కారణం. ఇందులో వాస్తవముంది. అయితే వేసవిలో నీళ్లకు కొరత ఉంటుంది. పైగా ప్రతిసారి బకెట్లతో నీళ్లను మోసుకెళ్లడం కూడా సాధ్యం కాదు. బదులుగా కొన్ని ప్రత్యామ్నాయాలను నిపుణులు సూచిస్తున్నారు.

రూఫ్ గార్డెన్: టెర్రస్‌పై విస్తృత స్థాయిలో గార్డెన్ పెంచే ప్రయత్నం చేయండి. టెర్రస్‌పై కనీసం ఐదారు అంగుళాల మేర మట్టిని నింపడం ద్వారా ఇంట్లో ఉష్ణోగ్రతలకు చెక్ పెట్టవచ్చు.

టైల్స్ : పై కప్పుమీద చక్కగా టైల్స్ పర్చడం మరో పద్ధతి. మార్కెట్లో చౌకగా లభించే మట్టితో తయారైన టైల్స్ కూడా లభిస్తాయి. లేదా మొజాయిక్ టైల్స్ కూడా చౌకగానే లభిస్తాయి.

సున్నం : రకరకాల సింథటిక్ పెయింట్స్ వచ్చాక సున్నానికి గిరాకీ తగ్గింది. పైకప్పుకు మందంగా సున్నంపూత వేసినా ఉష్ణోగ్రతలను నిరోధిస్తుంది.

పెయింట్ : కొంతమంది సూర్యరశ్మిని నిరోధిస్తుందనే ఉద్దేశ్యంతో పై కప్పుపై తెల్లని పెయింట్ వేయిస్తుంటారు. మార్కెట్లో కొన్ని ప్రముఖ కంపెనీలు ఇలా ఉష్ణ నిరోధక పెయింట్స్‌ను విక్రయిస్తున్నాయి కూడా.

ద్వారబంధానికి ఏ కలప వాడుతున్నారు?



వాస్తు శాస్త్రం ప్రకారం.. ఇంట్లో ప్రతి గదికీ, దిశకు, మూలకు ఒక్కో కథ, ప్రాముఖ్యం ఉంటుంది. ఇంటి ప్రధాన ద్వారానికి వాస్తు శాస్త్రంలో విశేష ప్రాధాన్యం ఉంది. గడపను నిత్యం పసుపు పూసి కుంకుమ బొట్లతో ఆరాధిస్తాం. తలుపులమ్మ పేరుతో గ్రామ దేవతలు కూడా ఉన్నారు. ఇంటి నిర్మాణం సమయంలో ద్వారబంధాన్ని నిలుపడమనేది ముఖ్య క్రతువుల్లో ఒకటి. అలాంటి ద్వారబంధం ఎంపికలో మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం...

ఇంటి నిర్మాణంలో ఇసుక, కంకర, స్టీలు, సిమెంట్, రంగులతోపాటు కలప కూడా ముఖ్యమైనదే. ఇంటి తలుపులు, తలుపుల ఫ్రేం, కిటికీలు, కబోర్డ్స్, కుర్చీలు, సోఫాలు.. వగైరా కలపతోనే చేస్తారు. కిటికీలకు ఇప్పుడు రకరకాల మెటీరియల్ అందుబాటులోకి వచ్చింది. కబోర్డ్స్ కూడా ప్లైవుడ్‌తో, పార్టికల్ బోర్డ్స్‌తో తయారు చేయవచ్చు. ఫర్నీచర్‌కు ఉపయోగించే కలప విషయంలో స్వేచ్ఛ తీసుకోవచ్చు. ప్రధాన ద్వారం విషయంలో మాత్రం అత్యంత జాగ్రత్త తీసుకోవాలి. ముఖ్యంగా ద్వారబంధం విషయంలో.. ఎందుకంటే ఇంటికి పునాది ఎలాగో పెద్ద దర్వాజా తలుపులకు ప్రధా న ఆధారం కూడా ద్వారబంధమే. హైదరాబాద్‌లో వీటిని చౌకట్ అని అంటారు. ఇంగ్లీష్‌లో డోర్‌ఫ్రేమ్‌గా వ్యవహరిస్తారు.

టేకు శ్రేష్ఠం...

టేకు, వేప, తుమ్మ కలపను సాధారణంగా ద్వారబంధాల తయారీలో ఉపయోగిస్తారు. చాలా మంది టేకు ఫ్రేమ్‌లనే వాడుతున్నారు. టేకు ధృడంగా ఉంటుందనేది అందరి విశ్వాసం. టేకులో బర్మాటేకు, ఆఫ్రికా టేకు, ఇండియన్ టేక్ వుడ్ మార్కెట్‌లో లభిస్తున్నాయి. బర్మాటేకుకు మొదట ప్రాధాన్యత ఇస్తుండగా, ఇండియన్ టేకు, ఆఫ్రికా టేకులు తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఖర్చుకు వెనకాడని వారు ఇంట్లోని అన్ని తలుపులకు టేకు ఫ్రేమ్‌లను వాడుతుండగా, ఖర్చు విషయంలో వెనకాడేవారు ప్రధాన ద్వారంను టేకుతో, ఇంట్లోని మిగతా డోర్ ఫ్రేమ్‌లను ఇతర రకాల కలపతో చేయించుకుంటున్నారు. వేప, తుమ్మ, మామిడి, చింత కలపలతో తయారైన ఫ్రేమ్‌లను వాడుతున్నారు. ద్వారబంధానికి వేప కలుపను ఉపయోగించేవారు మాత్రం గడప విషయంలో టేకు లేదా మామిడిని ఉపయోగిస్తున్నారు. వేపకు హిందువుల్లో ఉన్న ప్రాధాన్యత వల్ల వేపతో చేసిన గడపకు కాలు తగలరాదన్న భావనతో ఈ విధంగా చేస్తున్నారు.

అభిరుచిని బట్టి రంగులు

ఫ్రేమ్‌లకు రంగులు వేసే ముందు ఫ్రేమ్‌కు వుడ్ ప్రైమర్ వేయాలి. ఆ తర్వాత మనకు ఇష్టం వచ్చిన రంగువేసుకోవచ్చు. ప్రైమర్ వేసుకుంటే ఎనామిల్ పెయింట్ వుడ్‌కు బాగా పట్టుకుంటుంది. ఇక టేక్ వుడ్ నుంచి న్యాచురల్ డిజైన్స్ ఆశించేవారు వుడ్‌కు పేపర్ కొట్టించి, వార్నిష్, వుడ్ పాలిష్ వేయిస్తే వుడ్‌లోని డిజైన్స్‌ను మనం స్పష్టంగా చూడొచ్చు.

రెడీమేడ్ ఫ్రేమ్‌లు

మార్కెట్లో టేకు, వేప ఇతర కలపలతో తయారైన డోర్ ఫ్రేమ్స్ రెడీమేడ్‌గా లభిస్తున్నాయి. ప్రధాన ద్వారానికి కాకుండా లోపలి గదుల్లోని తలుపుల ఫ్రేమ్‌ల ఖరీదు కాస్తా తక్కువగానే ఉంటుంది. ప్రత్యేకమైన డిజైన్స్ కావాలంటే మాత్రం డిజైన్స్‌లు కావాలంటే మాత్రం కార్పెంటర్‌తో ప్రత్యేకంగా చేయించుకోవాలి. ఫ్రేమ్‌ను ఎంపిక చేసేప్పుడే కలప నాణ్యతను నిర్ధారించుకోవాలి. ఈ విషయంలో తెలిసిన కార్పెంటర్ సలహా తీసుకోవడం మంచిది.

సైజులు

మార్కెట్లలో లభించే వాటిలో ప్రధాన ద్వారం ఫ్రేమ్ నాలుగు అడుగుల వెడల్పు, ఆరు అడుగుల తొమ్మిది అంగుళాల పొడవు ఉంటుంది. లోపలి గదుల బెడ్‌రూం ఫ్రేంలు అడ్డం మూడు ఫీట్లు, పొడవు ఆరు అడుగుల తొమ్మిది అంగుళాలు, కిచెన్, బాత్‌రూం డోర్లు అడ్డం రెండున్నర అడుగులు, పొడవు ఆరు అడుగుల తొమ్మిది అం గుళాలు సైజుల్లో ఉంటాయి. ఇక ఫ్రేమ్‌ల మందం మూడు లేదా నాలు గు అంగుళాలు ఉంటుంది. మన ఇంటి నిర్మాణ స్వభావాన్ని బట్టి ఇతర సైజులలో కావాలంటే మనం కార్పెంటర్‌లతో ప్రత్యేకంగా చేయించుకోవచ్చు.

ఫిటింగ్స్

ఈ ఫ్రేమ్‌లను బిగించేప్పుడు రెండువైపులా కనీసం మూడేసి హింజెస్ చొప్పున బిగించాలి. హింజెస్ బలంగా లేకుంటే ఫ్రేమ్ గోడ నుంచి వేరయ్యే అవకాశం ఉంటుంది. ఇక గోడ వైపున ఉండే ఫ్రేమ్‌కు బ్యాక్టీరియా రెసిస్టెంట్ పెయింట్‌ను వేయాలి. ఈ పెయింట్ నల్లరంగులో ఉంటుం ది. కొంతమంది తారు కూడా పూస్తుంటారు.

- నార్సింగ్



రాబోయేది సంక్షేమ బడ్జెట్

- వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికీ ప్రాధాన్యం
- లక్ష్య సాధనలో గనుల శాఖ భేష్
- సేవారంగంలో ఆదాయం ఇంకా పెరగాలి
- ఆర్థికశాఖ అధికారుల భేటీలో మంత్రి యనమల

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): రాబోయే బడ్జెట్‌లో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. బడ్జెట్ కసరత్తుపై మంత్రి శుక్రవారం తన నివాసంలో ఆర్థికశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో సంక్షేమంతోపాటు వ్యవసాయానికి, యువతకు, మహిళలకు, విద్యకు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయరంగంలో వృద్ధిరేటు బాగుందని, పారిశ్రామిక, సేవా రంగాల్లో కూడా వృద్ధిరేటు పెరుగుదలకు కృషి చేయాలని కోరారు. ఆదాయ ఆర్జనలో జాతీయ సగటు కంటే రాష్ట్ర వృద్ధిరేటు తక్కువగా ఉందన్నారు. పన్నేతర ఆదాయం ఆశించినంత స్థాయిలో లేదని, అటవీ ఆదాయం అంచనాల కంటే తగ్గిందని, ఇచ్చిన లక్ష్యాలు సాధించడంలో గనులు, ఖనిజాల శాఖ ముందంజలో ఉందని అన్నారు. అయితే, ఆ శాఖ నుంచి ఇంకా ఆదాయం పెరగాల్సిన అవసరం ఉందని, ఇందుకు అనుగుణంగా కొత్త విధానాన్ని ప్రవేశపెడతామని తెలిపారు. రవాణా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, రెవెన్యూ శాఖల ఆదాయాలు ఆశించిన స్థాయిలో ఉన్నాయన్నారు. రెవెన్యూలోటు, ఈఏపీ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులు రాలేదని అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం పోలవరం ప్రాజెక్టుకు రూ.7000 కోట్లు వస్తాయనుకుంటే.. రూ.2000 కోట్లు మాత్రమే వచ్చాయని చెప్పారు. రూ.16వేల కోట్ల రెవెన్యూలోటు ఉందని కాగ్ నిర్ధారించిన అంశాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యేకహోదాకు సమానంగా ప్యాకేజీ ఇస్తామని కేంద్రం తెలిపిందని, ఈఏపీ ప్రాజెక్టుల నిధులు, కేంద్ర పథకాల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 90:10 శాతంగా ఇస్తామని తెలియజేయడంతో ప్యాకేజీకి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి తెలిపారు. ప్రత్యేక హోదా ఇస్తున్న రాష్ట్రాలకు 2017 తర్వాత ఆ పేరుతో కాకపోయినా ప్రయోజనాలు మాత్రం కొనసాగిస్తున్నారని అన్నారు.

ఇక.. ఆన్‌లైన్ లేఅవుట్!

- సీఎం చేతులమీదుగా ప్రారంభం.. సత్వర అనుమతులకు చాన్స్

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): భవనాలు, లేఅవుట్లు, ఇతర ప్రాజెక్టులకు ఆన్‌లైన్ ద్వారా సత్వర అనుమతులిచ్చేందుకు రూపొందించిన 'ఇంటిగ్రేటెడ్ ఆన్‌లైన్ లేఅవుట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'ను సీఎం చంద్రబాబు శుక్రవారం సచివాలయంలో ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా స్థిరాస్తి ప్రాజెక్టులు సత్వరమే పూర్తయ్యే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అనంతరం, ఆయన అమరావతిలో నిర్మించనున్న హైకోర్టు, ఐటీ టవర్లకు సంబంధించిన లేఅవుట్ డిజైన్లను సమీక్షించారు. తిరుపతి, విశాఖపట్నం, కాకినాడల్లో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పురోగతిని అధికారులు ఆయనకు వివరించారు. పట్టణీకరణ, మౌలిక వసతుల కల్పనతోపాటు పచ్చదనం పెంపకంపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.

ఉపాధి సిబ్బందికి డ్వామా-ఏపీ అప్లికేషన్

- వివరాలు నమోదుకు 28 వరకూ గడువు
- వీటి ఆధారంగానే మార్చి జీతాలు

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, తమ వివరాలను కొత్తగా రూపొందించిన డ్వామా-ఏపీ అప్లికేషన్‌లో నమోదు చేసుకోవాలని గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్ బాలసుబ్రమణ్యం ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ప్రాజెక్టు డైరెక్టర్ వరకు ప్రతిఒక్కరూ ఆయా ఎంపీడీవోలు లేదా పీడీ లాగిన్‌ల ద్వారా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఉద్యోగి కోడ్, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడీ కచ్చితంగా నమోదు చేయాలని, ఆధార్ నెంబరు తప్పనిసరి కాదని తెలిపారు. ఉపాధి హామీ విభాగంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారి ఐడీ నెంబరుతో పాటు కావాల్సిన వివరాలను ఈనెల 28లోపు నమోదు చేయాలన్నారు. మార్చి జీతాలు ఈ వివరాలు ఆధారంగానే ఇస్తారన్నారు. ఉద్యోగి పనితీరు వారి కోడ్ ఆధారంగా రెన్యువల్ సమయంలో పరిశీలిస్తారని వాట్సాప్ గ్రూప్‌లో సిబ్బందికి సూచించారు.



ఈ ప్రగతిలో డిజిటల్ శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్

ఈ-ప్రగతే కేరాఫ్ అడ్రస్

ఒకే ప్రభుత్వం...సరికొత్తగా సేవలు.. మార్చి నుంచి కాగిత రహిత పాలన: సీఎం

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి):'ప్రభుత్వం ఒకటిగానే ఉండాలి. ప్రజలు ఒక్కో సేవకోసం ఒక్కో కార్యాలయానికి తిరగకూడదు. సరికొత్తగా డిజిటల్ సేవలు అందాలి. దీనికి ఈ-ప్రగతి ప్రాజెక్టు కేంద్రం కావాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. సర్టిఫికెట్ లెస్ పాలన ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతి విషయాన్ని ప్రజలు ఎప్పటికప్పుడు నిరూపించుకోవాల్సిరావడం, దానికోసం సర్టిఫికెట్లు సమర్పించే వ్యవస్థ పోవాలన్నారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, కుల, ఆదాయ, బర్త్, డెత్ ఏ ధ్రువపత్రం అయినా ఒకేచోట దొరకాలన్నారు. పవర్ ఆఫ్ సర్‌ప్రైజ్ అన్నది కియ పరిశ్రమ ట్యాగ్‌లైన్ అని, పవర్ ఆఫ్ ఇన్నోవేషన్ అన్నది ఏపీ ప్రభుత్వ ట్యాగ్‌లైన్ అని పేర్కొన్నారు. సిలికాన్ వ్యాలీలా ఏపీలో ఇన్నోవేషన్ వ్యాలీ రూపొందుతుందన్నారు. ఈ-ప్రగతి ప్రాజెక్టులో భాగంగా 51 శాఖలకు చెందిన 96 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఐఎస్‌బీ సహకారంతో శిక్షణ ఇచ్చారు. వారికి శుక్రవారమిక్కడ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు.

ఐఎస్‌బీ ఎలా వచ్చిందో తెలుసా!

'ఫార్చ్యూన్-500 కంపెనీలన్నీ కలిసి స్కూల్ పెట్టాలనుకున్నాయి. ఇది మీడియాలో వచ్చింది. నా కార్యదర్శి రణదీప్ సూడాన్ ఈ విషయం చెప్పారు. మనకు రావడానికి ఏం చేయాలన్నాను! అందరితోను మాట్లాడాలన్నారు. ప్రతి ఒక్కరితో మాట్లాడా. ముంబై, బెంగళూరు, చెన్నై...ఈ మూడు నగరాలను ప్రాథమికంగా ఎంపిక చేశాం. వీటిలో ఒకచోట పెట్టాలని నిర్ణయించాం. సరే! ఒకసారి కాఫీ తాగడానికి రండి అని ఆహ్వానించా. అంతా వచ్చారు. ఎయిర్‌పోర్టుకు మంత్రులను పంపాం. ఆ తర్వాత నేను బొకే ఇచ్చి ఆహ్వానం పలికా. వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చాం. దీంతో ఐఎస్‌బీ హైదరాబాద్‌లో పెడితే ఏం ప్రోత్సాహకాలు ఇస్తారని అడిగారు. ఆ మూడు నగరాలున్న రాష్ట్రాలకు వెళ్లండి. అందులో మీకు ఎక్కువ ప్రోత్సాహకాలు ఎవరిస్తారో అది చెప్పండి. అంతకుమించి ఇస్తా అన్నా. ఆ మూడురాష్ట్రాలకు వెళ్లారు. కొన్ని చోట్ల వీళ్లే సీఎంకు బొకేలు ఇచ్చారు. మరికొన్నిచోట్ల సీఎం అసలు కనిపించనేలేదు. మళ్లీ తిరిగొచ్చారు. హైదరాబాద్‌లో పెట్టేందుకు ఒప్పించాం' అని చంద్రబాబు తెలిపారు.

'2014లో అధికారంలోకి రాగానే ఐటీలో అనుభవజ్ఞులు జె.సత్యనారాయణను సలహాదారుగా నియమించాను. ఈ-సేవను మించేలా వివిధ శాఖలు అందించే సేవలన్నీ ఒకేచోట లభించేలా, ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా, పనులు వేగంగా పూర్తయ్యేలా ఒక పద్ధతి కావాలన్నాను. అప్పుడు చర్చకొచ్చిందే ఈ-ప్రగతి. ఇప్పటికి కార్యరూపంలోకి వచ్చింది. ప్రతి శాఖలోను దీన్ని అమలుచేయడానికి ఒక్కో శాఖనుంచి ఒక ఉద్యోగికి శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుంచి ఒక డిజిటల్ అక్షరాస్యుడు ఉండాలి. అందుకే కోటి మందికి డిజిటల్ లిటరసీలో శిక్షణ ఇస్తాం. దీనికోసం ఈ-ప్రగతి అకాడమీ ఏర్పాటుచేస్తాం. ఈ-ఫైలింగ్ పద్ధతి ప్రవేశపెట్టడంతో మంత్రులు ఫైళ్ల పరిష్కారంలో పోటీ పడుతున్నారు. గంటలోనే ఫైళ్లు పరిష్కరిస్తున్నారు. శాఖలవారీగా ప్రతి ఉద్యోగికి ఒక యూనిక్ కోడ్ ఇవ్వాలని అధికారులను ఆదేశించా. మార్చి నుంచి ప్రతి ఫైలు ఈ-ఫైలింగ్‌లోనే పరిష్కారం అవుతుంది' అని అన్నారు.



శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన లంబాడీ మహిళా మోర్చా ప్రతినిధులు

కియ వచ్చిందిలా..!

'రాష్ట్రంలో నీటికొరత ఉంది. ఏం చేయాలో ఆలోచించా. గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తెచ్చి...శ్రీశైలం నుంచి రాయలసీమకు నీరిచ్చాం. 144 టీఎంసీల నీటిని ఈ ఏడాది రాయలసీమకు ఇచ్చాం. దీంతో గొల్లపల్లి రిజర్వాయరుకు నీరొచ్చింది. నీరుందని కియ కార్ల పరిశ్రమ వచ్చింది' అని బాబు పేర్కొన్నారు. 'గతంలో అధికారంలో ఉండగా మలేషియా వెళ్లా. ఆ దేశంలో ఈ చివరినుంచి ఆ చివరివరకు 8 వరుసల రహదారి ఉంది. నాటి ప్రధాని వాజపేయికి చెప్పా. డబ్బుల్లేవు అన్నారు. కాదు ఇలా చేద్దాం అన్నా. స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు వచ్చింది. తొలిసారి విద్యుత్ సంస్కరణలు చేపట్టి విద్యుత్ కొరత అధిగమించాం. రెండోదశలో చేపట్టిన సంస్కరణలు విద్యుత్ ధరలను తగ్గిస్తాయి' అన్నారు. సలహాదారు జె.సత్యనారాయణ, ఐటీ కార్యదర్శి విజయానంద్, ఈ-ప్రగతి సీఈవో బాలసుబ్రమణ్యంలు బాగా చేశారంటూ చంద్రబాబు అభినందించారు. ఐఎస్‌బీ డిగ్రీ సాధించాలంటే చాలా కష్టమని, కానీ 96 మంది ఉద్యోగులు ఆరునెలల్లోనే ఐఎస్‌బీ డిగ్రీ సర్టిఫికెట్ సాధించారని చమత్కరించారు.

సమాచారం ప్రజాస్వామికంగా ఉండాలి: లోకేశ్

రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారమంతా ప్రజాస్వామికంగా ఉండాలని ఐటీ, గ్రామీణాభివృద్ధిశాఖ నారా లోకేశ్ పేర్కొన్నారు. అంటే సమాచారం అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. తన శాఖలో 78 వేల కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయని, వాటి పరిస్థితి ఏంటన్నది తెలుసుకోవడం గజిబిజిగా ఉండేదన్నారు. క్రమంగా ఒక పద్ధతికి తెచ్చామని, ఐటీ సహకారంతో ఏ రోడ్డు ఎలా ఉందో తెలుసుకుంటున్నామన్నారు. ఒక శాఖలో, ప్రభుత్వంలో సేవలందించే పద్ధతిలో పెనుమార్పు తేవడం అంత తేలికైన ప్రయాణం కాదని...కానీ ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రయాణం మాత్రం అవుతుందన్నారు. పీపుల్స్ క్యాపిటల్ ఎండీ శ్రీనిరాజు, ఐఎస్‌బీ డీన్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

26న ఎంసెట్ నోటిఫికేషన్

- 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ఎంసెట్-2018 నోటిఫికేషన్ ఈ నెల 26న విడుదల చేస్తామని ఎంసెట్ కన్వీనర్ సి.హెచ్.సాయిబాబు చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ 28 నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు కనీసం నెల రోజుల సమయం ఉంటుందన్నారు. పరీక్ష ఫీజును రూ.500లుగా నిర్ణయించామన్నారు. రూ.500, రూ.1000, రూ.5000, రూ.10,000ల ఆలస్య రుసుంతో ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఎంసెట్ రాసే అభ్యర్థులకు ఆధార్ నంబర్ తప్పనిసరి చేశామన్నారు. ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు చేసుకోవాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తులో అడిగిన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఏ సందర్భంలోనైనా లింక్ కాకుంటే... మాన్యువల్‌గా కూడా వివరాలను పంపించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 22 నుంచి 25 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ అభ్యర్థులకు, 25-26 తేదీల్లో అగ్రికల్చర్ స్ట్రీమ్ అభ్యర్థులకు ఎంసెట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతిజిల్లాలోనూ కనీసం 3 రీజినల్ సెంటర్లలో పరీక్ష నిర్వహిస్తామని, హైదరాబాద్‌లోనూ పరీక్ష జరుగుతుందన్నారు.

మూడోరోజు 'టెట్'కు 96.6% హాజరు

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు మూడో రోజైన శుక్రవారం 96.6 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. రెండు సెషన్లలో కలిపి మొత్తం 49,179మంది అభ్యర్థులకుగాను 47,508 మంది వచ్చారు. ఉదయం సెషన్‌లో పేపర్-1(తెలుగు)కు 25,371 మందికిగాను 24,451(96.37%) మంది, మధ్యాహ్నం సెషన్‌లో పేపర్-1(తెలుగు)కు 23,808 మందికిగాను 23,057(96.85%) మంది హాజరయ్యారని ఏపీటెట్-2018 కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు.

మా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయొద్దు

- విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు వ్యవస్థపై దాడే
- ఐపీఎస్ అధికారుల సంఘం స్పష్టీకరణ
- రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌కు సంఘీభావం

అమరావతి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్, అదనపు డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావుపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలను ఐపీఎస్ అధికారుల సంఘం ఖండించింది. ఈ సంఘం నేతలు శుక్రవారం అత్యవసరంగా సమావేశమయ్యారు. ముక్కుసూటిగా, నిజాయితీతో పనిచేస్తున్న పోలీసు అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా పత్రికల్లో, టీవీల్లో వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. ఇలాంటి ప్రకటనలు పోలీసు సంస్థాగత వ్యవస్థపై దాడి చేయడమేనని స్పష్టం చేశారు. విజయసాయిరెడ్డి బెదిరింపులను ఖండించారు. వెంకటేశ్వరరావుకు పోలీసు అధికారుల సంఘం సంఘీభావం ప్రకటించింది. చట్ట పరిధిలో విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులపై ఆరోపణలు చేసేటప్పుడు నిగ్రహంతో వ్యవహరించి మెప్పించాలని రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం కార్యదర్శి రాజీవ్‌కుమార్ మీనా అన్నీ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

జగన్, సాయిరెడ్డికి
సిగ్గూ, పౌరుషం లేవు

- తెలుగువారి పరువు తీసేశారు
- 'మారిషస్'ను పక్కదోవ పట్టించేందుకే అధికారుల బ్లాక్‌మెయిల్: అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి):వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డిలకు సిగ్గూ, పౌరుషం లేవని రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు కావలి ప్రతిభాభారతి, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి శుక్రవారం శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడారు. నోటీసుల సంగతి జాతీయ మీడియాలో వచ్చేసరికి విషయాన్ని పక్కదోవపట్టించేందుకు అధికారులను జగన్, విజయసాయిరెడ్డి బ్లాక్‌మెయిల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. మారిషస్ వ్యవహారంతో ప్రపంచస్థాయిలో తెలుగు ప్రజల పరువును తీసేశారని విమర్శించారు. ప్రధాని జోక్యం చేసుకుని.. జగన్‌పై నమోదైన కేసుల్లో విచారణ వేగవంతంగా జరిగేలా చేయాలని కోరారు. వైసీపీ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతున్నామని తనపైనా, మంత్రి కిమిడి కళావెంకట్రావుపైనా, సీఎం పేషీ అధికారులపైనా వీరిద్దరూ చౌకబారు విమర్శలకు దిగారన్నారు.

ఆధారాలు ఉంటే చెప్పండి: రాయపాటి

తిరుమల: అధికారులపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసినందున వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై వ్యక్తిగతంగానే డీజీపీకి ఫిర్యాదు చేశానని టీడీపీ ఎంపీ రాయపాటి సాంబశివరావు తిరుమలలో తెలిపారు. విజయసాయిరెడ్డి వద్ద ఆధారాలు ఉంటే నిరుపించాలని సవాల్ విసిరారు. విజయసాయిరెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని పిఠాపురం ఎమ్మెల్యే వర్మ పిఠాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా.. ఎన్నికల సంఘం తక్షణమే వైసీపీ గుర్తింపు రద్దు చేయాలని టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.

నీ కుటుంబ చరిత్ర.. నా కుటుంబ చరిత్ర
తేల్చుకుందాం రా..!

- మీరెంత మంది వచ్చినా నేనొక్కడినే
- జగన్‌కు ఆదినారాయణరెడ్డి సవాల్



అమరావతి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) 'నీ కుటుంబ చరిత్ర..నా కుటుంబ చరిత్ర గురించి తేల్చుకుందాం..రా' అని మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. ఎంత మంది వచ్చినా సరేనని.. సచివాలయంలో ఒక్కడినే ఉంటానని బహిరంగ చర్చకు సిద్ధమని తేల్చి చెప్పారు. ఆయన శుక్రవారమిక్కడ విలేకరులతో మాట్లాడారు. జగన్ తాత రాజారెడ్డి బెరైటీస్ గనుల కోసం గనుల యజమాని నరసయ్యను హత్య చేయలేదా అని ప్రశ్నించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కోసం, తాను మండలి విప్ పి.రామసుబ్బారెడ్డి సమన్వయంతో పని చేస్తుంటే.. అవినీతి కేసుల్లో ఏ-1 ముద్దాయైన జగన్, ఏ-2 విజయసాయిరెడ్డి తన మాటలను వక్రీకరించి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. వాటాలు, కోటాలు పంచుకునేంత నీచంగా తాము కనిపిస్తున్నామా అని ప్రశ్నించారు. జగన్ మీడియా తనపై అసత్య ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. 'జగన్ మాదిరిగా దోపిడీ చేయాలన్న ఆలోచన గానీ, ఆశ గానీ నాకు లేవు. సీఎం చంద్రబాబు మంచిని పెంచాలని చూస్తుంటే జగన్ తుంచాలని చూస్తున్నాడు. రానున్న రాజ్యసభ ఎన్నికల్లో ఏ3కి కూడా అవకాశం కల్పిస్తారు'అని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ చేస్తోన్న తప్పులను భరించలేకే.. అభివృద్ధి కోసం పార్టీ మారానన్నారు. జగన్ దగుల్బాజీ ఆలోచనల వల్ల ప్రధాని మోదీకి కూడా నోటీసులు వచ్చాయని మంత్రి అన్నారు.

నిఘా నీడన ఇంటర్ పరీక్షలు

- అన్ని సెంటర్లలో సీసీటీవీలు
- 'జ్ఞానభూమి'లో హాల్ టికెట్ల డౌన్‌లోడ్
- ఫీజు బకాయి వేధింపుల్లేకుండా చర్యలు
- 28 నుంచి మార్చి 19 వరకూ పరీక్షలు
- ఉదయం 9 గంటలకు పరీక్ష మొదలు
- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- ఏర్పాట్లపై మంత్రి గంటా సమీక్ష



అమరావతి, విశాఖపట్నం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): ఈనెల 28 నుంచి మార్చి 19 వరకూ జరగనున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. తొలిసారిగా పరీక్షా కేంద్రాలన్నింటిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడంతో మంచి ఫలితాలు వచ్చాయని, అందుకే థియరీ పరీక్షలకు కూడా ప్రతి గదిలోనూ సీసీ కెమెరా ఏర్పాటుచేస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి అన్ని జిల్లాల ఇంటర్‌బోర్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 10,26,891 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారని, వీరికోసం 1423 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి 'జ్ఞానభూమి ఏపీ.జీవోవీ.ఇన్' వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, వాటిపై సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌తో సంతకం చేయించుకోవాలని సూచించారు. ఫీజులు చెల్లించని వారికి హాల్‌టికెట్లు నిలిపివేయవద్దని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలను ఆదేశించారు. ఈ ఏడాది మార్కులకు బదులు గ్రేడింగ్ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. వీడియోకాన్ఫరెన్స్ తర్వాత ఇంటర్ బోర్డు కార్యదర్శి బి.ఉదయలక్ష్మి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 8.30 గంటలకల్లా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

విద్యార్థుల కోసం..

నగరాల్లో పరీక్షా కేంద్రాల గుర్తింపు కష్టంగా ఉందన్న ఫిర్యాదుల నేపథ్యంలో.. ఐపీఈ లోకేషన్ సెంటర్ పేరిట ప్రభుత్వం ఒక యాప్‌ను రూపొందించింది. గూగుల్ స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్ష కేంద్రం ఉండే ప్రాంతాన్ని సులువుగా తెలుసుకోవచ్చు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నంబరు 18002749868కి ఫోన్ చేయొచ్చు. అలాగే విజయవాడలో కంట్రోల్ రూమ్ (నంబరు 08662974130)ను ఏర్పాటు చేశారు. ఫ్యాక్స్ (నెం. 08662970056) ద్వారా కూడా సంప్రదించవచ్చు.

'ల్యాప్‌టాప్' టెండర్లపై వివరాలు కోరిన మంత్రి

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ ప్రాంగణాల విద్యార్థులకు అవసరమైన ల్యాప్‌టాప్‌ల కొనుగోలు టెండర్ల ఖరారు వ్యవహారంపై రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆరా తీశారు. ఈ టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న విషయాన్ని శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీంతో, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆర్‌జీయూకేటీ వైస్ చాన్సెలర్ రామచంద్రరాజును మంత్రి ఆదేశించారు.

ఏపీకి ఆరోగ్యమస్తు!

- ఆస్పత్రుల పటిష్ఠానికి రూ.3127.3 కోట్లు
- ప్రపంచ బ్యాంకు సహకారం రూ. 2189.11 కోట్లు
- రాష్ట్ర వాటా కింద రూ.938.19 కోట్లు కేటాయింపు
- ప్రభుత్వం ఆమోదం.. ఉత్తర్వులు జారీ

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్యాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వం రెడీ అయింది. సబ్ సెంటర్ స్థాయి నుంచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే లక్ష్యంతో ఏపీలో ఆస్పత్రుల పటిష్టతకు రూ. 3127.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందులో 70 శాతం నిధులను ప్రపంచ బ్యాంకు సహకారంతో పొందనుండగా, మిగిలిన 30 శాతం రాష్ట్ర ప్రభుత్వమే కేటాయించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మొత్తం రూ. 3127.3 కోట్ల ప్రతిపాదనల్లో ప్రపంచ బ్యాంకు నుంచి రూ.2189.11 కోట్ల సహకారం కింద ఆరోగ్యశాఖ కోరనుంది. మిగిలిన రూ.938.19 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించనుంది. ఈ మేరకు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యంగా పీహెచ్‌సీ, సబ్ సెంటర్లను పటిష్టం చేస్తారు. 6000 సబ్‌సెంటర్లలో ఎఎన్ఎంల ద్వారా ప్రైమరీ కేర్‌ను బలోపేతం చేసి నాణ్యమైన వైద్య విధానాలను అమలు చేస్తారు. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ (ఎన్ఏబీహెచ్) నిబంధనలకు అనుగుణంగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తారు. మాత, శిశు హెల్త్ ఇండికేటర్స్, విపత్తుల నిర్వహణ, అంటువ్యాధుల నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేస్తారు. దీనిపై సిబ్బందికి నైపుణ్య శిక్షణ అందిస్తారు. వీటిపై రిసెర్చ్, శిక్షణకు టెక్నికల్ ఇనిస్టిట్యూషన్స్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అన్ని డీఎంఈ హాస్పిటల్స్, జిల్లా హాస్పిటల్స్, ఏరియా, సీహెచ్‌సీల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ఐదేళ్లలో పూర్తి చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిజాలు చెబుతా... అవకాశమివ్వండి

- నన్ను చంపాలని చూస్తున్నారు
- టీడీపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాల నుంచి నాకు ప్రాణహాని
- సుప్రీంలో 'ఓటుకు నోటు' జెరూసలెం మత్తయ్య అఫిడవిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి):సంచలనం రేపిన ఓటుకు నోటు కేసులో మరో కీలక మలుపు. అనుమతిస్తే జరిగిన వాస్తవాలన్నీ స్వయంగా చెబుతానని కేసులో అభియోగాలను ఎదుర్కొంటున్న జెరూసలెం మత్తయ్య శుక్రవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ కేసు శుక్రవారం విచారణకు వస్తుందని భావించినా రాకపోవడం వల్ల దీన్ని దాఖలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఓటుకు నోటు కేసు నుంచి తనను విముక్తి చేయాలని కోరుతూనే.. టీడీపీ, టీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న ఓటుకు నోటు వ్యవహారాలు, టెలిఫోన్ ట్యాపింగ్.. అన్నీ తనకు ప్రత్యక్షంగా తెలుసునని మత్తయ్య వివరించారు. 'ఈ రెండు పార్టీలు, అవి సారథ్యం వహిస్తున్న ప్రభుత్వాల నుంచి బెదిరింపులను కూడా ఎదుర్కొంటున్నాను. రెండు అధికార పార్టీలు చట్టవ్యతిరేక, నేర పూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నాయి. వారి తప్పులను కప్పిపుచ్చుకోడానికి నన్ను చంపడానికి కూడా ప్రయత్నిస్తున్నాయి. అంచేత దయచేసి వాస్తవాలను చెప్పడానికి అనుమతించండి" అని మత్తయ్య ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. "నేను క్రైస్తవ సమాజంలో ఓ కార్యకర్తని. అఖిల భారత దళిత క్రిస్టియన్ సంఘాల సమాఖ్య కార్యదర్శిని. క్రైస్తవుల సంక్షేమం కోసం అనేక మంది రాజకీయ నాయకులను కలిశాను. టీడీపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్, వైసీపీలతో మంచి సంబంధాలున్నాయి. అప్పట్లో ఎమ్మెల్సీ స్టీఫెన్సన్‌ని కలిసింది కూడా క్రైస్తవుల సమస్యలపై చర్చించడానికే" అని మత్తయ్య అందులో వివరించారు. ఈ కేసులో స్వయంగా వాదించుకునే అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించారని గతంలో మత్తయ్య హైకోర్టుకు వెళ్లారు. దాంతో ఆయనను ఈ కేసు నుంచి హైకోర్టు తొలగించింది. దానిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో మత్తయ్యకు నోటీసులు జారీ అయ్యాయి. 2015లో కలకలం రేపిన ఈ ఓటుకు నోటు కేసులో మత్తయ్య కీలక నిందితుడు.



అది జీడిమెట్లలోని సుటిక్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ.. శుక్రవారం తెల్లవారుజామున 10 మంది కార్మికులు రియాక్టర్ వద్ద పనిచేస్తున్నారు. ఒక్కసారిగా రియాక్టర్ పేలి క్షణాల్లో మంటలు గుప్పుమన్నాయి. ఏం జరుగుతుందో అని తెలుసుకునేలోపే ఏడుగురు కార్మికులు మంటలు అంటుకొని తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రాణాలు కాపాడుకోవడానికి గోడలు దూకి సమీపంలోని గంపలబస్తీలోకి పరుగులు తీశారు. వారిని కొంపల్లిలోని హర్ష ఆస్పత్రికి తరలించారు.

- హైదరాబాద్



అనంతపురం జిల్లా ఓబుళదేవరచెరువు మండలం వడ్డివారిపల్లి వద్ద ఎల్ అండ్ టీ పవర్ గ్రిడ్‌కు సంబంధించిన ప రికరాలు నిల్వ ఉన్న గోడౌన్‌లో శుక్రవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. రూ. 6.20 కోట్లు నష్టం వాటిల్లినట్లు అకౌంట్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ వెంకటరాముడు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు గొడౌన్ వెనుకవైపు గడ్డికి నిప్పు పెట్టినట్టు చెప్పారు.

- ఓబుళదేవరచెరువు

హోదా.. ప్యాకేజీ కష్టమే: జేసీ



అనంతపురం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ప్రత్యేక హోదా గానీ, ప్రత్యేక ప్యాకేజీ గానీ వచ్చే అవకాశాలు కనుచూపుమేరలో తమకు కనిపించడం లేదని అనంతపురం టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలోని లలితకళాపరిషత్‌లో నిర్వహించిన హస్తకళా సమయోగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు వెళ్తున్నారన్నారు. అభివృద్ధికి ఆటంకం కలుగకుండా తామంతా శక్తి వంచన లేకుండా అన్ని విధాలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజా సంఘాల ఒత్తిడి నేపథ్యంలో వచ్చే నెల 5వ తేదీలోగా కేంద్రం నుంచి రాష్ట్రానికి కొంత ఆర్థిక సాయం అందే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీలు రావడం కష్టమని అభిప్రాయపడ్డారు.

బీజేపీ నేత హరిబాబుతో గంటా భేటీ



హరిబాబుతో భేటీ అయిన మంత్రి గంటా

విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబును కోరినట్లు మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారమిక్కడ హరిబాబుతో ఆయన సమావేశమయ్యారు. దీనిపై విలేకరులు ప్రశ్నించగా.. కేంద్రం నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు తీసుకొచ్చే విషయంపై మాట్లాడుకున్నామని గంటా తెలిపారు. రెండు పార్టీల నాయకులు ఆచితూచి మాట్లాడాలని.. ఎవరూ కూడా వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయకూడదని ప్రస్తావనకు వచ్చిందన్నారు. వ్యక్తిగతంగా హరిబాబు అంటే తనకు గౌరవముందని, ఆయనతో మంచి సంబంధాలే ఉన్నాయని చెప్పారు.

గెలిచే ఆ ముగ్గురెవ్వరు?

(మొదటి పేజీ తరువాయి)

నిష్క్రమించినా వారి అభ్యర్థి గెలుపు డోలాయమానంలో పడుతుంది. ఇప్పటికే వైసీపీ నుంచి 22 మంది ఎమ్మెల్యేలు నిష్క్రమించి టీడీపీలో చేరారు. ఇంకా ఒకరిద్దరు కూడా చేరే యోచనలో ఉన్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ ఎన్నికలపై ఉత్కంఠ పెరుగుతోంది. మరోపక్క రెండు సీట్లను గెలుచుకునే బలం ఉన్న టీడీపీ.. ఈ దఫా మొత్తం మూడు సీట్లకు పోటీ పెట్టాలని ఆలోచిస్తోంది. ప్రతిపక్షం నుంచి ఒకరిద్దరు ఆ పార్టీలోకి వస్తే మూడో సీటు కూడా గెలుచుకోగలుగుతుంది. దానికి అవకాశాలు ఉన్నాయని, మూడో సీటుకు కూడా పోటీ పెట్టాలని అనుకుంటున్నామని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీ తమ అభ్యర్థిగా నెల్లూరు జిల్లాకు చెందిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పేరును ఇప్పటికే ఖరారు చేసింది. ఆయన ఆఫ్రికాలో గనుల వ్యాపారంలో ఉన్నారని సమాచారం. పోయిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయన నెల్లూరు జిల్లాకు వైసీపీకి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆ ఎన్నికల తర్వాత టీడీపీలో చేరారు. మళ్లీ కొంతకాలానికి వైసీపీలోకి వెళ్లారు. ఆయన ఇప్పటికే జిల్లాలు తిరిగి వైసీపీ ఎమ్మెల్యేలను కలుసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఇంకా తమ అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టలేదు. ప్రస్తుతం రిటైరవుతున్న వారిలో సీఎం రమేశ్ మరో చాన్సు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు కూడా రేసులో ఉన్నారు. శుక్రవారం వారిద్దరూ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. కాగా.. ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ వైఖరి ఎలా ఉంటుందన్నది ఉత్కంఠ కలిగిస్తోంది. ఆ పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మిత్రపక్షం కోటా కింద గత ఎన్నికల్లో బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి సురేశ్ ప్రభుకు ఈ రాష్ట్రం నుంచి ఎంపీగా అవకాశం కల్పించింది. కానీ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై టీడీపీ ఎంపీలు గళమెత్తడంతో ఏం జరగబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ పార్టీల సఖ్యత కొనసాగితే బీజేపీ ఎమ్మెల్యేల ఓట్లు టీడీపీకి పడతాయి. సఖ్యత బీటలు వారితే ఈ ఎమ్మెల్యేల వైఖరి ఎలా ఉంటుందన్న దానిపై రకరకాల ఊహాగానాలు ప్రచారంలో ఉన్నాయి. బీజేపీ ఎమ్మెల్యేల ఓట్లు లేకుండా టీడీపీ మూడో సీటు గెలవడం సాధ్యం కాదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికల పోలింగ్ అమరావతిలోనే జరగనుంది. ఈసారి ఈ పోలింగ్‌ను హైదరాబాద్‌లో జరపాలని కోరుతూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీ)కి వినతిపత్రం ఇచ్చారు. కానీ ఆ వినతిని తిరస్కరించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శిశోడియా అసెంబ్లీ వర్గాలకు శుక్రవారం సమాచారం ఇచ్చారు. దీనితో పోలింగ్ అమరావతిలోనే జరుగుతుందని స్పష్టమైంది.

రిటైరవుతున్న ఎంపీలు వీరే..

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం ఆరుగురు ఎంపీలు రిటైరవుతున్నారు. వీరిలో ఏపీ నుంచి చిరంజీవి, రేణుకా చౌదరి, దేవేందర్ గౌడ్; తెలంగాణ నుంచి సీఎం రమేశ్, రాపోలు ఆనంద భాస్కర్, పాల్వాయి గోవర్ధనరెడ్డి ఉన్నారు. వీరిలో పాల్వాయి ఇటీవల చనిపోయారు. అప్పటి నుంచి ఆయన స్థానం ఖాళీగా ఉంది. విభజన సమయంలో తీసిన డ్రాలో దేవేందర్ గౌడ్ ఏపీకి, సీఎం రమేశ్ తెలంగాణకు వచ్చారు.

మార్చి 23న రాజ్యసభ పోలింగ్!

- దేశవ్యాప్తంగా 58 సీట్లకు షెడ్యూల్.. 5న నోటిఫికేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): రాజ్యసభ ఎన్నికలకు నగారా మోగింది. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లోని 58 రాజ్యసభ స్థానాల్లో ఎన్నికలకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. అందులో ఏపీ నుంచి మూడు సీట్లు, తెలంగాణ నుంచి మూడు సీట్లు ఉన్నాయి. మార్చి ఐదున నోటిఫికేషన్ విడుదలవుతుంది. 12వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13న పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు 15వ తేదీ వరకు అవకాశం ఇస్తారు. మార్చి 23న ఉదయం 9 గంటల నుంచిసాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. తర్వాత ఫలితాలను వెల్లడిస్తారు. కేరళ నుంచి రాజ్యసభకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఎంపీ వీరేంద్ర కుమార్ రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి ఉప ఎన్నిక కూడా ఇదే షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. వచ్చే ఏప్రిల్, మే నెలల్లో దేశవ్యాప్తంగా 57 మంది రాజ్యసభ ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులో సచిన్ టెండుల్కర్, రేఖ సహా ముగ్గురు నామినేటెడ్ ఎంపీలు పదవీ విరమణ చేస్తున్నారు. ఏప్రిల్ 2, 3 తేదీల్లో 52 మంది పదవీ విరమణ చేస్తారు. ఇద్దరు మే 3న రిటైర్ అవుతున్నారు. రాజ్యసభ ఎన్నికలు జరుగుతున్న ఇతర రాష్ట్రాల్లో యూపీ(10), మహారాష్ట్ర(6) మధ్యప్రదేశ్(5) బిహార్(5), గుజరాత్(4), కర్ణాటక(4), రాజస్థాన్(3), బెంగాల్(5), ఒడిసా(3), జార్ఖండ్(2), ఛత్తీస్‌గఢ్(1), హరియాణా(1), హిమాచల్‌ప్రదేశ్(1), కేరళ(1), ఉత్తరాఖండ్(1) ఉన్నాయి. పదవీ విరమణ చేస్తున్న ప్రముఖుల్లో కేంద్ర మంత్రులు అరుణ్ జైట్లీ(గుజరాత్), ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్ (బిహార్), జగత్ ప్రకాశ్ నడ్డా(హిమాచల్ ప్రదేశ్), తావర్ చంద్ గెహ్లాట్, ప్రకాశ్ జవడేకర్(మధ్యప్రదేశ్), కాంగ్రెస్ నేత రహమాన్ ఖాన్(కర్ణాటక), రాజీవ్ శుక్లా, కాంగ్రెస్ ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ, ఎస్పీ నేతలు నరేశ్ అగర్వాల్, జయాబచ్చన్ ఉన్నారు.



బ్యాటరీ పేలి తీవ్రంగా గాయపడిన అరవింద్

బొమ్మ కారు బ్యాటరీ పేలింది

- బాలుడికి తీవ్రగాయాలు
- భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో ఘటన

ఇల్లెందు, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : బొమ్మకారు బ్యాటరీ పేలి ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా టేకులపల్లి మండలం కొత్తూరులో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పాయం శ్రీను, రజిత దంపతులకు రెండో తరగతి చదువుతున్న అరవింద్ అనే కుమారుడు ఉన్నాడు. ఇటీవల జరిగిన మేడారం జాతరలో బాలుడికి రిమోట్ కారు కొనిచ్చారు. అయితే రిమోట్ పని చేయకపోవడంతో అరవింద్ బ్యాటరీకి కరెంట్ వైర్ చుట్టి ప్లగ్‌లో పెట్టాడు. దీంతో బ్యాటరీ పేలి బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు అరవింద్‌ను కొత్తగూడెం ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.


పోరు ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

మరో ఆలోచన లేదు. గట్టిగా పోరాడతాం. సాధించే వరకు వదిలిపెట్టం' అని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నాయని, కేంద్రం సాయం చేయలేకపోయిందని, అయినా మనం అనుకున్నవి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. సాధించినవాటిని నిలబెట్టుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. 'గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేశాం. భవిష్యత్‌లో వంశధార-నాగావళి, గోదావరి-కృష్ణా, పెన్నాలను అనుసంధానం చేసి.. పంచనదుల మహా సంగమం సాకారం చేస్తాం. దేశంలోనే కాదు. ప్రపంచంలోనే ఎక్కడా ఇలాంటి పంచనదుల సంగమం ఉండదు. మరోవైపు రాజధాని అమరావతిని ప్రపంచంలోనే ఐదు అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా నిర్మిస్తాం. అత్యంత స్వచ్ఛమైన వాతావరణంలో ఇది ఉంటుంది. మోస్ట్ లివబుల్ నగరంగా మారుస్తాం. ఇక్కడికి వచ్చి కాపురం ఉంటే 20 ఏళ్లు ఎక్కువ బతకొచ్చు అన్నట్లు చేస్తాం. ఎటుచూసినా పచ్చదనం, నీరు, పరిశుభ్రమైన గాలి, అత్యాధునిక భవనాలు కూడా ఉంటాయి. పోలవరం మన జీవనాడి. దాన్ని ఒక యజ్ఞంలా చేస్తున్నాం. ఆ యజ్ఞం పూర్తయితేనే సార్థకత' అని ఉద్ఘాటించారు.

ఈ 40 ఏళ్ల ప్రస్థానంలో..

తాను తొలిసారి ఎమ్మెల్యే అయి ఈ నెల ఫిబ్రవరి 27నాటికి 40ఏళ్లు అవుతుందని సీఎం తెలిపారు. ఈ 40 ఏళ్ల ప్రస్థానంలో అనేక సంస్కరణలు, పారిశ్రామిక విప్లవాల్లో భాగస్వామిని అయినట్లు తెలిపారు. సంస్కరణలు, మార్పులను కేవలం చూడడం కాకుండా వాటిలో కీలకపాత్ర పోషించానన్నారు. 'రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లయినా నేను నిత్య విద్యార్థినే. నేర్చుకోవడమనేది జీవితాంతం సాగాలి. ప్రపంచంలో పరిస్థితులు మారుతున్నప్పుడు, టెక్నాలజీ అందుబాటులోకి వస్తున్నప్పుడు.. ప్రజలకు సేవలందించే పదవిలో ఉన్న నేను కేవలం ప్రేక్షకుడి పాత్రకు పరిమితం కాలేదు. వాటిలో భాగస్వామినయ్యా. తెలుగువారికి వాటిని ముందుగానే అందించా. నేను ఐటీ అన్న కొత్తలో పీసీ అంటే.. పోలీస్ కానిస్టేబులా? అనేవారు. ఆ స్థాయి నుంచి ఈ రోజు సిలికాన్‌వ్యాలీలో అత్యంత ఎక్కువ తలసరి ఆదాయం తెలుగువారికే ఉండే పరిస్థితి వచ్చింది. 8 లక్షల మంది ఆంధ్రులు అమెరికాలో అత్యంత ఉన్నత స్థాయిలో ఉన్నారు. నాడు ఐటీకి ప్రాధాన్యమిచ్చి, ఇంజనీరింగ్



కళాశాలలు పెంచడం వల్ల ఈ మార్పు సాధ్యపడింది. హైదరాబాద్ సచివాలయంలో తొలుత కంప్యూటర్లను ప్రవేశపెట్టినప్పుడు వ్యతిరేకించారు. వీటివల్ల టెన్షన్ పెరుగుతుందన్నారు. కానీ ఈరోజు అది లేకుండా ఉండలేని పరిస్థితి. సులువుగా పని. ఇప్పుడు నాలుగో పారిశ్రామిక విప్లవం నడుస్తోంది. ఐవోటీ, సీసీ కెమెరాలు, డ్రోన్‌లు, మెషిన్ లెర్నింగ్, కృత్రిమ మేధస్సు ఇవన్నీ ఈ యుగానివి. ఈ యుగాన్ని కూడా అందిపుచ్చుకునే దిశగా ఏపీ దూసుకెళ్తోంది' అని పేర్కొన్నారు.

ఇప్పుడెవరు జైలుకెళ్లాలి?



- అప్పట్లో హోదా అంటే జైలేనని సీఎం అన్నారు
- రాష్ట్రానికి సాయం చేసింది బీజేపీయే
- చిత్తశుద్ధి ఉంది.. శీలాన్ని శంకించొద్దు
- పోలవరానికి 2022 వరకు గడువుంది
- బాబు పదేపదే 2019 అంటున్నారు
- 'మీట్ ది ప్రెస్'లో సోము వీర్రాజు వ్యాఖ్యలు

అమరావతి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): 'అప్పట్లో ప్రత్యేక హోదా అంటే జైలుకేనన్నారు. హోదా వల్ల ఏడాదికి వచ్చేది రూ.3 వేల కోట్లేనన్నారు. కేంద్రం నుంచి ఏ రాష్ట్రానికైనా ఇంతకంటే ఎక్కువ నిధులు వచ్చాయా అని ప్రశ్నించారు. హోదా అంటూ ఎవరైనా ఆందోళన చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇవన్నీ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనలే. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రే హోదా కావాలని అడుగుతున్నారు. అంటే ఇప్పుడు ఎవరు జైలుకెళ్లాలి? సీఎంకు ఏ చట్టం వర్తిస్తుంది' అని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ధ్వజమెత్తారు. ఆయన గతంలో మాట్లాడిన దానికి, ఇప్పుడు మాట్లాడుతున్న దానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియాలని, తాము ధర్మపోరాటం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారమిక్కడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ఆయన మాట్లాడారు. 'హోదాతో ఒరిగేదేమీ లేదు' అని సీఎం గతంలో ఓ టీడీపీ సమావేశంలో కూడా చెప్పారని తెలిపారు. 'కేంద్రం నుంచి మనమే ఎక్కువ నిధులు సాధించామంటూ... కాదనేవారు ఆధారాలుంటే రావాలని అప్పట్లో ప్రతిపక్ష పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. ఇప్పుడు మిత్రపక్షాన్ని సవాల్ చేస్తారా? ఇదేం మిత్రధర్మం? హోదా బదులు ప్యాకేజీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయం మరచిపోయారా? ఇవన్నీ అప్పట్లో సీఎం చేసిన ప్రకటనలే. అవి సత్యాలా? ఇప్పుడు చెబుతున్నవి సత్యాలో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఇంతకంటే కేంద్రాన్ని ఎక్కువ అడగలేమని అప్పట్లో కేంద్ర మంత్రి సుజనా చౌదరి అన్నారని, కేంద్రం అన్నీ ఇచ్చిందని ఆయన అన్నట్లుగా 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తను చూపించారు. ప్రత్యేక హోదాకు, రాయితీలకు కూడా సంబంధం లేదన్నారని, కానీ ఇప్పుడు ఎందుకిలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చినప్పుడు సీఎం చేసిన ప్రకటనలను చదివి వినిపించారు. హోదా ఇచ్చిన ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని కూడా అన్నారన్నారు. ప్రత్యేక హోదాపై చర్చ సమయంలో సుజనాచౌదరి, సీఎం రమేశ్ పార్లమెంటులో మూతికి గుడ్డలు కట్టుకుని గోడపక్కన నిల్చున్నారు తప్ప ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు.

మా వల్లే ముంపు మండలాల విలీనం

నిజంగా రాష్ట్రానికి సాయం చేసింది బీజేపీయేనని వీర్రాజు చెప్పారు. తమ వల్లే పోలవరం ముంపు మండలాలు ఏపీలో కలిశాయని తెలిపారు. ఆనాడు ముంపు మండలాలు కలపకపోతే పోలవరం కష్టమని అధికారులు చెప్పారని, దాంతో ఆ విషయాన్ని తానే అందరి దృష్టికీ తీసుకెళ్లానన్నారు. పోలవరం పూర్తయితే 500 టీఎంసీల జలాలు వస్తాయని, సీఎం లెక్కల ప్రకారమే రూ.75వేల కోట్ల పంటలు పండించవచ్చని, అది బీజేపీ వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. ప్రాజెక్టు పూర్తికి 2022 వరకు సమయం ఉన్నప్పటికీ సీఎం పదేపదే 2019 అని అంటున్నారన్నారు. రాజధాని శంకుస్థాపనకు అనేక ప్రాంతాల నుంచి సీఎం నీరు, మట్టి తెప్పిస్తే పవిత్ర జలాలన్నారని.. ప్రధాని తెచ్చినవి మాత్రం కేవలం మట్టి, నీళ్లేనని అంటున్నారని, నిధులివ్వకపోతే పవిత్ర జలాలు కాకుండా పోతాయా అని ప్రశ్నించారు.

దానిని ప్యాకేజీ అనడం సబబు కాదు

ప్రత్యేక ప్యాకేజీ.. హోదాతో సమానమైందని, దాన్ని ప్యాకేజీ అనడం కూడా సబబు కాదని వీర్రాజు చెప్పారు. ఈఏపీ నిధులపై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. 2022 వరకు సమయం ఉందని, హామీలన్నీ అమలుచేస్తామని అన్నారు. ప్యాకేజీ నిధులు వస్తాయని, అందులో భాగంగా రూ.16 వేల కోట్లివ్వడానికి కేంద్రానికి ఇబ్బంది లేదని, బీజేపీ శీలాన్ని శంకించవద్దని కోరారు.

రాష్ట్రమే అడ్డంకులు తొలగించాలి

- రైల్వేజోన్‌పై మంత్రి మాణిక్యాలరావు



తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23: రాష్ట్ర ప్రభుత్వం ఆటంకాలు తొలగిస్తే రైల్వేజోన్ ప్రకటించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని దేవదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. ఇక్కడి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబుపై పశ్చిమగోదావరి జెడ్పీ చైర్మన్ బాపిరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఉక్కు కర్మాగారం, హెచ్‌పీసీఎల్ విస్తరణతోపాటు ఐఐఎం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం వంటి సంస్థలను హరిబాబు విశాఖకు రప్పించారని మంత్రి చెప్పారు. మరో 15 సంస్థలు రానున్నాయన్నారు. నరసాపురం ఎంపీ గంగరాజుపైనా బాపిరాజు విమర్శలు తగదన్నారు. తాడేపల్లిగూడేనికి నిట్ రప్పించడంలో, 214 జాతీయ రహదారి ఏర్పాటులో గంగరాజు పాత్ర ఉందన్నారు.

బాబు పాలనలో సీమకు అన్యాయం

- ఇక్కడి ప్రాజెక్టుల్లో కోట్లలో అవినీతి
- రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి
- ఇక్కడే హైకోర్టు ఏర్పాటు చేయాలి
- అసెంబ్లీ, సచివాలయం కూడా.. 10 వేల కోట్లతో అభివృద్ధి బోర్డు
- సీమను 8 జిల్లాలుగా విభజించాలి
- దశలవారీగా ఆందోళన చేపడతాం
- హైకోర్టు సాధనకు 28న కడపలో ఉద్యమం
- నాలుగు జిల్లాల బీజేపీ నేతల సమావేశం
- 16 అంశాలతో డిక్లరేషన్ విడుదల

కర్నూలు, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాయలసీమకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య ఆరోపించారు. శుక్రవారం కర్నూలులో 4 సీమ జిల్లాలు కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. అనంతరం 16 అంశాలతో రాయలసీమ డిక్లరేషన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేశ్‌రెడ్డి, కపిలేశ్వరయ్య మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిదేళ్లు, ప్రస్తుతం నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో సీమకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాయలసీమలో చేపట్టిన ప్రాజెక్టుల్లో రూ.కోట్లలో అవినీతి జరిగిందని, రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ జరగాలన్నారు. 'సీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి. ఇక్కడే అసెంబ్లీ భవనం నిర్మించి కర్ణాటక, మహారాష్ట్ర తరహాలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. సచివాలయంతో పాటు కొన్ని ప్రభుత్వ ముఖ్య కార్యాలయాలు, సీఎం నివాస భవనం, గవర్నర్ తాత్కాలిక విడిది రాయలసీమలో ఏర్పాటు చేయాలి' అని డిమాండ్ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం నాలుగు సీమ జిల్లాలను 8 జిల్లాలుగా విభజించాలన్నారు. నాడు హైదరాబాద్, ప్రస్తుతం అమరావతి కేంద్రంగా ఏకీకృత అభివృద్ధి వల్ల తమ జిల్లాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. పోలవరం, పట్టిసీమ, పురుషోత్తపట్నం ప్రాజెక్టులతో సమానంగా సీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. రాయలసీమ అభివృద్ధి బోర్డును పునఃప్రారంభించాలని, రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత, చేతివృత్తులకు రూ.5వేల కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. సీమ అభివృద్ధికి దశలవారీగా ఆందోళన చేపడతామని, ఈ నెల 28న హైకోర్టు సాధన కోసం కడపలో ఉద్యమానికి నాంది పలుకుతామని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీశ్‌బాబు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు శాంతారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు హేమలత, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



గూడూరులో జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్న రఘువీరా

పార్టీలన్నీ జెండాలు పక్కనపెట్టాలి

హోదా ఒక్కటే ప్రత్యేక అజెండా కావాలి

- అదొస్తేనే రాష్ట్రాలకు పరిశ్రమలు
- 2న రోడ్ల దిగ్బంధం: రఘువీరా

మార్కాపురం/గూడూరు, ఫిబ్రవరి 23: ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ జెండాలను పక్కన పెట్టి.. ప్రత్యేక హోదా అనే ఒకే ఒక్క అజెండాతో కలిసి రావాలని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పిలుపిచ్చారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, ఆంధ్రుల ఆత్మ గౌరవ సభ పేరుతో శుక్రవారం ప్రకాశం జిల్లా మార్కాపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట, నెల్లూరు జిల్లా గూడూరు ఆర్డీవో కార్యాలయ సమీపంలో చేపట్టిన ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్షలను ఆయన ప్రారంభించారు. ఏప్రిల్ 5లోగా కేంద్రంతో పోరాడి ఏదో ఒకటి సాధించుకోవాలని, ఆ తరువాత ఎన్ని పోరాటాలు చేసినా ఉపయోగం ఉండదని చెప్పారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు అన్ని జిల్లాల్లో ఆర్డీవో కార్యాలయాల ఎదుట ఆత్మగౌరవ సభలు నిర్వహిస్తున్నామన్నారు. 2వ తేదీన రహదారుల దిగ్బంధం చేపట్టబోతున్నట్లు చెప్పారు. 6,7 తేదీల్లో ఢిల్లీలో పార్లమెంటు ఎదుట దీక్షలు చేపడతామని.. 8న పార్లమెంటును ముట్టడిస్తామని వివరించారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రానికి మేలు జరగాలంటే దీనినే ఆఖరి పోరాటంగా భావించి.. ఏప్రిల్ 5లోగా అన్ని పార్టీలు కలసికట్టుగా పోరాడి.. కేంద్రం మెడలు వంచాలన్నారు. విభజన హామీలు, విభజన చట్టంలో పేర్కొన్న అంశాల ఆధారంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని కేంద్రాన్ని నిలదీయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్, చంద్ర మండలం, సూర్య మండలం తిరిగితే పరిశ్రమలు రావని.. కేవలం ప్రత్యేక హోదాతోనే పరిశ్రమలు ఏర్పాటవుతాయని చెప్పారు. అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ, టీడీపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తాము చేపడుతున్న ఆందోళనలకు ఏ పార్టీ కలిసి వచ్చినా వారితో కలిసి పని చేస్తామన్నారు. గూడూరులో ఆయన బైక్ ర్యాలీలో కూడా పాల్గొన్నారు.



బహిరంగ సభ పోస్టర్ విడుదల చేస్తున్న చలసాని, రామకృష్ణ తదితరులు

బీజేపీ విద్వేషాలు రెచ్చగొడుతోంది

- సీమ, ఉత్తరాంధ్రలకు అర్ధరూపాయైనా ఇవ్వలేదు
- హోదా కోసం 6న ఢిల్లీలో ఆందోళన
- ఏప్రిల్ 20న రాజమండ్రిలో సభ: చలసాని
- సీమ డిక్లరేషన్ కొత్త ఎత్తుగడ: రామకృష్ణ

విజయవాడ, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): బీజేపీ నేతలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు తప్ప వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు అర్ధరూపాయి సహాయం కూడా చేయలేదని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం మార్చి 6న ఢిల్లీలో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. శుక్రవారమిక్కడి ప్రెస్‌క్లబ్‌లో ఏప్రిల్ 20న రాజమండ్రిలో జరిగే ప్రత్యేక హోదా ఆత్మగౌరవ పోరాట సభకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం చలసాని మాట్లాడుతూ.. బుందేల్‌ఖండ్‌కు వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించిన మోదీ... ఆంధ్రావాళ్లను చులకనగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, బీజేపీ నాయకులు కర్నూలులో సభ పెట్టి రాయలసీమ డిక్లరేషన్ అంటూ కొత్త ఎత్తుగడకు నాంది పలికారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఈ సందర్భంగా విమర్శించారు. ఒకటో తేదీన గుంటూరులో ప్రత్యేకహోదా సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని, ఈ సదస్సులో మేధావులు, ప్రజా సంఘాలు, పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు పాల్గొంటాయని అన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలీ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా కోసం జరిగే పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు.

బీజేపీ తుడిచిపెట్టుకుపోతుంది..

సీపీఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు సచివాలయం వద్ద మాట్లాడుతూ... ప్రత్యేకహోదా ఇవ్వకపోతే రాష్ట్రంలో బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందన్నారు.

కేంద్రానికి కోవర్టు జగన్.. ఆయన ఏజెంటు వీర్రాజు

- వైసీపీ అధ్యక్షుడి డైరెక్షన్‌లో నటిస్తున్నారు
- హోదాపై మోదీ వీడియో బయటపెట్టలేదేం?: ఎమ్మెల్సీ బుద్ధా



విజయవాడ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో కోవర్టుగా పని చేస్తుంటే.. ఆయనకు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఏజెంటుగా పనిచేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ, మండలి విప్ బుద్ధా వెంకన్న విమర్శించారు. వైసీపీలో జగన్ డైరెక్షన్ చేస్తుంటే సోము వీర్రాజు నటిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారమిక్కడ విలేకరులతో మాట్లాడారు. టీడీపీ మద్దతుతో.. సీఎం చంద్రబాబు చలవతో పదవులను అనుభవిస్తున్నామన్న విషయాన్ని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. తెలుగు ప్రజల కోసం ప్రధాని పదవిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వదులుకున్నారని, ఆయనను తక్కువగా అంచనా వేయవద్దని.. బాధపెడితే తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. ప్రత్యేక హోదా బదులు సీఎం ప్యాకేజీ అన్నారని జగన్ టీవీలో వచ్చిన వీడియోను వీర్రాజు ప్రదర్శించారని.. తిరుపతిలో ప్రత్యేక హోదా ఇస్తానని మోదీ కూడా ప్రకటించారని, ఆ వీడియోను ఎందుకు బయటకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రాజధానికి ఇచ్చామంటూ ఆయన చెప్పినవన్నీ తప్పుడు లెక్కలేనన్నారు. మా ప్రభుత్వం వస్తే చర్యలు తీసుకుంటామని నిజాయితీపరులైన అధికారులను బెదిరించిన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై న్యాయనిపుణుల సలహా తీసుకుని కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నపుడు విజయసాయిరెడ్డి విచిత్రగుప్తుని మాదిరిగా లెక్కలు రాసేవాడన్నారు. దాదాపు పన్నెండు మంది ఐఏఎస్ అధికారులను అవినీతి కేసుల్లో ఇరికించిన ఘనత జగన్, విజయసాయిరెడ్డిదేనని చెప్పారు.



నీరవ్ బ్రాండ్‌కో దండం




కాంట్రాక్టు రద్దు చేసుకున్న ప్రియాంక.. మా అంబాసిడర్ కోహ్లియే.. తప్పుకోరు: పీఎన్‌బీ

ముంబై, ఫిబ్రవరి 23: ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా... వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ బ్రాండ్‌తో కాంట్రాక్టును రద్దు చేసుకున్నారు. నీరవ్ బ్రాండ్‌కు ఆమె గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఒక టీవీ ప్రకటనలో కనిపించారు. పీఎన్‌బీలో రూ.11,400 కోట్ల కుంభకోణం బయటపడటం, నీరవ్ దేశం వదిలి పారిపోవడం తెలిసిందే. "ఆరోపణల నేపథ్యంలో నీరవ్ బ్రాండుతో కాంట్రాక్టును రద్దు చేసుకోవాలని ప్రియాంక నిర్ణయించుకున్నారు" అని ఆమె ప్రతినిధి తెలిపారు. నీరవ్ మామ మెహుల్ ఛోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ ప్రకటనలో మరో నటి బిపాసా బసు నటించారు. కాంట్రాక్టు గడువు ముగిసినా తన ఫొటోలను ప్రచారంలో వాడుకుంటున్నారని ఆమె ఆరోపించారు. మరోవైపు భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతారని పంజాబ్ నేషనల్ బ్యాంకు స్పష్టం చేసింది. బ్యాంకుతో ఒప్పందానికి విరాట్ ముగింపు పలకనున్నారన్న కథనాల నేపథ్యంలో పీఎన్‌బీ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చింది. రూ.11,400 కోట్ల కుంభకోణం దర్యాప్తునకు ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్ (పీడబ్ల్యూసీ)ని నియమించుకున్నట్లు వస్తున్న వార్తలను కూడా పీఎన్‌బీ తోసిపుచ్చింది. నగదు ఉపసంహరణపై పరిమితి విధించిందని, రూ.3,000 మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చునని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్నీ ఖండించింది. ఎటువంటి పరిమితులు విధించలేదని స్పష్టం చేసింది.

పీఎన్‌బీ లూటీకి బాధ్యులెవరు?

బ్యాంకు లూటీ



నాలుగంచెల్లోనూ ఆడిటర్ల వైఫల్యం.. ఆర్థికమంత్రి వ్యాఖ్యలతో భగ్గుమంటున్న చార్టర్డ్ అకౌంటెంట్లు

ఆడిటర్‌కు లెక్కలు చూపించారా? ఆడిటర్ సర్టిఫై చేశాడా? అయితే సరే. ఏ బిజినెస్‌లో అయినా సరే ఆడిటర్ అంటే ఒక విశ్వాసం. ఆడిటింగ్‌పై అంత నమ్మకం. ఎక్కడ లొసుగున్నా ఆడిటింగ్‌లో దొరికిపోతుందన్న భరోసా. ఉద్దేశపూర్వకంగా తప్పు చేయాలన్నా ఆడిటర్ సలహాలే కావాలి. కట్టుతప్పకుండా నిఖార్సుగా ఉండాలన్నా ఆడిటర్ దృష్టిపథంలోనే ఉండాలి. మరి పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)లో ఆరేడేళ్లుగా అంతపెద్ద స్కామ్ జరుగుతుంటే ఆడిటర్లు ఏం చేస్తున్నట్టు? అనేక అంచెలుగా ఉన్న ఆడిటింగ్ వ్యవస్థ జరుగుతున్న చోరీని ఎందుకు గుర్తించలేకపోయింది. ఇది ఆడిటర్ల వైఫల్యమేనా? లేక బ్యాంకు అంతర్గత నియంత్రణ వ్యవస్థలో లోపమా? బ్యాంకులను నియంత్రించే భారత రిజర్వు బ్యాంక్ (ఆర్‌బిఐ) చేతగానితనమా? ఒకరిద్దరు వజ్రాల వ్యాపారులు అరడజను కంపెనీలతో దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన పిఎన్‌బిని ఆరేడేళ్లుగా యథేచ్ఛగా కొల్లగొడుతుంటే ఎవరూ పట్టుకోలేకపోయారెందుకు? పిఎన్‌బి స్కామ్‌తో ఇప్పుడు ఆడిటర్లు కూడా బోనులో నిలబడ్డారు. ఆడిటర్లు బాధ్యతగా వ్యవహరించకపోవడం వల్లనే పిఎన్‌బి వంటి స్కామ్‌లకు ఆస్కారం ఏర్పడుతోందంటూ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేసిన వ్యాఖ్యతో చార్టర్డ్ అకౌంటెంట్లు (సిఎ) తీవ్రంగా మండిపడుతున్నారు. బ్యాంకింగ్ రంగంలో ఆడిటింగ్ ఎలా ఉంటుంది? ఎన్ని అంచెల్లో ఉంటుంది? పిఎన్‌బి విషయంలో ఆడిటర్ల వైఫల్యం నిజంగానే ఉందా? ఉంటే ఏ స్థాయిలో జరిగింది? ఈ విషయాలపై ప్రత్యేక కథనం...

నాలుగంచెల వ్యవస్థ

బ్యాంకింగ్‌లో సాధారణంగా ఆడిటింగ్ నాలుగంచెల్లో ఉంటుంది. ఒక దగ్గరకాకున్నా మరో దగ్గరైనా లొసుగులుంటే దొరికిపోయే విధంగా ఏర్పాటైన పకడ్బందీ వ్యవస్థ ఇది. నీరవ్ మోదీ అండ్ పార్టీ పక్కా పథకం ప్రకారం పిఎన్‌బిని లూటీ చేశారు. బ్రాడీ హౌజ్ శాఖ ప్రధానంగా కార్పొరేట్ సంస్థలకు రుణాలు ఇస్తుంది. ఇక్కడ బ్రాంచ్ మేనేజర్‌గా ఎజిఎం స్థాయి అధికారి ఉంటారు. ఇలాంటి శాఖల్లో ఒక సీనియర్ అధికారి కంకరెంట్ ఆడిటర్ హోదాతో రోజువారీ లావాదేవీలను ట్రాక్ చేస్తూ ఏరోజుకారోజు ఆడిట్ నివేదిక తయారు చేస్తుంటారు. దీనిపై బ్రాంచ్ మేనేజర్ సంతకం చేసిన తర్వాత హెడ్ ఆఫీస్‌కు పంపిస్తారు. కంకరెంట్ ఆడిటర్ నేరుగా హెడ్ ఆఫీస్‌కే రిపోర్ట్ చేస్తారు గనుక ఆయన్ను బ్రాంచ్ ఉద్యోగులు ప్రభావితం చేసే అవకాశం ఉండదు. ఏ రోజు లెక్కల్లో తేడా ఉన్నా కంకరెంట్ ఆడిటర్ ఇట్టే పట్టేస్తారు.

అంతర్గత ఆడిటర్ల కనుగప్పడం కష్టం

కంకరెంట్ ఆడిటర్స్‌తోపాటు వ్యవస్థాగతమైన ఆడిటింగ్‌లో భాగంగా ప్రతి శాఖలో ఇంటర్నల్ ఆడిటర్లు ఉంటారు. నిజానికి వీరు ఈ రకమైన మోసాలను అలవోకగా దొరకబుచ్చుకోవాలి. స్విఫ్ట్ సిస్టమ్ వెలుపల జరిగే లావాదేవీలైనా సరే అంతిమంగా విదేశీ బ్యాంకు శాఖల్లోని నాస్ట్రో అకౌంట్స్ (బ్యాంకుల ఫారెక్స్ ఖాతాలు)ను సిబిఎస్ ద్వారానే లింక్ చేయాల్సి ఉంటుంది. ఓవర్సీస్ శాఖల పద్దులను ఆడిట్ చేసినప్పుడు తేలిగ్గానే ఇంటర్నల్ ఆడిటర్స్ సొమ్ము లెక్కల్లో తేడాను పసిగట్టేస్తారు. పిఎన్‌బిలోకాకున్నా పిఎన్‌బి జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్ఒయు)లపై ఫారెక్స్ రుణాలిచ్చిన బ్యాంకుల ఆడిటర్లైనా దీనిని పట్టేయాలి. అయితే సాధారణంగా ఇంటర్నల్ ఆడిటర్లుగా బ్యాంకు ఉద్యోగులనే మూడేళ్ల కాలానికి నియమిస్తారు.

వాళ్లు మొనగాళ్లే కానీ...

కంకరెంట్ ఆడిటర్లు, ఇంటర్నల్ ఆడిటర్ల కనుగప్పిన లొసుగులు ఏవైనా ఉన్నా అవి స్టాట్యుటరీ ఆడిటర్లకు దొరికి తీరాల్సిందే. స్టాట్యుటరీ ఆడిటర్స్ బ్యాంకుతో సంబంధం లేని బయటి వ్యక్తులు. ఆడిటింగ్‌లో ఆరితేరిన పండితులను స్టాచుటరీ ఆడిటర్స్‌గా నియమిస్తారు. పిఎన్‌బి దానితో పాటు ఈ స్కామ్‌లో నష్టపోయిన ఇతర బ్యాంకులు లిస్టెడ్ సంస్థలు. వీటికి ప్రముఖ ఆడిటింగ్ కంపెనీలే స్టాచుటరీ ఆడిటర్లుగా ఉంటాయి. వీరి దృష్టికి కూడా ఈ స్కామ్ రాలేదు.

అధిష్ఠాన ఆడిటర్ల చూపే వేరు..

మూడంచెల ఆడిటింగ్‌ను దాటుకొని వచ్చిన బ్యాంకుల పద్దులను ఆర్‌బిఐ ఆడిటర్ల డేగచూపులు మరోసారి స్కాన్ చేస్తాయి. వీరి ఆడిటంగ్ అంటే బ్యాంకులకు దడనే. సవాలక్ష ప్రశ్నలు సంధిస్తారు. సంతృప్తికరంగా లేకపోతే ఆర్‌బిఐ నుంచి సదరు బ్యాంకుకు మొట్టికాయలు తప్పవు.

మరి ఎలా సాధ్యమైంది?

మరి ఇలాంటి ఆడిటింగ్ వ్యవస్థ ఉన్నప్పుడు పిఎన్‌బి స్కామ్ ఎలా జరిగింది? దీనికి నిపుణులు చెప్పే సమాధానాలు రకరకాలుగా ఉన్నాయి. ప్రధానంగా తొలి కొన్నేళ్లపాటు మొదట తీసుకున్న రుణాలను తర్వాత తీసుకున్న రుణాలతో తీర్చివేసి ఉంటారు. ఆఖరు సంవత్సరంలో మాత్రం ఎగవేతలకు పాల్పడి ఉంటారన్నది ఒక అనుమానం. అదీ కాకుండా, కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌తో సంబంధం లేకుండా లావాదేవీలు జరుగుతుంటే ఆ విషయం కంకరెంట్ ఆడిటర్ దృష్టికి వచ్చే అవకాశాలు కూడా తక్కువే. ఆడిటర్ అత్యుత్సాహవంతుడై బ్రాంచ్ వ్యవహారాలన్నింటిపై ఒక కన్నేసి ఉంచితే తప్ప బ్రాడీహౌజ్ బ్రాంచ్‌లో జరిగిన అక్రమాల వంటివాటిని గుర్తించడం ఈజీ కాదు. పైగా కంకరెంట్ ఆడిటర్లకు ఉద్యోగులతో సత్సంబంధాలు తక్కువగా ఉంటాయి. చాలా సందర్భాల్లో రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్నవాళ్లను లేదా పనిష్మెంట్ కింద కంకరెంట్ ఆడిటర్లుగా పంపిస్తారే తప్ప బాధ్యతాయుతమైన వ్యక్తులు, నిజాయితీపరులు అన్న గుర్తింపుతో ఈ రకమైన అసైన్‌మెంట్స్ ఇవ్వరన్న అభిప్రాయం బ్యాంకింగ్‌వర్గాల్లో ఉంది. ఇంటర్నల్ ఆడిటర్లకు ఇతరత్రా ఆడిటింగ్‌లో ప్రావీణ్యం ఉన్నా, ఫారెక్స్ అకౌంట్లలో లావాదేవీలను ట్రాక్ చేసేందుకు అవసరమైన శిక్షణగానీ నైపుణ్యం గానీ ఉండవు. అందువల్ల ఇక్కడ కూడా దొంగలు తప్పించుకుపోయి ఉంటారు. స్టాచుటరీ ఆడిటర్లు సాధారణంగా బ్యాంకు శాఖలకు వెళ్లకుండా ఇంటర్నల్ ఆడిటర్లు అందించిన నివేదికల ఆధారంగా తమ రిపోర్ట్ తయారు చేస్తుంటారు. అందువల్ల అక్కడ కూడా జరుగుతున్న చౌర్యం దొరికిపోయి ఉండదు. ఇక ఆర్‌బిఐ ఆడిటర్ల ఫోకస్ అంతా హెడ్ ఆఫీస్‌పైనే ఉంటుంది. బ్రాంచ్ లెవల్ వ్యవహారాలను పట్టించుకోరు. సాధారణంగా రోజువారి లావాదేవీల గురించికాకుండా రిస్క్‌కు సంబంధించి అంశాలపైనే వీరి దృష్టి ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో ఒక క్లర్కు మరో సీనియర్ అధికారి ఇష్టానుసారంగా ఎల్ఒయులను ఆరేడేళ్లుగా జారీ చేస్తున్నా కనిపెట్టలేకపోవడంలో ఆశ్చర్యం లేదు. సాధారణంగా ఎల్ఒయు జారీ చేసిన తర్వాత చెల్లింపులు జరిపేప్పుడు బ్యాంకుల ఓవర్సీస్ శాఖలు మరోసారి ఎల్ఒయు జారీ చేసిన బ్యాంకుతో సంప్రదింపులు జరపడం పరిపాటి. పైగా జారీ చేసిన బ్రాంచి అధికారులతో కాకుండా జోనల్ అధికారులతో మాట్లాడి ధృవీకరించుకోవడం రివాజు. పిఎన్‌బి విషయంలో వందల సంఖ్యలో జారీ అయిన ఎల్ఒయుల విషయంలో కూడా ఓవర్సీస్ శాఖలు కిమ్మనకుండా చెల్లింపులు చేయడం గమనార్హం.

అన్ని రకాలుగా వైఫల్యమే..

బ్యాంకుల ఆడిటింగ్ వ్యవస్థ, నియంత్రణ పద్ధతులు, ఆర్‌బిఐ పర్యవేక్షణ... అన్నీ పిఎన్‌బి విషయంలో విఫలమయ్యాయి. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద బ్యాంక్ స్కామ్ లేదు. ముందుగా క్లయింట్‌కు క్రెడిట్ సౌకర్యం కల్పించిన తర్వాత ఎల్ఒయులు జారీ చేయాలి. అలాంటిదేమీ లేకుండా ఎల్ఒయులు జారీ చేయడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. దుర్వినియోగానికి అవకాశం ఉన్న ఇలాంటి ఇన్‌స్ట్రుమెంట్స్‌ను ప్రోత్సహించకూడదు. ఈ స్కామ్‌తో దేశీయ బ్యాంకింగ్ రంగం, ఆర్‌బిఐ తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిందితులను పట్టుకొని శిక్షించడంపైనే కాకుండా ప్రజల సొమ్మును రికవరీ చేయడంపై కూడా గట్టిగా దృష్టి పెట్టాలి.



కె. నరసింహమూర్తి (ఆర్థిక నిపుణులు)

ఆడిటర్లకేం సంబంధం

పిఎన్‌బి స్కామ్‌లో ఆడిటర్లను నిందించడం తగదు. స్విఫ్ట్ కోడింగ్ సిస్టమ్‌ను ఆడిటర్లు యాక్సెస్ చేయడం సాధ్యం కాదు. పైగా బుక్స్ అఫ్ అకౌంట్‌లో లేని విషయాలపై ఆడిటర్లు వ్యాఖ్యానించడం, నివేదిక తయారుచేయడం సాధ్యం కాదు. సీక్వెన్స్ నెంబర్లు కేటాయించని రికార్డులు అందుబాటులో లేని ఎల్ఒయులకు సంబంధించిన పద్దులను ఆడిటర్లు తయారు చేయలేరు. పైగా కోర్ బ్యాంకింగ్‌లో నమోదు కాని లావాదేవీలను ఆడిటర్లు ఎలా వెరిఫై చేయగలుగుతారు ? బ్యాంకుల వైఫల్యానికి అనేక కారణాలున్నాయి. ఇందులో రాజకీయ కారణం కూడా ప్రధానమైంది. వీటన్నింటిని పక్కనబెట్టి ఆడిటర్లపై నిందవేయడం సరికాదు.

- ఇది ఆడిటర్ల వాదన

మరింత పటిష్ఠంగా నిఘా వ్యవస్థ



ముంబై, ఫిబ్రవరి 23: విదేశాలకు సమాచారాన్ని చేరవేసే స్విఫ్ట్ వ్యవస్థను కోర్ బ్యాంకింగ్‌తో అనుసంధానం చేయకపోవడం వల్లే నీరవ్‌మోదీ స్కామ్‌కు అవకాశం ఏర్పడి ఉంటుందన్న అభిప్రాయంతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మాజీ సీఎండీ ఉషా అనంతసుబ్రమణియన్ ఏకీభవించారు. ఇలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా బ్యాంకుల్లో నిఘా వ్యవస్థను మరింత కఠినతరం చేయాలని సూచించారు. ఉషా ప్రస్తుతం అలహాబాద్ బ్యాంక్ సీఈఓ, ఎండీగా ఉన్నారు. తమ బ్యాంకులో కూడా స్విఫ్ట్‌ను కోర్ బ్యాంకింగ్‌తో అనుసంధానం చేసే పనిమీదే ఉన్నామన్నారు. టెక్నాలజీని ప్రతి నిత్యం అప్‌గ్రేడ్ చేసుకోవడంతోపాటు నిఘా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మించుకోవాలన్నారు. నీరవ్ మోదీ పీఎన్‌బీ స్కామ్‌లో చాలా భాగం ఆమె ఆ బ్యాంకులో కీలక బాధ్యతల్లో ఉన్న సమయంలోనే జరిగింది.

పీఎన్‌బీకే వజ్రాల దొంగల తాకిడి

ఆభరణాల వ్యాపారుల రుణాల ఎగవేత కారణంగా బ్యాంకులు రూ. 5,000 కోట్లు నష్టపోయాయి. జెమ్స్ అండ్ జువెలరీ వ్యాపారంలో నగదు చాలా కీలకం. బ్యాంకులు ఎడాపెడా అప్పులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండటంతో మంచి వ్యాపారులతో పాటు దగాకోరులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని బ్యాంకులకు టోపీపెట్టారు. బ్యాంకు ఉద్యోగుల సంఘాల సమాఖ్య అంచనా ప్రకారం... కేవలం ఆభరణాలు, వజ్రాల వ్యాపారులకు సంబంధించే దాదాపు 90 పద్దుల్లో ఎగవేతల వల్ల బ్యాంకులు నికరంగా రూ. 5,000 కోట్లు నష్టపోయాయి. ఇందులో అత్యధికంగా పీఎన్‌బీ రూ. 1,790 కోట్ల మేర నష్టపోయింది. ఇది ఎస్‌బీఐ నష్టం రూ. 410 కోట్ల కంటే నాలుగు రెట్లు ఎక్కువ. ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగవేసిన విల్‌ఫుల్ డిఫాల్టర్ల సంఖ్య ఆర్‌బీఐ లెక్క ప్రకారం మొత్తం 8,915. వీరు ఎగవేసిన సొమ్ము మొత్తం విలువ రూ. 92,376 కోట్లు. ఇందులో పీఎన్‌బీ ఎగవేతదారుల సంఖ్య అత్యధికంగా 1,120 ఉండగా.. ఎస్‌బీఐ డిఫాల్టర్ల సంఖ్య 997గా ఉంది. విన్సమ్ డైమండ్స్, బ్యూటిఫుల్ డైమండ్స్, ఆరో గోల్డ్.. వంటి సంస్థలు ఎగవేతదారుల జాబితాలో ఉన్నాయి.

1,400 మంది ఉద్యోగుల బదిలీ

పీఎన్‌బీలో 18,000 మంది ఉద్యోగులను బదిలీ చేస్తోందన్న కథనాలను ఆ బ్యాంకు ఖండించింది. ఫిబ్రవరి 19 నుంచి కేవలం 1,415 మంది ఉద్యోగుల బదిలీ జరిగిందని తాజా ట్వీట్‌లో స్పష్టం చేసింది. వీరిలో 257 మంది సబ్-స్టాఫ్, 437 మంది క్లర్కులు, 721 మంది అధికారులు ఉన్నారని తెలిపింది. ఇవన్నీ కూడా సాధారణ బదిలీల్లో భాగమేనని వివరించింది. వీటికి నీరవ్ మోదీ కుంభకోణంతో ఎటువంటి సంబంధం లేదని పేర్కొంది.

దోషులను వదలం: గడ్కరీ


ముంబై, ఫిబ్రవరి 23: పీఎన్‌బీ కుంభకోణంలో దోషులను శిక్షించి తీరతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అవినీతిపరులను ఎన్‌డీయే ప్రభుత్వం ఎప్పుడూ రక్షించలేదని చెప్పారు. బాంద్రాలో చౌపల్ అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ స్కాంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహిస్తున్నారన్న విమర్శలు అర్థరహితమని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

పీటీ వారెంట్‌పై లఖ్‌నవ్‌కు కొఠారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: రోటొమాక్ యజమాని విక్రమ్ కొఠారీ, ఆయన కుమారుడు రాహుల్‌ను లఖ్‌నవ్ తీసుకువెళ్లేందుకు ఢిల్లీ కోర్టు సీబీఐకి అనుమతి ఇచ్చింది. రుణం ఎగవేత కేసుకు సంబంధించి లఖ్‌నవ్‌లో స్పెషల్ జడ్జి ముందు హాజరుపరచవలసి ఉందని సీబీఐ తెలిపింది. దీంతో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సమర్ విశాల్.. ఒక రోజు పీటీ వారెంట్‌పై అనుమతినిచ్చారు. రెండు రోజుల ట్రాన్సిట్ రిమాండ్‌కు అనుమతి ఇవ్వాలని కోరగా జడ్జి తిరస్కరించారు. 24 గంటల్లో నిందితులను మళ్లీ తమ ముందు హాజరుపరచాలని ఆదేశించారు.

రుణాలపై పర్యవేక్షణకు వ్యవస్థ

- ఎట్టకేలకు కళ్లు తెరిచిన కేంద్రం
- నిరంతర నిఘా అత్యవసరం
- బ్యాంకులకు ఆర్థికశాఖ ఆదేశాలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ. 11,515 కోట్ల మోసం జరిగాక కానీ కేంద్ర ప్రభుత్వానికి సెగ తగల్లేదు. ఇక మీదట రూ. 250 కోట్లకు పైబడిన రుణాల మంజూరు, పర్యవేక్షణకు ఓ నిర్దిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ విదేశాల్లోని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. 'ఏ అవసరం కోసం అంత భారీ రుణం ఇచ్చారో.. ఆ పని జరుగుతోందా లేదా అన్నది పర్యవేక్షించండి. ఎంతెంత చెల్లింపులు చేయాలి, బాకీలు ఎప్పుడు తీర్చారు, ఇంకా ఎంత తీర్చాలి, ఎంత తీరుస్తారు? మొదలైన వివరాలు తక్షణం రాబట్టండి' అని ఆర్థిక శాఖ- హాంకాంగ్ సహా విదేశాల్లోని నాలుగు బ్యాంకులు- స్టేట్ బ్యాంకు, ఏక్సిస్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ బ్యాంకుల శాఖలకు ఆదేశాలిచ్చింది. ముంబైలోని ఓ పీఎన్‌బీ బ్రాంచి జారీ చేసిన ఎల్ఓయూల ఆధారంగా నీరవ్ మోదీకి హాంకాంగ్‌లోని ఈ నాలుగు బ్యాంకుల శాఖలే ఎక్కువగా డబ్బు విడుదల చేశాయి. రూ 250 కోట్ల పైబడ్డ రుణ వ్యవహారాల ను నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఓ వ్యక్తిని లేదా ఓ నిర్దిష్ట వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నది ఆర్థికశాఖ ఇచ్చిన ఉత్తర్వు. స్కాం బయటపడ్డాక ఈ శాఖ తీసుకున్న మొదటి గట్టి చర్య ఇదే. ఇప్పటికే జారీ చేసిన ఎల్ఓయూలకు సంబంధించిన లావాదేవీలు త్వరగా మొదలయ్యేట్లు చూడాలని ఆదేశాలిచ్చింది. అదేవిధంగా.. ఒక వ్యక్తికి లేదా సంస్థకు పెద్ద మొత్తంలో రుణం ఇచ్చేటపుడు కన్సార్టియంగా ఏర్పడే బ్యాంకుల సంఖ్య ఏడుకు మించరాదనే షరతు విధించింది. 17 బ్యాంకులు కలిసి కన్సార్టియంగా ఏర్పడి విజయ్ మాల్యాకు రూ. 9,000 కోట్ల మేర అప్పులిచ్చాయి. అలాగే ఏడు బ్యాంకులు కలిసి విక్రమ్ కొఠారీకి రూ. 3,695 కోట్లదాకా అప్పు ఇచ్చాయి. అటు పీఎన్‌బీ కూడా విదేశాల్లోని భారతీయ బ్యాంకుల శాఖలకు చెల్లింపులు జరిపే వ్యవస్థ (స్విఫ్ట్) నిబంధనలను కఠినతరం చేసింది. సీనియర్ అధికారులకు మాత్రమే స్విఫ్ట్ కోడ్ అందుబాటులో ఉంటుంది. కిందిస్థాయి ఉద్యోగులకు ఇకమీదట ఈ పాస్‌వర్డ్ ఇవ్వరు. అదే విధంగా రుణాల మంజూరు, కీలక లావాదేవీలు జరిపే వ్యవస్థల్లోనూ మార్పులు తెచ్చారు. పెద్ద పెద్ద మొత్తాలలో చెల్లింపుల క్లియరెన్స్‌ను సీనియర్ ఉద్యోగులు, ఆఫీసర్ల చేతుల్లోనే పెట్టారు. కుంభకోణం దరిమిలా బ్యాంకు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయి- ఎవరికీ ఏ చెల్లింపులూ జరపలేని పరిస్థితుల్లో లేదని పీఎన్‌బీ స్పష్టం చేసింది . నెత్తిమీద పడ్డ భారాన్ని మోయగల నగదు, ఆస్తులు తమ దగ్గరున్నాయని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓ ప్రకటనలో పేర్కొంది. 'బకాయిలు రాబట్టుకునేందుకు చట్టపరంగా ఏ చర్యలు తీసుకోవాలో అవి తీసుకుంటున్నాం.. న్యాయపరంగా కూడా పోరాడతాం. బాధ్యులపైనా చర్యలు మొదలయ్యాయి' అని బ్యాంకు వివరించింది.

ఖాతాదారుల సమాచారం రూ. 320కే!

- పీఎన్‌బీలో డేటా లీకేజీ కుంభకోణం
- ఆన్‌లైన్‌లో క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలు
- వెల్లడించిన క్లౌడ్‌సెక్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని తీవ్రంగా కుదిపేసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ వ్యవహారం ఇంకా కొలిక్కి రాకముందే.. ఇదే బ్యాంక్‌లో మరో చీకటి బాగోతం వెలుగు చూసింది. కేవలం రూ.320కే పీఎన్‌బీ ఖాతాదారులకు సంబంధించిన సున్నితమైన సమాచారం ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టారనే విషయం తాజాగా బయటపడింది. ఈ బ్యాంకు జారీ చేసిన డెబిట్, క్రెడిట్ కార్డులపై ఉండే వివరాలను ఓ వెబ్‌సైట్ అమ్మకానికి పెట్టిందని, అందులో ఖాతాదారుల పేర్లు, కార్డు గడువు తేదీలతోపాటు వారి వ్యక్తిగత సమాచారం కూడా ఉందని 'ఆసియా టైమ్స్' పేర్కొంది. గత మూడు నెలలుగా దాదాపు 10వేల మంది సమాచారం ఆన్‌లైన్‌లో ఉన్నట్లు వెల్లడించింది. మొత్తం రెండు సెట్లుగా ఆ డేటా ఉందని, ఒకటి సీవీవీ వివరాలతో కూడినది, మరోటి సీవీవీ వివరాలు లేనిదని తెలిపింది. సమాచార లావాదేవీలపై నిరంతరం నిఘా ఉంచే క్లౌడ్‌సెక్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ సంస్థ ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేసింది.

ప్రముఖ సెర్చ్ ఇంజన్లకు కూడా దొరక్కుండా గుట్టుగా కార్యకలాపాలు సాగించే వెబ్‌సైట్లపై ఈ సంస్థకు చెందిన నిపుణులు పెడుతారు. సెర్చ్ ఇంజన్ల జాబితాలో ఉండని కొన్ని సైట్లు సున్నితమైన సమాచారం కొనుగోళ్లు, అమ్మకాలను చట్టవిరుద్ధంగా సాగిస్తుంటాయని ఆ సంస్థ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రాహుల్ శశి చెప్పారు. తాము రూపొందించిన సాఫ్ట్‌వేర్ సాయంతో ఇలాంటి వ్యవహారాలను గుర్తిస్తామని వెల్లడించారు. సమాచారంలో ప్రమాణికత, కచ్చితత్వం ఆధారంగా ఇలాంటి సైట్లు తమ పరపతిని పెంచుకుంటాయన్నారు. ప్రస్తుతం పీఎన్‌బీ ఖాతాదారుల వివరాలను అందుబాటులో ఉంచిన వెబ్‌సైట్‌కు ఈ తరహా వ్యవహారాల్లో చాలామంచి పేరుందని, తమ దగ్గర నుంచి డేటా కొనుగోలు చేసేవారి విశ్వాసాన్ని పొందడంలో భాగంగా వీరు ముందే కొంత సమాచారాన్ని శాంపుల్‌గా కూడా ఇస్తారని చెప్పారు.

ప్రస్తుతం ఒక్కో పీఎన్‌బీ కార్డు డేటాను రూ320కే అందిస్తామని ఆఫర్ కూడా పెట్టారని రాహుల్ వివరించారు. కాగా, డేటా లీకేజీ వ్యవహారం నిజమేనని ధ్రువీకరించిన బ్యాంకు చీఫ్ సెక్యూరిటీ అధికారి టి.డి. విర్వానీ... దీనిపై ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని పేర్కొన్నారు. సదరు వెబ్‌సైట్‌లో సమాచారాన్ని చివరిగా అప్‌డేట్ చేసిన తేదీ 2018, జనవరి 29గా టైం స్టాంప్ ఉండటంతో అందుబాటులో ఉంచిన డేటా మొత్తం ప్రస్తుత ఖాతాదారులకు సంబంధించిందే అని ప్రభుత్వం కూడా భావిస్తోంది. ఈ అంశంపై ప్రభుత్వ, ప్రైవేట్ ఏజెన్సీలు ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తున్నాయి. అయితే క్లౌడ్‌సెక్ ఉప్పందించే వరకూ తమ ఖాతాదారుల సమాచారం అమ్మకానికి ఉందనే విషయం పీఎన్‌బీ అధికారులకు తెలియక పోవడం విశేషం. కార్డుల సమాచారం బయటకు పొక్కిందన్న వార్తలతో పీఎన్‌బీ ఖాతాదారులు భయాందోళనలకు గురవుతున్నారు.

నీరవ్‌ను చెప్పుతో కొడతా

- నిందితుడి భార్య ఆక్రోశం



ముంబై, ఫిబ్రవరి 23: వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీని చెప్పుతో కొడతానని ఓ మహిళ ఆక్రోశం వ్యక్తం చేసింది. ఆమె పేరు సుజాత పాటిల్. నీరవ్ కంపెనీలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ అయిన అర్జున్ పాటిల్ భార్య. రూ.11,400 కోట్ల కుంభకోణం కేసులో సీబీఐ అరెస్టు చేసిన వారిలో అర్జున్ కూడా ఉన్నాడు. సీబీఐ కథనం ప్రకారం... పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్ (ఎల్‌వోయూ) సంపాదించడానికి కావలసిన పత్రాలను అర్జున్ సిద్ధం చేశాడు. "నా భర్త అర్జున్ పాటిల్... నీరవ్ కంపెనీ (ఫైర్‌స్టార్ గ్రూపు)లో పదేళ్లుగా పని చేస్తున్నారు. మిగతావారిలాగే ఆయనా పేపర్‌వర్క్ చేసేవారు. దీనంతటికీ నీరవ్ మోదీయే బాధ్యుడు. అతన్ని నా వద్దకు తీసుకురండి... చెప్పుతో కొడతా" అని సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాంతో తనకేం సంబంధం లేదని, అక్రమాలు చేసినవాళ్లు దేశం విడిచి వెళ్లిపోయారని తన భర్త చెప్పారని ఆమె తెలిపింది.

నీరవ్ వాచీల నిధి

- భారీగా విదేశీ చేతి గడియారాలు స్వాధీనం
- 40 కోట్ల బ్యాంకు ఖాతా, షేర్లు గుర్తింపు
- నీరవ్ మోదీ, ఛోక్సీలకు ఈడీ తాజా సమన్లు



ముంబై, ఫిబ్రవరి 23: పంజాబ్ నేషనల్ బ్యాంకును నిండా ముంచిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, అతని మామ మెహుల్ ఛోక్సీలకు చెందిన కోట్ల నగదు, ఆస్తులు, ఖరీదైన వస్తువులు తవ్వినకొద్దీ బయటపడుతున్నాయి. వీటిలో అత్యంత విలువైన విదేశీ చేతి గడియారాలు భారీ ఎత్తున ఉండటం విశేషం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం నీరవ్‌కు చెందిన సుమారు రూ.44 కోట్ల డిపాజిట్లు, షేర్లను గుర్తించింది. నీరవ్ నెలకొల్పిన అనేక డబ్బా కంపెనీల్లో ఒకదానికి ఖాతాలో రూ.30 కోట్లు ఉన్నాయి. రూ.13.86 కోట్ల షేర్లను కూడా కనుగొన్నారు. వీటిని మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ స్థంభింపజేసింది. అజ్ఞాత వ్యక్తి సమాచారంతో ఈడీ అధికారులు నీరవ్‌కు చెందిన అడ్డాల్లో తనిఖీలు నిర్వహించారు. 176 స్టీలు అల్మారాలు, 218 అట్ట, ప్లాస్టిక్ పెట్టెల్లో దాచిన ఇంపోర్టెడ్ వాచ్‌లు లభించాయి. వర్లీ సముద్ర మహల్‌లోని నీరవ్ నివాసంలో ఉన్న పెయింటింగ్‌ల విలువను ఈడీ అధికారులు లెక్క కడుతున్నారు. గురువారం వేర్వేరు చోట్ల జరిపిన సోదాల్లో నీరవ్, ఛోకీకి చెందిన తొమ్మిది విలాసవంతమైన కార్లను స్వాధీనం చేసుకున్నారు. రూ.94 కోట్ల షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ను స్థంభింపజేశారు. ఈడీ శుక్రవారం నీరవ్, ఛోక్సీలకు మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 26న తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. తన పాస్‌పోర్టును తాత్కాలికంగా సస్పెండ్ చేయడంతో రాలేకపోతున్నానని నీరవ్ ఈడీకి సమాచారం పంపారని చెబుతున్నారు. ఛార్టెడ్ అకౌంటెంట్ల నియంత్రణ సంస్థ అయిన ఐసీఐఏ కూడా రంగంలోకి దిగింది. పీఎన్‌బీ, గీతాంజలి జెమ్స్ ఆడిటర్లుకు షోకాజ్ నోటీసులు పంపింది.

'వియన్నా' సెమీస్‌లో కశ్యప్

వియన్నా: ఆస్ట్రియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ స్టార్ షట్లర్ పారుపల్లి కశ్యప్ పురుషుల సింగిల్స్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. రెండోసీడ్‌గా బరిలోకి దిగిన కశ్యప్ క్వార్టర్స్‌లో 21-17, 21-19తో ఏడోసీడ్ విక్టర్ స్వెడ్సెన్ (డెన్మార్క్)పై గెలిచాడు. ఇక స్విస్ ఓపెన్‌లో గురుసాయిదత్ పోరాటం ముగిసింది. క్వార్టర్‌ఫైనల్లో గురుసాయి 8-21, 15-21తో థాయ్‌లాండ్‌కు చెందిన కాంటాఫాన్ వాంగ్‌చారోన్ చేతిలో ఓడాడు.

విజయ్ హజారే తొలి సెమీఫైనల్

కర్ణాటక X మహారాష్ట్ర
స్టార్‌స్పోర్ట్స్ -1లో
ఉ. 9 గం. నుంచి

వాతావరణం, పిచ్

మ్యాచ్ జరుగుతున్న కొద్దీ పిచ్ మందకొడిగా మారే అవకాశం ఉంటుంది. ఇక్కడ జరిగిన వన్డేలో కోహ్లీ 160 పరుగులతో చెలరేగాడు. ఈసారీ బ్యాట్స్‌మెన్‌కు అనుకూలం. న్యూలాండ్స్‌లో ఆడిన 15 టీ20ల్లో ఛేదన జట్టే 12 సార్లు నెగ్గింది. చిరుజల్లులకు ఆస్కారం ఉన్నా మ్యాచ్‌కు అంతరాయం కలగకపోవచ్చు.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్, ధవన్, రైనా, కోహ్లీ (కెప్టెన్), పాండే, ధోనీ, పాండ్యా, భువనేశ్వర్, ఉనాద్కట్, చాహల్, బుమ్రా/ఉనాద్కట్/అక్షర్.

దక్షిణాఫ్రికా: హెన్‌డ్రిక్స్, స్మట్స్, డుమిని (కెప్టెన్), మిల్లర్, బెహర్డీన్, క్లాసెన్, పెహ్లుక్వాయో, మోరిస్, డాలా, ప్యాటర్సన్/ఫంగిసో, షంసి.

అచ్చంగా వన్డే సిరీస్ తరహాలోనే టీ20ల్లోనూ భారత్ జోరుకు కీలక సమయంలో దక్షిణాఫ్రికా బ్రేక్ వేసింది. అయితే వన్డేలను ఎలాంటి ఇబ్బంది లేకుండా ముగించిన టీమిండియా ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో చావో.. రేవో తేల్చుకునేందుకు బరిలోకి దిగబోతోంది. ఎందుకంటే మిగిలింది ఒక్కటే మ్యాచ్. సిరీస్ 1-1తో సమమైన నేపథ్యంలో ఎవరు నెగ్గితే వారే విజేత. గత మ్యాచ్‌లో బయటపడ్డ లోపాలను సరిదిద్దుకుని తమ రెండు నెలల పర్యటనను 'డబుల్' సిరీస్ విజయంతో ముగింపు పలికేందుకు భారత్ సిద్ధమవుతోంది.

మరోవైపు రెండో మ్యాచ్‌కు ఆతిథ్య దక్షిణాఫ్రికా పకడ్బందీ ప్రణాళికతో బరిలోకి దిగి సిరీస్‌లో నిలవగలిగింది. భారత బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడిన హెన్రిక్ క్లాసెన్, డుమిని విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌నూ వదలకుండా వన్డే సిరీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో సఫారీలున్నారు. అయితే న్యూలాండ్స్ మైదానంలో వారికి మెరుగైన రికార్డు లేకపోవడం ఆందోళనపరిచే విషయం.

సోనీ టెన్1లో రాత్రి 9.30 నుంచి ప్రత్యక్ష ప్రసారం



కెప్టెన్ కోహ్లీ
కోచ్ రవిశాస్త్రి

విజయంతో ముగించాలని..

నేడు దక్షిణాఫ్రికాతో భారత్ చివరి టీ20 • ఆత్మవిశ్వాసంలో సఫారీలు

కేప్‌టౌన్: సూపర్ బ్యాటింగ్‌తో రెండో టీ-20ని గెలుచుకున్న దక్షిణాఫ్రికా జట్టు సిరీస్‌ను రసవత్తరంగా మార్చేసింది. తొలి మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత జట్టు 28 పరుగులతో నెగ్గింది. కానీ ఆ తర్వాత పుంజుకున్న ప్రొటీస్ ఆరు వికెట్లతో నెగ్గి భారత్‌ను బేజారెత్తించింది. ఈ నేపథ్యంలో నేడు (శనివారం) జరిగే నిర్ణాయక చివరి మ్యాచ్‌లో ఇరు జట్లు అమీ తుమీ తేల్చుకోనున్నాయి. తమ చివరి మ్యాచ్ ఓటమికి బదులు తీర్చుకోవడంతో పాటు సిరీస్‌ను ఖాతాలో వేసుకోవాలని భారత్ చూస్తోంది. ఇక ఎట్టి పరిస్థితిలోనూ మరో సిరీస్‌ను భారత్‌కు వదలకూడదనే కృతనిశ్చయంతో దక్షిణాఫ్రికా ఉంది. విరాట్ కోహ్లీ నేతృత్వంలో భారత జట్టు మూడు టీ20ల సిరీస్‌ను ఇప్పటిదాకా కోల్పోలేదు. మరోవైపు ఆతిథ్య జట్టుకు కూడా ఇక్కడ మెరుగైన రికార్డేమీ లేదు. ఎనిమిది టీ20లు ఆడితే ఐదింటిలో ఓడింది.

బౌలర్ల రాణింపే కీలకం..: భారత జట్టును ఇప్పటిదాకా వేధిస్తున్న మిడిలార్డర్ సమస్య రెండో టీ20లో తీరిపోయింది. మనీష్ పాండే, ఎంఎస్ ధోనీ అర్ధ సెంచరీలతో స్కోరును పరిగెత్తించారు. ఓపెనర్ శిఖర్ ధవన్ ఫామ్ నిలకడగా ఉంటోంది. సురేశ్ రైనా అంచనాలకు మించి ఆకట్టుకుంటున్నాడు. టాప్ ఆర్డర్‌లో ఒక్క రోహిత్ మాత్రమే విఫలమవుతున్నాడు. ఇక పాండ్యా నుంచి మెరుపులు రావడం లేదు. బుధవారం నాటి మ్యాచ్‌లో బౌలింగ్ విభాగం ఒక్కసారిగా డీలా పడింది. లెగ్ స్పిన్నర్ చాహల్ బౌలింగ్ తీరును క్షుణ్ణంగా పరిశీలించిన క్లాసెన్ ఊచకోతకు దిగాడు. దీంతో అతడు ధారాళంగా పరుగులిచ్చి చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో ఎనిమిది ఓవర్లు బౌల్‌చేసిన చాహల్ ఒక్క వికెట్ మాత్రమే తీసి 103 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక బుమ్రా ఫిట్‌నెస్ ఇప్పటికీ సందేహంగా ఉంది. లెఫ్టార్మ్ పేసర్ ఉనాద్కట్ కూడా పరుగులను నియంత్రించలేకపోతున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో 9.78 సగటుతో 75 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. ఒకవేళ బుమ్రా ఆడితే ఉనాద్కట్ స్థానం కోల్పోవాల్సి వస్తుంది. ఈనేపథ్యంలో చివరిదైన ఈ మ్యాచ్‌కు కెప్టెన్ కోహ్లీ మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది.

జోష్‌లో ఆతిథ్య జట్టు: కీలక విజయంతో రేసులోకి వచ్చిన సఫారీలు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. జట్టులో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. క్లాసెన్, డుమిని తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో మరో ఎనిమిది బంతులుండగానే ఆ జట్టు రెండో మ్యాచ్‌ను గెలిచింది. వీరిద్దరూ ముఖ్యంగా చాహల్, ఉనాద్కట్ బౌలింగ్‌ను లక్ష్యంగా చేసుకుని పరుగులు పిండుకున్నారు. ఈ మ్యాచ్‌లోనూ వారు ఇదే రీతిన రెచ్చిపోయేందుకు సిద్ధంగా ఉన్నారు. తొలి మ్యాచ్‌లో స్పిన్‌ను ఓపెనర్ హెన్‌డ్రిక్స్ బాదేశాడు. బెహర్డీన్, మిల్లర్ స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోతున్నారు. సిరీస్‌ను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో రాణించి ముమ్ముందు జట్టు తరపున చోటు ఖాయం చేసుకోవాలని ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ భావిస్తున్నారు. బౌలర్లలో జూనియర్ డాలా, స్పిన్నర్ షంసి ప్రభావం చూపిస్తున్నారు. మరో స్పిన్నర్ ఫంగిసోను తీసుకుంటే ప్యాటర్సన్‌కు ఉద్వాసన తప్పదు.

న్యూలాండ్స్ మైదానంలో భారత్‌కు ఇదే తొలి టీ20 మ్యాచ్.

ఈ మైదానంలో ఆడిన తమ చివరి ఆరు టీ20ల్లో దక్షిణాఫ్రికా ఒక్క మ్యాచే గెలిచింది.

తెలుగు లిఫ్టర్లకు పతకాల పంట



వరుణ్
సాయి

విశాఖపట్నం (స్పోర్ట్స్): జాతీయ యూత్, జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో తెలుగు లిఫ్టర్లు సత్తాచాటారు. తెలంగాణకు చెందిన నిహాల్ రాజు, శివనాగేశ్వర సాయి, ఏపీ కుర్రాడు రాగాల వెంకట వరుణ్ పతకాలతో మెరిశారు. శుక్రవారం జరిగిన జూనియర్ పురుషుల 77 కిలోల కేటగిరిలో వరుణ్ ఓ స్వర్ణం సహా మూడు పతకాలు సాధించాడు. తొలుత స్నాచ్‌లో 131 కిలోలు ఎత్తి స్వర్ణ పతకం నెగ్గిన వరుణ్.. క్లీన్ అండ్ జెర్క్‌లో 151 కిలోలతో కాంస్యం, ఓవరాల్‌గా 282 కిలోలతో రజతం సాధించాడు. యూత్ బాలుర 69 కిలోల విభాగంలో శివనాగేశ్వర సాయి క్లీన్ అండ్ జెర్క్ (138 కి)లో ఓ కాంస్యం, ఓవరాల్‌గా 244 కిలోలతో మరో కాంస్యం అందుకున్నాడు. యూత్ బాలుర 77 కిలోల విభాగంలో మొదట స్నాచ్‌లో 116 కిలోలతో రజతం సాధించిన నిహాల్.. క్లీన్ అండ్ జెర్క్‌లో 148 కిలోలతో రజతం, ఓవరాల్‌గా 264 కిలోలతో మరో రజతం దక్కించుకున్నాడు.

డబుల్ ధమాకా దక్కేనా!

- **సఫారీలతో మహిళల చివరి టీ-20 నేడే**
- **మరో సిరీస్‌పై కన్నేసిన భారత్**

సోనీ టెన్-1, 3లో సా. 4.30 నుంచి

కేప్‌టౌన్: అరుదైన డబుల్ సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించడానికి భారత మహిళల జట్టు ఒక్క మ్యాచ్ దూరం లో ఉంది. ఐదు టీ20ల సిరీస్‌లో ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉన్న భారత్.. శనివారం జరిగే చివరి మ్యాచ్‌లో విజయంతో అరుదైన ఫీట్ సాధించాలనే పట్టుదలతో ఉంది. నాలుగో మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో సిరీస్ కోసం హర్మన్‌ప్రీత్ సేన చివరి మ్యాచ్ వరకు వేచి ఉండక తప్పలేదు. మొదటి రెండు టీ20 మ్యాచ్‌ల్లో భారత జట్టు ఏడు, తొమ్మిది వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే మూడో మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో నెగ్గిన దక్షిణాఫ్రికా సిరీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. నాలుగో టీ20లో పర్యాటక జట్టు సౌతాఫ్రికాను 15.3 ఓవర్లలో 130/3తో కట్టడి చేసి సిరీస్ నెగ్గే అవకాశాలను మెరుగుపరచుకుంది. కానీ వరుణుడు అడ్డుపడ్డా డు. ఈ చివరి మ్యాచ్‌లో నెగ్గితే సౌతాఫ్రికా టూర్‌లో రెండు సిరీస్ (వన్డే, టీ20)లు నెగ్గిన టీమ్‌గా భారత జట్టు చరిత్ర సృష్టిస్తుంది. ఆస్ట్రేలియా టూర్‌కు ముందు అమ్మాయిల ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా బ్యాటింగ్‌లో భారత్ బలంగా ఉంది. చివరి మ్యాచ్‌లో కొంత పొదుపుగా బౌలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. శిఖా పాండే కొత్త బంతితో సత్తాచాటాల్సి ఉంది. మూడో టీ20 విజయం నేపథ్యంలో మరోసారి అదే తరహా ప్రదర్శనతో సిరీస్‌ను సమం చేయాలని సౌతాఫ్రికా కెప్టెన్ నీకెర్క్ పట్టుదలతో ఉంది. అయితే ఫామ్‌లో ఉన్న భారత మహిళలు సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తారో లేదో చూడాలి.

ఫైనల్లో మేరీకోమ్

సోఫియా (బల్గేరియా): భారత బాక్సింగ్ క్వీన్ మేరీకోం స్ట్రాండ్జా మెమోరియల్ టోర్నమెంట్‌లో అదరగొడుతోంది. ఈ మణిపురి ముత్యం 48 కిలోల విభాగం బౌట్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ మేరీ సెమీస్‌లో చైనా బాక్సర్ యె జియాలిని చిత్తుచేసి స్వర్ణ పతకపోరులో నిలిచింది. మేరీకిది వరుసగా మూడో అంతర్జాతీయ టోర్నీ ఫైనల్ కావడం విశేషం. పురుషుల విభాగంలో వికాస్ క్రిషన్ (75 కి), గౌరవ్ సోలంకి (52 కి), సతీశ్ కుమార్ (+91 కి)లు తమ విభాగాల్లో సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. క్వార్టర్‌ఫైనల్ బౌట్లలో కిర్గిస్థాన్‌కు చెందిన అజత్ ఉసెనాలెవ్‌పై గౌరవ్.. కజకిస్థాన్ బాక్సర్ తుర్సిన్‌బే కులాఖ్‌మెత్‌పై వికాస్, ఇమాన్ (ఇరాన్)పై సతీశ్ విజయం సాధించారు.

కొరియాతో సిరీస్‌కు రజని



న్యూఢిల్లీ: వచ్చే నెలలో దక్షిణ కొరియాతో జరిగే సిరీస్‌కు ఏస్ స్ట్రైకర్ రాణి రాంపాల్‌కు భారత మహిళా హాకీ జట్టు పగ్గాలు అప్పగించారు. అనుభవజ్ఞురాలైన గోల్‌కీపర్ సవితకు విశ్రాంతి కల్పించడంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యతిమరపు రజని, తొలిసారి జట్టుకు ఎంపికైన స్వాతి ఆ బాధ్యతలు పంచుకోనున్నారు. డిఫెండర్ సునీతా లక్రా వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించనుంది. మార్చి 3నుంచి 12వ తేదీవరకు భారత్-దక్షిణ కొరియా అయిదు మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నాయి. గత నవంబర్‌లో చైనాను 5-4 తేడాతో ఓడిం చి ఆసియాకప్ నెగ్గిన తర్వాత భారత్ చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇది.

జట్టు: రాణి రాంపాల్ (కెప్టెన్), వందన, లాల్‌రెమ్, నవ్‌జోత్ కౌర్, నవ్‌నీత్ కౌర్, పూనమ్, సునీతా లక్రా (వైస్‌కెప్టెన్), దీపిక, దీపా గ్రేస్ ఎక్కా, సుమన్ దేవి తోడం, గుర్జీత్, సుశీల చాను, మోనిక, నమిత టొప్పొ, నిక్కి, నేహ, లిలిమా, ఉదిత; గోల్‌కీపర్లు - రజని యతిమరపు, స్వాతి.

టీ20లు లేకపోతే కష్టమే: గంగూలీ

కోయంబత్తూర్: టీ-20లు లేకుండా అంతర్జాతీయ క్రికెట్‌కు మనుగడలేదని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. దక్షిణాఫ్రికా టూర్‌లో చివరి టీ-20 మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశాడు. మొత్తం మీద ఇదో మంచి పర్యటన అని చెప్పాడు. 'మనీష్ పాండే, హార్దిక్ పాండ్యాతోపాటు అనేక మంది యువకులకు భారత జట్టులో చోటుదక్కింది. వాళ్లు మంచి ఆటగాళ్లుగా ఎదిగేందుకు తగిన సమయం ఇవ్వాల'ని గంగూలీ అన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ధోనీ అద్భుతమైన ప్లేయర్ అని కితాబిచ్చాడు. ఫిట్‌నెస్ విషయంలో అంతర్జాతీయ ప్లేయర్లకు మనోళ్లు దీటుగా ఉంటారని చెప్పాడు. మహిళా క్రికెటర్లపై ప్రశంసలు కురిపించాడు. మహిళా క్రికెట్‌లో హర్మన్‌ప్రీత్ సిక్స్ బాదినట్టుగా ఎవరైనా కొడతారా? అని దాదా ప్రశంసించాడు.

మార్చి 2 నుంచి థియేటర్లు బంద్

తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దక్షిణాది అంతా

హైదరాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల రెండు నుంచి తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లు బంద్ చేయాలని టాలీవుడ్ చిత్రపరిశ్రమ నిర్ణయించింది. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల ఫిల్మ్ చాంబర్లు కూడా దీనికి మద్దతు పలకడంతో దక్షిణాది వ్యాప్తంగా థియేటర్లు తాత్కాలికంగా మూత పడనున్నాయి. దక్షిణాది సినిమాలను చులక నభావంతో చూస్తూ, వర్చ్యువల్ ప్రింట్ ఫీజు (వీపీఎఫ్) పేరుతో నిర్మాతల్ని, పంపిణీదారుల్ని నిలువునా దోచుకొంటున్న డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ (డీఎస్‌పీ) ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని తెలుగు ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు జెమినీ కిరణ్ చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి నిర్మాత సురేశ్‌బాబు ఛైర్మన్‌గా 46 మంది సభ్యులతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) శుక్రవారం బెంగళూరులో 'క్యూబ్.. యూఎఫ్‌వో' ప్రతినిధులతో చర్చలు జరిపింది.



ప్రస్తుతం వసూలు చేస్తున్న వీపీఎఫ్‌లో 25 శాతం తగ్గించాలని జేఏసీ చేసిన డిమాండ్‌ను ప్రతినిధులు అంగీకరించలేదు. 9 శాతం మాత్రమే తగ్గించగలమని చెప్పారు. ఇది ఆమోదయోగ్యం కాకపోవడంతో, ముందు అనుకొన్నట్లుగానే మార్చి రెండు నుంచి థియేటర్లు బంద్ చేయాలనీ, క్యూబ్-యూఎఫ్‌వోకు ఇకపై కంటెంట్ ఇవ్వకూడదనీ జేఏసీ నిర్ణయించింది. మార్చి మొదటి వారంలో విడుదలకు ప్లాన్ చేసుకున్న, ఇప్పటికే విడుదలైన చిత్రాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపిస్తుంది.

30 ఏళ్లు దాటిన మహిళలందరికీ కేన్సర్ పరీక్షలు

దేశమంతా అమలుకు కేంద్రం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : దేశంలోని మహిళలందరికీ కేన్సర్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 22న ఢిల్లీలో కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో దేశంలోని 8 ప్రాంతీయ కేన్సర్ కేంద్రాల (రీజనల్ కేన్సర్ సెంటర్లు, ఆర్‌సీసీ) ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఇటీవల కాలంలో కేన్సర్ వ్యాధి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా 30 ఏళ్లు దాటిన మహిళలందరికీ పరీక్షలు చేయాలన్న అంశంపై సమావేశంలో చర్చించింది. ఇప్పటికే తెలంగాణలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతుండడంతో దేశమంతా ఇదే తరహాలో అమలు చేయాలని, ఇందుకు ఇక్కడి ప్రభుత్వ సహకారం కోరనుంది.

ఎక్కువసేపు టీవీ చూస్తే రక్తం గడ్డకడుతుంది

వాషింగ్టన్, ఫిబ్రవరి 23: గంటల తరబడి కూర్చొని టీవీ చూస్తున్నారా? కంప్యూటర్‌పై పని చేస్తున్నారా? అయితే, రక్త సరఫరా మందగించి సిరల్లో నెత్తురు గడ్డకట్టుకుపోయే (వీటీఈ) ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాళ్లకు, పాదాలకు రక్త సరఫరా మెరుగ్గా జరగక మోకాళ్ల వద్ద, నడుము భాగంలో రక్తం గడ్డకడుతుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా పరిశోధకులు తెలిపారు. 45-64 మధ్య వయసున్న 15వేల మందిని పరీక్షించగా టీవీకి అతుక్కుపోయే వారిలో వీటీఈ సమస్య 1.7రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిందని వివరించారు. రక్తం గడ్డ కట్టకుండా ఇంట్లోనే కొన్ని ఆయుర్వేద పద్ధతులు వాడొచ్చు. పరిస్థితి అదుపు తప్పుతుందని తెలిస్తే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి.



రక్తం గడ్డ కట్టకుండా చేసే పదార్థాలు

పసుపు: పసుపులోని కర్క్యుమిన్ రసాయనం రక్త ఫలకికలపై పనిచేసి రక్తం గడ్డ కట్టకుండా చేస్తుంది. గడ్డ కట్టినపుడు వచ్చే నొప్పి నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది.

కారం: రక్తాన్ని పలుచగా మార్చుతుంది. అందులో ఉండే 'సిలిసిలేట్' శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది.

వెల్లుల్లి: వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు రక్తం గడ్డ కట్టకుండా చేస్తాయి. రోజూ ఉదయం ఒక వెల్లుల్లి పాయ తింటే ప్రయోజనం ఉంటుంది.

కేజ్రీవాల్ ఇంట్లో సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించి, వాటి హార్డ్ డిస్కును సేకరించారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సమక్షంలోనే చీఫ్ సెక్రెటరీ అన్షు ప్రకాశ్‌పై దాడి జరగడాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోంది. సోమవారం అర్ధరాత్రి ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించి మాట్లాడేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం కేజ్రీవాల్ పిలిపించారు. ఎమ్మెల్యేల సమక్షంలో మాట్లాడుతున్నప్పుడు మాటామాటా పెరిగి, ఆప్ ఎమ్మెల్యేలు దాడి చేశారు. సీఎస్ అన్షు ప్రకాశ్ ఫిర్యాదుపై ఎమ్మెల్యేలు ప్రకాశ్ జర్వాల్, అమానతుల్లా ఖాన్‌లను అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం వారిద్దరినీ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం బెయిలు నిరాకరించింది. అర్ధరాత్రి సమయంలో సీఎం నివాసానికి పిలిపించి దాడి చేయడం తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. దీన్ని కుట్రగానే పరిగణిస్తామని పేర్కొంది. ఇద్దరినీ జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

ఏడు కెమెరాలు పని చేయడం లేదు

శుక్రవారం సోదాల్లో కేజ్రీవాల్ ఇంట్లో ఉన్న 21 సీసీ కెమెరాలు 40 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తేలింది. అందులో ఏడు కెమెరాలు పూర్తిగా స్విచ్‌ఆఫ్ చేసి ఉన్నాయి. దాడి అర్ధరాత్రి 12.15 గంటలకు జరిగితే సీసీటీవీ ఫుటేజీలో మాత్రం రాత్రి 11.30కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తిరిగి వెళ్లినట్లు ఉంది. తమ సోదాల వల్ల సీఎం 40 నిమిషాలు కదలకుండా కూర్చోవాల్సి వచ్చిందని ఆప్ చేసిన ఆరోపణలను ఢిల్లీ పోలీసు అదనపు డిప్యూటీ కమిషనర్ తోసిపుచ్చారు. కేజ్రీవాల్‌తో తాము కనీసం మాట్లాడలేదని వెల్లడించారు. దాడి జరిగిన గదిలో కెమెరాలు లేవని, బయట కారిడార్లో మాత్రమే కెమెరాలు ఉన్నాయని, వాటిని పరిశీలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. మంగళవారం సీసీ ఫుటేజీ ఇవ్వాలని కోరగా స్పందన రాలేదని, అందుకే సోదాలు చేయాల్సి వచ్చిం దని వివరించారు. దర్యాప్తులో భాగంగా సీఎం సహా దాడి సమయంలో అక్కడున్న వారందర్నీ ప్రశ్నిస్తామని ప్రకటించారు.



లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్‌ను కలిసి వస్తున్న కేజ్రీవాల్, సిసోడియా

రెండు చెంప దెబ్బలకే ఇలా..!

రెండు చెంపదెబ్బలకు భారీ పోలీసు బలగం తన ఇంటి మీద దిగిందని, ఇల్లంతా సోదాలు చేసిందని, జడ్జి లోయా అనుమానాస్పద మరణానికి సంబంధించి అమిత్‌షాను ఎప్పుడు ప్రశ్నించబోతున్నారని కేజ్రీవాల్ ట్విట్టర్‌లో ప్రశ్నించారు. దాంతో పాటు ఆయన శుక్రవారం ఆయన ఒక బహిరంగ సభలో మాట్లాడారు. "ఈ అధికారులు ఏమన్నా అంటే నొచ్చుకుంటారు. నేను ప్రజల కోసం పోరాడుతుంటే బీజేపీ, లెఫ్టినెంట్ గవర్నర్, అధికారులు అడ్డుపడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. సోదాలు సీఎంను అవమాన పరచేందుకేనని ఢిల్లీ ప్రభుత్వ అధికార ప్రతినిధి అశుతోష్ వ్యాఖ్యానించారు. కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలైన పోలీసులు చట్ట విరుద్ధంగా సీఎం ఇంట్లోకి ప్రవేశించారని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ అన్నారు.

అప్పుడక్కడ లేను... దాడి నిజమే

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మీద దాడి జరిగిన సంగతి నిజమేనని సీఎం కేజ్రీవాల్ సలహాదారు వీకే జైన్ పోలీసులకు వెల్లడించారు. దాడి జరుగుతున్న సమయంలో వాష్‌రూమ్‌కు వెళ్లానని గురువారం ప్రకటించిన జైన్ శుక్రవారం న్యాయస్థానంలో ప్రశ్నించినపుడు మాటమార్చారు. తాను వాష్‌రూమ్‌కు వెళ్లింది వాస్తవమేనని, తిరిగి వచ్చేసరికి చీఫ్ సెక్రెటరీ కళ్లజోడు వెతుక్కుంటున్నారని, అప్పుడున్న వాతావరణం చూస్తే ఇద్దరు ఎమ్మెల్యేలు దాడి చేసినట్లే అనిపించిందని చెప్పారు. అంతకుముందు ఏం జరిగిందో తనకు తెలియదన్నారు. పరస్పర విరుద్ధ ప్రకటనలు చేసిన వీకే జైన్ తన సలహాదారు పదవికి రాజీనామా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ముందు రోజు ప్రకటనను మార్చుకోవాలని వీకే జైన్ పై పోలీసులు ఒత్తిడి తెచ్చారని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించింది. సామాన్యుడి ప్రగతికి సంబంధించిన పనులు ఆపిన అధికారులెవరికైనా దెబ్బలు తప్పవని ఆప్ ఎమ్మెల్యే నరేశ్ బాల్యాన్ శుక్రవారం జరిగిన ఒక ర్యాలీలో పైవిధంగా మాట్లాడారు. కేజ్రీవాల్ రహస్య డీల్స్ చేసే గదిలో సీసీ కెమెరాలు లేవని, అక్కడే చీఫ్ సెక్రెటరీని కొట్టారని ఆప్ రెబల్‌ఎమ్మెల్యే కపిల్‌మిశ్రా ఆరోపించారు.

లెఫ్టినెంట్ గవర్నర్‌తో భేటీ

సోదాల అనంతరం సీఎం కేజ్రీవాల్ నేతృత్వంలోని మంత్రివర్గం లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్‌ను కలిసింది. గదిలో జరిగిన సమావేశం వివరాలపై అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. సమావేశం పూర్తయిన తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్... చీఫ్ సెక్రెటరీపై ఎమ్మెల్యేల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ట్విట్టర్‌లో ప్రకటన జారీ చేశారు. "సీఎం కేజ్రీవాల్, మంత్రులతో భేటీ అయ్యాను. అధికారిపై దాడిని తీవ్రంగా ఖండించాను. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య నెలకొన్న అపనమ్మక వాతావరణం తొలగిపోవాలి. అభివృద్ధికి ఆటంకం కలగకుండా చూడాలి. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు" అన్నారు. కేజ్రీవాల్ కూడా ట్విట్టర్‌లో స్పందించారు. ప్రభుత్వ పాలన సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని లెఫ్టినెంట్ గవర్నర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. మూడు రోజులుగా అధికారులు సమావేశాలకు రావడం లేదని ఆయన దృష్టికి తెచ్చామన్నారు. అధికారులతో కలిసి సామరస్య పూర్వకంగా పని చేస్తామని హామీ ఇచ్చామన్నారు.



ఢిల్లీకి వస్తున్న మధ్యప్రదేశ్ రైతులను ఫరీదాబాద్ వద్ద ఆపేసిన దృశ్యం

ఢిల్లీ గుండెలపై రైతు గర్జన

మద్దతు, మాఫీ, సాగు భద్రత కోసం కదం తొక్కిన ఐదు రాష్ట్రాల రైతులు

హైవేలపై కర్రలు పట్టిన మహిళలు

రాజస్థాన్‌లో అసెంబ్లీ, సచివాలయం ముట్టడికి రైతుల యత్నం..ఉద్రిక్తత

న్యూఢిల్లీ, చండీగఢ్, జైపూర్, ఫిబ్రవరి 23: ఢిల్లీ గుండెలపై రైతాంగం గర్జించింది. దేశ రాజధానికి దారితీసే జాతీయ రహదారులను దిగ్బంధించింది.. మద్దతు ధర, రుణ మాఫీ, సాగు భద్రతపై నిరసనల దరువు వినిపించింది. దాదాపు 62 రైతు సంఘాల పిలుపుతో శుక్రవారం 'ఘెరావ్ ఢిల్లీ' కార్యక్రమానికి వేలాదిమంది రైతులు కదిలారు. రైతులకు మద్దతు, ఉత్పాదక ప్రోత్సాహకాలు, పంటకు గ్యారంటీ తదితర అంశాలపై ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ చేసిన సూచనలను వెంటనే అమలు చేయాలంటూ.. హరియాణా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులు శుక్రవారం రోడ్డెక్కారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలపై నిరసనగళం గట్టిగా వినిపించారు. హరియాణాలోని జింద్ జిల్లా మీదుగా, ఢిల్లీ సరిహద్దులోని ఫరీదాబాద్ దాకా భారీ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులను తోసుకొని ముందుకు వెళ్లడానికి రైతులు తీవ్రంగా ప్రయత్నించారు. దీంతో కొన్నిగంటల పాటు ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి అదుపు తప్పుతున్నదని గ్రహించిన హరియాణా ప్రభుత్వం.. 25 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలను జాతీయరహదారిపై మోహరించింది.

అసెంబ్లీ ముట్టడి యత్నం

రాజస్థాన్‌లో రైతులు తమకు పూర్తిస్థాయి రుణమాఫీ వర్తింపజేయాలని ఉద్యమించారు. యాభై వేలు దాకా రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, తమ రుణాలను పూర్తిగా తీసివేయాలని రైతులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జైపూర్‌లోని రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్దకు దూసుకెళ్లడానికి రైతులు ప్రయత్నించారు. అసెంబ్లీ వద్ద ఘెరావ్‌కు ప్రయత్నించిన రైతులను పోలీసులు కొద్దిసేపు అదుపులోకి తీసుకొని వదిలిపెట్టారు. కొందరు మహిళలు సచివాలయం వద్ద ధర్నాకు ప్రయత్నించగా, వారిని పోలీసులు చెల్లాచెదురు చేశారు. వీరంతా కలిసి జైపూర్-సికార్ జాతీయ రహదారి వద్దకు చేరుకొన్నారు. ఈ రహదారిని దిగ్బంధించి చాలాసేపు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో కొన్ని గంటలపాటు 5 వేలకు పైగా వాహనాలు నిలిచిపోయాయి.

'నెట్' నోటిఫికేషన్ విడుదల

మార్చి 3 నుంచి రిజిస్ట్రేషన్లు.. జులై 8న పరీక్షలు

91 నగరాల్లో కేంద్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: జాతీయ అర్హత పరీక్ష (యూజీసీ-నెట్)కు అధికారిక నోటిఫికేషన్ శుక్రవారం విడుదలైంది. గత ఏడాది ద్వివార్షిక క్యాలెండర్‌ను తప్పిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఈ ఏడాది జులైలో నెట్‌ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. ఇందుకు మార్చి 3 - ఏప్రిల్ 5ల మధ్య cbsenet.nic.in వెబ్‌సైట్‌ను బ్రౌజ్ చేయాలని పేర్కొంది. జులై 8న పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించింది. 84 సబ్జెక్టుల్లో జరిగే ఈ పరీక్షలను 91 నగరాల్లో కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించింది.

అభ్యర్థులకు సూచనలు

- చివరి నిమిషంలో సర్వర్ మొరాయింపులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు.. వీలైనంత త్వరగా దరఖాస్తు చేయడం ఉత్తమం. నెట్‌వర్క్ సమస్యలకు బాధ్యత తమది కాదని సీబీఎస్ఈ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు డిజిటల్ ఫొటోను జతచేయాల్సి ఉంటుంది. ఇది జేపీజీ ఫార్మాట్‌లో ఉండాలి. ఫైల్ సైజు 4కేబీలకు తక్కువ కాకుండా.. 40 కేబీలకు మించకుండా ఉండాలి. ఫొటో సైజు 3.5 సెంటీమీటర్ల వెడల్పు, 4.5 సెంటీమీటర్ల పొడవులో ఉండాలి.
- దరఖాస్తుకు డిజిటల్ సంతకం తప్పనిసరి. ఇందుకు తెల్లకాగితంపై చేసిన సంతకాన్ని స్కాన్ చేసుకోవాలి. ఈ ఫైల్ కూడా జేపీజీ ఫార్మాట్‌లో ఉండాలి. ఫైల్ సైజు 4-30 కేబీల మధ్యలో ఉండాలి. డిజిటల్ సిగ్నేచర్ సైజు 3.5 సెంటీమీటర్ల వెడల్పు, 1.5 సెంటీమీటర్ల పొడవులో ఉండాలి.
- దరఖాస్తు పూర్తిచేశాక.. 'అప్లై' బటన్‌ను ఎంచుకోవడానికి ముందే.. ఫీజు చెల్లింపు పద్ధతిని స్పష్టం చేయాలి. ఫీజును క్రెడిట్/డెబిట్ కార్డులు, ఈ-చలాన్ ద్వారా చెల్లించవచ్చు. డీడీలు/చెక్కులు/మనీ ఆర్డర్ల ద్వారా జరిపే చెల్లింపులను తిరస్కరిస్తారు.

మళ్లీ హెచ్-1బీ బాంబ్

వీసా రూల్స్ ఇక మరింత కఠినతరం

మూడేళ్ల పరిమితిని నియంత్రించే అవకాశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 23: భారతీయ టెకీలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చుక్కలు చూపిస్తున్నారు. హెచ్-1బీ వీసా రూల్స్‌ను మరింత కఠినతరం చేస్తూ ట్రంప్ సర్కార్ తాజాగా ఉత్తర్వులిచ్చింది. ఒక టెకీని పనిలోకి తీసుకున్న భారత ఐటీ కంపెనీలు ఇకపై అతని పనికి సంబంధించి అనేక పత్రాలు సమర్పించాల్సిన పరిస్థితి. ఇప్పటిలా- ఉద్యోగిని థర్డ్‌పార్టీ వర్క్‌సైట్‌కి పంపినపుడు ఏదో ఒక చిన్న మెయిల్ ఇచ్చేసి, ఫలానా చోటకు వెళ్లు అని చెప్పడం కుదరదు. నిర్దిష్ట బాధ్యతలు, అందుకు ఆ వ్యక్తికి ఉన్న అర్హతలు, కంపెనీలో అతని హోదా వంటి పత్రాలెన్నో చూపాలి. పర్యవేక్షణాధికారుల పేర్లు, వివరాలు, బాధ్యతలు, హోదాలు సమర్పించాలి. ఈ నిబంధనలు గురువారమే అమల్లోకి వచ్చాయి.

ఓ విదేశీ నిపుణుడిని ఒక కంపెనీ నిర్దిష్టమైన పని కోసం తీసుకోడానికి అనుమతించేదే హెచ్-1బీ వీసా. భారతీయ సాంకేతిక నిపుణులే ఎక్కువ సంఖ్యలో దీన్ని ఉపయోగించుకుంటున్నారు. ఇది దుర్వినియోగం అవుతోందని, ఇష్టానుసారం దీనిని కంపెనీలు వాడుకుంటూ వేలమంది భారతీయ టెకీలను తక్కువ జీతాలకు తీసుకొంటూ.. అమెరికన్ల ఉద్యోగాలకు గండికొడుతున్నాయని ట్రంప్ ప్రభుత్వం మొదట్నుంచీ ఆరోపిస్తోంది. ఈ విధానంలో సంస్కరణలు తీసుకొచ్చే నెపంతో 'అమెరికా ఫస్ట్' పేరిట ఓ విధానానికి రూపకల్పన చేస్తోంది. తద్వారా హెచ్-1బీ వీసాల సంఖ్యను, గ్రీన్‌కార్డుల జారీని నియంత్రించాలన్నది వ్యూహం. సాధారణంగా ఒక ఉద్యోగి తాలూకు పనిచేసే ప్రదేశం తరుచూ మారుస్తుంటారు, కంపెనీ/క్లయింట్ అవసరాలను బట్టి ఇక మీదట అలా పంపేటపుడు అమెరికా ఇమిగ్రేషన్ విభాగానికి అన్ని వివరాలతో కూడిన పత్రాలు పంపాలన్నది తాజా నిబంధన.



- వేరే చోట్ల ఉద్యోగి పనికి సంబంధించిన ఒప్పందాలు, అక్కడ ఎంతకాలం ఉండాలి అన్నవి సమర్పించాలి.
- ఆ ఉద్యోగిని ఏ పని నిమిత్తం అక్కడికి పంపుతున్నారు, సాంకేతిక అర్హతలేంటి అన్నవి పత్రాల రూపంలో తెలపాలి.
- అవసరమైన బ్రోచర్లు, ఖర్చుకు సంబంధించిన పత్రాలు ఇవ్వాలి.. సదరు ఉద్యోగికి, పనికి ఎలా డబ్బు సమకూరుస్తారో కూడా తెలపాలి
- మైల్‌స్టోన్ టేబుల్ (అంటే బిజినెస్ ప్లాన్, బడ్జెట్, కాల పరిమితి, యాజమాన్యం బాధ్యతల ప్రణాళిక) ను ఇవ్వాలి.
- మార్కెటింగ్ అనాలసిస్, కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ ఇవ్వాలి. ఉద్యోగి నిర్వర్తించే బాధ్యతలకు సంబంధించిన సమగ్ర వివరాలు ఇవ్వాలి. అతని అర్హతలు, వేతనం, పర్యవేక్షకుడి వివరాలు చెప్పాలి.
- వేరే చోట పనికి నియోగించే వ్యక్తికి హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేసే వారు- ఆ వ్యక్తి ఓ ప్రత్యేక హోదాతో ఉన్న విషయాన్ని తెలియజెప్పే ఆధారాలు చూపాలి.
- అనుమతి ఇచ్చినంతకాలం ఆ ఉద్యోగితో సదరు కంపెనీ సంబంధాన్ని కొనసాగించాలి
- వేరే చోటికి పంపే హెచ్-1బీ వీసాదారులకు- ప్రత్యేక హోదాలో- నిర్దిష్టమైన, ఊహాజనితం కాని బాధ్యతలున్నాయన్న విషయాన్ని స్పష్టం చేయాలి. తగిన పత్రాలు ఇవ్వాలి.
- హెచ్-1బీ వీసాను ఇంతవరకూ మూడేళ్ల వరకూ అనుమతిసున్నారు. వేరే చోట పనిగనక ముందుగానే అయిపోతే- ఇమిగ్రేషన్ విభాగం ఇక ఆ వీసా కాలపరిమితి ముగిసినట్లేనని చెప్పే అవకాశం ఉంటుంది. పరోక్షంగా- ఇది మూడేళ్ల కాలపరిమితికి గండికొట్టే నిబంధన. అలా కాకూడదంటే.. వర్క్ పర్మిట్‌ను ఇచ్చే ఆ యాజమాన్యం కచ్చితంగా మూడేళ్ల పాటు సదరు ఉద్యోగి థర్డ్ పార్టీ సైట్‌లో పనిచేస్తాడు అని నిరూపించే పత్రాలు ఇవ్వాలి.

భారతీయ కంపెనీలకు ఇబ్బంది

వీసా అనుమతి జారీ ప్రక్రియ సాధారణంగా ఏప్రిల్ 2న మొదలవుతుంది. 2019కి సంబంధించిన అనుమతుల ప్రక్రియను అక్టోబరు 1 నుంచి చేపడతారు. ఈ తాజా రూల్ వల్ల టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో లాంటి భారతీయ కంపెనీలు ఇబ్బందిపడతాయి. ఇన్ని తలనొప్పులు, పత్రాలు సమర్పించడానికి ముందూ వెనకా ఆలోచించి- థర్డ్‌పార్టీ సైట్స్‌కు పంపే వారి సంఖ్యను నియంత్రించుకొనే అవకాశం ఉంది.

పాక్‌పై ఉగ్ర ముద్ర!

గ్రే లిస్ట్‌లో చేర్చేందుకు 36 దేశాల మద్దతు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: అంతర్జాతీయంగా పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉగ్రవాదులకు ఆర్థిక సాయం చేస్తున్న దేశాల జాబితాలో పాక్‌ను చేర్చేందుకు పారిస్‌లో జరిగిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ సమావేశంలో 36 దేశాలు మద్దతిచ్చాయి. పాక్ మిత్ర దేశాలైన సౌదీ అరేబియా, చైనా కూడా గ్రే లిస్ట్‌లో చేర్చేందుకు మద్దతివ్వడం గమనార్హం. పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో పెట్టాలని అమెరికా తీర్మానం ప్రవేశపెట్టగా భారత్, యూకే, ఫ్రాన్స్ మద్దతు పలికాయి. తీర్మానానికి అనుకూలంగా 36 ఓట్లు రాగా, వ్యతిరేకంగా ఒక ఓటు(టర్కీ) వచ్చింది. ఉగ్రవాదులపై చర్యల్లో పాక్ విఫలం కావడంతో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ఈ చర్యలు తీసుకుంది. ఫలితంగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, బ్యాంకులు పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహించడం కష్టమవుతుంది. పాకిస్థానీ వ్యాపార సంస్థలు అంతర్జాతీయంగా రుణాలు సేకరించడం కష్టంగా మారనుంది. పాక్‌కు రూ.19లక్షల కోట్ల రుణాలున్నాయి. జూన్‌లోగా ఈ రుణాలకు సంబంధించిన బాధ్యతలు నెరవేర్చకపోతే అంతర్జాతీయ రేటింగ్ సంస్థలైన మూడీస్, ఫిచ్‌లు రేటింగ్ తగ్గించనున్నాయి. ఈ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడనుంది.

నేటి సినిమాలో శృంగారం తక్కువ.. అంగారం ఎక్కువ

హింస, అశ్లీలత, బూతు... ఇదేనా భావితరాలకు అందించేది?

'బి.నాగిరెడ్డి' స్మారక తపాలాబిళ్ల ఆవిష్కరణలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

చెన్నై, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): హింస, అశ్లీలత, బూతును విడిచిపెట్టి భారతీయతను, మన సంప్రదాయాలను భావితరాలకు అందించేలా మంచి సందేశాత్మక సినిమాలు తీయాలని సినీ దర్శక, నిర్మాతలకు భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. దివంగత తెలుగు సినీ దిగ్గజం, విజయా వాహినీ స్టూడియోస్ అధినేత, విజయ హెల్త్ సెంటర్ స్థాపకులు బొమ్మిరెడ్డి నాగిరెడ్డి సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన తపాలా బిళ్లను ఆయన గురువారం చెన్నైలో ఆవిష్కరించారు. నాగిరెడ్డి వర్ధంతి (ఫిబ్రవరి 25) పురస్కరించుకుని విజయా హెల్త్ సెంటర్, ఎడ్యుకేషనల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, నాగిరెడ్డి తనయుడు బి.వెంకట్రామరెడ్డి, సీఈఓ భారతిరెడ్డిల నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్, తమిళనాడు ఉన్నతవిద్యాశాఖ మంత్రి కేపీ అన్బళగన్ గౌరవ అతిథులుగా, సీనియర్ తమిళ నిర్మాత ఏవీఎం శరవణన్, తపాలాశాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఎం.సంపత్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా 'నాగిరెడ్డి - ద లెజండ్' అనే పుస్తకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ.. "నాగిరెడ్డి సినీ నిర్మాత, విజన్ ఉన్న వ్యక్తి మాత్రమే కాదు ఆయన గొప్ప మానవతావాది. ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన నాగిరెడ్డి దిగ్గజ స్థాయికి ఎదిగారు. ఆ రోజుల్లోనే పేదలకు సేవ చేయాలని ఆసుపత్రి ప్రారంభించడం చాలా గొప్ప విషయం. ఆయన సినిమాల్లో గొప్ప సందేశం ఉంటుంది. ఆమోదయోగ్యమైన సన్నివేశాలతో శృంగారాన్ని ప్రేక్షకుల మనసులో కల్పించేవారు. కానీ, ఇప్పుడు సినిమాల్లో శృంగారం తక్కువ, అంగారం ఎక్కువ. ఇది దురదృష్టకరం. హింస, అశ్లీలం, బూతు.. ఇదేనా భావితరాలకు మనం అందించేది" అని ప్రశ్నించారు. అలాగే దేశంలో ఏ ప్రాంతంలో నివసించినా ప్రజలు తమ మాతృభాషల్లో చదువుకునేందుకు ఆయా రాష్ట్రాలు వీలు కల్పించాలని, అప్పుడే జాతిసామరస్యం వెల్లివిరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'మహానటి' సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి, సీనియర్ నటుడు, రచయిత రావికొండలరావు, విజయా ఆసుపత్రి పూర్వ జనరల్ మేనేజర్ రాంబాబు, సీనియర్ తమిళ సినీ దర్శకుడు ఎస్పీ ముత్తురామన్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



బి.నాగిరెడ్డి స్మారక తపాలా బిళ్లను ఆవిష్కరిస్తున్న ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, గవర్నర్ భన్వరీలాల్ తదితరులు

మే తర్వాత విదేశీ వైద్య విద్యకు
'నీట్' అర్హత తప్పనిసరి: కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: ఈ ఏడాది మే తర్వాత విదేశాల్లోని యూనివర్సిటీల నుంచి వైద్య కోర్సులు చేసే భారతీయ అభ్యర్థులు తప్పనిసరిగా నీట్‌లో అర్హత పొందాల్సి ఉంటుంది. నీట్‌కు సంబంధించి కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఈ వివరణ ఇచ్చింది. విదేశాల్లోని విశ్వవిద్యాలయాలలో వైద్య కోర్సులు చేసే భారత విద్యార్థులు సైతం తప్పనిసరిగా నీట్ అర్హత పొందాల్సి ఉంటుందని ఆరోగ్య శాఖ ఇటీవల ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయం ఈ ఏడాది మే తర్వాత నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

స్వచ్ఛభారత్ మస్కట్ 106 ఏళ్ల వృద్ధురాలి మృతి

రాయ్‌పూర్, ఫిబ్రవరి 23 : స్వచ్ఛభారత్ అభియాన్‌కు మస్కట్‌గా ఎంపికైన 106 ఏళ్ల కున్వర్‌బాయ్ శుక్రవారం మరణించింది. చండీఘడ్‌కు చెందిన ఆమె డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్ మెమోరియల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిందని వైద్యులు తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. మేకలు అమ్మి ఇంట్లో మరుగుదొడ్డి కట్టించి ఆమె 2016లో దేశవ్యాప్తంగా పేరు సంపాదించింది. ప్రధానమంత్రి మోదీ నుంచి కూడా కున్వర్‌బాయ్ సన్మానం అందుకుంది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.